అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

# అల్ బఖరా సూరా పరిచయం

ఇది మదీనాలో అవతరించిన సూరా, ఇందులో 286 ఆయత్‌లు ఉన్నాయి. దైవప్రవక్త హ‌జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ హిజ్రత్ చేసి మదీనాకు తరలి వెళ్ళినప్పుడు ఈ సూరా అవతరించింది.

“యూదులారా! దివ్య ఖుర్‌ఆన్‌ను, హ‌జ్రత్ ముహమ్మద్ (స)నూ విశ్వసించండి. ఇందులోనే మీకు మేలు ఉంది” అని ఈ సూరాలో ముఖ్యంగా యూదులను సంబోధించడం జరిగింది. కాని యూదులు విశ్వసించలేదు. పైగా జిత్తులమారితనం, వంచన, మోసం, ఆడినమాట తప్పటం, ప్రాపంచిక వ్యామోహం, అవిధేయత ప్రదర్శించారు. అందుకే అల్లాహ్ ముస్లింలను యూదుల అలవాట్లూ, ఆచారాలను, వారి నడవడికను అవలంబించరాదని ఉపదేశించాడు. ఈ ఉపదేశాన్ని పాటించకపోతే, నష్టం పొందగలరు అని హెచ్చరించాడు.

## అల్ బఖరా సూరా శ్రేష్ఠత

దైవప్రవక్త (స) సెలవిచ్చారు, “సూరయె బఖరా, సూరయె ఆలె ఇమ్రాన్ చదివే వారిపై అంతిమ దినంనాడు నీడ కల్పిస్తాయి”. ఆ రోజు 50 వేల సంవత్సరాలకు సరిపడే రోజు, సూర్యుడు మన తలకు సమీపంగా ఉంటాడు. ఎండకు ప్రజలు మల మల మాడుతూ ఉంటారు. (ముస్లిం, తఫ్సీర్ సత్తారీ) దైవప్రవక్త (స) సెలవిచ్చారు, “బఖరా సూరాను చదవండి, ఎందుకంటే దీన్ని నేర్చుకోవడం, చదవటం శుభప్రదం, చదవకపోవడం నిరాశకు గురి చేస్తుంది.” (ముస్లిం-హ.నెం.1337). అంటే ఖియామత్ నాడు, దాన్ని చదివిన వారికి ఉన్నత స్థానాలు లభించి, గొప్ప గొప్ప బహుమానాలు లభించగా, చదవనివాడు, “అయ్యో! దాన్ని నేనెందుకు చదవకపోతిని, ఒకవేళ చదివి దాని బోధనల ప్రకారం ఆచరించి ఉంటే నేను కూడా ప్రతిఫలాన్ని, పుణ్యాన్ని పొంది ఉండేవాణ్ణి కదా!” అని విచారిస్తాడు (తఫ్సీర్ సత్తారీ). దైవప్రవక్త (స) సెలవిచ్చారు, “బఖరా సూరా దివ్య ఖుర్‌ఆన్‌కు మూపురం లాంటిది. ఉన్నత స్థానం గలది. ఆ సూరా యొక్క ఒక్కొక్క ఆయత్‌తో పాటు ఎనభయ్యేసి దైవదూతలు అవతరించేవారు. అందులో ఆయతుల్ కుర్సీ కూడ ఉంది. అది దైవపీఠం (అర్ష్) క్రింది నుండి అవతరించింది. (తఫ్సీర్ ఇబ్నె కసీర్)

ముస్నద్ అహ్మద్, తిర్మిజి, నసాయి (హదీసు గ్రంథాలు) లోని ఉల్లేఖనంలో దైవప్రవక్త (స) సెలవిచ్చారు, “మీ ఇళ్ళను శ్మశాన వాటికగా చేసుకోకండి. సూరయె బఖరా చదవబడే ఇళ్ళల్లో షైతాన్ ప్రవేశించజాలడు. (ఒకవేళ ఇంట్లో షైతాన్ లేదా జిన్ ప్రభావం ఉంటే అది కూడ దూరం అయిపోతుంది). ఒక సైన్యానికి, సూరయె బఖరా కంఠస్థం చేసిన వ్యక్తిని ఆయన (స) నాయకుడుగా నియమించారు. ఈ సూరాలో ఆవుకు సంబంధించిన ఒక సంఘటన ప్రస్తావించబడినందువల్ల ఈ సూరాను బఖరా సూరా అంటారు.

హ‌జ్రత్ మూసా (అ) కాలంలో ఒక ఇస్రాయీలీయుడు హత్య గావించబడ్డాడు. హంతకుడు ఎవరో తెలియలేదు. ప్రజలు మూసా (అ) వద్దకు వచ్చారు. అల్లాహ్ మూసా (అ)కు వహీ ద్వారా తెలియపర్చాడు, “ప్రజలు ఒక ఆవును జిబహ్ చేయాలి. దాని మాంసం ఒక ముక్కను తీసుకొని శవంపై కొడితే దైవాజ్ఞతో ఆ మృతుడు బ్రతికింపబడతాడు. తనను చంపిన వారెవరో తెలియజేస్తాడు.” ఈ సంఘటన ద్వారా అల్లాహ్ చనిపోయిన తర్వాత తిరిగి బ్రతికించగలడని రుజువు అయ్యింది.

## 2. అల్ బఖరా సూరా

**ఆయత్‌లు : 286** **అవతరణ : మదీనాలో**

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

(1) అలిఫ్ లామ్ మీమ్ (2) ఇది అల్లాహ్ గ్రంథం. ఇందులో ఏమాత్రం అనుమానానికి ఆస్కారం లేదు. ఇది దైవానికి భయపడే వారికి మార్గదర్శనం చేస్తుంది. (3) వారు అగోచర విషయాలను విశ్వసించేవారు. నమాజును స్థిరపరచే వారు. ఇంకా మేము ప్రసాదించిన సొమ్ము నుండి ఖర్చుపెడతారు. (4) నీపై అవతరించబడిన దానినీ (ఖుర్ఆన్‌ను) నీకు పూర్వం అవతరించబడిన గ్రంథాలను విశ్వసిస్తారు, ఇంకా పరలోకాన్ని దృఢంగా నమ్ముతారు. (5) వీరే తమ ప్రభువు తరఫు నుండి సన్మార్గంపై ఉన్నారు. సఫలురైన వారు వీరే.

آيَاتُهَا 286 — 2 سُورَةُ الْبَقَرَةِ مَدَنِيَّةٌ — رُكُوعَاتُهَا 40

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

الٓمّٓ ﴿1﴾

ذٰلِكَ الْكِتٰبُ لَا رَيْبَ ۛ فِيْهِ ۛ هُدًى لِّلْمُتَّقِيْنَ ﴿2﴾

الَّذِيْنَ يُؤْمِنُوْنَ بِالْغَيْبِ وَيُقِيْمُوْنَ الصَّلٰوةَ

وَمِمَّا رَزَقْنٰهُمْ يُنْفِقُوْنَ ﴿3﴾

وَالَّذِيْنَ يُؤْمِنُوْنَ بِمَآ اُنْزِلَ اِلَيْكَ وَمَآ اُنْزِلَ مِنْ

قَبْلِكَ ۚ وَبِالْاٰخِرَةِ هُمْ يُوْقِنُوْنَ ﴿4﴾

اُولٰٓئِكَ عَلٰى هُدًى مِّنْ رَّبِّهِمْ ۗ وَاُولٰٓئِكَ هُمُ

الْمُفْلِحُوْنَ ﴿5﴾

**వివరణ:**

దివ్య ఖుర్ఆన్ అల్లాహ్ గ్రంథం. మానవులందరికీ సన్మార్గం చూపుతుంది. అయితే ఖుర్ఆన్ విషయాలపై, దాని బోధనలపై దైవానికి భయపడేవారు మాత్రమే ఆచరిస్తారు. మిగిలినవారు ఖుర్ఆన్ చూపే మార్గాన్ని వదలి, మనోవాంఛలు చూపే మార్గం లేదా తాతముత్తాతలు చూపిన మార్గంపై నడుస్తారు.

అజాన్ ద్వారా అందరికీ నమాజు కోసం పిలుపు ఇవ్వబడుతుంది. కాని అందరూ నమాజు చేయడానికి రారు. కేవలం దైవానికి భయపడేవారు మాత్రమే వస్తారు. కీ. శే. మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ గారు తర్జుమానుల్ ఖుర్ఆన్‌లో ముత్తఖీన్ (దైవానికి భయపడేవారు) గురించి ఇలా వ్రాశారు : "హుదల్లిల్ ముత్తఖీన్" ఖుర్ఆన్ దైవానికి భయపడే మానవులకు సాఫల్యం, గౌరవాల మార్గాన్ని తెరుస్తుంది. జీవితంలోని అన్ని విషయాలలో రెండు రకాల మనుషుల్ని మనం చూస్తుంటాము. కొందరి స్వభావాలు జాగరూకతతో ఉంటాయి. మరికొందరివి నిర్లక్ష్య స్వభావాలు. జాగరూక స్వభావులు ప్రతి విషయంలో ఆచితూచి అడుగువేస్తారు. మంచీ చెడుల విచక్షణ పాటిస్తారు. ధర్మా ధర్మాలను గమనిస్తారు. ఏ విషయంలోనైతే దోషాన్ని కనిపెడతారో దాన్ని విడిచిపెడతారు. దేనిలోనైతే మేలును చూస్తారో దానిని అవలంబిస్తారు. అందుకు వ్యతిరేకంగా నిర్లక్ష్యపరులైన వారి స్వభావాలు పగ్గాలు లేనివి. తమకు ఏ మార్గం నచ్చితే దాన్నే అనుసరిస్తారు. అది ధర్మమైనది కావాల్సిన పనిలేదు. ఏ పని వారికి తోచితే దాన్ని చేసివేస్తారు. అది సత్యవంతం కావలసిన పనిలేదు. ఏ ఆహారం ఎదుటకు వస్తే దానిని తినేస్తారు. అది హలాల్ కానవసరం లేదు. ధర్మం–అధర్మం, మంచీ–చెడు, రుజువు అయినా, రుజువు లేకపోయినా దేన్నీ వారు లక్ష్యపెట్టరు.

ఏ పరిస్థితినయితే మనం ఇక్కడ "జాగరూకత" అంటున్నామో దానినే దివ్య ఖుర్ఆన్ "తఖ్వా"తో అభివర్ణించింది. ముత్తఖీ (దైవభీతిపరుడు) అయినవాడు తన ఆలోచన, ఆచరణల్లో నిర్లక్ష్యం వహించక, ప్రతి

విషయాన్ని సరైన విధంగా గ్రహించి ఆచరించే శ్రద్ధ కలిగి ఉంటాడు. చెడు నుంచి నష్టాన్నుండి తప్పించుకోగోరతాడు. మంచీ చెడుల శోధన కలిగి ఉంటాడు. ఇటువంటి వారే ధర్మబోధతో ప్రయోజనం పొందగలుగుతారు, సఫలురు కాగలరు అని దివ్య ఖుర్‌ఆన్ అంటోంది. ముత్తఖీలు అయినవారికి ఖుర్‌ఆన్, అభివృద్ధీ, సఫలతల మార్గం చూపుతుంది.

## ముత్తఖీలు అంటే ఎవరు?

హ్రజ్రత్ ఉబై, హ్రజ్రత్ ఉమర్‌తో ముళ్ళదారిలో ఎలా నడుస్తారు? అని అడగ్గా, హ్రజ్రత్ ఉమర్ (రజి) సమాధానంగా, "ముళ్ళదారిలో జాగ్రత్తగా ముళ్ళను తప్పించుకుంటూ నడుస్తాను" అన్నారు. అందుకు హ్రజ్రత్ ఉబై, "తఖ్వా" అంటే ఇదే" అని బదులిచ్చారు.

## ధార్మిక ఉదాహరణ

బఖరా సూరా 3వ ఆయత్‌లో ఇలా ఉంది : ముత్తఖీలయిన వారు నమాజును స్థాపిస్తారు. జకాత్ చెల్లిస్తారు, ఎందుకంటే దైవభక్తిపరులు అంతిమ దిన శిక్ష నుండి కాపాడబడాలని కోరుకుంటారు. మరి నిర్లక్ష్యపరులయిన వారు నమాజు చేయరు. జకాత్ చెల్లించరు. ఎందుకంటే వారు పరలోకం పట్ల అశ్రద్ధతో ఉంటారు. పరలోకం పట్ల గల అశ్రద్ధ, నిర్లక్ష్యం వారికి తప్పనిసరిగా నష్టం చేకూరుస్తుంది.

## ప్రాపంచిక ఉదాహరణ

ఇద్దరు షుగర్ పేషెంట్లు ఉన్నారు. ఒకడు చక్కెర మరియు తీపి పదార్థాల పట్ల పత్యం పాటిస్తాడు. కనుక అతడు ప్రయోజనం పొందుతాడు. మరొకడు అజాగ్రత్తగా ఉంటూ, బాగా తీపి పదార్థాలు తింటాడు. మరణానికి చేరువ అవుతాడు. ముత్తఖీ (దైవభీతిపరుడు) ఎవరంటే ప్రాపంచిక నష్టాన్నుండి, పరలోక శిక్ష నుండి రక్షించుకోగోరేవాడు. ప్రవక్త (స) ప్రియ సహచరులు దైవభీతిపరులైన వారే, ఉహుద్ యుద్ధంలో జరిగిన నష్టానికి, ఎదురైన అపజయానికి కారణాలు అన్వేషించారు.

దివ్య ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ సెలవిచ్చాడు, "మీరు మీ నాయకునికి అవిధేయత చూపారు. అందువల్ల నష్టం కలిగింది." దైవప్రవక్త (స) 50 మంది సహాబాలను ఒకచోట నియమించారు. వారికి ఒక నాయకుడు ఉన్నారు. సహాబాలు, ఇక ముందెన్నడూ నాయకునికి అవిధేయత చూపము అని నిర్ణయించుకున్నారు. ఆ తర్వాత వారు ఎటువెళ్ళినా వారికి విజయమే లభించింది.

ఇదేవిధంగా సారాయి వలన ఇహపరాలలో నష్టం కలుగుతుందని చెప్పబడగా, ప్రియ సహచరులు (రజి) సారాయి త్రాగడం మానివేశారు. ఎందుకంటే వారు ఇహపరాల నష్టం నుండి తప్పించుకోగోరేవారు, గత రెండు వందల ఏళ్ళ నుండి ప్రపంచంలో ముస్లింలు వధించబడుతున్నారు. సర్వనాశనం కావించబడుతున్నారు. 20 ఏండ్లుగా ఇరాక్ సర్వనాశనం చేయబడుతోంది. ఇటీవల అఫ్ఘానిస్తాన్ సర్వనాశనం చేయబడింది. అందుకు మనం దుఃఖించటమో, ఆరోపణలు చేయడమో చేస్తుంటాం. ఈ రెండు మార్గాలూ తప్పే.

దైవభీతిపరులు కేవలం ఆరోపణలు చేస్తూ కూర్చోరు. పైగా ఈ నష్టం ఎందుకు కలిగిందా అని ఆలోచిస్తారు. ఆలోచించినట్లయితే మనం సంఘటితంగా లేనందువల్లే ఈ నష్టం కలిగిందని సమాధానం లభిస్తుంది.

కనుక వెంటనే ముస్లింలు అందరూ సంఘటితులై తమను తాము శత్రువుల దాడి నుండి కాపాడుకుంటారు. అమెరికా విషయంలో దాని శక్తిలోని రహస్యం ఏమిటో ఆలోచిస్తారు. అమెరికా వద్ద విజ్ఞానపరమైన శక్తి ఉందని జవాబు లభిస్తుంది. కనుక ముస్లింలు అందరూ వైజ్ఞానిక రంగంలో పురోగమించినట్లయితే 25 ఏళ్ళలో బ్రహ్మాండమయిన శక్తిగా ఎదుగుతారు. శత్రువుల దాడి నుండి ఆత్మరక్షణ చేసుకోగలుగుతారు.

إِنَّ ٱلَّذِينَ كَفَرُوا۟ سَوَآءٌ عَلَيْهِمْ ءَأَنذَرْتَهُمْ أَمْ
لَمْ تُنذِرْهُمْ لَا يُؤْمِنُونَ ﴿6﴾
خَتَمَ ٱللَّهُ عَلَىٰ قُلُوبِهِمْ وَعَلَىٰ سَمْعِهِمْ ۖ وَعَلَىٰٓ
ع 1/7/1 أَبْصَٰرِهِمْ غِشَٰوَةٌ ۖ وَلَهُمْ عَذَابٌ عَظِيمٌ ﴿7﴾
وَمِنَ ٱلنَّاسِ مَن يَقُولُ ءَامَنَّا بِٱللَّهِ وَبِٱلْيَوْمِ
ٱلْءَاخِرِ وَمَا هُم بِمُؤْمِنِينَ ﴿8﴾
يُخَٰدِعُونَ ٱللَّهَ وَٱلَّذِينَ ءَامَنُوا۟ وَمَا يَخْدَعُونَ إِلَّآ
أَنفُسَهُمْ وَمَا يَشْعُرُونَ ﴿9﴾
فِى قُلُوبِهِم مَّرَضٌ فَزَادَهُمُ ٱللَّهُ مَرَضًا ۖ
وَلَهُمْ عَذَابٌ أَلِيمٌۢ بِمَا كَانُوا۟ يَكْذِبُونَ ﴿10﴾
وَإِذَا قِيلَ لَهُمْ لَا تُفْسِدُوا۟ فِى ٱلْأَرْضِ قَالُوٓا۟
إِنَّمَا نَحْنُ مُصْلِحُونَ ﴿11﴾
أَلَآ إِنَّهُمْ هُمُ ٱلْمُفْسِدُونَ وَلَٰكِن لَّا يَشْعُرُونَ ﴿12﴾
وَإِذَا قِيلَ لَهُمْ ءَامِنُوا۟ كَمَآ ءَامَنَ ٱلنَّاسُ قَالُوٓا۟
أَنُؤْمِنُ كَمَآ ءَامَنَ ٱلسُّفَهَآءُ ۗ أَلَآ إِنَّهُمْ هُمُ
ٱلسُّفَهَآءُ وَلَٰكِن لَّا يَعْلَمُونَ ﴿13﴾
وَإِذَا لَقُوا۟ ٱلَّذِينَ ءَامَنُوا۟ قَالُوٓا۟ ءَامَنَّا وَإِذَا خَلَوْا۟
إِلَىٰ شَيَٰطِينِهِمْ قَالُوٓا۟ إِنَّا مَعَكُمْ إِنَّمَا نَحْنُ
مُسْتَهْزِءُونَ ﴿14﴾
ٱللَّهُ يَسْتَهْزِئُ بِهِمْ وَيَمُدُّهُمْ فِى طُغْيَٰنِهِمْ
يَعْمَهُونَ ﴿15﴾
أُو۟لَٰٓئِكَ ٱلَّذِينَ ٱشْتَرَوُا۟ ٱلضَّلَٰلَةَ بِٱلْهُدَىٰ فَمَا
رَبِحَت تِّجَٰرَتُهُمْ وَمَا كَانُوا۟ مُهْتَدِينَ ﴿16﴾

(6) నిస్సందేహంగా తిరస్కారులను నీవు భయపెట్టినా, భయపెట్టకపోయినా ఒక్కటే. వారు మాత్రం విశ్వసించరు. (7) అల్లాహ్ వారి హృదయాలపై, వారి చెవులపై ముద్ర వేసేశాడు. వారి కళ్ళపై తెరపడిపోయింది. వారికోసం ఘోరమైన శిక్ష ఉంది. (8) మరికొందరు (కపటులు), మేము అల్లాహ్‌ను, అంతిమ దినాన్ని విశ్వసించాం అంటారు. వాస్తవానికి వీరు విశ్వసించలేదు.

(9) వీరు అల్లాహ్‌ను, విశ్వాసులను మోసగింప చూస్తున్నారు. యదార్థానికి వీరే స్వయంగా మోసపోతున్నారు. కాని వీరు గ్రహించటం లేదు.

(10) వీరి హృదయాలలో (కాపట్య) రోగం ఉంది. ఆ రోగాన్ని అల్లాహ్ మరింత పెంచాడు. వీరికోసం దుఃఖ భరితమైన శిక్ష ఉంది. ఎందుకంటే వీరు అసత్యం పలుకుతారు.(11) భూమిపై కల్లోలాన్ని వ్యాపింపచేయకండి అని వీరితో అన్నప్పుడు “మేమయితే సంస్కరణ చేపట్టాం” అని అంటారు.

(12) జాగ్రత్త! అసలు కల్లోల కారకులు వీరే. కాని వీరు గ్రహించటం లేదు. (13) మీరు కూడ విశ్వసించండి అని వీరితో అన్నప్పుడు ఆ మూర్ఖులు విశ్వసించినట్లుగా మేమూ విశ్వసించాలా? అని జవాబిస్తారు. జాగ్రత్త! వీరే అసలు మూర్ఖులు. కాని ఆ విషయం వీరికి తెలియదు.(14) విశ్వాసులతో కలసినప్పుడు “మేము కూడా విశ్వాసులమే” అంటారు. తమ పెద్దల దగ్గరకు పోయినప్పుడు, “మేము మీ వెంటే ఉన్నాము, వాళ్ళతో కేవలం పరిహాసమాడుతున్నాము” అంటారు. (15) అల్లాహ్ కూడ వారితో పరిహాసమాడుతున్నాడు. వారి తలబిరుసుతనాన్ని మరింత పెంచుతూ పోతున్నాడు. (16) హితబోధకు బదులు మార్గభ్రష్టతను ఖరీదు చేసేవారు వీరే. వారికి ఈ వ్యాపారం లాభసాటి కాదు. వీరు సన్మార్గం పొందినవారు కాలేదు.

దైవప్రవక్త (స) విజ్ఞానార్జనను విధిగా చేయవలసిన పని అని సెలవిచ్చారు.

అల్లామా హాలీ, తన గ్రంథం "ముసద్దసె హాలీ"లో 100 ఏళ్ళ క్రితం పేర్కొన్నారు, "ఏ అబ్ బహ్రో బర్ద్ రహే హై గవాహి, కె హై ఇల్మ్‌మే జోరే దస్తె ఇలాహీ". అంటే ప్రచండ శక్తి విజ్ఞానంలో ఉందని ప్రపంచానికంతటికీ స్పష్టమయింది. ఒక జాతి అభివృద్ధి సాధించటానికి 25 ఏళ్ళ వ్యవధి చాలు. మనం 5 ఏళ్ళ పిల్లవాడిని మొదటి తరగతిలో చేర్పిస్తే పి.హెచ్.డి. చేసేసరికి పిల్లవాడి వయస్సు 25కి చేరుకుంటుంది. 25 ఏళ్ళలో జాతి విద్యావంతమవుతుంది.

జాతి పురోభివృద్ధికి 25 ఏళ్ళు చాలు. కాని మనం 200 ఏళ్ళు కోల్పోయాము గదా. రెండవ ప్రపంచ యుద్ధంలో జపాన్‌పై అమెరికా దాడిచేసి జపానుకు తీవ్రనష్టం కలిగించింది. అప్పుడు జపాను వారు ఆలోచించారు, తమకు నష్టం కలగటానికి కారణం ఏమిటి? అమెరికాకు గల శక్తిలోని రహస్యం ఏమిటి? విజ్ఞానం కారణంగా అమెరికా విజయం సాధించింది అన్న జవాబు లభిస్తుంది.

ప్రజలందరూ సైన్స్, టెక్నాలజీ రంగాలలో ప్రవేశించి రాత్రింబవళ్ళు కృషి చేయాలని జపాన్ చక్రవర్తి దేశమంతటా ప్రకటించాడు.

జపనీయులు కేవలం 25 ఏళ్ళలో వైజ్ఞానిక రంగంలో బ్రహ్మాండమైన అభివృద్ధిని సాధించారు. నేడు ప్రపంచంలో జపానీయులకు అమిత గౌరవం లభిస్తోంది.

ఖుర్‌ఆన్ ప్రకారం జాగరూకులై మెలిగేవారికి, నష్టాన్నుండి తప్పించుకునే వారికి మాత్రమే సకల విజయాలూ సంప్రాప్తమవుతాయి. నష్టాన్నుండి తప్పించుకోగోరువారు తమ లోపాల్ని దూరం చేసుకుంటారు. ముస్లింలలో ఐకమత్యం, విజ్ఞానం, ఆచరణ, నైతికతల్లో లోపం ఉంది. మనం సంఘటితులమై, విజ్ఞానవంతులం, కార్యసాధకులం, నీతిమంతులం అయిపోయినట్లయితే ప్రపంచంలో ప్రచండశక్తిగా ఎదగగలం. అన్ని విధాల నష్టాల నుండి ఆత్మరక్షణ చేసుకోగలుగుతాము.

**వివరణ :**

6 & 7 : ఈ ఆయతులలో తిరస్కారులైన వారు దైవగ్రంథాన్ని విశ్వసించరనీ, సత్యాన్ని అంగీకరించరనీ, మేధతో ఆలోచించరనీ, కళ్ళతో దృష్టాంతాలను వీక్షించరనీ, చెవులతో సత్యవచనాన్ని వినరనీ తెలియచేయబడుతోంది.

8 - 16 : మొదట ముత్తఖీలను గురించి చెప్పబడింది. ఇప్పుడు మునాఫికీన్ (కపటుల) గురించి చెప్పబడుతోంది. తిరస్కారాన్ని దాచిపెట్టి విశ్వాసాన్ని ప్రదర్శించేవారు, మేలును బహిరంగపరచి కీడును దాచిపెట్టేవారు కపటులు. మక్కాలో చిత్తశుద్ధి గలవారు ఉండేవారు. మదీనాలో చిత్తశుద్ధి గలవారితో పాటు కపటులు కూడా ముస్లింలలో వచ్చి చేరారు. ఒక రకంగా కపటులు, గట్టిగా ఇస్లాం వ్యతిరేకులు, కేవలం కలతలు రేపడానికే ఇస్లాంలో చేరారు. కొందరు కపటులు ప్రాపంచిక ప్రయోజనం ఆశించేవారు, మరికొందరు కపటులు ఇస్లాంనయితే సత్యధర్మంగా భావించేవారు కాని అజ్ఞానకాలపు ఆచారాలను, విధానాలను వదలి ఇస్లామీయ బోధనల ప్రకారం నడుచుకొనే ధైర్యం లేనివారు.

17 & 18 : ఈ కపటుల ఉదాహరణ ఇలా ఉంది. ఒక వ్యక్తి నిప్పు రాజేశాడు. ఆ వెలుతురులో ప్రతి వస్తువూ కనబడసాగింది. అయినా కొందరు, మాకు ఏ వస్తువూ కనబడటం లేదు. నలుపు, తెలుపుల వ్యత్యాసం తెలియటం లేదు అంటారు. అప్పుడు అల్లాహ్ దీపాన్ని ఆర్పివేస్తే, పూర్తిగా చీకటి అలుముకుంది. ఇప్పుడు ఏమీ కనబడదు. వారికి వెలుతురులోనే ఏమీ కనబడలేదు. ఇప్పుడు చీకటిలో ఏమీ కనబడటం లేదు. వీరు గ్రుడ్డివారు, చెవిటివారు, మూగవారు.

مَثَلُهُمْ كَمَثَلِ الَّذِى اسْتَوْقَدَ نَارًا ۚ فَلَمَّآ أَضَآءَتْ مَا حَوْلَهُۥ ذَهَبَ اللَّهُ بِنُورِهِمْ وَتَرَكَهُمْ فِى ظُلُمَٰتٍ لَّا يُبْصِرُونَ ﴿17﴾

(17) వారి (కపటుల) ఉదాహరణ, (చీకటి రాత్రులు) నిప్పు రాజేసిన వ్యక్తిలాంటిది. అతడి చుట్టుప్రక్కల వస్తువులు ప్రకాశించసాగాయి. అల్లాహ్ వాటి ప్రకాశాన్ని హరింపజేశాడు. వారిని చీకటిలో వదలివేశాడు. ఇప్పుడు వారు ఏ వస్తువునూ చూడలేరు.

صُمٌّۢ بُكْمٌ عُمْىٌ فَهُمْ لَا يَرْجِعُونَ ﴿18﴾

(18) వారు చెవిటివారు, మూగవారు, గ్రుడ్డివారు. ఇప్పుడు వారు (సన్మార్గానికి) మరలజాలరు.

أَوْ كَصَيِّبٍ مِّنَ السَّمَآءِ فِيهِ ظُلُمَٰتٌ وَرَعْدٌ وَبَرْقٌ ۚ يَجْعَلُونَ أَصَٰبِعَهُمْ فِىٓ ءَاذَانِهِم مِّنَ الصَّوَٰعِقِ حَذَرَ الْمَوْتِ ۚ وَاللَّهُ مُحِيطٌۢ بِالْكَٰفِرِينَ ﴿19﴾

(19) లేక ఈ కపటుల ఉదాహరణ, ఆకాశాన్నుండి కురిసే వర్షం లాంటిది. అందులో చీకట్లు, ఉరుములు మెరుపులు ఉన్నాయి. గర్జనలు, ఫెళ ఫెళారావాల కారణంగా, చావుకి భయపడి తమ వ్రేళ్ళను చెవులలో దోపుకుంటారు. అల్లాహ్ తిరస్కారులను చుట్టుముడతాడు.

يَكَادُ الْبَرْقُ يَخْطَفُ أَبْصَٰرَهُمْ ۖ كُلَّمَآ أَضَآءَ لَهُم مَّشَوْا فِيهِ وَإِذَآ أَظْلَمَ عَلَيْهِمْ قَامُوا ۚ وَلَوْ شَآءَ اللَّهُ لَذَهَبَ بِسَمْعِهِمْ وَأَبْصَٰرِهِمْ ۚ إِنَّ اللَّهَ عَلَىٰ كُلِّ شَىْءٍ قَدِيرٌ ﴿20﴾ ع 2 13 2

(20) సమీపంలోనే పిడుగుపాటు వారి కంటి చూపును హరించనున్నది. ఉరుముతో మెరుపు మెరిసినపుడు వారు ఆ వెలుతురులో నడక నారంభిస్తారు. చీకటి ఆవరించినప్పుడు నిలబడి ఉండిపోతారు. అల్లాహ్ తాను కోరితే వారి చెవుల వినికిడి శక్తిని, కళ్ళతో చూసే శక్తిని తిరిగి లాక్కుంటాడు. ఆయన అన్నింటిపై అధికారం కలవాడు.

అల్లాహ్ తిరస్కారులకు, ముష్రికులకు, కపటులకు మనసు, మేధ, కళ్ళు, ముక్కు ఇచ్చాడు. వీళ్లు గనుక ఆలోచించి, అర్థం చేసుకుని ఉంటే సత్యాన్ని గ్రహించేవారు. కాని వారు మనస్సు మేధ, కళ్ళు, ముక్కులను ఉపయోగించక పోయినందువల్ల అల్లాహ్ వారి హృదయాలపై సీలు వేశాడు. కళ్ళపై పరదా కప్పాడు. ఇక ఇప్పుడు వీరు సత్యం వైపు మరలజాలరు.

19 : ఎప్పుడయినా జాతి నిర్మాణం లేదా సంస్కరణా కార్యం ఆరంభమయినప్పుడు మొదట కొన్ని పరీక్షలు కష్టాలు కూడా ఎదురవుతాయి. ఆ తర్వాత వృద్ధీ, విజయాలు ప్రస్ఫుటమవుతాయి. వానలు కురిసి పండ్లు, పూలు, పంటలు కళకళలాడతాయి. ప్రజలకు ఎంతో లాభం కలుగుతుంది. వర్షం కురిసినప్పుడు ఉరుములు, మెరుపులతో కురుస్తోంది. ఇది సహజమే. మబ్బులు కమ్ముకుని చీకట్లు ఆవరిస్తాయి.

ఇప్పుడు వివేకవంతుడయిన వ్యక్తి దృష్టి భూమిపై పడుతుంది. పండ్లు, పూలూ పండించటానికి ఇది అనువయిన సమయం అని గ్రహిస్తాడు. అతడు ఆ భూమిలో ఎంతో కష్టపడి, బాగా సంపాదిస్తాడు. పిరికివాడు, ఉరుములకు

يَٰٓأَيُّهَا ٱلنَّاسُ ٱعۡبُدُواْ رَبَّكُمُ ٱلَّذِي خَلَقَكُمۡ
وَٱلَّذِينَ مِن قَبۡلِكُمۡ لَعَلَّكُمۡ تَتَّقُونَ ﴿21﴾

(21) ప్రజలారా! మిమ్మల్నీ మీకు పూర్వం వారినీ పుట్టించిన మీ ప్రభువును ఆరాధించండి. తద్వారా మీరు భయభక్తులు కలవారు కాగలుగుతారు.

ٱلَّذِي جَعَلَ لَكُمُ ٱلۡأَرۡضَ فِرَٰشٗا وَٱلسَّمَآءَ
بِنَآءٗ وَأَنزَلَ مِنَ ٱلسَّمَآءِ مَآءٗ فَأَخۡرَجَ بِهِۦ مِنَ
ٱلثَّمَرَٰتِ رِزۡقٗا لَّكُمۡۖ فَلَا تَجۡعَلُواْ لِلَّهِ أَندَادٗا
وَأَنتُمۡ تَعۡلَمُونَ ﴿22﴾

(22) ఆయన మీ కోసం భూమిని పానుపుగానూ, ఆకాశాన్ని కప్పుగాను చేశాడు. ఇంకా ఆకాశాన్నుండి, నీళ్ళు కురిపించాడు. తద్వారా అనేక రకాల పంటలు పండించి మీకు ఉపాధి కల్పించాడు. ఇది మీకు తెలిసినప్పుడు అల్లాహ్‌కు సాటి కల్పించకండి.

وَإِن كُنتُمۡ فِي رَيۡبٖ مِّمَّا نَزَّلۡنَا عَلَىٰ عَبۡدِنَا
فَأۡتُواْ بِسُورَةٖ مِّن مِّثۡلِهِۦ وَٱدۡعُواْ شُهَدَآءَكُم
مِّن دُونِ ٱللَّهِ إِن كُنتُمۡ صَٰدِقِينَ ﴿23﴾

(23) ఇంకా మేము మా దాసునిపై అవతరింపజేసిన గ్రంథంపై అనుమానం ఉంటే, ఇటువంటిదే మరో సూరాను మీరు తయారుచేసి తీసుకురండి. ఇందుకోసం అల్లాహ్‌ను తప్ప, మీ సహాయకుల నందరినీ పిలుచుకోండి. మీరే గనక సత్యవంతులు అయితే.

فَإِن لَّمۡ تَفۡعَلُواْ وَلَن تَفۡعَلُواْ فَٱتَّقُواْ ٱلنَّارَ ٱلَّتِي
وَقُودُهَا ٱلنَّاسُ وَٱلۡحِجَارَةُۖ أُعِدَّتۡ
لِلۡكَٰفِرِينَ ﴿24﴾

(24) ఒకవేళ మీరు గనక ఈ పని చెయ్యలేకపోతే, మరి మీరు (ఎన్నటికీ) చేయలేరు. ఎంత మాత్రమూ చేయలేరు, కనుక మనుష్యులూ, రాళ్ళు ఇంధనం కాగల ఆ అగ్నికి భయపడండి. అది సత్యాన్ని తిరస్కరించేవారి కోసం సిద్ధం చెయ్యబడింది.

భయపడి ఇంట్లోనే కూర్చుండిపోతాడు. గర్జనలు, పెద్ద శబ్దాలకు భయపడి వానవల్ల ఎటువంటి ప్రయోజనమూ పొందలేడు. ఎందుకంటే అతని దృష్టి వానపై లేదు. ఉరుములు మెరుపులపై ఉంది. సత్యం కోసం, ఇస్లాం కోసం కొన్ని ఇబ్బందులు ఎదుర్కొనేందుకు సిద్ధంగా లేడు. ఇస్లాం కోసం కాస్తంత త్యాగం చేసే ధైర్యం లేదు. సత్యం కోసం కొంత నష్టం భరించే శక్తి లేదు. వర్షం దేవుని కారుణ్యం అయినట్లే ఇస్లాం కూడ, దైవకారుణ్యం, శుభమూనూ.

21. అల్లాహ్ మానవులందరికీ చెబుతున్నాడు : మీ సృష్టికర్త, ఉపాధి ప్రదాత అయిన వాడినే ఆరాధించండి. అల్లాహ్ తప్ప మరో సృష్టికర్త, ఉపాధి ప్రదాత ఎవరూ లేరు. కనుక ఇతరుల్ని ఆరాధించకండి.

23. ఒకవేళ మీరు ఖుర్ఆన్ దైవగ్రంథం అనే విషయంలో అనుమానిస్తూ, అది మానవ లిఖితం అని అనేమాట అయితే మీరు ప్రపంచ మానవులందరి తోడ్పాటుతో ఖుర్ఆన్‌లోని ఏదైనా ఒక సూరాకు జవాబివ్వండి. మీరు జవాబు ఇవ్వలేనట్లయితే, ఖుర్ఆన్ దైవగ్రంథమని ఒప్పుకోండి.

وَبَشِّرِ الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ اَنَّ لَهُمْ
جَنّٰتٍ تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ ؕ كُلَّمَا رُزِقُوْا
مِنْهَا مِنْ ثَمَرَةٍ رِّزْقًا ۙ قَالُوْا هٰذَا الَّذِيْ رُزِقْنَا
مِنْ قَبْلُ ۙ وَاُتُوْا بِهٖ مُتَشَابِهًا ؕ وَلَهُمْ فِيْهَاۤ
اَزْوَاجٌ مُّطَهَّرَةٌ ۙۗ وَّهُمْ فِيْهَا خٰلِدُوْنَ ﴿25﴾

25) విశ్వసించి, సత్కార్యాలు చేసిన వారికి క్రింద కాలువలు ప్రవహించే స్వర్గం ఉందని వారికి శుభవార్త నివ్వండి. వారు తినడానికి ఫలాలు ఇవ్వబడినప్పుడల్లా అవి భూలోకంలోని పళ్ళను పోలి ఉంటాయి. 'ఇవే మాకు ఇంతకు ముందు కూడ (భూలోకంలో) ఇవ్వబడ్డాయి' అని వారంటారు. వారి కోసం స్వర్గంలో పరిశుద్ధులైన భార్యలు ఉంటారు. ఇంకా వారు శాశ్వతంగా స్వర్గంలోనే ఉంటారు.

اِنَّ اللّٰهَ لَا يَسْتَحْيٖۤ اَنْ يَّضْرِبَ مَثَلًا مَّا بَعُوْضَةً
فَمَا فَوْقَهَا ؕ فَاَمَّا الَّذِيْنَ اٰمَنُوْا فَيَعْلَمُوْنَ اَنَّهُ
الْحَقُّ مِنْ رَّبِّهِمْ ۚ وَاَمَّا الَّذِيْنَ كَفَرُوْا فَيَقُوْلُوْنَ
مَاذَاۤ اَرَادَ اللّٰهُ بِهٰذَا مَثَلًا ۘ يُضِلُّ بِهٖ كَثِيْرًا ۙ وَّيَهْدِيْ
بِهٖ كَثِيْرًا ؕ وَمَا يُضِلُّ بِهٖۤ اِلَّا الْفٰسِقِيْنَ ۙ ﴿26﴾

(26) దోమ లేక అంతకన్నా అల్పమయిన వస్తువులను ఉదాహరణగా చెప్పడానికి అల్లాహ్ సిగ్గుపడడు. విశ్వాసులయితే ఆ ఉదాహరణ నిస్సందేహంగా సత్యమని నమ్ముతారు. "అల్లాహ్‌కు ఈ ఉదాహరణతో పనేంటి?" అని తిరస్కారులయిన వారు అంటారు. ఈ ఉదాహరణ ద్వారా అల్లాహ్ అనేకులను దారి తప్పిస్తాడు. ఇంకా అనేకమందికి రుజుమార్గం చూపిస్తాడు. దుర్మార్గులను, చెడ్డవారిని మాత్రమే దారి తప్పిస్తాడు.

الَّذِيْنَ يَنْقُضُوْنَ عَهْدَ اللّٰهِ مِنْۢ بَعْدِ مِيْثَاقِهٖ ۠
وَيَقْطَعُوْنَ مَاۤ اَمَرَ اللّٰهُ بِهٖۤ اَنْ يُّوْصَلَ وَيُفْسِدُوْنَ
فِى الْاَرْضِ ؕ اُولٰٓئِكَ هُمُ الْخٰسِرُوْنَ ﴿27﴾

(27) వీరు అల్లాహ్‌తో దృఢంగా చేసుకున్న ఒప్పందాన్ని ఉల్లంఘిస్తారు. అల్లాహ్ కలపవలసిందిగా ఆదేశించిన దానిని వీరు విడదీస్తారు. భూమిపై కల్లోలం రేపుతారు. వీరే (ఈ దుర్మార్గులే) నష్టంలో ఉంటారు.

25. స్వర్గంలోని ఫలాల్ని చూశాక వారికి ఇహలోకంలోని ఫలాలు గుర్తుకు వస్తాయి. చూడ్డానికి అవి ఇక్కడి పళ్ళను పోలి ఉంటాయి. కాని రుచిలో, రంగులో, సైజులో, ఆకారంలో బొత్తిగా వేరుగా ఉంటాయి. స్వర్గంలోని భాగ్యాల విషయంలో హదీసులు ఉన్నాయి. హదీసె ఖుద్సీలో అల్లాహ్ సెలవిచ్చాడని దైవప్రవక్త (స) చెప్పారు, "నేను నా సజ్జనులయిన దాసుల కోసం స్వర్గంలో ఏర్పాటు చేసిన అనుగ్రహ భాగ్యాలను ఏ కళ్ళు ఇంతవరకూ చూడలేదు. ఏ చెవులూ వినలేదు. ఎవరి హృదయంలోను వాటి భావన కలలో కూడా రాలేదు." (బుఖారీ, ముస్లిం)

26. తిరస్కారులు మొదట ఖుర్ఆన్ దైవగ్రంథం కాదనీ, అది మానవ కల్పితమనీ అనుమానించారు. కాని దాని ఛాలెంజ్‌కు జవాబియ్యలేకపోయారు. ఇప్పుడు ఇందులో దోమ, ఈగల ప్రస్తావన ఉంది. కనుక దైవగ్రంథం కాదన్నారు. వివరించడానికి ఈ ఉదాహరణ చాలా బాగుంది. ఒక పాలు త్రాగే పసివాడు ఈగను తోలగలడు. కాని విగ్రహాలకు తమపై వాలే ఈగను కూడ తోలగల శక్తిలేదు. పసిపిల్లవాని కన్నా బలహీనమైన విగ్రహం దైవం ఎట్లా కాగలదు?

كَيْفَ تَكْفُرُونَ بِاللَّهِ وَكُنْتُمْ أَمْوَاتًا
فَأَحْيَاكُمْ ۖ ثُمَّ يُمِيتُكُمْ ثُمَّ يُحْيِيكُمْ ثُمَّ
إِلَيْهِ تُرْجَعُونَ ﴿28﴾

(28) మీరు అల్లాహ్‌ను ఎలా తిరస్కరిస్తారు? మీరు నిర్జీవులుగా ఉన్నప్పుడు అల్లాహ్ మీకు ప్రాణం పోశాడు. తిరిగి ఆయనే మీకు మరణాన్నిస్తాడు, ఆయనే మిమ్మల్ని తిరిగి బ్రతికిస్తాడు. మీరంతా ఆయన వైపుకే మరలించబడతారు.

هُوَ الَّذِي خَلَقَ لَكُمْ مَا فِي الْأَرْضِ جَمِيعًا ثُمَّ
اسْتَوَىٰ إِلَى السَّمَاءِ فَسَوَّاهُنَّ سَبْعَ سَمَاوَاتٍ ۚ
وَهُوَ بِكُلِّ شَيْءٍ عَلِيمٌ ﴿29﴾ ع 3 9 3

(29) ఆయనే మీ కోసం భూమిలోని అన్ని వస్తువులనూ పుట్టించాడు. ఆకాశం వైపు శ్రద్ధ వహించాడు. దాన్ని సరిగ్గా ఏడు ఆకాశాలుగా చేశాడు. ఆయన ప్రతి వస్తువునూ బాగా ఎరుగును.

وَإِذْ قَالَ رَبُّكَ لِلْمَلَائِكَةِ إِنِّي جَاعِلٌ فِي الْأَرْضِ
خَلِيفَةً ۖ قَالُوا أَتَجْعَلُ فِيهَا مَنْ يُفْسِدُ فِيهَا
وَيَسْفِكُ الدِّمَاءَ وَنَحْنُ نُسَبِّحُ بِحَمْدِكَ
وَنُقَدِّسُ لَكَ ۖ قَالَ إِنِّي أَعْلَمُ مَا لَا تَعْلَمُونَ ﴿30﴾

(30) ఇంకా మీ ప్రభువు దూతలతో “నేను భూమిపై ఒక ఖలీఫా (ప్రతినిధి)ని సృష్టించబోతున్నాను” అని చెప్పినప్పుడు వారు, “భూమిలో కల్లోలం సృష్టించే, రక్తపాతానికి పాల్పడే ప్రతినిధిని ఎందుకు పుట్టిస్తున్నావు? మేము నీ ఘనతను, పరిశుద్ధతను కొనియాడుతున్నాము కదా!” అన్నారు. “నేను ఎరిగిన దానిని మీరెరుగరు'' అని అల్లాహ్ సెలవిచ్చాడు.

30. అల్లాహ్ తాను భూమిపై ఒక ప్రతినిధిని సృష్టించబోతున్నానని తెలిపినపుడు, దైవదూతలు, “అతడు భూమిపై కల్లోలం, తిరుగుబాటు లేవదీస్తాడు. రక్తపాతానికి ఒడిగడతాడుగదా” అన్నారు. నేనెరిగిన దానిని మీరెరుగరు అని అల్లాహ్ జవాబిచ్చాడు. దైవదూతలు ఖలీఫాని ఎరుగరు. కాబట్టి కల్లోలం రేపుతాడని భావించారు. ఖలీఫాని అల్లాహ్ ఎరుగును. అతడు కల్లోలం వ్యాపింపజేయడని అల్లాహ్‌కు తెలుసు. ఎందుకంటే ఖలీఫా సంఘానికి నాయకుడు. అతడు సంఘం ఎదుట దైవాజ్ఞల్ని వివరిస్తాడు. పూర్తి సంఘం అతడికి విధేయత చూపుతుంది. కాబట్టి ఖలీఫా మరియు సంఘం దైవాదేశాల్ని పాలిస్తారు. దైవ చట్టానికి అనుగుణంగా జీవితం గడుపుతారు. మరి అలాంటప్పుడు కల్లోలం ఎందుకు రేగుతుంది?

హజ్రత్ ముహమ్మద్ (స), దైవప్రవక్త మరియు సంఘానికి నాయకులు. ఆయన (స) ప్రజలను ఖుర్ఆన్, హదీసుల చట్టంపై నడిపారు. దైవకృప వల్ల అన్ని వైపులా శాంతీ, రక్షణ ఏర్పడ్డాయి. కల్లోలం, తిరుగుబాటు మచ్చుకైనా లేకుండా పోయాయి. ఆయన (స) తర్వాత హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ (రజి), ముస్లింల ఖలీఫా అయ్యారు. ఆయన కూడ ఖుర్ఆన్ హదీసుల బోధనల ప్రకారం తానూ నడిచారు. ముస్లింలనూ నడిపారు. అన్ని వైపులా న్యాయం, సమానత్వం వెల్లివెరిసింది. ఆయన తర్వాత హజ్రత్ ఉమర్ ఫారూఖ్ (రజి) ముస్లింల అమీరు అయ్యారు. ఆయనతో పాటు ముస్లింలందరూ దైవచట్టాన్ని అమలు చేశారు. అందువల్ల అన్నిచోట్ల శాంతీ, సుఖాలు వర్ధిల్లాయి. ఎక్కడా ఎటువంటి కలతలు, కల్లోలాలు సంభవించలేదు. మనకు ఖలీఫా గానీ, అమీరుగానీ లేనప్పుడు, అల్లాహ్ మన జీవితానికి అందించిన వ్యవస్థా విధానం ఏదీ లేనప్పుడు కలతలు, కలహాలు జరగటం సహజమేకదా! అందుకు

وَعَلَّمَ اٰدَمَ الْاَسْمَآءَ كُلَّهَا ثُمَّ عَرَضَهُمْ عَلَى الْمَلٰٓئِكَةِ ۙ فَقَالَ اَنْۢبِـُٔوْنِىْ بِاَسْمَآءِ هٰٓؤُلَآءِ اِنْ كُنْتُمْ صٰدِقِيْنَ ﴿31﴾

(31) అల్లాహ్ ఆదమ్‌కు అన్ని వస్తువుల పేర్లను నేర్పాడు. తరువాత వాటిని దూతల ఎదుట ఉంచి, "మీరే గనక సత్యవంతులయితే ఆ వస్తువుల పేర్లను తెలుపండి" అన్నాడు.

قَالُوْا سُبْحٰنَكَ لَا عِلْمَ لَنَآ اِلَّا مَا عَلَّمْتَنَا ؕ اِنَّكَ اَنْتَ الْعَلِيْمُ الْحَكِيْمُ ﴿32﴾

(32) ఆ దైవదూతలందరూ పలికారు, "ఓ అల్లాహ్! నీవు పవిత్రుడవు. నీవు మాకు ఎంతగా నేర్పించావో అంతే జ్ఞానం మాకు ఉంది. నిస్సందేహంగా నీవే అన్నీ ఎరిగినవాడివి, ఉపాయశాలివి.

قَالَ يٰٓاٰدَمُ اَنْۢبِئْهُمْ بِاَسْمَآئِهِمْ ۚ فَلَمَّآ اَنْۢبَاَهُمْ بِاَسْمَآئِهِمْ ۙ قَالَ اَلَمْ اَقُلْ لَّكُمْ اِنِّىْٓ اَعْلَمُ غَيْبَ السَّمٰوٰتِ وَالْاَرْضِ ۙ وَاَعْلَمُ مَا تُبْدُوْنَ وَمَا كُنْتُمْ تَكْتُمُوْنَ ﴿33﴾

(33) ఆ వస్తువుల పేర్లను తెలుపమని అల్లాహ్ ఆదమ్‌తో అన్నాడు. ఆదమ్ వాటి పేర్లను తెలుపగా అల్లాహ్ పలికాడు : నేను భూమి ఆకాశాల అగోచర వస్తువులన్నింటినీ ఎరుగుదునని, మీరు బహిరంగపరిచేవీ, మీరు దాచి ఉంచేవీ అన్నింటినీ ఎరుగుదునని నేను మీకు ముందే చెప్పలేదా!

స్పష్టమయిన నిదర్శనం, ఇస్లాంకు పూర్వం, దైవప్రవక్త (స)కు పూర్వం కలతలు, కల్లోలాలు, హత్యలూ, అరాచకాలు విచ్చలవిడిగా కొనసాగాయి. మద్యపానం, వ్యభిచారం సర్వసామాన్యమై ఉండేవి. దైవప్రవక్త (స) ప్రవక్తగా వచ్చి, ఇస్లాం చట్ట విధానాన్ని నడిపించగా అన్నివైపులా శాంతీ, రక్షణ వెల్లివిరిసాయి. చెడులు అంతమై మేళ్ళు సర్వవ్యాప్తం అయ్యాయి. ఈనాడు మనకు ఒక అమీరు (నాయకుడు) ఉండాలి. అతడు మనల్ని దైవాదేశం పైన నడపాలి. మనం ఇస్లామీ చట్టంపై నడవగలగాలి. అలా జరిగితే (ఇన్షాఅల్లాహ్) దైవ చిత్తమయితే ఎటుచూసినా దైవకారుణ్యమే కారుణ్యం కానవస్తుంది.

ఈనాడు మనం స్వేచ్ఛా జీవితం గడుపుతున్నాం. మనకు ఒక అమీరు లేదు. మన జీవితం ఖుర్ఆన్ హదీసుల ప్రకారమూ లేదు. మన జీవితంలో స్వార్థం ఉంది. మన కోరికలున్నాయి. ప్రాపంచిక ఆచారాలూ రివాజులూ ఉన్నాయి.

ఇటువంటి జీవితం సరికాదు. దీన్నుండి, మనం తౌబా చేయాలి. దైవప్రవక్త (స) ఆదేశించారు, "ముగ్గురు ముస్లింలు ఒక నగరంలో గాని, ఒక అడవిలో గానీ ఉంటే తమలో ఒకరిని అమీరుగా చేసుకోవాలి." (సహీహ్ ఇబ్నె హిబ్బాన్-సం.1, పేజి-14)

ఇంకా దైవచట్టం ప్రకారం అమీరుకు లోబడి జీవితం గడిపితే ఇన్షాఅల్లాహ్ ఎటు చూసినా శాంతీ సుఖమూ ఉంటాయి. సంఘ జీవితంలో శాంతి ఉంది. విశృంఖల జీవితంలో కల్లోలం ఉంది.

31. విజ్ఞానం ఆవశ్యకత, శ్రేష్ఠతల ప్రాముఖ్యతను దైవప్రవక్త (స) నొక్కి వక్కాణించారు. విద్యార్జన ప్రతి ముస్లింపై విధిగా ఉంది. చెప్పడానికి, ఆచరించటానికి పూర్వం విద్య అవసరం. ఏం చెప్పాలి? ఏం ఆచరించాలి? కనుక అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హుడు ఎవరూ లేరని తెలుసుకోండి. (సహీహ్ బుఖారీ – కితాబుల్ ఇల్మ్).

నిస్సందేహంగా ఉలమా (విద్వాంసులు) ప్రవక్తల వారసులు. ఎవరియితే విద్యార్జన కోసం బయలుదేరుతారో

| | |
|---|---|
| (34) ఆదమ్‌కు సజ్దా చేయమని మేము దూతలను ఆదేశించినప్పుడు వారందరూ సజ్దాలో (సాష్టాంగ) పడిపోయారు. కాని ఇబ్లీస్ తిరస్కరించాడు. అహంకారంతో తిరస్కారులలో చేరిపోయాడు. | وَاِذۡ قُلۡنَا لِلۡمَلٰٓئِكَةِ اسۡجُدُوۡا لِاٰدَمَ فَسَجَدُوۡٓا اِلَّاۤ اِبۡلِيۡسَؕ اَبٰى وَاسۡتَكۡبَرَ وَكَانَ مِنَ الۡكٰفِرِيۡنَ ﴿34﴾ |

(బుఖారీ) వారికి అల్లాహ్ స్వర్గమార్గం సులభం చేశాడు (బుఖారీ). "వెళ్ళు, నీ భార్యాపిల్లలకు, ఇంటిలోని వారికి విద్య నేర్పించు" అని దైవప్రవక్త (స) మాకు ఆదేశించారని హజ్రత్ మాలిక్ ఇబ్నుల్ హువైరిస్ అన్నారు. (సహీహ్ బుఖారీ – హ.నెం. 5549)

దైవప్రవక్త (స) సెలవిచ్చారు, "తన బానిస స్త్రీకి విద్యనేర్పి, మంచీ మర్యాద నేర్పి, ఆ తర్వాత ఆమెకు స్వేచ్ఛనిచ్చి, ఆమెను వివాహం చేసుకున్న వ్యక్తికి రెండు విధాల పుణ్యం లభిస్తుంది" (ఒకటి స్వేచ్ఛ ప్రసాదించి, పెళ్ళి చేసుకున్నందుకు, మరొకటి విద్య నేర్పినందుకు). (బుఖారీ – హ.నెం. 2358) సహాబాలు విద్యకు ప్రాధాన్యం ఇచ్చేవారు. వారూ విద్యను అభ్యసించేవారు. తమ భార్యాబిడ్డలకూ విద్య నేర్పేవారు. తమ సేవకురాళ్ళకూ, విద్య నేర్పేవారు. అల్లాహ్ సృష్టితాలలో దైవదూతలు, జిన్నులు మరియు మానవులు ప్రముఖ ప్రాణులు. వీరిలో ఉత్తమ ప్రాణులు ఎవరు? అన్న ప్రశ్న తలయెత్తగా అల్లాహ్ వారికి ఒక పరీక్ష పెట్టాడు. అది విద్యాజ్ఞానానికి సంబంధించినది. అల్లాహ్ దైవదూతలకు ఆ వస్తువుల పేర్లను అడగ్గా వారు చెప్పలేకపోయారు. వారికి ఆ వస్తువులకు సంబంధించిన జ్ఞానం లేదు మరి!

ఆదమ్‌ను ఆ వస్తువుల పేర్లు చెప్పమన్నప్పుడు వెంటనే ఆ వస్తువుల పేర్లను తెలిపారు. ఇలా ఆదమ్ విజ్ఞానం కారణంగా ప్రాణులందరిలోకెల్లా శ్రేష్ఠునిగా నిర్ణయించబడ్డారు.

కాబట్టి శ్రేష్ఠత, ఉత్తమ స్థానం జ్ఞానం కారణంగానే లభించింది. విద్య కారణంగానే దైవదూతలకన్నా శ్రేష్ఠులుగా, విద్య కారణంగానే జిన్నాతులకంటే శ్రేష్ఠులుగా పరిగణింపబడ్డారు. ఈ సంఘటన ఖుర్‌ఆన్‌లో పలుచోట్ల పలుమార్లు ప్రస్తావించబడింది. ఖుర్‌ఆన్ 1400 వందల ఏళ్ళ నుండి మన వద్ద ఉంది. వాస్తవానికి మిగతా అందరికన్నా ముస్లింలు విద్యా రంగంలో ముందు ఉండవలసింది. ప్రపంచంలోని అన్ని కళలలో అందరికీ ఆచార్యులు కావలసింది.

నేటికయినా ముస్లింలు విద్య వైపు శ్రద్ధవహించి 100 శాతం విద్యారంగంలో ప్రవేశించినట్లయితే ఇన్షాఅల్లాహ్ 20, 25 సంవత్సరాలలో ముస్లింలు ప్రపంచానికి ఇమామ్‌లు కాగలుగుతారు.

క్రైస్తవులు భారతదేశంలో 3 శాతమే ఉన్నారు. కాని 40 శాతం విద్యా సంస్థలు వారి అధీనంలో ఉన్నాయి. మంచి స్కూళ్ళు, కాలేజీలు వాళ్ళు నడుపుతున్నారు. మనం ముస్లింలం. జనాభాలో 20 శాతం ఉన్నాం. కాని విద్య అక్షరాస్యతలో చాలా వెనుకబడి ఉన్నాం. అంటే మెజారిటీ ముస్లింలు నిరక్షరాస్యులు. ఇంతపెద్ద సంఖ్యలో విద్యాగంధం సోకని జాతి ఏవిధంగా విజయం సాధించగలుగుతుంది? ఏవిధంగా ప్రపంచంలో గౌరవం పొందగలుగుతుంది?

దైవప్రవక్త (స) కాలంలో 100 శాతం ముస్లింలు అక్షరాస్యులు పిల్లలూ, వృద్ధులూ, యువకులూ, స్త్రీలు కూడా ఉన్నారు. అప్పటి తిరస్కారులు 95 శాతం అజ్ఞానులు. ఈనాడు ముస్లింలు 100 శాతం అక్షరాస్యత సాధించవలసిన అవసరం ఉంది.

ధార్మిక విద్య, ప్రాపంచిక విద్య రెండు రకాల విద్యనూ అభ్యసించాలి. మనకు ధార్మికతా కావాలి, ప్రాపంచికతా కావాలి.

وَقُلْنَا يٰۤاٰدَمُ اسْكُنْ اَنْتَ وَزَوْجُكَ الْجَنَّةَ وَكُلَا مِنْهَا رَغَدًا حَيْثُ شِئْتُمَا ۖ وَلَا تَقْرَبَا هٰذِهِ الشَّجَرَةَ فَتَكُوْنَا مِنَ الظّٰلِمِيْنَ ﴿35﴾

(35) ఆదమ్ (అ)తో మేము పలికాము : "నీవూ నీ భార్యా స్వర్గంలో ఉండండి. మీ ఇష్టం వచ్చినచోట బాగా తినండి, కాని ఆ చెట్టు దరిదాపులకు వెళ్ళకండి లేదంటే మీరు దుర్మార్గులలో చేరిపోగలరు.

فَاَزَلَّهُمَا الشَّيْطٰنُ عَنْهَا فَاَخْرَجَهُمَا مِمَّا كَانَا فِيْهِ ۖ وَقُلْنَا اهْبِطُوْا بَعْضُكُمْ لِبَعْضٍ عَدُوٌّ ۚ وَلَكُمْ فِى الْاَرْضِ مُسْتَقَرٌّ وَّمَتَاعٌ اِلٰى حِيْنٍ ﴿36﴾

(36) కాని షైతాను వారిని ఏమార్చాడు. వారిని అక్కడ్నించి తొలగించాడు. "దిగిపోండి, మీరు పరస్పరం శత్రువులు, ఒక నిర్ణీతకాలం వరకు మీరు భూమిపై ఉండి, ప్రయోజనం పొందాలి."

فَتَلَقّٰۤى اٰدَمُ مِنْ رَّبِّهٖ كَلِمٰتٍ فَتَابَ عَلَيْهِ ۗ اِنَّهٗ هُوَ التَّوَّابُ الرَّحِيْمُ ﴿37﴾

(37) ఆదమ్ (అ) తన ప్రభువు నుండి దుఆ చేసే కొన్ని వాక్యాలను నేర్చుకున్నారు. అల్లాహ్ ఆయన తౌబా (పశ్చాత్తాపాన్ని) అంగీకరించాడు. నిస్సందేహంగా ఆయన తౌబా స్వీకరించేవాడూ, కరుణించేవాడూను.

34. అల్లాహ్, ఆదమ్‌ను ఖలీఫాగా చేసినట్లు విద్యా భాగ్యంతో సుసంపన్నం చేసినట్లు గత ఆయత్‌లలో వివరించబడింది. ఇప్పుడు ఈ ఆయత్‌లలో ఆదమ్‌కు సజ్దా చేయమని అల్లాహ్ దూతలకు ఆదేశించిన విషయం తెలియచేయబడుతోంది. దీనిని బట్టి మానవుని శ్రేష్ఠత, ఆధిక్యత వెల్లడి అవుతోంది. దూతలు ఆదమ్‌కు చేసిన సజ్దా ఆరాధనా పూర్వకమయింది కాదు. అది వినయ విధేయతలతో కూడిన అభివాదమే. అలా చేయటం ఆరంభ కాలంలో ధర్మసమ్మతమైనది. ఇప్పుడు మాత్రం సమ్మతం కాదు. ఇప్పుడు అల్లాహ్‌కు తప్ప ఇతరులెవ్వరికీ ఏ విధమయిన సజ్దా అయినా చేయకూడదు.

36) ఒకసారి ఆదమ్ (అ) మరియు మూసా (అ) కలుసుకున్నారు. మూసా (అ) ఆదమ్ (అ)ను అడిగారు. "అందర్నీ కష్టాలపాలుచేసి, స్వర్గం నుంచి తొలగింపజేసింది తమరే కదూ?" అందుకు మూసా (అ) అన్నారు – "నీవు మూసా (అ)వి కదూ! అల్లాహ్ తన ప్రవక్తగా చేసి తనకు ప్రియతమునిగా చేసుకున్నది నిన్నేగదూ, నీపై తౌరాత్ (గ్రంథాన్ని) అవతరింపజేశాడు." హజ్రత్ మూసా (అ) అన్నారు, "అవును, నిజమే." ఆదమ్ (అ) అడిగారు, "నీవు తౌరాత్‌లో, అల్లాహ్ ఈ విషయాన్ని నా జాతకంలో నేను పుట్టక మునుపే రాసేశాడని చదవలేదా?"

మూసా (అ) అన్నారు, "అవును". (ఈ విషయం తౌరాత్‌లో ఉంది). దైవప్రవక్త (స) సెలవిచ్చారు, "ఈవిధంగా జరిగిన సంవాదనలో మూసా (అ)దే పైచేయి అయింది." (బుఖారీ)

ఇప్పటి వరకు ఆయత్‌ల వివరణ :

ఆయత్ నెం. 1 నుండి 39 వరకు ఉపోద్ఘాతం. ఇందులో ముత్తఖీలు, తిరస్కారులు, మునాఫిక్‌లు, యూదుల ప్రస్తావన ఉంది. ఆదమ్ (అ) ప్రాతినిధ్యంతో అసూయతో కూడిన షైతాను వ్యతిరేకత వరకు ఈ ఉపోద్ఘాతం పూర్తి అయింది. దైవదూతలు ఆదమ్ ప్రాతినిధ్యాన్ని వ్యతిరేకించటం, ఆక్షేపణకు జవాబు దొరికాక సంతృప్తి చెందటం, దైవప్రవక్త (స) ఆహ్వానం, సందేశంలోని కొన్ని అంశాలు గ్రహించని కారణంగా ఆరంభంలో ఆయన (స) దైవదౌత్యం (రిసాలత్) విషయంలో, వ్యతిరేకించిన వారి వ్యతిరేకతకు సమాధానం. కాని వారు సహృదయులు, ధర్మనిరతి గలవారు. అసూయాపరులు, మంకుపట్టు గలవారు కాదు. అందువలన అసలు వాస్తవం తేట తెల్లం కాగానే ఆయన (స)కు సహాయకులు అయి, సమర్థించారు.

قُلْنَا اهْبِطُوا مِنْهَا جَمِيعًا ۖ فَإِمَّا يَأْتِيَنَّكُم
مِّنِّي هُدًى فَمَن تَبِعَ هُدَايَ فَلَا خَوْفٌ عَلَيْهِمْ
وَلَا هُمْ يَحْزَنُونَ ﴿38﴾

(38) "మీరంతా ఇక్కడ్నించి వెళ్ళిపోండి. మీ దగ్గరకు నా హితబోధ వచ్చినప్పుడల్లా దాన్ని అనుసరించే వారికి ఎటువంటి భయమూ, విచారమూ ఉండవు" అని మేము చెప్పాము.

وَالَّذِينَ كَفَرُوا وَكَذَّبُوا بِآيَاتِنَا أُولَٰئِكَ أَصْحَابُ
النَّارِ ۖ هُمْ فِيهَا خَالِدُونَ ﴿39﴾

ع 4 10 4

(39) మరి తిరస్కరించేవారూ, మా వాక్యాలను ధిక్కరించే వారు నరకవాసులు, వారు శాశ్వతంగా అందులోనే ఉంటారు.

يَا بَنِي إِسْرَائِيلَ اذْكُرُوا نِعْمَتِيَ الَّتِي أَنْعَمْتُ
عَلَيْكُمْ وَأَوْفُوا بِعَهْدِي أُوفِ بِعَهْدِكُمْ
وَإِيَّايَ فَارْهَبُونِ ﴿40﴾

(40) ఓ ఇస్రాయీలు సంతతివారలారా! మీపై నా అనుగ్రహాన్ని గుర్తుచేసుకోండి. నాతో చేసుకున్న ఒప్పందాన్నీ, ప్రమాణాన్నీ పూర్తిచేయండి. అలా చేస్తే నేను మీకు చేసిన వాగ్దానాన్ని నెరవేరుస్తాను. నాకు భయపడండి.

తద్భిన్నంగా, వంశం, అధికారం కారణంగా వచ్చిన దర్పం, గర్వం, లేదా అసూయ కారణంగా దైవప్రవక్త (స) ను వ్యతిరేకించిన యూదులు, ఖురైష్ నాయకులు వ్యతిరేకత, షైతాన్ వ్యతిరేకతకు నమూనా. షైతాను శత్రుత్వం, అసూయ ఎంత అధికంగా ఉన్నప్పటికీ ఆదమ్ (అ) ఔన్నత్యం పెద్దరికం, ఖిలాఫత్ చెక్కుచెదరలేదు. అదేవిధంగా యూదులు, ముష్రికుల వ్యతిరేకత, విరోధం ఉన్నప్పటికీ దైవప్రవక్త (స) ప్రవక్త పదవి, దైవదౌత్యం స్థిరంగా ఉన్నాయి. ఇంకా విజయం కూడా లభించింది అన్న విషయం ఆదమ్ (అ) వృత్తాంతం వల్ల స్పష్టం అవుతోంది. దైవదూతలను ఆదమ్ (అ) కు సజ్దా చేయమని అల్లాహ్ ఆదేశించినప్పుడు వెంటనే వారు సజ్దాలో పడిపోయిన ప్రస్తావన ఈ సంఘటనలో ఉంది. మానవుడు దైవదూతల వలెనే వెంటనే దైవాదేశాన్ని పాటించటం అల్లాహ్‌కు ఎంతో ఇష్టం. ఈ సంఘటనలో ఆదమ్ (అ) ప్రస్తావన ఉంది. అల్లాహ్ ఆదమ్ (అ) ను చెట్టు దరిదాపులకు పోవద్దని శాసించినప్పుడు వారు చెట్టు దగ్గరకు ఎందుకు వెళ్ళారు? ఆదమ్ (అ) మరియు హవ్వా (అ) తమ తప్పును అంగీకరించి తౌబా, ఇస్తగ్‌ఫార్ చేయగా అల్లాహ్ వారి తప్పును క్షమించాడు. మానవుడు తన తప్పును అంగీకరించడం అల్లాహ్‌కు ఎంతో ఇష్టం. తౌబా, ఇస్తగ్‌ఫార్ చేస్తే అల్లాహ్ క్షమించడానికి సిద్ధం.

అదేవిధంగా ఈ సంఘటనలో షైతాన్ ప్రస్తావన ఉంది. "నేను ఆజ్ఞాపించినప్పటికీ నీవు ఆదమ్ (అ) కు సజ్దా ఎందుకు చేయలేదు" అని అడిగినప్పుడు షైతాన్ తన తప్పును అంగీకరించలేదు. "నేను అధికుణ్ణి, యోగ్యుణ్ణి. ఆదమ్ (అ) విషయంలో నీ ఆదేశం నాకిష్టం లేదు" అన్నాడు. అందుకు అల్లాహ్ ఆగ్రహించాడు. శాపనార్థాలు పెట్టి ఆకాశాన్నుండి భూమిపైకి విసిరివేశాడు. మనిషి తప్పుచేసి, తన తప్పును ఒప్పుకోక, తప్పుమీద తప్పు చేస్తూ పోతే – అల్లాహ్‌కు ఇటువంటి షైతానీ స్వభావం నచ్చదు. ఈనాడు చాలామంది ముస్లింలు నమాజ్ చేయడం లేదు. ఈ విషయాన్ని వారి దృష్టికి తెచ్చినప్పటికీ నమాజ్ చేయరు. అంటే తప్పుమీద తప్పు చేస్తూ ఉన్నారు. ఇదీ షైతానీ చేష్ట.

40. గత ఆయత్‌లలో హజ్రత్ ఆదమ్ (అ) పై దైవానుగ్రహాల ప్రస్తావన ఉంది. ఇప్పుడు బనీ ఇస్రాయీల్‌కు ప్రసాదించబడిన మహాభాగ్యాలను ఉదాహరిస్తూ యూదులకు ఖుర్‌ఆన్‌ను, దైవప్రవక్త (స) ను విశ్వసించమని

وَاٰمِنُوْا بِمَآ اَنْزَلْتُ مُصَدِّقًا لِّمَا مَعَكُمْ وَلَا
تَكُوْنُوْٓا اَوَّلَ كَافِرٍۢ بِهٖ وَلَا تَشْتَرُوْا بِاٰيٰتِىْ ثَمَنًا
قَلِيْلًا ۡ وَّاِيَّاىَ فَاتَّقُوْنِ ﴿41﴾
وَلَا تَلْبِسُوا الْحَقَّ بِالْبَاطِلِ وَتَكْتُمُوا الْحَقَّ
وَاَنْتُمْ تَعْلَمُوْنَ ﴿42﴾
وَاَقِيْمُوا الصَّلٰوةَ وَاٰتُوا الزَّكٰوةَ وَارْكَعُوْا مَعَ
الرّٰكِعِيْنَ ﴿43﴾
اَتَاْمُرُوْنَ النَّاسَ بِالْبِرِّ وَتَنْسَوْنَ اَنْفُسَكُمْ
وَاَنْتُمْ تَتْلُوْنَ الْكِتٰبَ ؕ اَفَلَا تَعْقِلُوْنَ ﴿44﴾
وَاسْتَعِيْنُوْا بِالصَّبْرِ وَالصَّلٰوةِ ؕ وَاِنَّهَا لَكَبِيْرَةٌ
اِلَّا عَلَى الْخٰشِعِيْنَ ۙ ﴿45﴾
الَّذِيْنَ يَظُنُّوْنَ اَنَّهُمْ مُّلٰقُوْا رَبِّهِمْ وَاَنَّهُمْ اِلَيْهِ
رٰجِعُوْنَ ﴿46﴾ ع 5 7 5
يٰبَنِىْٓ اِسْرَآءِيْلَ اذْكُرُوْا نِعْمَتِىَ الَّتِىْٓ اَنْعَمْتُ
عَلَيْكُمْ وَاَنِّىْ فَضَّلْتُكُمْ عَلَى الْعٰلَمِيْنَ ﴿47﴾
وَاتَّقُوْا يَوْمًا لَّا تَجْزِىْ نَفْسٌ عَنْ نَّفْسٍ شَيْــًٔا
وَّلَا يُقْبَلُ مِنْهَا شَفَاعَةٌ وَّلَا يُؤْخَذُ مِنْهَا عَدْلٌ
وَّلَا هُمْ يُنْصَرُوْنَ ﴿48﴾

(41) మరియు మీ గ్రంథాలను ధృవీకరిస్తూ నాచే అవతరింపబడిన గ్రంథాన్ని విశ్వసించండి. ఇంకా మీ గ్రంథాన్ని ధృవీకరించే ఈ గ్రంథం అంటే ఖుర్ఆన్‌ను విశ్వసించండి, దాన్ని తిరస్కరించడంలో తొందరపడకండి, కొద్ది మూల్యం కోసం నా ఆయత్‌లను అమ్మకండి. నాకే భయపడండి. (42) సత్యాన్ని అసత్యంతో కలగలపకండి. తెలిసీ సత్యాన్ని దాచకండి. (43) నమాజును స్థాపించండి. జకాత్‌ను చెల్లించండి, ఇంకా రుకూ చేసేవారితో రుకూ చేయండి. (44) మీరు ఇతరులకైతే సత్కార్యానికి ఆజ్ఞాపిస్తారు. కాని మిమ్మల్ని మీరు విస్మరిస్తారేమిటి? మీరు దైవగ్రంథాన్ని (తౌరాత్) పఠిస్తారు. అయినా మీరు బుద్ధిని ఉపయోగించరే! (45) ఇంకా సహనం మరియు నమాజ్ ద్వారా సహాయం పొందండి. నిస్సందేహంగా ఈ పని కష్టతరమే. కాని అల్లాహ్‌కు భయపడే వారికోసం మాత్రం కష్టతరం కాదు. (46) ఎందుకంటే తాము తమ ప్రభువును కలుసుకోబోతున్నామనీ, ఆయన వైపునకే మరలిపోనున్నామనీ వారికి తెలుసు. (47) యూదులారా! నేను మీకు చేసిన ఉపకారాన్ని, మీకు ప్రపంచ ప్రజలందరిలోకెల్లా శ్రేష్ఠులుగా చేసిన విషయాన్ని గుర్తు చేసుకోండి. 48) ఇంకా ఎవరూ ఎవరికీ సహాయపడలేని, ఎవరి సిఫారసూ చెల్లని, శిక్షకు బదులుగా పరిహారం అంగీకరించబడని, వారికి ఎక్కడి నుండీ సహాయం లభించని ఆ దినానికి భయపడండి.

وَاِذْ نَجَّيْنٰكُمْ مِّنْ اٰلِ فِرْعَوْنَ يَسُوْمُوْنَكُمْ
سُوْٓءَ الْعَذَابِ يُذَبِّحُوْنَ اَبْنَآءَكُمْ وَيَسْتَحْيُوْنَ
نِسَآءَكُمْ ؕ وَفِىْ ذٰلِكُمْ بَلَآءٌ مِّنْ رَّبِّكُمْ
عَظِيْمٌ ﴿49﴾

(49) ఇంకా మిమ్మల్ని కఠినంగా బాధిస్తూ మీ మగ పిల్లలను వధిస్తూ, ఆడపిల్లలను విడిచిపెట్టేవాడు అయిన ఫిరౌన్ మనుషుల నుండి మీకు విమోచనం కల్పించాము. ఈ విపత్తు నుండి విముక్తి మీ ప్రభువు దయవల్లనే లభించింది.

وَإِذْ فَرَقْنَا بِكُمُ الْبَحْرَ فَأَنجَيْنَاكُمْ وَأَغْرَقْنَا
آلَ فِرْعَوْنَ وَأَنتُمْ تَنظُرُونَ ﴿50﴾
وَإِذْ وَاعَدْنَا مُوسَىٰ أَرْبَعِينَ لَيْلَةً ثُمَّ اتَّخَذْتُمُ
الْعِجْلَ مِن بَعْدِهِ وَأَنتُمْ ظَالِمُونَ ﴿51﴾
ثُمَّ عَفَوْنَا عَنكُم مِّن بَعْدِ ذَٰلِكَ لَعَلَّكُمْ
تَشْكُرُونَ ﴿52﴾
وَإِذْ آتَيْنَا مُوسَى الْكِتَابَ وَالْفُرْقَانَ لَعَلَّكُمْ
تَهْتَدُونَ ﴿53﴾

(50) ఇంకా మీ కోసం సముద్రాన్ని చీల్చి దారి చేశాము. సముద్రాన్ని దాటించాము. ఫిరౌను, అతని సైన్యాన్ని మీరు చూస్తుండగానే ముంచి వేశాము. (51) మరియు హజ్రత్ మూసా (అ)కు 40 రాత్రుల వాగ్దానం చేశాము. తర్వాత మీరు ఆవు దూడను ఆరాధించసాగారు. దుర్మార్గులయిపోయారు. (52) కాని (ఈ తప్పు చేసినా) మీరు కృతజ్ఞులవుతారని మేము మిమ్మల్ని క్షమించాము. (53) మరియు మేము హజ్రత్ మూసా (అ)కు మీ మార్గదర్శకత్వానికి గ్రంథం మరియు మహిమలను ఇచ్చాము.

పిలుపు ఇవ్వబడుతోంది. హజ్రత్ ముహమ్మద్ (స) ప్రవక్తగా వచ్చినప్పుడు మీరు ఆయన్ని విశ్వసిస్తామని, ఆయనకు తోడ్పడతామని, ప్రాపంచిక భోగలాలసతకు, అసూయకు లోనయి ఆయన దైవదౌత్యాన్ని తిరస్కరించం అని, ధర్మాన్ని అధర్మంతో ముడివెయ్యము, కలగాపులగం చేయము అనీ, తౌరాత్‌లో వాగ్దానం తీసుకోబడిందని గుర్తుచేయబడింది.

41 – 49. గత ఆయత్‌లలో ఖుర్‌ఆన్‌ను ముహమ్మద్ (స)ను విశ్వసించమని యూదులకు హితవు చెప్పబడుతోంది. మీరు ఎటువంటి మనుష్యులు? మీ మనుష్యులు కొందరు ముస్లింలు అవుతూ ఉంటే ఇస్లాం సత్యధర్మం అని, ముహమ్మద్ (స) సత్యవంతుడయిన ప్రవక్త అనీ, ఇస్లాంపై నిలకడగా ఉండండి అనీ అంటారు. మరి స్వయంగా, మీరు ఎందుకు విశ్వసించరు? అని ఇప్పుడు యూదు పండితులను గద్దించడం జరుగుతోంది.

వాస్తవానికి మీరు తౌరాతును చదువుతారు. తౌరాత్‌లో "హజ్రత్ ముహమ్మద్ (స) దైవప్రవక్త" అని స్పష్టంగా ప్రకటించబడింది. రేపు తుదిదినం నాడు, మీరు అల్లాహ్‌కు ఏమని సమాధానమిస్తారు? అక్కడ మీ సహాయకుడు అంటూ ఎవరూ ఉండరు.

49 – 54. ఇంతకు పూర్వపు ఆయత్‌లలో యూదులను మందలించడం జరిగింది. ఈ ఆయత్‌లలో వివరంగా అనుగ్రహాల ప్రస్తావన ఉంది. ఫిరౌను యూదులను ఎంతో హింసించాడు. యూదుల కుమారుల్ని పుట్టగానే తల్లిదండ్రుల ఎదుటే వధించేవాడు. ఆడపిల్ల పుడితే మాత్రం సజీవంగా విడిచిపెట్టేవాడు. ఎందుకంటే వారు పెద్దవారయ్యాక ఫిరౌనుకు ఊడిగం చెయ్యాలని. అల్లాహ్ యూదుల కోసం సముద్రంలో దారిచేసి వారిని దాటించాడు. తౌబా చేసిన మీదట వారి బహుదైవత్వాన్ని క్షమించివేశాడు.

ఇంతకు పూర్వపు ఆయత్‌లలో బనీ ఇస్రాయీల్ వారిపై అల్లాహ్ అనుగ్రహాల ప్రస్తావన ఉంది. ఇది ఈ ఆయత్‌లలో యూదులు అనుగ్రహాలకు జవాబుగా కృతజ్ఞతకు బదులు అవిధేయతతో తలబిరుసుతనంతో ఇచ్చారు.

తూర్ కొండ నుండి హజ్రత్ మూసా (అ) గ్రంథంతో తిరిగి వచ్చినప్పుడు బనీ ఇస్రాయీల్ వారు ఇదెలా సాధ్యం? అని అభ్యంతరం చెప్పారు. అందుకు అల్లాహ్ బనీ ఇస్రాయీల్‌కు చెందిన 70 మందిని తూర్ కొండకు తీసుకురమ్మని మూసా (అ)ను ఆదేశించాడు. హజ్రత్ మూసా (అ) 70 మందిని తీసుకుని తూర్ కొండ పైకి

(54) మూసా (అ) తన జాతి వారితో, మీరు దూడను దైవంగా చేసుకొని మీపై మీరు దౌర్జన్యం చేసుకున్నారు. కనుక మిమ్మల్ని పుట్టించిన వాని ఎదుట పశ్చాత్తాపపడండి. ఈ అపరాధానికి పాల్పడిన మీలోని వారిని చంపండి. అల్లాహ్ సమక్షంలో మీకు మేలు దీని ద్వారానే జరుగుతుంది. మరి ఆయన మీ తౌబాను అంగీకరించాడు. ఆయన క్షమించేవాడూ, కరుణించేవాడూను.

(55) "ఓ మూసా! మేము అల్లాహ్‌ను కళ్ళారా చూడనిదే విశ్వసించము" అని మీరు అన్నప్పుడు (ఈ అపరాధానికి) మీపై పిడుగుపడింది. మీరు చూస్తూ ఉండిపోయారు. (56) మీరు మరణించిన తర్వాత మేము మిమ్మల్ని తిరిగి బ్రతికించాము. మీరు కృతజ్ఞులు కావాలని. (57) మేము మీపై మబ్బును నీడగా చేశాము. మీపై మన్ వ సల్వాను అవతరింపజేశాము. (ఇంకా ఇలా చెప్పాము), మాచే ఇవ్వబడిన పరిశుద్ధ వస్తువులను తినండి. వారు మాకెటువంటి నష్టమూ కలిగించలేదు. తమకు తామే నష్టం కలిగించుకున్నారు.

(58) మేము మీతో అన్నాము, "ఆ ఊరిలో ప్రవేశించండి, ఎక్కడ నుండయినా, ఏదయినా తినండి, సాష్టాంగపడుతూ ప్రవేశించండి. తౌబా ఇస్తగ్‌ఫార్ చేస్తూ ఉండండి. అలాచేస్తే మీ పాపాలు క్షమించబడతాయి. ఇంకా సత్కార్యాలు చేసేవారికి మరింత ఎక్కువగా ఇస్తాము.

وَاِذۡ قَالَ مُوۡسٰى لِقَوۡمِهٖ يٰقَوۡمِ اِنَّكُمۡ ظَلَمۡتُمۡ
اَنۡفُسَكُمۡ بِاتِّخَاذِكُمُ الۡعِجۡلَ فَتُوۡبُوۡۤا اِلٰى
بَارِئِكُمۡ فَاقۡتُلُوۡۤا اَنۡفُسَكُمۡؕ ذٰلِكُمۡ خَيۡرٌ لَّكُمۡ
عِنۡدَ بَارِئِكُمۡؕ فَتَابَ عَلَيۡكُمۡؕ اِنَّهٗ هُوَ
التَّوَّابُ الرَّحِيۡمُ ﴿54﴾
وَاِذۡ قُلۡتُمۡ يٰمُوۡسٰى لَنۡ نُّؤۡمِنَ لَـكَ حَتّٰى نَرَى اللّٰهَ
جَهۡرَةً فَاَخَذَتۡكُمُ الصّٰعِقَةُ وَاَنۡتُمۡ تَنۡظُرُوۡنَ ﴿55﴾
ثُمَّ بَعَثۡنٰكُمۡ مِّنۡۢ بَعۡدِ مَوۡتِكُمۡ لَعَلَّكُمۡ
تَشۡكُرُوۡنَ ﴿56﴾
وَظَلَّلۡنَا عَلَيۡكُمُ الۡغَمَامَ وَاَنۡزَلۡنَا عَلَيۡكُمُ
الۡمَنَّ وَالسَّلۡوٰىؕ كُلُوۡا مِنۡ طَيِّبٰتِ مَا
رَزَقۡنٰكُمۡؕ وَمَا ظَلَمُوۡنَا وَلٰـكِنۡ كَانُوۡۤا اَنۡفُسَهُمۡ
يَظۡلِمُوۡنَ ﴿57﴾
وَاِذۡ قُلۡنَا ادۡخُلُوۡا هٰذِهِ الۡقَرۡيَةَ فَكُلُوۡا مِنۡهَا
حَيۡثُ شِئۡتُمۡ رَغَدًا وَّادۡخُلُوا الۡبَابَ سُجَّدًا
وَّقُوۡلُوۡا حِطَّةٌ نَّغۡفِرۡ لَـكُمۡ خَطٰيٰكُمۡؕ وَسَنَزِيۡدُ
الۡمُحۡسِنِيۡنَ ﴿58﴾

వెళ్ళారు. ఉపవాసం పాటించమని పరిశుద్ధంగా ఉండాలని వారికి చెప్పారు. జాతివారు హ్రజత్ మూసా (అ)తో "మేము కూడా అల్లాహ్‌కు మీకూ జరిగే సంభాషణ వినగోరుతున్నామని తెలుపగా హ్రజత్ మూసా (అ) వారితో "సరే, మీరు అల్లాహ్ సంభాషణను వినవచ్చు" అన్నారు. మూసా (అ) తూర్ కొండను సమీపించగానే ఆయనపై మేఘం ఆవరించింది. ఆ కొండను కూడ ఆచ్ఛాదితం చేసింది.

మూసా (అ) జాతివారు ఆయన్ను సమీపించడానికి మబ్బులో ముందుకు నడిచారు. జాతివారు అల్లాహ్ సంభాషణ విన్నారు. అల్లాహ్ మూసా (అ)కు కొన్ని విషయాలను ఆదేశిస్తున్నాడు. మరికొన్ని విషయాలను నిషేధిస్తున్నాడు. ఆ మబ్బు విడిపోయిన తర్వాత జాతి వారిని హ్రజత్ మూసా (అ) చూశారు. వారు మూసా (అ)తో

فَبَدَّلَ الَّذِيْنَ ظَلَمُوْا قَوْلًا غَيْرَ الَّذِيْ قِيْلَ لَهُمْ
فَاَنْزَلْنَا عَلَى الَّذِيْنَ ظَلَمُوْا رِجْزًا مِّنَ السَّمَآءِ
بِمَا كَانُوْا يَفْسُقُوْنَ ﴿59﴾ ع 6 13 6

59) తర్వాత ఆ దుర్మార్గులు వారికి చెప్పబడిన మాటను మార్చివేశారు. మేము కూడ ఆ దుర్మార్గులపై వారి దౌష్ట్యం, అవిధేయతల కారణంగా ఆకాశం నుండి శిక్షను అవతరింపచేశాము.

وَاِذِ اسْتَسْقٰى مُوْسٰى لِقَوْمِهٖ فَقُلْنَا اضْرِبْ
بِّعَصَاكَ الْحَجَرَ ؕ فَانْفَجَرَتْ مِنْهُ اثْنَتَا عَشْرَةَ
عَيْنًا ؕ قَدْ عَلِمَ كُلُّ اُنَاسٍ مَّشْرَبَهُمْ ؕ كُلُوْا
وَاشْرَبُوْا مِنْ رِّزْقِ اللّٰهِ وَلَا تَعْثَوْا فِى الْاَرْضِ
مُفْسِدِيْنَ ﴿60﴾

60) మరియు మూసా (అ) తన జాతి వారికోసం నీరు కావాలన్నప్పుడు మేము, "నీ కర్రతో రాయి మీద కొట్టు" అన్నాము. (మూసా (అ) తన లాఠీతో రాయి మీద కొట్టారు) అప్పుడు 12 ఊటలు ధారగా వెలువడ్డాయి. ప్రతి తెగవారు తమ తమ ఊటను గుర్తించారు. (మేము చెప్పాము) అల్లాహ్ ప్రసాదించిన ఆహారాన్ని తినండి, తాగండి, భూమిలో కల్లోలం వ్యాపింపచేయకండి.

وَاِذْ قُلْتُمْ يٰمُوْسٰى لَنْ نَّصْبِرَ عَلٰى طَعَامٍ وَّاحِدٍ
فَادْعُ لَنَا رَبَّكَ يُخْرِجْ لَنَا مِمَّا تُنْۢبِتُ الْاَرْضُ
مِنْۢ بَقْلِهَا وَقِثَّآئِهَا وَفُوْمِهَا وَعَدَسِهَا
وَبَصَلِهَا ؕ قَالَ اَتَسْتَبْدِلُوْنَ الَّذِىْ هُوَ اَدْنٰى
بِالَّذِىْ هُوَ خَيْرٌ ؕ اِهْبِطُوْا مِصْرًا فَاِنَّ لَكُمْ مَّا
سَاَلْتُمْ ؕ وَضُرِبَتْ عَلَيْهِمُ الذِّلَّةُ وَالْمَسْكَنَةُ ۗ
وَبَآءُوْ بِغَضَبٍ مِّنَ اللّٰهِ ؕ ذٰلِكَ بِاَنَّهُمْ كَانُوْا
يَكْفُرُوْنَ بِاٰيٰتِ اللّٰهِ وَيَقْتُلُوْنَ النَّبِيّٖنَ بِغَيْرِ
الْحَقِّ ؕ ذٰلِكَ بِمَا عَصَوْا وَّكَانُوْا يَعْتَدُوْنَ ﴿61﴾ ع 7 2 7

61) అప్పుడు వారన్నారు, "ఓ మూసా (అ) మేము ఒకే రకమయిన భోజన పదార్థంతో ఎంతమాత్రం సరిపెట్టుకోము. కనుక మాకు భూమిలో పండే ఆకుకూరలు, దోసకాయలు, గోధుమలు, మసూరి పప్పు మరియు ఉల్లిపాయలు ఇవ్వమని నీ ప్రభువును ప్రార్థించు."

అప్పుడు అతనన్నాడు, "ఉత్తమమయిన వస్తువుకు బదులు అల్పమయిన దాన్ని ఎందుకు కోరుకుంటారు? సరే, నగరంలోకి వెళ్ళండి. అక్కడ మీరు కోరుకునే ఈ వస్తువులు దొరుకుతాయి." వారిపై అవమానం, దైన్యం రుద్దబడింది. వారు దైవాగ్రహానికి పాత్రులు అయ్యారు. ఇలా ఎందుకు జరిగిందంటే, వీరు దైవాదేశాలను ఖాతరు చేసేవారు కాదు. దైవప్రవక్తలను అధర్మంగా చంపేవారు. ఇది వారి అవిధేయత, హద్దుమీరిపోయి ప్రవర్తించి నందుకు పర్యవసానం.

"మేము అల్లాహ్‌తో మీ సంభాషణ అయితే విన్నాం. ఇప్పుడు అల్లాహ్‌ను మా కళ్ళారా చూడగోరుతున్నాం. అలా చూడనిదే నిన్ను విశ్వసించేది లేదు" అన్నారు. ఇది బహుచెడ్డ అపరాధం. మూసా (అ) తానే అల్లాహ్‌ను చూడలేకపోయారు. మరి ఇతరులు ఎలా చూడగలుగుతారు. కనుక వారి ఈ కోరిక వల్ల వారిపై పిడుగు పడి, అందరూ చనిపోయారు. ఈ సంఘటన వల్ల మూసా (అ) కంగారుపడ్డారు. జాతివారికి ఏమని సమాధానం చెప్పాలా అని భయపడ్డారు. అల్లాహ్‌ను ప్రార్థించగా అల్లాహ్ వారందరినీ మరల బ్రతికించాడు.

(62) ముస్లింలయినా, యూదులయినా, క్రైస్తవులయినా, సాబియీలయినా, ఎవరయినా అల్లాహ్‌ను, అంతిమదినాన్ని విశ్వసించి సత్కార్యాలు చేసినట్లయితే వారికి ప్రతిఫలం, పుణ్యం వారి ప్రభువు వద్ద దొరుకుతుంది. వారికి ఎటువంటి భయంకానీ, దుఃఖం విచారం కానీ కలుగవు.

(63) మరియు మేము మీపై తూర్ కొండను ఎత్తి నిలిపినపుడు, మీనుండి వాగ్దానం తీసుకున్నప్పుడు, మేము అన్నాము, "మేము మీకిచ్చిన దానిని దృఢంగా పట్టుకోండి, అందులో ఉన్న దాని నుండి గుణపాఠం గ్రహించండి. తద్వారా మీరు (దైవాగ్రహం నుండి) కాపాడబడగలందులకు, అంటే తౌరాత్ బోధనల ప్రకారం ఆచరించండి, లేకపోతే మీకు భద్రత లేదు.

(64) కాని దీని తర్వాత కూడ మీరు మరలిపోయారు. తర్వాత దైవానుగ్రహం, ఆయన కారుణ్యం మీపై కలుగక పోతే మీరు నష్టపోయేవారే.

(65) నిస్సందేహంగా శనివారం విషయంలో హద్దుమీరిపోయిన వారి గురించి కూడ మీకు తెలుసు. మేము కూడ అన్నాము, "మీరు అవమానం పాలయి కోతులు కండి." (66) మేము మీకు పూర్వం వారికి, మీ తర్వాతి వారికీ గుణపాఠానికి కారణంగా చేశాము. నిష్ఠాపరుల కోసం ఇందులో హితబోధ ఉంది.

67) మరియు హజ్రత్ మూసా (అ) తన జాతి వారితో "అల్లాహ్ మిమ్మల్ని ఒక ఆవును బలి ఇవ్వవలసిందిగా ఆజ్ఞాపిస్తున్నాడు" అని తెలిపినపుడు ఆయన జాతి వారు "మాతో పరిహాసం ఎందుకు ఆడుతున్నావు" అని అంటే ఆయన ఇలా అన్నారు, "నేను అజ్ఞానుల వంటి పనులు చేయించడాన్నుండి అల్లాహ్ శరణు కోరుతున్నాను."

إِنَّ ٱلَّذِينَ ءَامَنُوا۟ وَٱلَّذِينَ هَادُوا۟ وَٱلنَّصَٰرَىٰ
وَٱلصَّٰبِـِٔينَ مَنْ ءَامَنَ بِٱللَّهِ وَٱلْيَوْمِ ٱلْءَاخِرِ وَعَمِلَ
صَٰلِحًا فَلَهُمْ أَجْرُهُمْ عِندَ رَبِّهِمْ وَلَا خَوْفٌ
عَلَيْهِمْ وَلَا هُمْ يَحْزَنُونَ ﴿62﴾

وَإِذْ أَخَذْنَا مِيثَٰقَكُمْ وَرَفَعْنَا فَوْقَكُمُ ٱلطُّورَ
خُذُوا۟ مَآ ءَاتَيْنَٰكُم بِقُوَّةٍ وَٱذْكُرُوا۟ مَا فِيهِ
لَعَلَّكُمْ تَتَّقُونَ ﴿63﴾

ثُمَّ تَوَلَّيْتُم مِّنۢ بَعْدِ ذَٰلِكَ فَلَوْلَا فَضْلُ ٱللَّهِ
عَلَيْكُمْ وَرَحْمَتُهُۥ لَكُنتُم مِّنَ ٱلْخَٰسِرِينَ ﴿64﴾

وَلَقَدْ عَلِمْتُمُ ٱلَّذِينَ ٱعْتَدَوْا۟ مِنكُمْ فِى
ٱلسَّبْتِ فَقُلْنَا لَهُمْ كُونُوا۟ قِرَدَةً خَٰسِـِٔينَ ﴿65﴾

فَجَعَلْنَٰهَا نَكَٰلًا لِّمَا بَيْنَ يَدَيْهَا وَمَا خَلْفَهَا
وَمَوْعِظَةً لِّلْمُتَّقِينَ ﴿66﴾

وَإِذْ قَالَ مُوسَىٰ لِقَوْمِهِۦٓ إِنَّ ٱللَّهَ يَأْمُرُكُمْ أَن
تَذْبَحُوا۟ بَقَرَةً قَالُوٓا۟ أَتَتَّخِذُنَا هُزُوًا قَالَ أَعُوذُ
بِٱللَّهِ أَنْ أَكُونَ مِنَ ٱلْجَٰهِلِينَ ﴿67﴾

57. 'మన్' అనేది ఒక తీయని పదార్థం. ధనియాల గింజలా ఉంటుంది. రాత్రిళ్ళు మంచులాగా కురిసేది. సల్వా, పూరేడు పిట్టవంటి ఒక జాతి పక్షి. దీనిని ప్రజలు కబాబ్ చేసుకుని కాల్చి తినేవారు. ఈ ప్రజలు లక్షల సంఖ్యలో ఉండేవారు.

(68) జాతివారు మూసా (అ) తో “ఆ ఆవు లక్షణాలను మాకు తెలుపవలసిందిగా అల్లాహ్‌ను ప్రార్థించండి” అన్నారు. మూసా (అ) జవాబిచ్చారు, “వినండి, ఆవు బాగా ముసలిదీ కాకూడదు. మరీ చిన్నదీ కాకూడదు. రెండింటికీ మధ్యస్థంగా ఉండాలి. ఇక మీకు ఇవ్వబడిన ఆదేశాన్ని అమలుపర్చండి.” (69) తిరిగి వారు చెప్పారు, “దాని రంగు ఎలా ఉండాలో తెలుపమని నీ ప్రభువును ప్రార్థించు.” “ఆవు ఎరుపు రంగులో ఉండాలి. చక్కని రంగులో చూడముచ్చటగా ఉండాలి” అని అల్లాహ్ తెలియచేస్తున్నాడు అని హ్రజత్ మూసా (అ) పలికారు. (70) మళ్ళీ వారన్నారు, దాని లక్షణాలు ఎలా ఉండాలో మా కోసం మీ ప్రభువును దర్యాప్తు చేయండి. ఎందుకంటే అటువంటి ఆవులు చాలా ఉన్నాయి. కనుక తెలియటం లేదు. అల్లాహ్ కోరితే ఈసారి సరిగ్గా అర్థం చేసుకుంటాము. (71) ఆ ఆవు పొలంలో దుక్కి దున్నేది కాకూడదు, పొలాల నీరు తోడేది కాకూడదు. ఆరోగ్యంతో, ఎటువంటి లోటులేనిదై ఉండాలి అని ఆయన తెలుపగా వారు అన్నారు, ఇప్పుడు మీరు పూర్తి వివరాల్ని తెలిపారు. వారు జిబహ్ చేసేట్టు లేరు అని అనిపించింది. చివరికి వారు ఆవును జిబహ్ చేశారు. (72) ఇంకా మీరు ఒక మనిషిని వధించి ఒకరిపైనొకరు హత్యారోపణ చేసుకోసాగినపుడు, మీరు దాచి పెట్టాలనుకున్న దానిని, అల్లాహ్ వెల్లడించదలిచాడు.

قَالُوا ادْعُ لَنَا رَبَّكَ يُبَيِّن لَّنَا مَا هِيَ ۚ قَالَ إِنَّهُ
يَقُولُ إِنَّهَا بَقَرَةٌ لَّا فَارِضٌ وَلَا بِكْرٌ ۚ عَوَانٌ
بَيْنَ ذَٰلِكَ ۖ فَافْعَلُوا مَا تُؤْمَرُونَ ﴿68﴾

قَالُوا ادْعُ لَنَا رَبَّكَ يُبَيِّن لَّنَا مَا لَوْنُهَا ۚ قَالَ
إِنَّهُ يَقُولُ إِنَّهَا بَقَرَةٌ صَفْرَاءُ فَاقِعٌ لَّوْنُهَا تَسُرُّ
النَّاظِرِينَ ﴿69﴾

قَالُوا ادْعُ لَنَا رَبَّكَ يُبَيِّن لَّنَا مَا هِيَ إِنَّ الْبَقَرَ
تَشَابَهَ عَلَيْنَا وَإِنَّا إِن شَاءَ اللَّهُ لَمُهْتَدُونَ ﴿70﴾

قَالَ إِنَّهُ يَقُولُ إِنَّهَا بَقَرَةٌ لَّا ذَلُولٌ تُثِيرُ
الْأَرْضَ وَلَا تَسْقِي الْحَرْثَ مُسَلَّمَةٌ لَّا شِيَةَ
فِيهَا ۚ قَالُوا الْآنَ جِئْتَ بِالْحَقِّ ۚ فَذَبَحُوهَا وَمَا
كَادُوا يَفْعَلُونَ ﴿71﴾ ع 8 10 8

وَإِذْ قَتَلْتُمْ نَفْسًا فَادَّارَأْتُمْ فِيهَا ۖ وَاللَّهُ مُخْرِجٌ
مَّا كُنتُمْ تَكْتُمُونَ ﴿72﴾

58. దైవప్రవక్త (స) ఇలా సెలవిచ్చారని అబూ హురైరా (రజి) ఉల్లేఖించారు : “బనీ ఇస్రాయీల్ వారిని ఆజ్ఞాపించడం జరిగింది. వారు నగర ద్వారంలో ప్రవేశించేటప్పుడు వంగి ప్రవేశించాలి. నోటితో “హిత్తతున్” అని పలకాలి” అంటే పాపాల క్షమాపణ కోరాలి. కాని వీరు తమ పిరుదులు నేలకు రాసుకునేలా దేక్కుంటూ “హిత్తతున్” అని పలికేబదులు “హబ్బతున్ ఫి షఅరతిన్” (వెన్నులో గింజ) అనసాగారు. (బుఖారీ – హ.నెం.3151)

60. తువా మైదానంలో లక్షలాది మందికి మంచినీటి సమస్య ఎదురయ్యింది. అల్లాహ్ మూసా (అ) ను లాఠీతో రాయి మీద కొట్టు అని ఆజ్ఞాపించగా హ్రజత్ మూసా (అ) అలాగే చేశారు. 12 ఊటలలో నుండి నీరు ఎగజిమ్మింది. యాఖూబ్ (అ) గారికి 12 మంది కుమారులు, ఒక్కొక్కరి సంతతి కోసం ఒక్కొక్క ఊట నిర్ణయించబడింది. ఈ రాయి సినాయ్ ద్వీపకల్పంలో ఇప్పటికీ ఉంది. యాత్రికులు (టూరిస్ట్‌లు) దాన్ని చూసి వస్తుంటారు. ఈ రాయిలో 12 రంధ్రాలు ఉన్నాయి. వాటి నుండి అప్పట్లో నీరు ప్రవహించేది.

(73) అపుడు మేము అన్నాము. ఆ ఆవు మాంసపు ముక్కను ఆ శవానికి తాకిస్తే ఆ మృతుడు సజీవుడవుతాడు. ఇదేవిధంగా అల్లాహ్ చనిపోయిన వారిని బ్రతికిస్తాడు. మీరు బుద్ధితో తెలివితేటలను ఉపయోగించాలని అల్లాహ్ తన చిహ్నాలను మీకు చూపుతాడు.

(74) మరి ఆ తరువాత మీ హృదయాలు రాయిలాగా ఇంకా అంతకన్నా ఎక్కువగా కఠినమయ్యాయి. కొన్ని రాళ్ళ నుండి కాలువలు ప్రవహిస్తాయి. మరికొన్నింటి నుండి నీరు వస్తుంది ఇంకా కొన్ని దైవ భయం చేత కంపించి క్రిందకు పడిపోతాయి. మరియు అల్లాహ్ మీ చేష్టల గురించి తెలియని వాడు కాదు.

(75) యూదులు నీవు చెప్పినందువల్ల విశ్వసిస్తారని ఇప్పటికీ నమ్ముతున్నావా? వారిలో ఒక వర్గం దైవవాణిని విని, ఆ తరువాత ఉద్దేశ్యపూర్వకంగా దాని అర్థాన్ని మార్చివేసినారు.

(76) ఈ కపటులయిన యూదులు ముస్లింలను కలుసుకున్నప్పుడు "మేము విశ్వసించాము" అని చెప్పేవారు. వారు పరస్పరం కలుసుకున్నప్పుడు "అల్లాహ్ మీపై వెల్లడి చేసిన విషయాన్ని (ముహమ్మద్ (స) నిజమైన దైవప్రవక్త అనీ, ఆయన్ని విశ్వసించండి అనీ) చెప్పివేస్తున్నారా? అలా అయితే వారు మీ ప్రభువు వద్ద మిమ్మల్ని వాదనలో ఓడించేయగలరు. మీకు ఈ మాత్రం బుద్ధి లేదా?" అని అంటారు. (77) వారు దాచిపెడుతున్న దానిని, వారు వెల్లడిస్తున్న దానినీ, అన్ని విషయాలనూ అల్లాహ్ ఎరుగును అని వారికి తెలియదా? (78) వారిలో ఒక వర్గం వారు నిరక్షరాస్యులు. తప్పుడు ఆశలు తప్ప వారికి తౌరాత్ గురించిన పరిజ్ఞానం లేదు. వారి వద్ద కేవలం ఊహ, అనుమానం మాత్రమే ఉన్నాయి.

فَقُلْنَا اضْرِبُوْهُ بِبَعْضِهَا ؕ كَذٰلِكَ يُحْيِ اللّٰهُ الْمَوْتٰى ۙ وَيُرِيْكُمْ اٰيٰتِهٖ لَعَلَّكُمْ تَعْقِلُوْنَ ﴿73﴾

ثُمَّ قَسَتْ قُلُوْبُكُمْ مِّنْۢ بَعْدِ ذٰلِكَ فَهِىَ كَالْحِجَارَةِ اَوْ اَشَدُّ قَسْوَةً ؕ وَاِنَّ مِنَ الْحِجَارَةِ لَمَا يَتَفَجَّرُ مِنْهُ الْاَنْهٰرُ ؕ وَاِنَّ مِنْهَا لَمَا يَشَّقَّقُ فَيَخْرُجُ مِنْهُ الْمَآءُ ؕ وَاِنَّ مِنْهَا لَمَا يَهْبِطُ مِنْ خَشْيَةِ اللّٰهِ ؕ وَمَا اللّٰهُ بِغَافِلٍ عَمَّا تَعْمَلُوْنَ ﴿74﴾

اَفَتَطْمَعُوْنَ اَنْ يُّؤْمِنُوْا لَكُمْ وَقَدْ كَانَ فَرِيْقٌ مِّنْهُمْ يَسْمَعُوْنَ كَلٰمَ اللّٰهِ ثُمَّ يُحَرِّفُوْنَهٗ مِنْۢ بَعْدِ مَا عَقَلُوْهُ وَهُمْ يَعْلَمُوْنَ ﴿75﴾

وَاِذَا لَقُوا الَّذِيْنَ اٰمَنُوْا قَالُوْٓا اٰمَنَّا ۖۚ وَاِذَا خَلَا بَعْضُهُمْ اِلٰى بَعْضٍ قَالُوْٓا اَتُحَدِّثُوْنَهُمْ بِمَا فَتَحَ اللّٰهُ عَلَيْكُمْ لِيُحَآجُّوْكُمْ بِهٖ عِنْدَ رَبِّكُمْ ؕ اَفَلَا تَعْقِلُوْنَ ﴿76﴾

اَوَلَا يَعْلَمُوْنَ اَنَّ اللّٰهَ يَعْلَمُ مَا يُسِرُّوْنَ وَمَا يُعْلِنُوْنَ ﴿77﴾

وَمِنْهُمْ اُمِّيُّوْنَ لَا يَعْلَمُوْنَ الْكِتٰبَ اِلَّآ اَمَانِىَّ وَاِنْ هُمْ اِلَّا يَظُنُّوْنَ ﴿78﴾

فَوَيْلٌ لِّلَّذِينَ يَكْتُبُونَ الْكِتٰبَ بِأَيْدِيهِمْ ۗ ثُمَّ
يَقُولُونَ هٰذَا مِنْ عِندِ اللّٰهِ لِيَشْتَرُوا بِهٖ ثَمَنًا
قَلِيلًا ۖ فَوَيْلٌ لَّهُم مِّمَّا كَتَبَتْ أَيْدِيهِمْ وَوَيْلٌ
لَّهُم مِّمَّا يَكْسِبُونَ ﴿79﴾

(79) తమ స్వహస్తాలతో లిఖించిన గ్రంథాన్ని దైవగ్రంథమని చెప్పి, ప్రాపంచిక తుచ్ఛ ప్రయోజనాన్ని పొందజూసే వారికి 'వినాశం' కలదు. వారి ఈ స్వహస్త లిఖిత రచన కూడా వారి వినాశానికి దారితీస్తుంది. వారి ఈ సంపాదన కూడా వారి వినాశానికి కారణభూతం అవుతుంది.

وَقَالُوا لَن تَمَسَّنَا النَّارُ إِلَّا أَيَّامًا مَّعْدُودَةً ۚ قُلْ
أَتَّخَذْتُمْ عِندَ اللّٰهِ عَهْدًا فَلَن يُخْلِفَ اللّٰهُ عَهْدَهٗ
أَمْ تَقُولُونَ عَلَى اللّٰهِ مَا لَا تَعْلَمُونَ ﴿80﴾

(80) వీరు ఇలా అంటారు, మేమయితే కేవలం కొన్ని రోజులు మాత్రమే నరకంలో ఉంటాము (ఒక వారం). వారిని అడగండి, "అల్లాహ్ మీకేదయినా వాగ్దానం చేశాడా? ఒకవేళ చేసి ఉంటే అల్లాహ్ తన వాగ్దానాన్ని భంగపరచడు. (ఒక వారం శిక్షను గురించి అల్లాహ్ ఎటువంటి వాగ్దానమూ చేసి యుండలేదు) పైగా మీరు ఎరుగని విషయాలను అల్లాహ్‌కు ఆపాదిస్తున్నారు.

63 – 66. పూర్వపు ఆయత్‌లలో యూదులపై అల్లాహ్ అనుగ్రహాలను గురించి చెప్పబడింది. ఇప్పుడు ఈ ఆయత్‌లలో యూదుల తలబిరుసుతనం, దైవ అవిధేయత గురించి చెప్పడం జరిగింది. యూదులు కృతఘ్నుతకు పాల్పడ్డారు. అల్లాహ్‌తో చేసిన వాగ్దానాన్ని భంగపరిచారు. శనివారం నాడు చేపల వేట నిషేధించబడింది. వారు ఈ ఆజ్ఞలు ఉల్లంఘించారు. అందుచేత అల్లాహ్ వారిని కోతులుగా మార్చాడు. ఏ జాతి అయినా దైవం, దైవప్రవక్త పట్ల అవిధేయతకు పాల్పడితే అందుకు శిక్ష ఇదే.

67 – 72. ఇంతకుముందు ఆయత్‌లలో యూదుల తలబిరుసుతనం, అవిధేయత, కృతఘ్నుత గురించి ప్రస్తావించబడింది. ఇప్పుడు ఈ ఆయత్‌లలో యూదులు ఏవిధంగా హ్రజత్ మూసా (అ)ను వ్యతిరేకించేవారో, ఏవిధంగా ఆయనతో వాదోపవాదాలు చేసేవారో తెలియచేయబడుతోంది. వాస్తవానికి కిక్కురుమనకుండా ప్రవక్త విధేయత పాటించాలన్న ఉత్తర్వు ఉంది. ఆవు మాంసపు తునకతో మృతుడు సజీవుడు కావటం

73, 74. బనీ ఇస్రాయీల్ వారిలో ఒక ధనికుడు ఉండేవాడు. అతనికి సంతానం లేదు. అతని సోదరుని కుమారుడు వారసుడు. ఆస్తికోసం అన్న కొడుకు బాబాయిని హత్య చేశాడు. వారే ఈ హత్య చేశారని ఆరోపించాడు. ఆ కుటుంబాలు ఒకరిపైనొకరు కత్తులు దూశారు. మీరు మీరూ ఎందుకు కలహించుకుంటారు? మీ మధ్య దైవప్రవక్త హ్రజత్ మూసా (అ) ఉన్నారు కదా అని కొందరు బుద్ధిమంతులు సలహా ఇచ్చారు. అందరూ కలసి హ్రజత్ మూసా (అ) దగ్గరకు వచ్చారు. జరిగిన సంగతి యావత్తూ వినిపించారు. హ్రజత్ మూసా (అ) అల్లాహ్‌ను ప్రార్థించిన మీదట, ఆవును జిబహ్ చేసి దాని మాంసఖండంతో మృతుని శరీరంపై కొడితే మృతుడు సజీవుడు అవుతాడనీ, తనను ఎవరు హత్య చేశారో తెలుపుతాడనీ అల్లాహ్ ఆదేశించాడు. ఈ ఆదేశాన్ని వారికి హ్రజత్ మూసా (అ) వినిపించగా, ఆ జాతివారు, "మాతో పరిహాసమాడుతున్నావా" అన్నారు. ఆవు ఎలా ఉండాలో, ఎంత వయసుది కావాలో, ఏ రంగుది కావాలో, పొలంలో నాగలి దున్నే ఆవు కావాలో అల్లాహ్‌ను అడగమన్నారు.

అటువంటి ఆవు అతి కష్టం మీద లభించింది. అందుకు భారీ మూల్యం చెల్లించవలసి వచ్చింది. అది ఒక

بَلٰى مَنۡ كَسَبَ سَيِّئَةً وَّاَحَاطَتۡ بِهٖ خَطِيْٓــئَتُهٗ
فَاُولٰٓـئِكَ اَصۡحٰبُ النَّارِۚ هُمۡ فِيۡهَا خٰلِدُوۡنَ ﴿81﴾
وَالَّذِيۡنَ اٰمَنُوۡا وَعَمِلُوا الصّٰلِحٰتِ اُولٰٓـئِكَ
اَصۡحٰبُ الۡجَـنَّةِۚ هُمۡ فِيۡهَا خٰلِدُوۡنَ ﴿82﴾ ع 9 11 9
وَاِذۡ اَخَذۡنَا مِيۡثَاقَ بَنِىۡٓ اِسۡرَآءِيۡلَ لَا تَعۡبُدُوۡنَ
اِلَّا اللّٰهَ وَبِالۡوَالِدَيۡنِ اِحۡسَانًا وَّذِى الۡقُرۡبٰى
وَالۡيَتٰمٰى وَالۡمَسٰكِيۡنِ وَقُوۡلُوۡا لِلنَّاسِ حُسۡنًا
وَّاَقِيۡمُوا الصَّلٰوةَ وَاٰتُوا الزَّکٰوةَ ؕ ثُمَّ تَوَلَّيۡتُمۡ
اِلَّا قَلِيۡلًا مِّنۡکُمۡ وَاَنۡتُمۡ مُّعۡرِضُوۡنَ ﴿83﴾
وَاِذۡ اَخَذۡنَا مِيۡثَاقَكُمۡ لَا تَسۡفِكُوۡنَ دِمَآءَكُمۡ
وَلَا تُخۡرِجُوۡنَ اَنۡفُسَكُمۡ مِّنۡ دِيَارِكُمۡ ثُمَّ
اَقۡرَرۡتُمۡ وَاَنۡتُمۡ تَشۡهَدُوۡنَ ﴿84﴾

(81) నిస్సందేహంగా ఎవరు దుష్కార్యాలు చేసినా, అతడి అవిధేయతలు అతడ్ని చుట్టుముడతాయి. అతడు శాశ్వతంగా నరకవాసియే.

(82) ఇంకా విశ్వసించి, సత్కార్యాలు ఎవరయితే చేస్తారో వారు స్వర్గవాసులు. అందులో వారు శాశ్వతంగా ఉంటారు.

(83) మరియు మేము బనీ ఇస్రాయీల్ (యూదులు)తో, “మీరు అల్లాహ్‌ను తప్ప ఇతరులెవ్వరినీ ఆరాధించకూడదని, తల్లిదండ్రులతో సద్వ్యవహరణ నెరపాలనీ, అదేవిధంగా బంధువులు, అనాథలు, నిరుపేదలను ఆదరించా లనీ మరియు ప్రజలతో మంచిమాటలు పలకాలనీ, నమాజ్‌లను స్థాపించాలనీ, జకాత్ చెల్లిస్తూ ఉండాల”నీ వాగ్దానం తీసుకున్నాము. కాని కొద్దిమంది తప్ప అందరూ వాగ్దానం నుండి మరలిపొయ్యారు. ముఖం త్రిప్పుకున్నారు. (84) ఇంకా మేము పరస్పరం రక్తం చిందించుకోరాదనీ, మరియు తమ వారిని దేశ బహిష్కారం చేయకూడ దనీ మీ నుండి వాగ్దానం తీసుకున్నప్పుడు, దానికి మీరు అంగీకరించారు. అందుకు మీరు సాక్షులు అయ్యారు.

వ్యక్తి దగ్గర ఉంది. అయితే అతను ఒక షరతు మీద అమ్మడానికి సిద్ధపడ్డాడు. దాని తోలు నిండా బంగారం ఇస్తేనే అమ్ముతాను, లేకపోతే లేదు అన్నాడు. ఇంత భారీ మూల్యం చెల్లించి ఆవును కొన్నాడు. దాన్ని జిబహ్ చేసి ఒక మాంసపు ముక్కను మృతుని శరీరంపై ఉంచారు. అప్పుడు మృతుడు తిరిగి బ్రతికాడు. “నిన్ను ఎవరు హత్య చేశారు?” అని ప్రశ్నించగా, “నా వారసుడు, ఆ నా అన్న కొడుకు నన్ను చంపాడు” అన్నాడు. ఇలా చెప్పిన తర్వాత అతడు తిరిగి మరణించాడు. ప్రజలు మృతుని అన్న కొడుకుని పట్టుకుని అతడ్ని వధించారు. ఇది గొప్ప మహత్యం. అంతిమదినం తథ్యం అనీ, అల్లాహ్ చనిపోయిన వారిని తిరిగి బ్రతికిస్తాడనీ, లెక్క తీసుకుంటాడనీ ఈ సంఘటన ద్వారా స్పష్టం అయ్యింది. యూదులు గనుక దైవప్రవక్తతో వాదోపవాదాలు చేయకుండా వెంటనే ఆదేశాన్ని శిరసావహిస్తే కష్టపడవలసి వచ్చేది కాదు. వెంటనే ఏదో ఒక ఆవును జిబహ్ చేసి, దాని ముక్కను మృతుని శరీరంపై ఉంచినట్లయితే, ఆ చనిపోయిన వాడు తిరిగి బ్రతికి, తనని చంపినవాడెవరో తెలియచేసేవాడు కదా! కాని, వాళ్ళు ఆవును గురించి ఎన్నో ప్రశ్నలు వేసి ఎన్నో కష్టాల పాలయ్యారు. ఒకటేమో అటువంటి ఆవును అన్వేషించే కష్టం. రెండవది దాని తోలునిండా బంగారం చెల్లించడం. అంటే ఒక ఆవు ఖరీదు లక్షల రూపాయలకు సమానం అయిపోయింది. ముస్లింలకు ఈ సంఘటనలో గుణపాఠం ఉంది. మనం దైవం, దైవప్రవక్తల ఆదేశాలను కిమ్మనకుండా పాటించినట్లయితే ఇహపరాలలో విజయం పొందగలం. అన్యథా కష్టాలు కొనితెచ్చుకున్న వారవుతాం.

ثُمَّ اَنۡتُمۡ هٰۤؤُلَآءِ تَقۡتُلُوۡنَ اَنۡفُسَكُمۡ وَتُخۡرِجُوۡنَ
فَرِيۡقًا مِّنۡكُمۡ مِّنۡ دِيَارِهِمۡ تَظٰهَرُوۡنَ عَلَيۡهِمۡ
بِالۡاِثۡمِ وَالۡعُدۡوَانِ ؕ وَاِنۡ يَّاۡتُوۡكُمۡ اُسٰرٰى
تُفٰدُوۡهُمۡ وَهُوَ مُحَرَّمٌ عَلَيۡكُمۡ اِخۡرَاجُهُمۡ ؕ
اَفَتُؤۡمِنُوۡنَ بِبَعۡضِ الۡكِتٰبِ وَتَكۡفُرُوۡنَ
بِبَعۡضٍ ۚ فَمَا جَزَآءُ مَنۡ يَّفۡعَلُ ذٰلِكَ مِنۡكُمۡ اِلَّا
خِزۡىٌ فِى الۡحَيٰوةِ الدُّنۡيَا ۚ وَيَوۡمَ الۡقِيٰمَةِ يُرَدُّوۡنَ
اِلٰٓى اَشَدِّ الۡعَذَابِ ؕ وَمَا اللّٰهُ بِغَافِلٍ عَمَّا
تَعۡمَلُوۡنَ ﴿85﴾

(85) అయినా పరస్పరం హత్యలు చేశారు. మీలోని ఒక వర్గాన్ని దేశ బహిష్కారం కూడ చేశారు. ఇంకా పాపం, మరియు దౌర్జన్యపు పనులలో వారికి వ్యతిరేకంగా మరొకరి పట్ల పక్షపాతం వహించారు. అయితే వారు ఖైదీలుగా మీ దగ్గరకు వచ్చినప్పుడు మీరు వారి పరిహారం చెల్లించారు. కాని వారిని బహిష్కరించడం మీపై హరాం చేయబడింది అన్న విషయాన్ని మీరు పట్టించుకోలేదు. కొన్ని ఆదేశాలను విశ్వసించి మరి కొన్నింటిని తిరస్కరిస్తున్నారా? మీలో నుండి ఎవరయితే ఇలా చేశారో దానికి శిక్ష, ఇహలోకంలో అవమానం లభించి ప్రళయదినాన వారు కఠిన శిక్షకు అర్హులు కావటం తప్ప అందుకు శిక్ష ఏముంది? అల్లాహ్ మీ కర్మలను ఎరుగనివాడు కాదు.

75 - 79. ఇంతకు పూర్వం వచ్చిన ఆయత్‌లలో యూదులు దైవాదేశాల పట్ల అవిధేయత చూపేవారనీ, హజ్రత్ మూసా (అ)తో వాదోపవాదాలు చేసేవారనీ ప్రస్తావించబడింది. ఇప్పుడు ఈ ఆయత్‌లలో, యూదులు దైవవాణిలో మార్పులూ చేర్పులూ చేసేవారనీ చెప్పబడింది. తౌరాత్‌లో ముహమ్మద్ (స) గురించి స్పష్టమయిన నిదర్శనాలు ఉన్నాయి కాని వారు వాటిని మార్చివేశారు. ఉదాహరణకు అందమైన ముఖం గలవారు బదులు, చామన ఛాయ గలవారు అనీ, చక్కని కండ్లు బదులు, నీలికన్నులవారు, మధ్యస్తమైన ఎత్తుకు బదులు బాగా ఎత్తుగల వారనీ వ్రాసేశారు. అంటే ప్రజలు ఆయన్ని గుర్తించకూడదనీ, ఆయన్ని విశ్వసించకూడదనీ వీరి ఉద్దేశ్యం.

ఇంకా యూదులు తాము అల్లాహ్ సంతతివారమనీ, ఆయనకు ప్రియమైన వారమనీ, వారి వంశం ప్రవక్తల వంశమనీ, అందులో వేలాది మంది ప్రవక్తలు ఉన్నారనీ, వారు తమను కాపాడతారనీ గర్వించేవారు. ఇంకా అల్లాహ్ శిక్షలలో అతి పెద్దది నరకం. మొదట తాము నరకంలోకే ప్రవేశించం. ఒకవేళ నరకంలో ప్రవేశించినా 7 రోజులకు మించి నరకంలో ఉండము, తిరిగి స్వర్గానికి వస్తాము అని విర్రవీగేవారు.

80, 81. మోక్షం కోసం యూదులైతే చాలు అని యూదులు భావిస్తారు. ఎందుకంటే వారు ప్రవక్తల వంశంతో సంబంధం కలవారు. విశ్వాసం, సత్కార్యాలు చేయవలసిన అవసరం లేదు. ఇదేవిధంగా మోక్షం కోసం క్రైస్తవులము అయితే చాలు, ఈసా (అ) తమను రక్షిస్తారు. విశ్వాసం, సత్కార్యాలు చేయడంతో తమకు పనిలేదని క్రైస్తవులు భావిస్తారు. ఇదేవిధంగా కొందరు ముస్లిం‌లు కూడ మోక్షం కోసం ఔలియాల వసీలా ఉంటే చాలు విశ్వాసం సదాచరణ అవసరం లేదు అని భావిస్తున్నారు. ఎవరయినా సరే మోక్షం కోసం విశ్వాసం, సదాచరణ అవసరం. ఇంకా ఎవరయితే సదాచరణ చేయకుండా మరణిస్తారో అతడు నరకంలో ప్రవేశిస్తాడు అని ఈ ఆయత్‌లలో అల్లాహ్ స్పష్టం చేశాడు.

నరకబాధ నుండి తప్పించుకోవడానికి ధనవంతులు జకాత్ ఇవ్వడం అవసరం. పిల్లలు తల్లిదండ్రుల సేవ

اُولٰٓئِكَ الَّذِيْنَ اشْتَرَوُا الْحَيٰوةَ الدُّنْيَا
بِالْاٰخِرَةِ ؗ فَلَا يُخَفَّفُ عَنْهُمُ الْعَذَابُ وَلَا هُمْ
يُنْصَرُوْنَ ؑ﴿86﴾ ع 10 4 10

وَلَقَدْ اٰتَيْنَا مُوْسَى الْكِتٰبَ وَقَفَّيْنَا مِنْۢ بَعْدِهٖ
بِالرُّسُلِ ؗ وَاٰتَيْنَا عِيْسَى ابْنَ مَرْيَمَ الْبَيِّنٰتِ
وَاَيَّدْنٰهُ بِرُوْحِ الْقُدُسِ ؕ اَفَكُلَّمَا جَآءَكُمْ
رَسُوْلٌۢ بِمَا لَا تَهْوٰٓى اَنْفُسُكُمُ اسْتَكْبَرْتُمْ ۚ
فَفَرِيْقًا كَذَّبْتُمْ ؗ وَفَرِيْقًا تَقْتُلُوْنَ ﴿87﴾

وَقَالُوْا قُلُوْبُنَا غُلْفٌ ؕ بَلْ لَّعَنَهُمُ اللّٰهُ
بِكُفْرِهِمْ فَقَلِيْلًا مَّا يُؤْمِنُوْنَ ﴿88﴾

وَلَمَّا جَآءَهُمْ كِتٰبٌ مِّنْ عِنْدِ اللّٰهِ مُصَدِّقٌ لِّمَا
مَعَهُمْ ۙ وَكَانُوْا مِنْ قَبْلُ يَسْتَفْتِحُوْنَ عَلَى
الَّذِيْنَ كَفَرُوْا ۚۖ فَلَمَّا جَآءَهُمْ مَّا عَرَفُوْا كَفَرُوْا
بِهٖ ؗ فَلَعْنَةُ اللّٰهِ عَلَى الْكٰفِرِيْنَ ﴿89﴾

(86) పరలోకం బదులు ప్రాపంచిక జీవితం కొనితెచ్చుకున్న వారు వీరే. (ఇటువంటి వారి కోసం) వారి శిక్షను తగ్గించటమూ జరగదు. వారికి ఏ విధమైన సహాయమూ చేయబడదు. (87) మరియు మేము మూసా (అ)కు తౌరాత్‌ను ఇచ్చాము. ఆయన తర్వాత విరామం ఇస్తూ, ప్రవక్తలను పంపుతూ వచ్చాం. ఇంకా మరియం కుమారుడైన ఈసా (అ)కు ప్రవక్త పదవి యొక్క స్పష్టమయిన నిదర్శనాలను ప్రసాదించాము. ఇంకా మేము పవిత్ర ఆత్మ, (జిబ్రయీల్ (అ) ద్వారా ఆయనకు సహాయం చేశాము. ఎప్పుడయినా ఏ ప్రవక్త అయినా స్పష్టమయిన ఆదేశాలతో మీ వద్దకు వచ్చినప్పుడు, మీ మనస్సుకు నచ్చకపోతే మీరు విర్రవీగుతూ కొందరు దైవప్రవక్తలను అసత్యవాదులుగా చిత్రించారు. మరికొందరు ప్రవక్తల్ని హత్య చేసేవారు. 88) ఇంకా యూదులు (గర్వాధిక్యతతో) ఇలా పలికేవారు, ‘‘మా హృదయాలు గలీబులలో (సురక్షితంగా) ఉన్నాయి. అల్లాహ్, వారి తిరస్కార వైఖరి కారణంగా వారిని శపించాడు. కనుక బహు కొద్దిమంది మాత్రమే విశ్వసించేవారు. (89) ఇంకా వారి వద్దనున్న గ్రంథాన్ని ధృవీకరించే గ్రంథం అల్లాహ్ తరఫు నుండి వచ్చేసినపుడు, అంతకు పూర్వం తిరస్కారులకు వ్యతిరేకంగా విజయం, దైవసహాయం కోసం ప్రార్థనలు చేసేవారు. మరి వారి వద్దకు అది వచ్చేసినపుడు, దాన్ని వారు గుర్తించారు. అయినా దాన్ని వ్యతిరేకించారు. కాబట్టి ఇటువంటి తిరస్కారులపై అల్లాహ్ అభిశాపం ఉంది.

చేయడం అవసరం. దైవప్రవక్త (స) కు నమాజ్ అవసరం అయినప్పుడు మనకు అవసరం ఎందుకు కాదూ? దైవప్రవక్త (స) సంతానానికి నమాజ్ అవసరం అయినప్పుడు మనకు ఎందుకు కాదు? దైవప్రవక్త (స) సహాబా, అబూబకర్ (రజి), ఉమర్ (రజి) వంటివారికి నమాజ్ అవసరం అయినప్పుడు మనకు ఎందుకు అవసరం కాదు? అల్లాహ్ పట్ల భయం వల్లనే ఆచరణ వస్తుంది.

యూదులు ఆచరణ శూన్యులు అవడానికి కారణం వారి మనస్సుల్లో దైవభీతి లేకపోవడం వల్లనే. ఈనాడు

(90) వారు తమను తాము అమ్ముకున్నారు. ఇది ఎంత చెడ్డ విషయం? అల్లాహ్ తన కృపవలన తన దాసులలో తాను కోరుకున్న వానిపై అవతరింపచేశాడు అన్న అసూయతో అల్లాహ్ అవతరింపచేసిన హితవును తిరస్కరిస్తున్నారు. కనుక వీరు దైవాగ్రహానికి పాత్రులు అయ్యారు. ఇటువంటి తిరస్కారులకు అవమానకరమైన శిక్ష ఉంటుంది. (91) "అల్లాహ్ అవతరింపజేసిన గ్రంథాన్ని విశ్వసించండి'' అని వారికి చెప్పబడినప్పుడు వారు, "మాపై అవతరింప చేయబడిన దానినే విశ్వసిస్తాము, దానిని తప్ప మరే దానినీ విశ్వసించము" అని అంటారు. వాస్తవానికి అది సత్యంపై ఆధారపడిన గ్రంథం. వారి వద్దనున్న గ్రంథాన్ని ధృవీకరించే గ్రంథం. అయినప్పటికీ వారు దాన్ని తిరస్కరిస్తారు. మీరే గనక విశ్వసించిన వారయినట్లయితే, దైవప్రవక్తలను ఎందుకు హత్య చేస్తున్నారు?" అని మీరు అడగండి. (92) మీ వద్దకు హజ్రత్ మూసా (అ) ఎన్నో స్పష్టమయిన నిదర్శనాలను తీసుకువచ్చారు. అయినా మీరు ఆయన పరోక్షంలో ఆవు దూడను ఆరాధ్యంగా చేసుకున్నారు. దుష్టులయిన వారంటే మీరే.

بِئْسَمَا اشْتَرَوْا بِهٖٓ اَنْفُسَهُمْ اَنْ يَّكْفُرُوْا بِمَآ
اَنْزَلَ اللّٰهُ بَغْيًا اَنْ يُّنَزِّلَ اللّٰهُ مِنْ فَضْلِهٖ عَلٰى مَنْ
يَّشَآءُ مِنْ عِبَادِهٖ ۚ فَبَآءُوْ بِغَضَبٍ عَلٰى غَضَبٍ ۗ
وَلِلْكٰفِرِيْنَ عَذَابٌ مُّهِيْنٌ ﴿90﴾

وَاِذَا قِيْلَ لَهُمْ اٰمِنُوْا بِمَآ اَنْزَلَ اللّٰهُ قَالُوْا نُؤْمِنُ
بِمَآ اُنْزِلَ عَلَيْنَا وَيَكْفُرُوْنَ بِمَا وَرَآءَهٗ ۚ
وَهُوَ الْحَقُّ مُصَدِّقًا لِّمَا مَعَهُمْ ۗ قُلْ فَلِمَ
تَقْتُلُوْنَ اَنْۢبِيَآءَ اللّٰهِ مِنْ قَبْلُ اِنْ كُنْتُمْ
مُّؤْمِنِيْنَ ﴿91﴾

وَلَقَدْ جَآءَكُمْ مُّوْسٰى بِالْبَيِّنٰتِ ثُمَّ اتَّخَذْتُمُ
الْعِجْلَ مِنْۢ بَعْدِهٖ وَاَنْتُمْ ظٰلِمُوْنَ ﴿92﴾

చాలామంది ముస్లింలు సదాచరణ చేయటం లేదు. కారణం : వారి హృదయాల్లో దైవభీతి లేదు. వారు ఔలియా అల్లాహ్ గారల వసీలా వల్లనే జీవిస్తున్నారు. వాటినే నమ్ముకొని ఉన్నారు.

మానవుడు ఇస్లామీ ఆదేశాలను పాటించాలి, మానవసంబంధమైన బలహీనతల వల్ల ఎవరివల్లనైనా ఏవయినా తప్పులు జరిగిపోతే, అల్లాహ్ కూడ క్షమించడానికి సిద్ధమే. దైవప్రవక్త (స) కూడ సిఫారసు చేస్తారు. కాని మనిషి తప్పక నియమం పాటించాలి. నమాజు, రోజా, హజ్, జకాత్, తల్లిదండ్రుల సేవ వగైరాలు చేయాలి. ఇంకా వ్యభిచారం, మద్యపానం, జూదం వగైరాలు వంటి నిషేధిత పనుల నుండి దూరంగా ఉండాలి.

ఇంకా నమాజ్‌ను క్రమం తప్పక పాటించని వారు మరణించిన తరువాత నరకానికి అప్పగించబడతారు.

83 – 86. గత ఆయత్‌లలో యూదులు బెదురు, భయం లేని వారయి పాపాలు చేసిన వైనం వివరించబడింది. ఇక ఈ ఆయత్‌లలో యూదుల అంతర్గత విరోధం, తలబిరుసుతనం, కల్లోలం, కలహాల ప్రస్తావన ఉంది. దానితో పాటు వారు అల్లాహ్‌తో చేసిన వాగ్దానాన్ని భంగపర్చారు. ధర్మానికి సంబంధించిన కొన్ని ఆదేశాల్ని పాటించారు. మరికొన్ని ఆదేశాల్ని తిరస్కరించారు. తమ సోదరుల్ని హత్య చేయకూడదు అని స్పష్టమైన ఆదేశాలున్నప్పటికీ

وَاِذۡ اَخَذۡنَا مِيۡثَاقَكُمۡ وَرَفَعۡنَا فَوۡقَكُمُ الطُّوۡرَ ؕ
خُذُوۡا مَآ اٰتَيۡنٰكُمۡ بِقُوَّةٍ وَّاسۡمَعُوۡا ؕ قَالُوۡا
سَمِعۡنَا وَعَصَيۡنَا ۗ وَاُشۡرِبُوۡا فِىۡ قُلُوۡبِهِمُ الۡعِجۡلَ
بِكُفۡرِهِمۡ ؕ قُلۡ بِئۡسَمَا يَاۡمُرُكُمۡ بِهٖۤ اِيۡمَانُكُمۡ
اِنۡ كُنۡتُمۡ مُّؤۡمِنِيۡنَ ﴿93﴾

قُلۡ اِنۡ كَانَتۡ لَـكُمُ الدَّارُ الۡاٰخِرَةُ عِنۡدَ اللّٰهِ
خَالِصَةً مِّنۡ دُوۡنِ النَّاسِ فَتَمَنَّوُا الۡمَوۡتَ اِنۡ
كُنۡتُمۡ صٰدِقِيۡنَ ﴿94﴾

وَلَنۡ يَّتَمَنَّوۡهُ اَبَدًاۢ بِمَا قَدَّمَتۡ اَيۡدِيۡهِمۡ ؕ وَاللّٰهُ
عَلِيۡمٌۢ بِالظّٰلِمِيۡنَ ﴿95﴾

(93) మరియు మేము తూర్ కొండను మీపైకి ఎత్తివుంచి మేము మీకిచ్చిన గ్రంథం ప్రకారం, "దృఢంగా ఆచరించమని, శ్రద్ధగా వినండని మీ నుండి ప్రమాణం తీసుకున్నాము. (మీ పూర్వీకులు) పైకి "మేము విన్నాము" అని, మనసులో "మేము ఒప్పుకోము" అనీ అన్నారు. వారి తిరస్కారం వలన దూడను ఆరాధించడం వారి మనసుల్లో నాటుకుపోయింది. వారితో అనండి, "మీ విశ్వాసం బోధిస్తున్న కర్మలు చాలా చెడ్డవి. మీరు నిజంగానే విశ్వాసులు అయినట్లయితే (చెడు కర్మలు చేయకూడదు). (94) వారికి మీరు చెప్పేయండి, "పరలోక గృహం అల్లాహ్ సమక్షంలో కేవలం మీ కొరకే ఉండి, మరెవ్వరికోసమూ లేకపోయినట్లయితే రండి, నిజానికి సాక్ష్యంగా చావును కోరండి." (స్వర్గానికి హక్కుదారులు అయితే). (95) కాని వీరు ఎన్నటికీ చావును కోరుకోరు, కారణం ఏమంటే వారికి ముందూ, వెనుకా పాపకార్యాలే ఉన్నాయి. (పాపపు పనులు చేశారు) ఇంకా, అల్లాహ్ దుర్మార్గులను బాగా ఎరుగును.

వీరు హత్యలు చేశారు. నమాజు చేయాలి కాని వారు క్రమం తప్పక పాటించేవారు కాదు. అటువంటి వారికి ప్రపంచంలో అవమానం, పరలోకంలో ఘోరశిక్షా ఉన్నాయి అన్న విషయం కూడ వివరించబడింది.

87 - 91. క్రితం చెప్పబడిన ఆయత్‌లలో యూదుల వాగ్దాన భంగం, అవిధేయతల గురించి చెప్పబడింది. ఇప్పుడు ఈ ఆయత్‌లలో అల్లాహ్ తన వరాలు, ఉపకారాలను ప్రస్తావిస్తున్నాడు. "నేను మీ హితవు కోసం హ(జ్రత్ మూసా (అ)కు గ్రంథాన్నిచ్చాను. ఆయన తర్వాత క్రమం తప్పక ప్రవక్తలను పంపుతూ వచ్చాను. కాని మీరు కొందరిని తిరస్కరిస్తూ, మరికొందరిని హత్యలు చేస్తూ వచ్చారు. ఇంకా హ(జ్రత్ ముహమ్మద్ (స)ను ప్రవక్తగా చేసి పంపినప్పుడు ఆయనకు కూడ వ్యతిరేకంగా అల్లరి చేష్టలు చేయసాగారు. ఆయన్ని కూడ విశ్వసించలేదు." హ(జ్రత్ ముహమ్మద్ (స) గురించి వారు ఇలా అన్నారు, "ఆయన మా వంశంలోని వాడు కాదు" అందుకు అల్లాహ్ ఇలా ప్రశ్నించాడు, "మీ వంశంలో వచ్చిన వందలాది ప్రవక్తల్ని మీరు ఎందుకు తిరస్కరించారు, మరికొందరిని ఎందుకు హత్య చేశారు? ఇటువంటి వారిపై అల్లాహ్ అభిశాపం ఉంది."

92 - 95. ఇంతకు ముందు వచ్చిన ఆయత్‌లలో, యూదులను, "మీరు ఖుర్ఆన్‌ను, హ(జ్రత్ ముహమ్మద్ (స)ను విశ్వసించండి" అని చెప్పబడింది. కాని వారు విశ్వసించి, దైవప్రవక్త (స)కు తోడ్పడే బదులు హ(జ్రత్ ముహమ్మద్ (స)ను తిరస్కరించారు. ఆయన (స)తో విరోధించారు. ఇప్పుడు ఈ ఆయత్‌లలో అల్లాహ్ యూదులపై తూర్ కొండను ఎత్తి ఆదేశాలను పాటిస్తామని వారిచేత ప్రమాణం తీసుకున్నాడు. అందుకు వారు సమ్మతించారు.

وَلَتَجِدَنَّهُمْ أَحْرَصَ النَّاسِ عَلَىٰ حَيٰوةٍ ۚ وَمِنَ
الَّذِينَ أَشْرَكُوا ۚ يَوَدُّ أَحَدُهُمْ لَوْ يُعَمَّرُ أَلْفَ
سَنَةٍ ۚ وَمَا هُوَ بِمُزَحْزِحِهِ مِنَ الْعَذَابِ أَنْ
يُعَمَّرَ ۗ وَاللَّهُ بَصِيرٌ بِمَا يَعْمَلُونَ ﴿96﴾ ع 11 10 11

(96) ఇంకా మీరు వారిని బ్రతికివుండాలనే ఆశ కలవారుగా గ్రహిస్తారు. చివరికి ముష్రికులను మించి వారిలో ప్రతివ్యక్తీ తనకు వెయ్యేళ్లు జీవితం లభించాలని కోరుకుంటాడు. ఒకవేళ అతనికి ఇంత సుదీర్ఘమయిన ఆయుష్షు లభించినా (ఈ సుదీర్ఘ జీవితం) అతడ్ని శిక్ష నుండి కాపాడజాలదు. వారు చేస్తున్న దానిని అల్లాహ్ బాగా కనిపెట్టి ఉన్నాడు.

قُلْ مَنْ كَانَ عَدُوًّا لِجِبْرِيلَ فَإِنَّهُ نَزَّلَهُ عَلَىٰ
قَلْبِكَ بِإِذْنِ اللَّهِ مُصَدِّقًا لِمَا بَيْنَ يَدَيْهِ وَهُدًى
وَبُشْرَىٰ لِلْمُؤْمِنِينَ ﴿97﴾

(97) మీరు (ఆ యూదులతో) చెప్పండి, జిబ్రీల్ (అ)కు శత్రువు అయినవాడు (వాడికి తెలియాలి) జిబ్రీల్ (అ) యే ఖుర్ఆన్‌ను అల్లాహ్ ఆదేశంపై మీ హృదయంపై అవతరింపచేశాడు. అది తనకు పూర్వం వచ్చిన గ్రంథాలను ధృవీకరిస్తుంది. ఇంకా విశ్వాసులకు అది హితబోధ మరియు శుభవార్త.

مَنْ كَانَ عَدُوًّا لِلَّهِ وَمَلٰئِكَتِهِ وَرُسُلِهِ وَجِبْرِيلَ
وَمِيكٰلَ فَإِنَّ اللَّهَ عَدُوٌّ لِلْكٰفِرِينَ ﴿98﴾

(98) అల్లాహ్‌కు, ఆయన దూతలకు, ఆయన ప్రవక్తలకు జిబ్రీల్ (అ), మికాయిల్ (అ)కు విరోధి అయిన వారిపట్ల అల్లాహ్ కూడ నిస్సందేహంగా ఇటువంటి తిరస్కారుల విరోధియే.

وَلَقَدْ أَنْزَلْنَا إِلَيْكَ آيٰتٍ بَيِّنٰتٍ ۚ وَمَا يَكْفُرُ بِهَا
إِلَّا الْفٰسِقُونَ ﴿99﴾

(99) (ఓ ముహమ్మద్ –స) మేము నీ వైపుకు ఎంతో స్పష్టమైన ఆయత్‌లను అవతరింపజేశాము. వాటిని అవిధేయులు తప్ప ఎవ్వరూ తిరస్కరించజాలరు.

أَوَكُلَّمَا عٰهَدُوا عَهْدًا نَبَذَهُ فَرِيقٌ مِنْهُمْ ۚ بَلْ
أَكْثَرُهُمْ لَا يُؤْمِنُونَ ﴿100﴾

(100) (ఎల్లప్పుడూ ఈవిధంగానే జరగలేదా?) ఆ యూదులు ఏదయినా ప్రమాణం చేసినప్పుడల్లా వారిలోని ఒక వర్గం దాన్ని పెడచెవిన పెట్టింది. పైగా వారిలో అధికులు అయితే దీన్ని విశ్వసించనే లేదు.

وَلَمَّا جَاءَهُمْ رَسُولٌ مِنْ عِنْدِ اللَّهِ مُصَدِّقٌ لِمَا
مَعَهُمْ نَبَذَ فَرِيقٌ مِنَ الَّذِينَ أُوتُوا الْكِتٰبَ ۙ
كِتٰبَ اللَّهِ وَرَاءَ ظُهُورِهِمْ كَأَنَّهُمْ لَا يَعْلَمُونَ ﴿101﴾

(101) అల్లాహ్ తరఫు నుండి ఏ ప్రవక్త అయినా వచ్చినప్పుడల్లా వారివద్ద ప్రస్తుతం ఉన్న గ్రంథాన్ని ధృవీకరించినా, ఈ గ్రంథం కలవారిలోని ఒక వర్గమే, అల్లాహ్ గ్రంథాన్ని వారు దాన్ని ఎరుగనే ఎరుగరన్న విధంగా విస్మరించారు.

وَاتَّبَعُوْا مَا تَتْلُوا الشَّيٰطِيْنُ عَلٰى مُلْكِ
سُلَيْمٰنَ ۚ وَمَا كَفَرَ سُلَيْمٰنُ وَلٰكِنَّ الشَّيٰطِيْنَ
كَفَرُوْا يُعَلِّمُوْنَ النَّاسَ السِّحْرَ ۗ وَمَآ اُنْزِلَ عَلَى
الْمَلَكَيْنِ بِبَابِلَ هَارُوْتَ وَمَارُوْتَ ؕ وَمَا
يُعَلِّمٰنِ مِنْ اَحَدٍ حَتّٰى يَقُوْلَآ اِنَّمَا نَحْنُ فِتْنَةٌ فَلَا
تَكْفُرْ ؕ فَيَتَعَلَّمُوْنَ مِنْهُمَا مَا يُفَرِّقُوْنَ بِهٖ بَيْنَ
الْمَرْءِ وَزَوْجِهٖ ؕ وَمَا هُمْ بِضَآرِّيْنَ بِهٖ مِنْ اَحَدٍ
اِلَّا بِاِذْنِ اللّٰهِ ؕ وَيَتَعَلَّمُوْنَ مَا يَضُرُّهُمْ وَلَا
يَنْفَعُهُمْ ؕ وَلَقَدْ عَلِمُوْا لَمَنِ اشْتَرٰىهُ مَا لَهٗ فِى
الْاٰخِرَةِ مِنْ خَلَاقٍ ۛ وَلَبِئْسَ مَا شَرَوْا بِهٖٓ
اَنْفُسَهُمْ ؕ لَوْ كَانُوْا يَعْلَمُوْنَ ﴿102﴾

(102) ఇంకా, వారు సులైమాన్ (అ) పరిపాలనా కాలంలో షైతానులు పఠించే వాక్యాల అన్వేషణలో పడిపోయారు. సులైమాన్ (అ) ఎన్నడూ ఇలాంటి అవిశ్వాసానికి ఒడిగట్టలేదు. అసలు ఈ అవిశ్వాస చేష్టకు పాల్పడినది షైతానులే. వారు ప్రజలకు చేతబడిని నేర్పేవారు. (మరి ఈ యూదులు కూడా ఈ క్షుద్రవిద్యనే అనుసరించారు) అది బాబిలోని యాలో హారూత్, మారూత్ అనే ఇద్దరు దైవదూతలపై అవతరింపజేయబడినది. ఇంకా మేమే స్వయంగా పరీక్షకు లోనయి ఉన్నాము. నీవు తిరస్కారివి కావద్దు అని చెప్పనంతవరకూ ఎవరికీ చేతబడిని నేర్పేవారు కాదు. అయినప్పటికీ ప్రజలు వారి నుండి కొన్ని విషయాలను నేర్చుకునేవారు. వాటిద్వారా భార్యా భర్తల మధ్య ఎడబాటు కల్పించేవారు. అయినాసరే, వారు ఎవరినీ అల్లాహ్ అభీష్టానికి వ్యతిరేకంగా నష్టం కలిగించలేరు. ఇంకా ప్రజలు తమకు లాభం కలిగించక నష్టం కలిగించే దానినే నేర్చుకునేవారు. వాస్తవానికి, దీన్ని నేర్చుకున్న వ్యక్తికి అంతిమ దినం నాడు ఎంటువంటి భాగమూ ఉండదని తెలుసు కున్నారు. వీరు తమ ప్రాణాలకు బదులుగా కొనుక్కున్న వస్తువు ఎంత చెడ్డది! అయ్యో! వీరు ఈ విషయాన్ని గ్రహిస్తే ఎంత బాగుండు!

కాని వాగ్దానాన్ని తోసిరాజన్నారు. ఇంకా తౌరాత్‌కూ, విశ్వాసానికీ వ్యతిరేకంగా దూడను ఆరాధించారు అన్న విషయం తెలియచేయబడుతోంది.

97. దైవప్రవక్త (స) యూదుల సమూహంతో జిబ్రీల్ నా మిత్రుడు అతడే నా దగ్గరకు వహీ (దైవసందేశం) తెస్తుంటాడు. అతడే దైవప్రవక్తలందరివద్దకూ దైవ సందేశాన్ని తెస్తూ వచ్చాడు. నిజం చెప్పండి. ప్రమాణం చేసి చెప్పండి. నా ఈ జవాబు సక్రమమయినదా? కాదా? అని అడిగినప్పుడు యూదులు ప్రమాణం చేసి చెప్పారు. “జవాబు అయితే సక్రమమే. కాని జిబ్రీల్ మా విరోధి. కఠినత్వం, హత్య, రక్తపాతాల విషయాలు తెస్తుంటాడు. కాబట్టి మేము అతడు చెప్పింది ఒప్పుకోం. మీ మాట కూడ ఒప్పుకోము. అయితే ఒక్క విషయం, మీ వద్దకు హజ్రత్ మికాయిల్ (అ) దైవ సందేశాన్ని తెస్తే, ఎందుకంటే అతను కారుణ్యం, వర్షాన్ని, పంటను తీసుకువచ్చేవాడు. ఇంకా మాకు మిత్రుడు. అటువంటి పక్షంలో మేము మీకు విధేయులమవుతాము, ధృవీకరిస్తాము” అని అన్నారు. అప్పుడు ఈ ఆయత్ అవతరించింది. (తఫ్సీర్ ఇబ్నె కసీర్).

وَلَوْ اَنَّهُمْ اٰمَنُوْا وَاتَّقَوْا لَمَثُوْبَةٌ مِّنْ عِنْدِ اللّٰهِ خَيْرٌ ؕ لَوْ كَانُوْا يَعْلَمُوْنَ ﴿103﴾ ع 12 7 12

(103) వీరే గనక విశ్వసించి (తఖ్వా) భయభక్తుల వైఖరి అవలంబించినట్లయితే అల్లాహ్ వద్ద వారికి ప్రతిఫలం, పుణ్యం లభించి ఉండేది. వారే గనక తెలుసుకుంటే అది ఎంతో ఉత్తమమయినది.

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تَقُوْلُوْا رَاعِنَا وَقُوْلُوا انْظُرْنَا وَاسْمَعُوْا ؕ وَلِلْكٰفِرِيْنَ عَذَابٌ اَلِيْمٌ ﴿104﴾

(104) విశ్వాసులారా! మీరు ప్రవక్తతో 'రాయినా' అని అనకండి. "ఉన్‌జుర్‌నా" అని అనండి. (అంటే మా వైపు చూడండి అని) ఇంకా (ప్రవక్త మాటను) శ్రద్ధగా వినండి. తిరస్కారులకు బాధాకరమైన శిక్ష ఉంది.

مَا يَوَدُّ الَّذِيْنَ كَفَرُوْا مِنْ اَهْلِ الْكِتٰبِ وَلَا الْمُشْرِكِيْنَ اَنْ يُّنَزَّلَ عَلَيْكُمْ مِّنْ خَيْرٍ مِّنْ رَّبِّكُمْ ؕ وَاللّٰهُ يَخْتَصُّ بِرَحْمَتِهٖ مَنْ يَّشَآءُ ؕ وَاللّٰهُ ذُو الْفَضْلِ الْعَظِيْمِ ﴿105﴾

(105) ఇంకా తిరస్కారులయిన వారు గ్రంథం కలవారిలోని వారైనా, ముష్రికులలోని వారైనా వారిలోని ఏ ఒక్కడూ నీ ప్రభువు తరఫు నుండి ఏదయినా మేలు అవతరించడాన్ని కోరుకోడు. మరియు అల్లాహ్ తాను కోరిన వారిని తన కారుణ్యానికి ప్రత్యేకించుకుంటాడు. ఆయన గొప్ప అనుగ్రహం కలవాడు.

مَا نَنْسَخْ مِنْ اٰيَةٍ اَوْ نُنْسِهَا نَاْتِ بِخَيْرٍ مِّنْهَاۤ اَوْ مِثْلِهَا ؕ اَلَمْ تَعْلَمْ اَنَّ اللّٰهَ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرٌ ﴿106﴾

(106) మేము ఎప్పుడయినా ఏదయినా ఆయత్‌ను రద్దు చేసినా లేక మరపింపచేసినా దాని వంటి లేక దానికంటే ఉత్తమమైన దానిని అవతరింప చేస్తాము. అల్లాహ్ అన్నింటి పై ఆధిపత్యం కలవాడని మీకు తెలియదా?

اَلَمْ تَعْلَمْ اَنَّ اللّٰهَ لَهٗ مُلْكُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ وَمَا لَكُمْ مِّنْ دُوْنِ اللّٰهِ مِنْ وَّلِيٍّ وَّلَا نَصِيْرٍ ﴿107﴾

(107) భూమ్యాకాశాల అధికారం అల్లాహ్‌కు మాత్రమేనని, అల్లాహ్ తప్ప మరెవ్వరూ మిమ్మల్ని కనిపెట్టుకుని ఉండేవాడూ, సహాయకుడు లేడని మీరు ఎరుగరా?

اَمْ تُرِيْدُوْنَ اَنْ تَسْـَٔلُوْا رَسُوْلَكُمْ كَمَا سُئِلَ مُوْسٰى مِنْ قَبْلُ ؕ وَمَنْ يَّتَبَدَّلِ الْكُفْرَ بِالْاِيْمَانِ فَقَدْ ضَلَّ سَوَآءَ السَّبِيْلِ ﴿108﴾

(108) ఇంతకు పూర్వం మూసా (అ)ను ప్రశ్నించినట్లుగా మీరు మా ప్రవక్తను ప్రశ్నించ కోరుతున్నారా? (వినండి) విశ్వాసాన్ని తిరస్కారంతో మార్చేవాడు సన్మార్గం నుండి భ్రష్టుడు అవుతాడు.

(109) గ్రంథం కలవారిలోని అధికులు మీరు విశ్వసించిన తర్వాత తిరిగి మిమ్మల్ని అవిశ్వాసులుగా మార్చివేయాలని కోరుతున్నారు. అందుకు కారణం వారి హృదయాలలో ఉన్న అసూయ మాత్రమే – సత్యవాక్కు ప్రస్ఫుటం అయినప్పటికీ (ముస్లింలారా) వారిని క్షమించండి. వారి పట్ల సడలింపుల వైఖరిని అవలంబించండి – స్వయంగా అల్లాహ్‌యే తన ఆదేశాన్ని పంపే వరకు. నిస్సందేహంగా అల్లాహ్ ప్రతి వస్తువుపై అధికారం కలిగి ఉన్నాడు. (110) మీరు నమాజును స్థాపించండి. జకాత్ చెల్లిస్తూ ఉండండి. ఏ మేలును అయితే మీరు మీ కోసం ముందుగా పంపుతారో, అదంతా అల్లాహ్ వద్ద పొందుతారు. ముమ్మాటికీ అల్లాహ్ మీ కర్మలను బాగా గమనిస్తున్నాడు. (111) (గ్రంథం కలవారు) కేవలం యూదుడు గానీ, క్రైస్తవుడు గానీ అయిన వ్యక్తే స్వర్గంలో ప్రవేశిస్తాడు అని అంటున్నారు. ఇవి వారి తప్పుడు కోర్కెలు. మీరు వారితో చెప్పండి, “మీరే గనుక ఈ వాదనలో సత్యవంతులయితే ఇందుకోసం ఏదయినా ఆధారం చూపండి. (112) (వినండి) అల్లాహ్‌కు నిజమయిన విధేయుడు, సద్వర్తనుడు ఎవరయినా అతడి ప్రతిఫలం అతడి ప్రభువు వద్ద తప్పక లభిస్తుంది. వారికి భయంగానీ, విచారంగానీ ఉండవు. (113) క్రైస్తవులు సత్యంపై లేరని యూదులు అంటారు. యూదులు సత్యంపై లేరని క్రైస్తవులు అంటారు. యదార్థానికి వీరంతా తౌరాత్ చదివేవారే. వీరిలాగే అజ్ఞానులు (ముష్రికులు) కూడ ఇదేవిధంగా అంటారు. తుదిదినం నాడు అల్లాహ్ వీరి విభేదాలను పరిష్కరిస్తాడు. (114) మస్జిద్‌లలో దైవస్తోత్రం చెయ్యడాన్నుండి ఆపి వాటి విధ్వంసానికి ప్రయత్నించే వానికన్నా దుర్మార్గుడెవ్వడు? అసలు వారు మస్జిదులలో భయపడుతూ ప్రవేశించాలి. ఇటువంటి వారికోసం ఇహలోకంలో అవమానం, పరలోకంలో ఘోరశిక్షా ఉన్నాయి.

وَدَّ كَثِيْرٌ مِّنْ اَهْلِ الْكِتٰبِ لَوْ يَرُدُّوْنَكُمْ مِّنْۢ
بَعْدِ اِيْمَانِكُمْ كُفَّارًا ۚۖ حَسَدًا مِّنْ عِنْدِ
اَنْفُسِهِمْ مِّنْۢ بَعْدِ مَا تَبَيَّنَ لَهُمُ الْحَقُّ ۚ
فَاعْفُوْا وَاصْفَحُوْا حَتّٰى يَاْتِيَ اللّٰهُ بِاَمْرِهٖ ؕ اِنَّ اللّٰهَ
عَلٰى كُلِّ شَىْءٍ قَدِيْرٌ ﴿109﴾
وَاَقِيْمُوا الصَّلٰوةَ وَاٰتُوا الزَّكٰوةَ ؕ وَمَا تُقَدِّمُوْا
لِاَنْفُسِكُمْ مِّنْ خَيْرٍ تَجِدُوْهُ عِنْدَ اللّٰهِ ؕ اِنَّ اللّٰهَ
بِمَا تَعْمَلُوْنَ بَصِيْرٌ ﴿110﴾
وَقَالُوْا لَنْ يَّدْخُلَ الْجَنَّةَ اِلَّا مَنْ كَانَ هُوْدًا اَوْ
نَصٰرٰى ؕ تِلْكَ اَمَانِيُّهُمْ ؕ قُلْ هَاتُوْا بُرْهَانَكُمْ
اِنْ كُنْتُمْ صٰدِقِيْنَ ﴿111﴾
بَلٰى ۚ مَنْ اَسْلَمَ وَجْهَهٗ لِلّٰهِ وَهُوَ مُحْسِنٌ فَلَهٗۤ اَجْرُهٗ
عِنْدَ رَبِّهٖ ۖ وَلَا خَوْفٌ عَلَيْهِمْ وَلَا هُمْ 13 ع 9 13
يَحْزَنُوْنَ ﴿112﴾
وَقَالَتِ الْيَهُوْدُ لَيْسَتِ النَّصٰرٰى عَلٰى شَىْءٍ ۖ
وَّقَالَتِ النَّصٰرٰى لَيْسَتِ الْيَهُوْدُ عَلٰى شَىْءٍ ۙ
وَّهُمْ يَتْلُوْنَ الْكِتٰبَ ؕ كَذٰلِكَ قَالَ الَّذِيْنَ لَا
يَعْلَمُوْنَ مِثْلَ قَوْلِهِمْ ۚ فَاللّٰهُ يَحْكُمُ بَيْنَهُمْ
يَوْمَ الْقِيٰمَةِ فِيْمَا كَانُوْا فِيْهِ يَخْتَلِفُوْنَ ﴿113﴾
وَمَنْ اَظْلَمُ مِمَّنْ مَّنَعَ مَسٰجِدَ اللّٰهِ اَنْ يُّذْكَرَ
فِيْهَا اسْمُهٗ وَسَعٰى فِيْ خَرَابِهَا ؕ اُولٰٓئِكَ مَا كَانَ
لَهُمْ اَنْ يَّدْخُلُوْهَآ اِلَّا خَآئِفِيْنَ ؕ لَهُمْ فِى
الدُّنْيَا خِزْىٌ وَّلَهُمْ فِى الْاٰخِرَةِ عَذَابٌ عَظِيْمٌ ﴿114﴾

وَلِلّٰهِ الْمَشْرِقُ وَالْمَغْرِبُ ۚ فَاَيْنَمَا تُوَلُّوْا فَثَمَّ
وَجْهُ اللّٰهِ ؕ اِنَّ اللّٰهَ وَاسِعٌ عَلِيْمٌ ﴿115﴾

(115) తూర్పు పడమరల యజమాని అల్లాహ్‌యే. మీరు ఎటు ముఖం త్రిప్పినా అటు అల్లాహ్ సమ్ముఖం ఉంటుంది. నిస్సందేహంగా అల్లాహ్ విశాలత గలవాడు, సర్వమూ ఎరిగినవాడు.

وَقَالُوا اتَّخَذَ اللّٰهُ وَلَدًا ۙ سُبْحٰنَهٗ ؕ بَلْ لَّهٗ مَا فِى
السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ كُلٌّ لَّهٗ قٰنِتُوْنَ ﴿116﴾

(116) మరియు వారు అల్లాహ్‌కు కుమారుడు ఉన్నాడు అంటున్నారు. అల్లాహ్ పవిత్రుడు. (అల్లాహ్‌కు కొడుకు ఎవ్వరూ లేరు) పైగా భూమ్యాకాశాలలో ఉన్న సమస్తానికి ఆయనే యజమాని, ఇవన్నీ ఆయనకే విధేయులై ఉన్నాయి.

بَدِيْعُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ وَاِذَا قَضٰٓى اَمْرًا
فَاِنَّمَا يَقُوْلُ لَهٗ كُنْ فَيَكُوْنُ ﴿117﴾

(117) ఆయన ఆకాశాలనూ భూమినీ సృజించేవాడు. ఆయన ఏదయినా చేయాలని నిర్ణయించుకున్నప్పుడు “అయిపో” అని మాత్రమే అంటాడు. ఆ పని అయిపోతుంది.

وَقَالَ الَّذِيْنَ لَا يَعْلَمُوْنَ لَوْلَا يُكَلِّمُنَا اللّٰهُ اَوْ
تَاْتِيْنَآ اٰيَةٌ ؕ كَذٰلِكَ قَالَ الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ
مِّثْلَ قَوْلِهِمْ ؕ تَشَابَهَتْ قُلُوْبُهُمْ ؕ قَدْ بَيَّنَّا
الْاٰيٰتِ لِقَوْمٍ يُّوْقِنُوْنَ ﴿118﴾

(118) అల్లాహ్‌యే స్వయంగా మాతో ఎందుకు మాట్లాడడు? ఏదయినా నిదర్శనం మా వద్దకు ఎందుకు రావడం లేదు? అని మూర్ఖులు అంటారు. వారికి పూర్వం ఉన్నవారు కూడా ఇలాంటి మాటలనే చెప్పివున్నారు. వారి మాటలలాగే వారందరి హృదయాలు ఒకే పోలికతో ఉన్నాయి. నమ్మకం కలవారికోసం స్పష్టమయిన నిదర్శనాలు వివరించాము.

మునుపటి ఆయత్‌లలో యూదులు మంచివారు కాదనీ, చివరికి వారు జిబ్రాయిల్ (అ) ను తమ విరోధిగా ప్రకటించిన విషయం చెప్పబడింది. ఇప్పుడు ఈ ఆయత్‌లలో యూదులు, విశ్వాసమూ, హితబోధలకు సంబంధించిన విషయాలను అనుసరించరనీ తెలుపబడుతోంది. తౌరాత్‌లో వారు ఖుర్‌ఆన్‌నూ, హజ్రత్ ముహమ్మద్ (స)నూ విశ్వసించాలన్న ఆదేశం ఉంది. కాని ఈ మంచిమాటను వారు తిరస్కరించారు. దానికి వ్యతిరేకంగా జాల విద్యను, మంత్రతంత్రాల విషయాలను నేర్చుకోవడంలో గొప్ప ఆసక్తి చూపసాగారు. వాటిద్వారా భార్యాభర్తలలో ఎడబాటు కల్పించేవారు.

104 - 110. మునుపటి ఆయత్‌లలో, ఈ విషయం చెప్పబడింది. యూదులు దైవగ్రంథం అయిన తౌరాత్‌ను చదివే, చదివించే, నేర్పే, నేర్చుకునే బదులు మంత్రవిద్యను నేర్చుకునే, నేర్పించే, దాని ద్వారా భార్యాభర్తలను విడదీసి, ప్రపంచంలోనూ ఉపద్రవాల్ని వ్యాపింపచేసే పనిలో నిమగ్నులయ్యారు. ఇప్పుడు ఈ ఆయత్‌లలో చెప్పబడేదేమంటే అసూయ కారణంగా ‘రఅనా’ అనే బదులు ‘రాయినా’ అంటూ పలికేవారు. ‘రాఅనా’ అంటే మా

إِنَّآ أَرْسَلْنٰكَ بِالْحَقِّ بَشِيْرًا وَّنَذِيْرًا ۙ وَّلَا تُسْئَلُ عَنْ أَصْحٰبِ الْجَحِيْمِ ﴿119﴾

(119) నిస్సందేహంగా మేము మిమ్మల్ని సత్యజ్ఞానంతో శుభవార్తనిచ్చేవాడూ మరియు హెచ్చరించేవానిగా చేసి పంపాము. నరకవాసులను గురించి మిమ్మల్ని ప్రశ్నించడం జరుగదు.

وَلَنْ تَرْضٰى عَنْكَ الْيَهُوْدُ وَلَا النَّصٰرٰى حَتّٰى تَتَّبِعَ مِلَّتَهُمْ ۭ قُلْ إِنَّ هُدَى اللّٰهِ هُوَ الْهُدٰى ۭ وَلَئِنِ اتَّبَعْتَ أَهْوَآءَهُمْ بَعْدَ الَّذِيْ جَآءَكَ مِنَ الْعِلْمِ ۙ مَا لَكَ مِنَ اللّٰهِ مِنْ وَّلِيٍّ وَّلَا نَصِيْرٍ ﴿120﴾

(120) మీరు వారి మతానికి లోబడనంతవరకూ, యూదులూ, క్రైస్తవులూ మీతో ఎంతమాత్రమూ రాజీపడరు. మీరు చెప్పివేయండి, “అల్లాహ్ చూపిన మార్గమే అసలు మార్గం. మరి మీరు జ్ఞానం వచ్చిన తర్వాత కూడ వారి కోర్కెలను అనుసరిస్తే అల్లాహ్ వద్ద మీకు రక్షకుడు గానీ, సహాయకుడుగానీ ఎవరూ ఉండరు.”

اَلَّذِيْنَ اٰتَيْنٰهُمُ الْكِتٰبَ يَتْلُوْنَهٗ حَقَّ تِلَاوَتِهٖ ۭ أُولٰٓئِكَ يُؤْمِنُوْنَ بِهٖ ۭ وَمَنْ يَّكْفُرْ بِهٖ فَأُولٰٓئِكَ
هُمُ الْخٰسِرُوْنَ ﴿121﴾ ع 14 9 14

(121) మేము ఎవరికైతే గ్రంథాన్ని ఇచ్చామో వారు దానిని ఎలా చదవవలసిన హక్కు ఉన్నదో అలానే చదివేవారు మాత్రమే దీనిని విశ్వసిస్తారు. ఇంకా ఈ గ్రంథాన్ని తిరస్కరించే వారంటారా, ఇలాంటివారే నష్టపోయేవారు.

يٰبَنِيْٓ إِسْرَآءِيْلَ اذْكُرُوْا نِعْمَتِيَ الَّتِيْٓ أَنْعَمْتُ عَلَيْكُمْ وَأَنِّيْ فَضَّلْتُكُمْ عَلَى الْعٰلَمِيْنَ ﴿122﴾

(122) ఓ ఇస్రాయీల్ సంతతివారలారా! నేను మీకు ప్రసాదించిన వరాన్ని గుర్తు చేసుకోండి. ప్రపంచ జాతులన్నింటిపైనా మీకు శ్రేష్ఠతను ప్రసాదించాము.

وَاتَّقُوْا يَوْمًا لَّا تَجْزِيْ نَفْسٌ عَنْ نَّفْسٍ شَيْئًا وَّلَا يُقْبَلُ مِنْهَا عَدْلٌ وَّلَا تَنْفَعُهَا شَفَاعَةٌ وَّلَا هُمْ يُنْصَرُوْنَ ﴿123﴾

(123) ఎవరూ ఇతరులెవ్వరికీ ఉపయోగపడని ఆ రోజుకు భయపడండి. ఆ రోజు అతని నుండి ఏవిధమయిన పరిహారమూ స్వీకరించబడదు. ఎటువంటి సిఫారసూ లాభం చేకూర్చదు. వారికి సహాయమూ చేయబడదు.

వైపు చూడండి అని అర్థం. ‘రాయినా’ అంటే ఓ మా పశువుల కాపరీ అనే భావం వస్తుంది. యూదులు బహు దుర్బుద్ధి గలవారు. ముస్లింలతో, “మీరు యూదులు మాదిరిగా అయిపోకండి” అని చెప్పబడుతోంది. నేడు మనవాళ్లు కూడ ఖుర్ఆన్ నుండి హితవు, మార్గదర్శనం గ్రహించే బదులు దానిని తావీజులు ధరించేందుకు, ఒట్టు పెట్టుకునేందుకు ఉపయోగిస్తున్నారు.

111 – 115. మునుపటి ఆయత్‌లలో – యూదులకు దైవప్రవక్త (స) మరియు ముస్లింలపై ఈర్ష్యాసూయలు ఉన్నాయనీ, దైవప్రవక్త (స) ను, ‘ఓ మా పశువుల కాపరీ!’ అని పిలిచేవారని తెలియజేయబడింది. ఇక, ఈ ఆయత్‌లలో స్వర్గంలో ప్రవేశించడానికి, స్వర్గం ఎవరి వంశపారంపర్యపు జాగీరు కాదని యూదులకు, క్రైస్తవులకు తెలియజేయడం జరిగింది.

| | |
|---|---|
| (124) ఇంకా ఇబ్రాహీమ్ (అ) ను ఆయన ప్రభువు ఎన్నో పరీక్షలు పెట్టి చూశాడు. ఆ పరీక్షలన్నింటి లోనూ ఆయన పూర్తిగా తట్టుకున్నారు. (అల్లాహ్) సెలవిచ్చాడు, "నేను నిన్ను ప్రజలకు ఇమామ్ (నాయకుని)గా చేయగోరుతున్నాను." ఆయన అడిగారు, "నా సంతానం కోసమూ ఇదే వాగ్దానం ఉందా?" అల్లాహ్ సెలవిచ్చాడు, "దుర్మార్గులకు నా ఈ వాగ్దానం వర్తించదు." | وَاِذِ ابۡتَلٰٓى اِبۡرٰهٖمَ رَبُّهٗ بِكَلِمٰتٍ فَاَتَمَّهُنَّ ؕ قَالَ اِنِّىۡ جَاعِلُكَ لِلنَّاسِ اِمَامًا ؕ قَالَ وَمِنۡ ذُرِّيَّتِىۡ ؕ قَالَ لَا يَنَالُ عَهۡدِى الظّٰلِمِيۡنَ ﴿124﴾ |

స్వర్గాన్ని ఆశించేవాడు అల్లాహ్‌కు నిజమయిన విధేయుడూ, సద్వర్తనుడు కావటం అవసరం. ప్రపంచంలో లక్షకు పైగా ప్రవక్తలు వచ్చారు. అందరూ ప్రపంచానికి సత్యతను పంచారు. తర్వాత ప్రజలు వర్గాలుగా, కులాలు, సంఘాలుగా చీలిపోయారు. సత్యత తమ వద్దే ఉందని వాదించసాగారు. యూదులు అంటారు. "ఎవరయినా యూదుడు అయితే చాలు, అతడు స్వర్గనివాసి అయిపోతాడు. అతడు దైవభక్తిపరుడు, సదాచరణ చేసేవాడు కావలసిన పనిలేదు." క్రైస్తవులు అన్నారు, "ఎవరైనా క్రైస్తవుడు అయితే చాలు స్వర్గానికి అర్హుడు అయిపోతాడు, విశ్వాసం, సత్కార్యాల అవసరం లేదు." ఇక ముస్లింలు కూడ చాలామంది వ్యక్తి ఆరాధనకు పాల్పడుతున్నారు. సమాధుల పూజారులు అవుతున్నారు. వ్యక్తి ఆరాధన, సమాధుల ఆరాధనలో మోక్షం లేదు. మోక్షం కోసం దైవభక్తిపరుడు, చేతలలో సదాచారుడు కావడం అవసరం. వాస్తవానికి దైవభక్తి తత్పరత, సదాచరణ చేయడమే ఇస్లాం. తనను ముస్లింగా చెప్పుకునే వ్యక్తి, దైవభక్తిపరుడు సదాచరణ చేసేవాడు కాకపోయినట్లయితే మరణించిన తర్వాత నరకంలో ప్రవేశిస్తాడు. ఎందుకంటే స్వర్గంలో ప్రవేశించడానికి విశ్వాసం, సదాచరణ షరతుగా ఉన్నాయి. ఈ విషయంపై మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఇలా అన్నారు –

విశ్వజనీన సత్యం అంటే ఏమిటి?

విశ్వజనీన సత్యం అంటే దైవదాస్యం మరియు సదాచరణల సూత్రం. ఈ సూత్రమే దైవం ఏర్పరచిన ధర్మం. దీనినే ఇస్లాం పేరుతో పిలవడం జరుగుతోంది. దైవదాస్యం, సదాచరణ చేసే ఏ వ్యక్తి అయినా మోక్షం పొందగలడు. అతడు ఏ వర్గంలోనూ, జమాత్‌లోనూ చేరకపోయినా సరే.

హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) ఉల్లేఖనంలో ఇలా ఉంది : దైవప్రవక్త (స) మక్కా నుండి మదీనాకు వస్తున్నారు. ఆయన (స) తన వాహనంపై ఉన్నారు. నఫిల్ నమాజ్ చేస్తున్నారు. వాహనం ఎటువైపుగా తిరిగితే ఆయన (నమాజ్‌లో) అటువైపే తిరిగి ఉంటున్నారు. అప్పుడు ఆయన ఈ ఆయత్‌ను పఠించి, "ఈ సందర్భంగానే ఈ ఆయత్ అవతరించింది" అని అన్నారు. (ముస్లిం)

116 – 120. మునుపటి మతాలలో స్వర్గం తమ కోసమే ప్రత్యేకించబడిందని యూదులు, క్రైస్తవులు చెప్పిన వైనం తెలియచేయబడింది. అల్లాహ్ ఈ అభిప్రాయం తప్పు అని చెప్పాడు. ఈ ఆయత్‌లలో అల్లాహ్‌కు సంతానం ఎవరూ లేరని, ఇలా అనేవారు అబద్ధాలకోరులనీ చెప్పబడింది. భూమీ ఆకాశాలలోని ప్రతి వస్తువుకూ అల్లాహ్‌యే యజమాని. ప్రతి వస్తువూ ఆయనకు విధేయత చూపుతోంది. పైగా ఆకాశం, భూమి ఎటువంటి నమూనా లేకుండానే సృష్టించేవాడూ ఆయనే. అంతేకాక అల్లాహ్ ఏదయినా పని చేయదలచుకుంటే ఆయన "కున్" అంటే చాలు వెంటనే ఆ పని అయిపోతుంది. అటువంటి వానికి సంతానంతో పని ఏముంది? ఉజైర్,

وَاِذْ جَعَلْنَا الْبَيْتَ مَثَابَةً لِّلنَّاسِ وَاَمْنًا ؕ
وَاتَّخِذُوْا مِنْ مَّقَامِ اِبْرٰهٖمَ مُصَلًّى ؕ وَعَهِدْنَآ اِلٰٓى
اِبْرٰهٖمَ وَاِسْمٰعِيْلَ اَنْ طَهِّرَا بَيْتِىَ لِلطَّآئِفِيْنَ
وَالْعٰكِفِيْنَ وَالرُّكَّعِ السُّجُوْدِ ﴿125﴾

وَاِذْ قَالَ اِبْرٰهٖمُ رَبِّ اجْعَلْ هٰذَا بَلَدًا اٰمِنًا
وَّارْزُقْ اَهْلَهٗ مِنَ الثَّمَرٰتِ مَنْ اٰمَنَ مِنْهُمْ بِاللّٰهِ
وَالْيَوْمِ الْاٰخِرِ ؕ قَالَ وَمَنْ كَفَرَ فَاُمَتِّعُهٗ قَلِيْلًا
ثُمَّ اَضْطَرُّهٗٓ اِلٰى عَذَابِ النَّارِ ؕ وَبِئْسَ
الْمَصِيْرُ ﴿126﴾

وَاِذْ يَرْفَعُ اِبْرٰهٖمُ الْقَوَاعِدَ مِنَ الْبَيْتِ
وَاِسْمٰعِيْلُ ؕ رَبَّنَا تَقَبَّلْ مِنَّا ؕ اِنَّكَ اَنْتَ
السَّمِيْعُ الْعَلِيْمُ ﴿127﴾

رَبَّنَا وَاجْعَلْنَا مُسْلِمَيْنِ لَكَ وَمِنْ ذُرِّيَّتِنَآ اُمَّةً
مُّسْلِمَةً لَّكَ ۪ وَاَرِنَا مَنَاسِكَنَا وَتُبْ عَلَيْنَا ۚ
اِنَّكَ اَنْتَ التَّوَّابُ الرَّحِيْمُ ﴿128﴾

(125) మేము బైతుల్లాహ్ (దైవగృహం)ను ప్రజల కోసం, పుణ్యమూ, శాంతిభద్రతల ప్రదేశంగా చేశాము. మీరు ముఖామె ఇబ్రాహీంను ముసల్లా (నమాజు కోసం నిలబడే స్థలం)గా చేసుకోండి. నా గృహాన్ని ప్రదక్షిణం చేసేవారికోసం, ఏతెకాఫ్ పాటించే, రుకూ, సజ్దా చేసేవారి కోసం శుచిగా శుభ్రంగా ఉంచమని మేము ఇబ్రాహీం (అ) మరియు ఇస్మాయీల్ (అ)కు తాకీదు చేశాము.

(126) “ఓ ప్రభూ! ఈ ప్రదేశాన్ని శాంతి నగరంగా చెయ్యి. ఇక్కడ నివసించే వారిలో అల్లాహ్‌ను, పరలోకాన్ని విశ్వసించేవారికి ఫలాల ఆహారాన్నివ్వు” అని ప్రార్థించినపుడు అల్లాహ్ సెలవిచ్చాడు, “తిరస్కరించేవారికీ కొంత లాభాన్నిస్తాను. తర్వాత నరక యాతనలోకి నెట్టివేస్తాను. అది బహు చెడ్డ స్థావరం.” (127) ఇబ్రాహీం (అ) ఇస్మాయీల్ (అ) దైవగృహం పునాదులను లేపుతున్నప్పుడు ప్రార్థించారు, “ఓ మా ప్రభూ! (మా ఈ సేవను) అంగీకరించు. నిస్సందేహంగా నీవే అందరి మొరలనూ వినేవాడవు, సర్వమూ ఎరిగినవాడవు.”

(128) ఓ ప్రభూ! మా ఇద్దర్నీ నీ విధేయులుగా చేసుకో. మా సంతానం నుండి నీ ముస్లిం సమాజం ఒకదాన్ని తయారుచేయి. (విధేయతగల జమాత్) మాకు నిన్ను ఆరాధించే పద్ధతులు నేర్పు. మా పశ్చాత్తాపాన్ని (తౌబా) అంగీకరించు. నిస్సందేహంగా నీవు తౌబాను అంగీకరించేవాడవు. దయతలచే వాడవు.

ఈసా (అ) ప్రవక్తలు అందరూ అల్లాహ్ దాసులు, ఆయన సృష్టితాలు. మౌలానా ఆజాద్ (రహ్మ) అంటున్నారు, అందరూ యూదులు అయిపోవాలని యూదులు కోరుకుంటారు. ఇదేవిధంగా అందరూ క్రైస్తవులు అయిపోవాలని క్రైస్తవులు కోరుకుంటారు. ఇది యదార్థ ప్రియత్వం కాదు. పైగా వర్గ ప్రియత్వమే. మత వర్గాలుగా ఏర్పడిన ఫలితం ఏమంటే యదార్థ ప్రియత్వం, వాస్తవ దృక్పథం స్థానే కేవలం వర్గ ఆరాధనా భావమే పనిచేస్తుంది. ప్రజలు ఒక మనిషి యొక్క విశ్వాసం, ఆచరణ ఎలా ఉన్నాయో చూడరు. కేవలం తమ వర్గ కూటమిలో చేరివున్నాడా లేదా అని మాత్రమే గమనిస్తారు. ప్రజల మనస్తత్వం ఇలా అయిపోతే ఇక ఆధారాలు, వాస్తవాలు ఏమీ పనిచేయవు. విషయం ఎంత సత్యమైనది, సమంజసమైనదయినప్పటికీ అటువంటి వారి దృష్టిలో వ్యర్థమైనదే అవుతుంది. ఓ ముహమ్మద్

رَبَّنَا وَابْعَثْ فِيهِمْ رَسُولًا مِّنْهُمْ يَتْلُوا
عَلَيْهِمْ اٰيٰتِكَ وَيُعَلِّمُهُمُ الْكِتٰبَ وَالْحِكْمَةَ
وَيُزَكِّيْهِمْ ؕ اِنَّكَ اَنْتَ الْعَزِيْزُ الْحَكِيْمُ ﴿129﴾ ع 15 8 15

وَمَنْ يَّرْغَبُ عَنْ مِّلَّةِ اِبْرٰهٖمَ اِلَّا مَنْ سَفِهَ
نَفْسَهٗ ؕ وَلَقَدِ اصْطَفَيْنٰهُ فِى الدُّنْيَا ۚ وَاِنَّهٗ فِى
الْاٰخِرَةِ لَمِنَ الصّٰلِحِيْنَ ﴿130﴾

اِذْ قَالَ لَهٗ رَبُّهٗۤ اَسْلِمْ ۙ قَالَ اَسْلَمْتُ لِرَبِّ
الْعٰلَمِيْنَ ﴿131﴾

وَوَصّٰى بِهَاۤ اِبْرٰهٖمُ بَنِيْهِ وَيَعْقُوْبُ ؕ يٰبَنِىَّ اِنَّ
اللّٰهَ اصْطَفٰى لَكُمُ الدِّيْنَ فَلَا تَمُوْتُنَّ اِلَّا وَاَنْتُمْ
مُّسْلِمُوْنَ ؕ ﴿132﴾

(129) మా ప్రభూ! నీ వాక్యాలు చదివి వినిపించే, గ్రంథజ్ఞానాన్ని నేర్పించే, విజ్ఞతా వివేచనలను విడమరచి చెప్పే, వారిని శుద్ధిపరిచే ప్రవక్తను వారి వర్గం నుండే పంపు. ముమ్మాటికీ నీవు ఆధిక్యతగల వాడివి, ఉపాయశాలివి. (130) మూర్ఖుడు మాత్రమే ఇబ్రాహీం ధర్మం నుండి ముఖం త్రిప్పుకుంటాడు. ఆయన్ని మేము ప్రపంచంలోనూ ఎన్నుకున్నాము, పరలోకంలోనూ ఆయన పుణ్యశీలురులతో ఉంటాడు. (131) ఆయన ప్రభువు ఆయనతో 'ముస్లిం అయిపో' (అంటే విధేయుడవు అయిపో) అని ఆదేశించినప్పుడు ఆయన వెంటనే అన్నాడు : "నేను సకల లోకాల ప్రభువుకు విధేయుడను అయిపోయాను." (132) ఇబ్రాహీం (అ) మరియు యాఖూబ్ (అ) తమ కుమారులతో, "కుమారులారా! మీకోసం అల్లాహ్ ఈ ధర్మాన్నే ఇష్టపడ్డాడు. కనుక ప్రాణాలున్నంత వరకూ ముస్లింలుగానే ఉండండి" (దైవవిధేయులు) అని ఉపదేశించారు.

---

(స)! యూదుత్వం లేక క్రైస్తవత్వ వర్గ కూటమిలో చేరనంతవరకూ యూదులూ క్రైస్తవులు మీ పట్ల ప్రసన్నులవరు – మీ విశ్వాసం, ఆచరణ ఎంత మంచిదయినా సమంజసమయినదైనా సరే.

121 – 127. మునుపటి ఆయత్‌లలో అల్లాహ్ బనీ ఇస్రాయీల్ వారితో అన్నాడు, "మీరు పరలోక యాతన గురించి భయపడండి. అక్కడ కర్మలను బట్టి ఫలితం లభిస్తుంది. మీరు గనక హజ్రత్ ముహమ్మద్ (స)ను, ఖుర్‌ఆన్‌ను తిరస్కరిస్తే దాని పర్యవసానం నరకయాతనే."

ఇప్పుడు ఈ ఆయత్‌లలో తెలియచేయబడుతున్నదేమంటే, హజ్రత్ ఇబ్రాహీం (అ) యూదుడూ కాదు, క్రైస్తవుడూ కాదు, ఆయన ముస్లిం అంటే అల్లాహ్‌కు విధేయుడు. ఇంకా హజ్రత్ ముహమ్మద్ (స) కూడ అల్లాహ్‌కు విధేయులు అయిపోండి అనే సందేశమే ఇస్తున్నారు.

ఇబ్రాహీం (అ)ను మీరు అంగీకరిస్తున్నట్లయితే హజ్రత్ ఇబ్రాహీం (అ) చేసిన ప్రార్థన (దుఆ)ను గురించి ఆలోచించండి – కాబా గృహాన్ని నిర్మించే సమయంలో దుఆ చేశారు, "ఓ ప్రభూ! మక్కాలో మక్కా వారికి నీ వాణిని చదివి వినిపించే, సత్యాన్ని బోధించే ఒక ప్రవక్తను పంపు." అల్లాహ్ ఇబ్రాహీం ప్రార్థనను అంగీకరించాడు. హజ్రత్ ముహమ్మద్ (స) ను ప్రవక్తగా చేసి పంపాడు. మీరు గనక హజ్రత్ ఇబ్రాహీం (అ)ను అంగీకరిస్తున్నట్లయితే హజ్రత్ ముహమ్మద్ (స)ను కూడా అంగీకరించండి. ఇస్లాం సందేశాన్ని స్వీకరించండి. ముస్లింలు అయిపోండి.

ముఖామె ఇబ్రాహీం అంటే, ఒక రాయి, దానిపై నిలబడి ఇబ్రాహీం (అ) దైవగృహాన్ని నిర్మించారు. దానిపైనే

اَمْ كُنْتُمْ شُهَدَآءَ اِذْ حَضَرَ يَعْقُوْبَ الْمَوْتُ ۙ
اِذْ قَالَ لِبَنِيْهِ مَا تَعْبُدُوْنَ مِنْۢ بَعْدِىْ ؕ قَالُوْا
نَعْبُدُ اِلٰهَكَ وَاِلٰهَ اٰبَآئِكَ اِبْرٰهٖمَ وَاِسْمٰعِيْلَ
وَاِسْحٰقَ اِلٰهًا وَّاحِدًا ۚۖ وَّنَحْنُ لَهٗ مُسْلِمُوْنَ ﴿133﴾

(133) యాఖూబ్ (అ)కు మరణకాలం సమీపించినపుడు ఆయన తన కుమారులతో, “నా తదనంతరం మీరు ఎవరిని ఆరాధిస్తారు?” అని అడిగినప్పుడు మీరుగాని అక్కడ ఉన్నారా? అప్పుడు వారు జవాబిచ్చారు, “మేము మీకూ, మీ పూర్వీకులకూ ఇబ్రాహీం, ఇస్మాయీల్ మరియు ఇస్హాఖ్‌లకు ప్రభువు అయిన ఆ ఏకైక అల్లాహ్ (ప్రభువు) నే ఆరాధిస్తాము. ఆయనకే విధేయులము అవుతాము.”

تِلْكَ اُمَّةٌ قَدْ خَلَتْ ۚ لَهَا مَا كَسَبَتْ وَلَكُمْ
مَّا كَسَبْتُمْ ۚ وَلَا تُسْـَٔلُوْنَ عَمَّا كَانُوْا
يَعْمَلُوْنَ ﴿134﴾

(134) ఇది ఒక గతించిపోయిన జమాత్ (బృందం). వారు చేసుకున్న కర్మలు వారి కోసమే. నీవు ఏదైతే సంపాదించుకుంటావో (ఆచరిస్తావో) అది నీ కోసం. వారు ఏమి చేశారు? అని నిన్ను ప్రశ్నించడం జరుగదు.

وَقَالُوْا كُوْنُوْا هُوْدًا اَوْ نَصٰرٰى تَهْتَدُوْا ؕ قُلْ بَلْ
مِلَّةَ اِبْرٰهٖمَ حَنِيْفًا ؕ وَمَا كَانَ مِنَ
الْمُشْرِكِيْنَ ﴿135﴾

(135) యూదులుగా, క్రైస్తవులుగా అయిపోతే సన్మార్గం పొందగలరని వీరంటున్నారు. మీరు చెప్పండి, ఇబ్రాహీం మిల్లత్ (సమాజం) వారే సన్మార్గంపై ఉన్నారు. ఇబ్రాహీం (అ) కేవలం అల్లాహ్‌ను ఆరాధించేవారు. ఆయన ముష్రిక్ (బహుదైవారాధకుడు) కాదు.

قُوْلُوْٓا اٰمَنَّا بِاللّٰهِ وَمَآ اُنْزِلَ اِلَيْنَا وَمَآ اُنْزِلَ اِلٰٓى
اِبْرٰهٖمَ وَاِسْمٰعِيْلَ وَاِسْحٰقَ وَيَعْقُوْبَ
وَالْاَسْبَاطِ وَمَآ اُوْتِىَ مُوْسٰى وَعِيْسٰى وَمَآ اُوْتِىَ
النَّبِيُّوْنَ مِنْ رَّبِّهِمْ ۚ لَا نُفَرِّقُ بَيْنَ اَحَدٍ
مِّنْهُمْ ۖ وَنَحْنُ لَهٗ مُسْلِمُوْنَ ﴿136﴾

(136) ముస్లింలారా! మీరందరూ అనండి, “మేము అల్లాహ్‌ను విశ్వసించాము ఇంకా మా వైపు అవతరించబడిన దానిని విశ్వసించాము మరియు ఇబ్రాహీం, ఇస్మాయీల్, ఇస్హాఖ్, యాఖూబ్ (అలైహిముస్సలాం) మరియు వారి సంతానంపై అవతరించబడిన దానిని ఇంకా అల్లాహ్ తరఫున ఏదయితే మూసా (అ), ఈసా (అ) ఇంకా ఇతర ప్రవక్తలకు ఇవ్వబడిన దానిని విశ్వసించాము. వారిలో ఎవరి మధ్యా భేదభావం చూపేవారము కాము. మేము అల్లాహ్‌కు విధేయులము.”

నిలబడి హజ్రత్ ఇబ్రాహీం (అ) ప్రజల్ని హజ్ కోసం పిలిచారు. ఈనాడు దాన్ని డోమ్ ఆకారంలో గాజుతో చేయబడిన కట్టడంలో భద్రపరిచారు.

فَإِنْ آمَنُوا بِمِثْلِ مَا آمَنتُم بِهِ فَقَدِ اهْتَدَوا ۚ
وَّإِن تَوَلَّوْا فَإِنَّمَا هُمْ فِي شِقَاقٍ ۚ فَسَيَكْفِيكَهُمُ
اللَّهُ ۚ وَهُوَ السَّمِيعُ الْعَلِيمُ ﴿137﴾
صِبْغَةَ اللَّهِ ۚ وَمَنْ أَحْسَنُ مِنَ اللَّهِ صِبْغَةً ۖ
وَنَحْنُ لَهُ عَابِدُونَ ﴿138﴾
قُلْ أَتُحَاجُّونَنَا فِي اللَّهِ وَهُوَ رَبُّنَا وَرَبُّكُمْ ۚ
وَلَنَا أَعْمَالُنَا وَلَكُمْ أَعْمَالُكُمْ ۚ وَنَحْنُ لَهُ
مُخْلِصُونَ ﴿139﴾
أَمْ تَقُولُونَ إِنَّ إِبْرَاهِيمَ وَإِسْمَاعِيلَ وَإِسْحَاقَ
وَيَعْقُوبَ وَالْأَسْبَاطَ كَانُوا هُودًا أَوْ نَصَارَىٰ ۗ
قُلْ أَأَنتُمْ أَعْلَمُ أَمِ اللَّهُ ۗ وَمَنْ أَظْلَمُ مِمَّن
كَتَمَ شَهَادَةً عِندَهُ مِنَ اللَّهِ ۗ وَمَا اللَّهُ بِغَافِلٍ
عَمَّا تَعْمَلُونَ ﴿140﴾
تِلْكَ أُمَّةٌ قَدْ خَلَتْ ۖ لَهَا مَا كَسَبَتْ وَلَكُم مَّا 16
كَسَبْتُمْ ۖ وَلَا تُسْأَلُونَ عَمَّا كَانُوا يَعْمَلُونَ ﴿141﴾ ع 12 16

(137) వారు కూడ మీరు విశ్వసించిన ప్రకారంగానే విశ్వసించినట్లయితే సన్మార్గం పొందగలరు. ఒకవేళ ముఖం త్రిప్పుకున్నట్లయితే తీవ్ర విభేదంలో ఉన్నారు. అతి త్వరలో అల్లాహ్ వారి నుండి మిమ్మల్ని కాపాడుతాడు. ఆయన బాగా వినేవాడు మరియు ఎరిగినవాడు. (138) అల్లాహ్ రంగు (వైఖరి)నే అవలంబించండి. అల్లాహ్ రంగుకన్నా మంచి రంగు మరెవరిది కాగలదు? మేమయితే ఆయన్నే ఆరాధించేవాళ్ళము. (139) మీరు చెప్పేయండి, “అల్లాహ్ విషయంలో మీరు మాతో జగడమాడుతున్నారా? ఆయన మీకూ మాకూ కూడ ప్రభువు. మా కోసం మా కర్మలు, మీ కోసం మీ కర్మలు. మేమయితే ఆయన కోసమే అంకితం.

(140) ఇబ్రాహీం, ఇస్మాయీల్ మరియు ఇస్హాఖ్, యాఖూబ్, ఇంకా వారి సంతతి యూదులు లేక క్రైస్తవులు అని మీరంటున్నారా? మీరు ఎక్కువ తెలిసినవారా? లేక అల్లాహ్ ఎక్కువ తెలిసినవాడా? అని అడగండి. అల్లాహ్ సమక్షంలో సాక్ష్యాన్ని దాచేవారికన్నా దుష్టులు ఎవరు? అల్లాహ్ మీ పనుల పట్ల అజాగ్రత్తగా లేడు.

(141) ఇది గతించిన సమాజం. వారు చేసుకున్నది వారికి. మీరు చేసుకున్నది మీకు. వారి కర్మల విషయంలో మిమ్మల్ని ప్రశ్నించడం జరుగదు.

128. అల్లాహ్ హజ్రత్ ఇబ్రాహీం (అ) చేసిన ఈ ప్రార్థనను అంగీకరించాడు. ఈ నగరం మక్కా శాంతినగరం, వ్యవసాయం లేకపోయినా ప్రపంచంలోని అన్ని రకాల పండ్లు, అన్ని రకాల ధాన్యాలు విరివిగా దొరుకుతాయి. వాటిని చూసి మనిషి ఆశ్చర్యపోవలసిందే.

133. యూదులతో ఇలా చెప్పబడుతోంది : ఇబ్రాహీం (అ), యాఖూబ్ (అ) తమ సంతానాన్ని యూదు మతాన్నే అంటిపెట్టుకుని ఉండమని వసియ్యత్ (మరణ శాసనం) చేశారని మీరు వాదిస్తున్నారు. అంటే మీరు ఆ సమయంలో అక్కడ ఉన్నారా? అక్కడ మీరు హాజరు కాకపోయినట్లయితే (మీరు చెబుతున్నది) అబద్ధం. కాబట్టి వారి వాదన అసత్యం అని తేలిపోయింది. ఎందుకంటే ఆయన చేసిన వసియ్యత్ ఇస్లాం యొక్క వసియ్యతేగాని, యూదుమతం, లేదా క్రైస్తవం లేదా విగ్రహారాధనలకు సంబంధించినది కాదు.

ప్రవక్తలందరి ధర్మం ఇస్లాంయే. దైవప్రవక్త (స) సెలవిచ్చారు, "ప్రవక్తలు పరస్పరం సవతి సోదరులు. వారి తల్లులు వేర్వేరు స్త్రీలు (తండ్రి ఒక్కడే). వారి ధర్మమూ ఒక్కటే." (సహీహ్ ముస్లిం – హ.నెం.4362)

134. ఇది కూడ యూదులతోనే చెప్పబడింది. మీ తాత ముత్తాతలలో ప్రవక్తలు, పుణ్యాత్ములు ఉండేవారు. వారితో సంబంధం, బంధుత్వం ఉండినందువల్ల ప్రయోజనం ఏమీ లేదు. మీ తాత ముత్తాతలు చేసుకొన్న సత్కర్మల పుణ్యం వారికే లభిస్తుంది తప్ప మీకు కాదు. మీరు చేసుకున్న సత్కర్మల ప్రతిఫలం మీకు లభిస్తుంది. దుష్కర్మలు చేసినట్లయితే శిక్షింపబడతారు. ఇంకా మీ తాత ముత్తాతల కర్మల ప్రయోజనం మీకు లభిస్తుందని నమ్మకం కలిగి యుండటం తప్పు అసలు విషయం విశ్వాసం, సదాచరణ మాత్రమే. మీ వద్ద విశ్వాసం, సదాచరణ ఉంటేనే నరకయాతన నుండి తప్పించుకుంటారు. లేకుంటే లేదు.

## సంగ్రహ వివరణ

ఖుర్ఆన్ సందేశం దైవారాధన, సదాచరణల సందేశం, దైవం పంపిన ప్రవక్తలందరి సందేశమూ ఇదే. అంతిమ దైవప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (స) సందేశమూ ఇదే. ప్రజలు అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించాలి. సత్కర్మలు చేయాలి అన్నదే. కాని మక్కా ప్రజలు దైవదాస్యం చేసేబదులు విగ్రహారాధకులు అయ్యారు. సత్కర్మలకు బదులు దుష్కర్మలు చేసేవారు. మద్యపానం, వ్యభిచారం, హత్యాకాండ సర్వత్రా ప్రబలి ఉండేది.

మదీనాలో యూదులు ఉండేవారు. వారు వర్గ పక్షపాతం గలవారు, యూదులు అయినవారే స్వర్గానికి హక్కుదారులనీ, వారు దైవభక్తిపరులు, సదాచారులు కావలసిన పనే లేదని అనేవారు. ఇదేవిధంగా క్రైస్తవులు కూడా అంటారు. క్రైస్తవుడు అయితే చాలు స్వర్గం లభిస్తుంది. అతడు దైవభక్తిపరుడూ, సదాచారి కావలసిన అవసరం లేదు.

ఈనాడు ప్రజలు ప్రాపంచికపరత్వం, భోగలాలసత, పూర్వీకుల అనుసరణ, వ్యక్తి ఆరాధన, సమాధులు ఆరాధన వగైరాలో మునిగి ఉన్నారు. ఇవన్నీ కూడని పనులు వీటిల్లో మనిషికి మోక్షం లేదు. మనిషికి మోక్షం దైవభక్తి వలన లభిస్తుంది. అన్నింటికన్నా ఎక్కువగా దేవుని ప్రాముఖ్యత ఉండాలి. అన్నింటికన్నా ప్రియతముడు అల్లాహ్ కావాలి. అన్నింటికన్నా ప్రియమయినది దైవగ్రంథం అయిన ఖుర్ఆన్ కావాలి. అందరికన్నా ప్రియతముడు దైవప్రవక్త (స) కావాలి. హజ్రత్ ఇబ్రాహీం (అ) ను మక్కాలోని విగ్రహారాధకులు, యూదులు, క్రైస్తవులు అందరూ తమ ఇమామ్ (నాయకుడు)గా ఒప్పుకునేవారు. తమ మార్గదర్శిగా అంగీకరించేవారు. అల్లాహ్ ఆయనను ఉదాహరణగా పేర్కొన్నాడు. చూడండి! హజ్రత్ ఇబ్రాహీం (అ) యూదుడు కాదు. మరి ఆయన స్వర్గానికి అర్హుడు కాదా? ఇబ్రాహీం (అ) విగ్రహారాధకుడు కాదు. ఆయన స్వర్గ నివాసి కాలేడా? హజ్రత్ ఇబ్రాహీం (అ) ముస్లిం అంటే అల్లాహ్‌కు విధేయుడు. సకల ప్రపంచానికి హజ్రత్ ముహమ్మద్ (స) ఇచ్చిన సందేశం ఏమంటే ప్రజలు దైవభక్తిపరులు కావాలి. సత్కర్మలు చేసేవారు కావాలి. లా ఇలాహ ఇల్లల్లాహ్, ముహమ్మదుర్ రసూలుల్లాహ్.

అల్లాహ్‌ను సేవించండి. అయితే దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం) చూపిన పద్ధతి ప్రకారం సేవించాలి. ఇదే ఇస్లాం శిక్షణ! ఇదే ఇస్లాం సందేశం!!

దైవభక్తిపరులు కానివారు, సత్కర్మలు చెయ్యనివారు మరణించిన తర్వాత నరకంలో ప్రవేశిస్తారు. వారిని రక్షించేవాడు ఎవరూ ఉండరు. ఎందుకంటే స్వర్గంలో ప్రవేశించేందుకు కావలసిన షరతు వారు పూర్తి చేయలేదు. స్వర్గంలోనికి పోవటానికి దైవభక్తిపరుడు కావటం, సదాచరణ చేసేవాడు కావడం అవసరం.

سَيَقُوْلُ السُّفَهَآءُ مِنَ النَّاسِ مَا وَلّٰىهُمْ عَنْ
قِبْلَتِهِمُ الَّتِيْ كَانُوْا عَلَيْهَا ؕ قُلْ لِّلّٰهِ الْمَشْرِقُ
وَالْمَغْرِبُ ؕ يَهْدِيْ مَنْ يَّشَآءُ اِلٰى صِرَاطٍ
مُّسْتَقِيْمٍ ﴿142﴾

(142) మూర్ఖులు ఇలా అంటారు : "పూర్వం ఏ ఖిబ్లా వైపునకు తిరిగి వారు నమాజు చేసేవారో, దాని నుండి ఇంత అకస్మాత్తుగా మరలటానికి కారణం?" ఓ ప్రవక్తా! వారితో ఇలా అను : "తూర్పు పడమరలు అన్నీ అల్లాహ్‌వే. అల్లాహ్ తాను కోరిన వారికి రుజుమార్గం చూపుతాడు."

وَكَذٰلِكَ جَعَلْنٰكُمْ اُمَّةً وَّسَطًا لِّتَكُوْنُوْا شُهَدَآءَ
عَلَى النَّاسِ وَيَكُوْنَ الرَّسُوْلُ عَلَيْكُمْ شَهِيْدًا ؕ
وَمَا جَعَلْنَا الْقِبْلَةَ الَّتِيْ كُنْتَ عَلَيْهَآ اِلَّا لِنَعْلَمَ
مَنْ يَّتَّبِعُ الرَّسُوْلَ مِمَّنْ يَّنْقَلِبُ عَلٰى عَقِبَيْهِ ؕ وَاِنْ
كَانَتْ لَكَبِيْرَةً اِلَّا عَلَى الَّذِيْنَ هَدَى اللّٰهُ ؕ وَمَا كَانَ
اللّٰهُ لِيُضِيْعَ اِيْمَانَكُمْ ؕ اِنَّ اللّٰهَ بِالنَّاسِ لَرَءُوْفٌ
رَّحِيْمٌ ﴿143﴾

(143) ఈ విధంగా మేము మిమ్మల్ని ఒక "న్యాయశీల సమాజం"గా చేసాము. ఇకపై మీరు సమస్త మానవాళిపై సాక్షులుగా ఉంటారు. ప్రవక్త మీపై సాక్షిగా ఉంటాడు. ఎవరు ప్రవక్తను అనుసరిస్తారో, ఎవరు వెనుతిరిగి పోతారో పరీక్షించాలనే మేము పూర్వం మీరు మీ ముఖాన్ని ఏ దిక్కు వైపునకు తిప్పేవారో ఆ దిక్కునే మీ ఖిబ్లాగా నిర్ణయించాము. ఇది నిజంగా ఎంతో కఠినమైన విషయం! కాని అల్లాహ్ సన్మార్గ భాగ్యం కలుగజేసిన వారికి ఇది ఏమాత్రం కష్టతరం కాలేదు. ఈ మీ విశ్వాసాన్ని అల్లాహ్ ఏమాత్రం వృథా కానివ్వడు. నిశ్చయంగా మానవుల పట్ల అల్లాహ్ ఎంతో కరుణ, వాత్సల్యం కలిగి ఉన్నాడు.

قَدْ نَرٰى تَقَلُّبَ وَجْهِكَ فِي السَّمَآءِ ۚ فَلَنُوَلِّيَنَّكَ
قِبْلَةً تَرْضٰىهَا ۪ فَوَلِّ وَجْهَكَ شَطْرَ الْمَسْجِدِ
الْحَرَامِ ؕ وَحَيْثُ مَا كُنْتُمْ فَوَلُّوْا وُجُوْهَكُمْ
شَطْرَهٗ ؕ وَاِنَّ الَّذِيْنَ اُوْتُوا الْكِتٰبَ لَيَعْلَمُوْنَ اَنَّهُ
الْحَقُّ مِنْ رَّبِّهِمْ ؕ وَمَا اللّٰهُ بِغَافِلٍ عَمَّا
يَعْمَلُوْنَ ﴿144﴾

(144) ప్రవక్తా! నీవు మాటిమాటికీ నీ ముఖాన్ని ఆకాశం వైపునకు ఎత్తటం మేము గమనిస్తూనే ఉన్నాము. నీకు అత్యంత ప్రీతికరమైన ఖిబ్లా వైపునకే ఇప్పుడు మేము నిన్ను త్రిప్పుతున్నాము. కాబట్టి వెంటనే నీ ముఖాన్ని మస్జిదె హరామ్ వైపునకు త్రిప్పు. ఇకపై మీరెక్కడున్నా సరే, ముఖాన్ని ఆ వైపునకు పెట్టి నమాజు చదవండి. వారి ప్రభువే ఈ ఆదేశం ఇచ్చాడనీ, అది సత్యం అనీ గ్రంథ ప్రజలకు బాగా తెలుసు. వారు ఏమి చేస్తున్నారో అల్లాహ్ దానిని గమనించకుండా ఉండటం లేదు.

وَلَئِنْ اَتَيْتَ الَّذِيْنَ اُوْتُوا الْكِتٰبَ بِكُلِّ اٰيَةٍ مَّا
تَبِعُوْا قِبْلَتَكَ ۚ وَمَآ اَنْتَ بِتَابِعٍ قِبْلَتَهُمْ ۚ وَمَا
بَعْضُهُمْ بِتَابِعٍ قِبْلَةَ بَعْضٍ ۭ وَلَئِنِ اتَّبَعْتَ
اَهْوَآءَهُمْ مِّنْ بَعْدِ مَا جَآءَكَ مِنَ الْعِلْمِ ۙ اِنَّكَ اِذًا
لَّمِنَ الظّٰلِمِيْنَ ۘ﴿142﴾

(145) గ్రంథ ప్రజలకు నీవు ఏ ఆధారం చూపినా, వారు నీ ఖిబ్లాను అనుసరించడం జరగదు. వారి ఖిబ్లాను అనుసరించడం నీకూ సాధ్యపడదు. వారిలోని ఏ వర్గం వారు కూడా మరొకరి ఖిబ్లాను అనుసరించటానికి సిద్ధంగా లేరు. నీవు ఈ జ్ఞానం పొందిన తరువాత కూడా, ఒకవేళ నీవు వారి కోరికలను అనుసరిస్తే, నిశ్చయంగా దుర్మార్గులలో చేరిపోతావు.

اَلَّذِيْنَ اٰتَيْنٰهُمُ الْكِتٰبَ يَعْرِفُوْنَهٗ كَمَا يَعْرِفُوْنَ
اَبْنَآءَهُمْ ۭ وَاِنَّ فَرِيْقًا مِّنْهُمْ لَيَكْتُمُوْنَ الْحَقَّ
وَهُمْ يَعْلَمُوْنَ ﴿143﴾

(146) మేము ఎవరికి గ్రంథం ప్రసాదించామో వారు తమ సంతానాన్ని ఏ విధంగా గుర్తిస్తారో అదేవిధంగా (ఖిబ్లాగా నిర్ణయింపబడిన) ఈ స్థానాన్ని గుర్తిస్తారు. కాని వారిలోని ఒక వర్గం బుద్ధిపూర్వకంగా సత్యాన్ని కప్పిపుచ్చుతోంది.

اَلْحَقُّ مِنْ رَّبِّكَ فَلَا تَكُوْنَنَّ مِنَ الْمُمْتَرِيْنَ ۧ﴿144﴾

(147) నిస్సందేహంగా ఇది మీ ప్రభువు నుండి వచ్చిన సత్యం. కనుక దీని విషయంలో మీరు ఏమాత్రం సందేహంలో పడకండి.

మహాప్రవక్త (స) మక్కా నుండి హిజ్రత్ చేసి వచ్చిన తరువాత మొదట్లో 16 లేదా 17 నెలల వరకు బైతుల్ మఖ్దిస్ వైపు తిరిగి నమాజ్ చేసేవారు. అయితే మహాప్రవక్త మనసులో మాత్రం కాబతుల్లాహ్ వైపు తిరిగి నమాజ్ చేయాలనే కోరిక ఉండేది. ఎందుకంటే ఇది ఇబ్రాహీమ్ (అ) గారి ఖిబ్లాగా ఉండింది. దీని గురించి మహాప్రవక్త (స) దుఆ కూడా చేస్తుండేవారు. అనేకసార్లు ఆకాశం వైపు దృష్టి మరల్చేవారు. చివరికి అల్లాహ్‌తఆలా ఖిబ్లాని మార్చే ఆదేశాన్ని అవతరింపజేసాడు. అంటే ఇప్పుడు ముస్లింలందరూ కాబతుల్లాహ్ వైపు తిరిగి నమాజు చేసుకొమ్మని అనుమతి ఇచ్చాడు.

అల్లాహ్ ఆజ్ఞాపాలన చేయటం విశ్వాసి యొక్క కర్తవ్యం. ఎందుకంటే మనమంతా అల్లాహ్ దాసులం. ప్రభువు ఆజ్ఞను పాలించటమే దాసుల కర్తవ్యం. ఒక మస్జిద్‌లో ముస్లిములు బైతుల్ మఖ్దిస్ వైపు తిరిగి నమాజు చేస్తూ రుకూ స్థితిలో ఉన్నారు.

ఇంతలో ఖిబ్లా మార్చినట్లు ఆదేశం అందింది. వెంటనే ముస్లిములు కాబతుల్లాహ్ వైపు తిరిగారు. తమ ముఖాన్ని కాబతుల్లాహ్ వైపు త్రిప్పుకున్నారు. అందువల్ల అ మస్జిద్‌కి "మస్జిదె ఖిబ్‌లతైన్" (రెండు ఖిబ్లాల మస్జిద్) అంటారు. అంటే ఇందులో ఒక నమాజు రెండు ఖిబ్లాల వైపు తిరిగి చేయబడింది. ఇంకా ఇలాంటి సంఘటనే మస్జిదె ఖుబాలో కూడా జరిగింది. ఈ ఆయతుల్లో "సిరాతె ముస్తఖీమ్" గురించి ప్రస్తావించబడింది. ఖిబ్లాలు రెండు ఉండేవి. ఒకటి : బైతుల్ మఖ్‌దిస్, రెండు : కాబతుల్లాహ్. మొదటి ఖిబ్లాని రద్దుచేసి కాబతుల్లాహ్‌ని ఖిబ్లాగా మార్చారు. దీనిద్వారా తెలిసిందేమిటంటే ఒక జాతికి ఒక ప్రధాన కేంద్రం ఉండాలి. దీనిద్వారానే ఆ జాతి దృఢంగా శక్తిమంతంగా తయారవుతుంది. ముస్లిమ్ జాతికి అనేకమంది నాయకుల కన్నా ఒకే ఒక్క నాయకుడు

وَلِكُلٍّ وِّجْهَةٌ هُوَ مُوَلِّيهَا فَاسْتَبِقُوا الْخَيْرَاتِ ۚ أَيْنَ
مَا تَكُونُوا يَأْتِ بِكُمُ اللَّهُ جَمِيعًا ۚ إِنَّ اللَّهَ عَلَىٰ كُلِّ
شَيْءٍ قَدِيرٌ ﴿148﴾

(148) ప్రతి ఒక్కరికి ఒక దిక్కు ఉన్నది. దాని వైపునకు అతడు తిరుగుతాడు. కనుక మీరు మంచి పనులలో మిన్నగా ఉండటానికి ప్రయత్నించండి. మీరంతా ఎక్కడున్నాసరే అల్లాహ్ మిమ్మల్ని సమీకరిస్తాడు. ఆయన శక్తికి అతీతమైనది ఏదీ లేదు.

وَمِنْ حَيْثُ خَرَجْتَ فَوَلِّ وَجْهَكَ شَطْرَ الْمَسْجِدِ
الْحَرَامِ ۖ وَإِنَّهُ لَلْحَقُّ مِن رَّبِّكَ ۗ وَمَا اللَّهُ بِغَافِلٍ
عَمَّا تَعْمَلُونَ ﴿149﴾

(149) మీరు ఎటు ప్రయాణం చేసినా, మీ ముఖాన్ని (నమాజు సమయంలో), మస్జిదె హరామ్ వైపునకు త్రిప్పండి. ఎందుకంటే ఇది మీ ప్రభువు చేసిన న్యాయమైన నిర్ణయం. మీ కార్యాల పట్ల అల్లాహ్ అజాగ్రత్తగా లేదు.

وَمِنْ حَيْثُ خَرَجْتَ فَوَلِّ وَجْهَكَ شَطْرَ الْمَسْجِدِ
الْحَرَامِ ۚ وَحَيْثُ مَا كُنتُمْ فَوَلُّوا وُجُوهَكُمْ
شَطْرَهُ لِئَلَّا يَكُونَ لِلنَّاسِ عَلَيْكُمْ حُجَّةٌ إِلَّا
الَّذِينَ ظَلَمُوا مِنْهُمْ فَلَا تَخْشَوْهُمْ وَاخْشَوْنِي
وَلِأُتِمَّ نِعْمَتِي عَلَيْكُمْ وَلَعَلَّكُمْ تَهْتَدُونَ ﴿150﴾

(150) మీరు ఎటు ప్రయాణం చేసినా, మీ ముఖాన్ని మస్జిదె హరామ్ వైపునకే త్రిప్పండి. మీరు ఎక్కడున్నాసరే, దాని వైపునకే తిరిగి నమాజ్ చెయ్యండి. దీనివల్ల మీకు వ్యతిరేకంగా వాదించటానికి ప్రజలకు అవకాశం లభించదు. కాని వారిలో దుర్మార్గులైన వారి నోరు ఎట్టి పరిస్థితులలోనూ ఊరుకోదు. అందుకని వారికి భయపడకండి. నాకు భయపడండి. ఇంకా నేను మీపై నా అనుగ్రహాన్ని పూర్తిచేస్తాను. మీరు నా ఈ ఆజ్ఞాపాలన ద్వారా సాఫల్య మార్గం పొందే అవకాశం ఉంది.

కావాలి. అనేక జమాఅత్‌లుగా విడిపోవటం కంటే ఒకే జమాఅత్‌గా ఉండటం చాలా అవసరం. ఒకే జీవన సంవిధానం ఉండాలి. అది కేవలం ఖుర్ఆన్ మరియు హదీస్ విధానం మాత్రమే అయి ఉండాలి.

ముస్లిములు గొప్ప శక్తిమంతమైన జాతిగా మారాలనుకుంటే ముస్లిములంతా కలసి ఒక వ్యక్తిని తమ నాయకునిగా ఎన్నుకోవాలి. సిరాతె ముస్తఖీమ్ అంటే జాతి మొత్తం ఒకే త్రాటిపైకి రావటం. ఈనాడు ముస్లిములు వెనుకబడిన జాతిగా, బలహీనులై ఉన్నారు. ఎందుకంటే వారికి కేంద్రం లేదు. ఏ ఒక్క నాయకుడి అనుసరణలో కూడా వారు లేరు. వారికి ఒక విధానం గాని, ఒక చట్టం గాని లేదు.

**వివరణ :**

వెనుకటి ఆయత్‌లలో కాబతుల్లాహ్‌ని ఖిబ్లాగా మార్చటంపై అభ్యంతరాలు తెలిపేవారిని అజ్ఞానులుగా, అవివేకులుగా పేర్కొనటం జరిగింది. మరియు ఈ ఆయతుల్లో గ్రంథం కలవారు ప్రత్యేకించి యూదులు అనుమానం, సందేహం వల్ల ఈ (ఖిబ్లా) గురించి వ్యతిరేకించటం లేదని, ఇంకా ఏ ఇతర ఆధారాలు, సాక్ష్యాలు లేవని కాబతుల్లాహ్‌ని

كَمَآ أَرْسَلْنَا فِيكُمْ رَسُولًا مِّنكُمْ يَتْلُوا عَلَيْكُمْ
ءَايَٰتِنَا وَيُزَكِّيكُمْ وَيُعَلِّمُكُمُ ٱلْكِتَٰبَ وَٱلْحِكْمَةَ
وَيُعَلِّمُكُم مَّا لَمْ تَكُونُوا تَعْلَمُونَ ﴿151﴾

(151) ఆ ప్రకారంగానే మేము మీలో ఒకరిని ప్రవక్తగా మీ మధ్యకు పంపాము. అతను మీకు మా వాక్యాలను వినిపిస్తాడు. మీ జీవితాలను తీర్చిదిద్దుతాడు. మీకు గ్రంథాన్నీ, దివ్య జ్ఞానాన్నీ బోధిస్తాడు. మీకు తెలియని ఎన్నో విషయాలు నేర్పుతాడు.

فَٱذْكُرُونِىٓ أَذْكُرْكُمْ وَٱشْكُرُوا لِى
وَلَا تَكْفُرُونِ ﴿152﴾ ع 18 5 2

(152) కనుక మీరు నన్ను స్మరించండి. నేను మిమ్మల్ని గుర్తుంచుకుంటాను. నాకు కృతజ్ఞతలు తెలుపండి, కృతఘ్నులు కాకండి.

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا ٱسْتَعِينُوا بِٱلصَّبْرِ وَٱلصَّلَوٰةِ ۚ
إِنَّ ٱللَّهَ مَعَ ٱلصَّٰبِرِينَ ﴿153﴾

(153) విశ్వాసులారా! సహనం ద్వారా, నమాజు ద్వారా సహాయం అర్థించండి. నిస్సందేహంగా సహనం కలవారికి అల్లాహ్ తోడుగా ఉంటాడు.

وَلَا تَقُولُوا لِمَن يُقْتَلُ فِى سَبِيلِ ٱللَّهِ أَمْوَٰتٌ ۚ بَلْ
أَحْيَآءٌ وَلَٰكِن لَّا تَشْعُرُونَ ﴿154﴾

(154) అల్లాహ్ మార్గంలో చంపబడిన వారిని 'మృతులు' అని అనకండి. వాస్తవానికి వారు సజీవులు. కానీ మీరు గ్రహించలేరు.

وَلَنَبْلُوَنَّكُم بِشَىْءٍ مِّنَ ٱلْخَوْفِ وَٱلْجُوعِ وَنَقْصٍ
مِّنَ ٱلْأَمْوَٰلِ وَٱلْأَنفُسِ وَٱلثَّمَرَٰتِ ۗ وَبَشِّرِ
ٱلصَّٰبِرِينَ ﴿155﴾

(155) భయాందోళనలకు, ఆకలిదప్పికలకు, ధన, ప్రాణ, ఆహారాల నష్టానికి గురిచేసి మేము మిమ్మల్ని తప్పకుండా పరీక్షిస్తాము. (ఓ ప్రవక్తా!) ఓర్పు వహించేవారికి శుభవార్త తెలుపు.

వ్యతిరేకించటం లేదని కేవలం వాళ్ళు పక్షపాతం, ఈర్ష్య, శత్రుత్వం వల్ల కాబతుల్లాహ్‌ని ఖిబ్లాగా స్వీకరించటం లేదని పేర్కొనబడింది.

తౌరాత్ మరియు ఇంజీల్‌లలో ముహమ్మద్ చివరి ప్రవక్త అవుతారని మరియు వారి ఖిబ్లా కాబతుల్లాహ్ అవుతుందని వివరంగా వ్రాయబడి ఉంది. ప్రవక్తలందరి ఖిబ్లా కాబతుల్లాహ్ అవుతుందని వివరంగా వ్రాయబడి ఉంది. ప్రవక్తలందరి ఖిబ్లా మొదట్నుంచి కాబతుల్లాహ్‌యే ఉండేది. అయితే బైతుల్ మఖ్దిస్‌ని సులైమాన్ (అ) నిర్మించారు. అప్పటి నుండి దాన్ని ఖిబ్లాగా ఎన్నుకోవటం జరిగింది. రసూలుల్లాహ్ కాలంలో అల్లాహ్‌తఆలా మరల కాబతుల్లాహ్‌ని ఖిబ్లాగా విధించాడు. అందువల్ల ప్రపంచంలో విశ్వాసులందరూ నమాజు సమయంలో కాబతుల్లాహ్ వైపు తిరిగి నమాజు చేయాలి. విశ్వాసులు దైవభీతితో అల్లాహ్ ఆజ్ఞాపాలన చేస్తారు. అల్లాహ్ ఆజ్ఞల్ని ధిక్కరించేవారు విశ్వాసులు కాలేరు. యూదుల విద్వాంసులు సత్యాన్ని కప్పిపుచ్చేవారు. మన ప్రవక్త గురించి సవివరంగా – "ముహమ్మద్" చివరి ప్రవక్త అవుతారని, కాబతుల్లాహ్ ఆయన ఖిబ్లాగా ఉంటుందని చెప్పబడింది. ఒక తండ్రి, తన పిల్లల్ని ఎలా గుర్తుపడతాడో అలాగే ఈ విషయం వారికి తెలుసు.

الَّذِيْنَ اِذَآ اَصَابَتْهُمْ مُّصِيْبَةٌ ۙ قَالُوْٓا اِنَّا لِلّٰهِ وَاِنَّآ
اِلَيْهِ رٰجِعُوْنَ ؕ﴿156﴾

(156) ఈ పరిస్థితులలో మనఃస్థైర్యంతో ఉండేవారు, కష్టకాలం దాపురించినప్పుడు “మేమంతా అల్లాహ్‌కే చెందినవారము, అల్లాహ్ వైపునకే మరలిపోవలసిన వారము” అని అనే

اُولٰٓئِكَ عَلَيْهِمْ صَلَوٰتٌ مِّنْ رَّبِّهِمْ وَرَحْمَةٌ ۟
وَاُولٰٓئِكَ هُمُ الْمُهْتَدُوْنَ ﴿157﴾

(157) వారిపై వారి ప్రభువు తన అపూర్వ అనుగ్రహాలను కురిపిస్తాడు. ఆయన కారుణ్య ఛాయలు వారికి ఆశ్రయమిస్తాయి. వారే రుజు మార్గగాములు.

اِنَّ الصَّفَا وَالْمَرْوَةَ مِنْ شَعَآئِرِ اللّٰهِ ۚ فَمَنْ حَجَّ
الْبَيْتَ اَوِ اعْتَمَرَ فَلَا جُنَاحَ عَلَيْهِ اَنْ يَّطَّوَّفَ
بِهِمَا ؕ وَمَنْ تَطَوَّعَ خَيْرًا ۙ فَاِنَّ اللّٰهَ شَاكِرٌ
عَلِيْمٌ ﴿158﴾

(158) సఫా, మర్వాలు అల్లాహ్ యొక్క చిహ్నాల లోనివి. కనుక కాబా గృహానికి హజ్ కొరకు లేక ఉమ్రహ్ కొరకు పోయేవారు ఈ రెండు కొండల మధ్య ప్రదక్షిణ చేస్తే అది ఎంతమాత్రం దోషం కాదు. స్వచ్ఛందంగా, హృదయపూర్వకంగా ఎవరైనా ఏదైనా సత్కార్యం చేస్తే అది అల్లాహ్‌కు తెలుస్తుంది. ఆయన తప్పకుండా దానిని ఆదరిస్తాడు.

اِنَّ الَّذِيْنَ يَكْتُمُوْنَ مَآ اَنْزَلْنَا مِنَ الْبَيِّنٰتِ
وَالْهُدٰى مِنْۢ بَعْدِ مَا بَيَّنّٰهُ لِلنَّاسِ فِى الْكِتٰبِ ۙ
اُولٰٓئِكَ يَلْعَنُهُمُ اللّٰهُ وَيَلْعَنُهُمُ اللّٰعِنُوْنَ ۙ﴿159﴾

(159) మేము అవతరింపజేసిన స్పష్టమైన జ్ఞాన బోధనలు, ధర్మోపదేశాలు వాస్తవానికి మానవులందరి మార్గదర్శకత్వం కోసం అని మేము గ్రంథంలో విశదం చేసిన తరువాత కూడా వాటిని దాచే వారిని అల్లాహ్ తప్పకుండా శపిస్తాడు. ఇంకా శపించేవారంతా వారిని శపిస్తారు.

اِلَّا الَّذِيْنَ تَابُوْا وَاَصْلَحُوْا وَبَيَّنُوْا فَاُولٰٓئِكَ اَتُوْبُ
عَلَيْهِمْ ۚ وَاَنَا التَّوَّابُ الرَّحِيْمُ ﴿160﴾

(160) కాని ఎవరు పశ్చాత్తాపంతో తమ ఈ వైఖరిని మార్చుకుంటారో, తమ నడవడికను సంస్కరించు కుంటారో, ఇంకా గోప్యంగా ఉంచుతూ వచ్చిన దానిని ప్రకటిస్తారో, వారిని నేను అమితంగా మన్నించేవాణ్ణి, అధికంగా కరుణించేవాణ్ణి.

మదీనాలో 16 లేదా 17 నెలల వరకు ముస్లింలు బైతుల్ మఖ్దిస్ వైపు తిరిగి నమాజు చేసేవారు. అది చూసి యూదులు ముస్లింలు మనవారే అని అనుకున్నారు. ఎందుకంటే తమ ఖిబ్లా వైపు తిరిగి నమాజ్ చేస్తున్నారు. కాని ఎప్పుడైతే రసూలుల్లాహ్ అల్లాహ్ ఆజ్ఞ అయిన వెంటనే కాబతుల్లా వైపు తిరిగి నమాజు చదవసాగారో వెంటనే యూదులు శత్రువులైపోయారు. ఇటు మక్కావాసులు ముస్లింలు మక్కా వదలి మదీనా వెళ్లిపోయారని, బైతుల్ మఖ్దిస్

إِنَّ الَّذِيْنَ كَفَرُوْا وَمَاتُوْا وَهُمْ كُفَّارٌ أُولٰٓئِكَ
عَلَيْهِمْ لَعْنَةُ اللّٰهِ وَالْمَلٰٓئِكَةِ وَالنَّاسِ
أَجْمَعِيْنَ ﴿161﴾
خٰلِدِيْنَ فِيْهَا ۚ لَا يُخَفَّفُ عَنْهُمُ الْعَذَابُ وَلَا هُمْ
يُنْظَرُوْنَ ﴿162﴾
وَإِلٰهُكُمْ إِلٰهٌ وَّاحِدٌ ۚ لَآ إِلٰهَ إِلَّا هُوَ الرَّحْمٰنُ
الرَّحِيْمُ ﴿163﴾ ع 19 11 3
إِنَّ فِيْ خَلْقِ السَّمٰوٰتِ وَالْأَرْضِ وَاخْتِلَافِ الَّيْلِ
وَالنَّهَارِ وَالْفُلْكِ الَّتِيْ تَجْرِيْ فِي الْبَحْرِ بِمَا يَنْفَعُ
النَّاسَ وَمَآ أَنْزَلَ اللّٰهُ مِنَ السَّمَآءِ مِنْ مَّآءٍ
فَأَحْيَا بِهِ الْأَرْضَ بَعْدَ مَوْتِهَا وَبَثَّ فِيْهَا مِنْ كُلِّ
دَآبَّةٍ ۪ وَّتَصْرِيْفِ الرِّيٰحِ وَالسَّحَابِ الْمُسَخَّرِ بَيْنَ
السَّمَآءِ وَالْأَرْضِ لَاٰيٰتٍ لِّقَوْمٍ يَّعْقِلُوْنَ ﴿164﴾

(161) అవిశ్వాస వైఖరిని అవలంబించి, అవిశ్వాసులుగానే మరణించిన వారిని అల్లాహ్, ఆయన దూతలు, ఇంకా మానవులందరూ శపిస్తారు.

(162) ఆ శాపగ్రస్త స్థితిలోనే వారు సదా ఉంటారు. వారి శిక్షను తగ్గించటం గానీ, వారికి మళ్ళీ ఏ వ్యవధీ ఇవ్వటం గానీ జరగదు.

(163) మీ అందరి ఆరాధ్య దైవం ఒక్కడే. ఆ కరుణామయుడు, ఆ కృపాశీలుడు తప్ప మరొక ఆరాధ్యుడు లేడు.

(164) (ఈ సత్యం గ్రహించడానికి ఏవైనా, చిహ్నాలు, ఆధారాలు అవసరం అయితే) వివేకం ఉన్నవారికి భూమ్యాకాశాల నిర్మాణంలో, రేయింబవళ్ళు ఒకదాని వెంట ఒకటి చేసే నిరంతరమైన పయనంలో, ప్రజాబాహుళ్యానికి ఉపయోగపడే వస్తువులు మోసుకుంటూ నదులలో, సముద్రాలలో సంచరించే ఓడలలో, ఆకాశం నుండి అల్లాహ్ కురిపించే వర్షపు నీటిలో తద్వారా ఆయన మాతృభూమికి ప్రాణం పోయటంలో, భువిలో వివిధ ప్రాణులను వర్థిల్లజేయటంలో, వాయువుల సంచారంలో, భూమ్యాకాశాల మధ్య అల్లాహ్ ఆదేశాలకు కట్టుబడి ఉన్న మేఘమాలికలలో అసంఖ్యాకమైన సూచనలు కానవస్తాయి.

వైపు తిరిగి నమాజు చేస్తున్నారని, వాళ్ళతో మనకేం పని అనే ఉద్దేశంతో శతృత్వాన్ని కొంతవరకు మరచిపోయారు. కాని ఎప్పుడైతే అవిశ్వాసులు కాబతుల్లా ముస్లింల ఖిబ్లా అయ్యిందని, ముస్లింలు కాబతుల్లాని తమ ఖిబ్లాగా నమ్ముతున్నారని విన్నారో ఏదో ఒక రోజు ముస్లింలు కాబతుల్లాని ఆక్రమించుకుంటారని ఇంకా విగ్రహాలను కాబా నుండి తొలగిస్తారని, ముస్లింలు శక్తిమంతులుగా మారే ముందే వారిని నాశనం చేయాలని నిశ్చయించుకున్నారు.

ఖిబ్లా మార్పిడి ఆదేశం వచ్చిన రెండు నెలల తరువాత "బదర్" యుద్ధం జరిగింది. ఈ యుద్ధంలో అల్లాహ్ ముస్లింలకు సహాయం చేసాడు.

ముస్లింలు అల్లాహ్ దయవలన ఈ యుద్ధంలో గెలిచారు. "జంగె బదర్"కి రెండు నెలల ముందే అల్లాహ్తఆలా ముస్లింలకు జరుగబోయే సంఘటనల గురించి, ముస్లింలకు రానున్న కష్టాల గురించి అవిశ్వాసులు ముస్లింలపై దాడి చేస్తారని, శతృవులు ముస్లిముల్ని బాయ్‌కాట్ చేస్తారని, ఆకలి దప్పుల పరిస్థితులు, నిరుద్యోగం వంటి సమస్యలు

ఏర్పడతాయని యుద్ధం సంభవిస్తే ధన, ప్రాణ నష్టం సంభవిస్తాయని తెలియజేశాడు. ఇలాంటి కష్ట పరిస్థితుల్లో ముస్లింలు ఏం చేయాలి? ఎలా ప్రవర్తించాలి? అనే దానికి అల్లాహ్ తఆలా ఇలాంటి పరిస్థితుల్లో సహనం వహించాలని, ఓర్పుతో కష్టాలను ఎదుర్కోవాలని అధికంగా నమాజ్‌లు (ఫరజ్, సున్నత్, నఫిల్ మరియు తహజ్జుద్‌లు) చేయాలని ఆదేశించాడు. సహనం, ఓర్పు ద్వారా కష్టాలను ఎదుర్కోవాలి. ఎందుకంటే కష్టాలు, ఆపదలు, పరీక్షలు ఇవన్నీ శక్తికి లోబడి మాత్రమే వస్తాయి. శక్తికి మించి అల్లాహ్ పరీక్షించడు. నమాజ్ ద్వారా అల్లాహ్ ప్రసన్నత, సహాయం లభిస్తుంది. వాటివల్ల మనము శత్రువుని ఓడించవచ్చు. ఈనాడు ముస్లింలపై అన్ని వైపుల నుంచి శతృవులు దాడి చేస్తున్నారు. ముస్లింల ధన, మాన, ప్రాణాలకు భద్రత లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ముస్లింలు సహనం, ఓర్పు మరియు నమాజుల ద్వారా కష్టాలను ఎదుర్కొంటే కష్టాలు దూరమవుతాయి. కాని ముస్లింలు సహనం, నమాజ్‌లను వదలి రోదించటం, తమ బాధలను వ్యక్తం చేయడంలో నిమగ్నులైపోయారు. ఇది సరైన పద్ధతి కాదు. దీనివల్ల ముస్లిముల సమస్యలు పరిష్కరించబడవు.

వెనుకటి ఆయతుల్లో ముస్లిములు అన్ని వైపుల నుంచి కష్టాల్లో ఇరుక్కున్నప్పుడు సహనం వహించాలని, అధికంగా నమాజ్ చేయాలని, ఇన్షా అల్లాహ్ కష్టాలన్నీ అల్లాహ్ దయవల్ల తొలగిపోతాయనీ వివరించబడింది. ఇంకా ఈ ఆయతుల్లో మన వద్ద ఖుర్ఆన్ రూపంలో ఉన్న అల్లాహ్ సందేశం మానవాళికంతటికి తెలియజేయాలనీ, ప్రపంచమంతా ఖుర్ఆన్ సందేశాన్ని తెలుసుకోవాలని బోధించబడింది. ఖుర్ఆన్ సందేశాన్ని కప్పిపుచ్చటం అంటే ప్రజలకు అందజెయ్యకపోవడం మహా పాపం. ఇది ఎంత పెద్ద పాపం అంటే ఇలాంటి వారికి అల్లాహ్ శాపం తగులుతుంది. ఇంకా అల్లాహ్ శాపం ఎవరికి తగులుతుందో వారు నరకంలో ప్రవేశింపబడతారు. అందువల్ల ఖుర్ఆన్ సందేశ ప్రచారం చేయడం తప్పనిసరి విధి. యూదులు, క్రైస్తవులు, బైబిల్ మరియు తౌరాత్‌ల సందేశాన్ని కప్పిపుచ్చారు. అందువల్లే వారికి అల్లాహ్ శాపం తగిలింది. ఖుర్ఆన్ గ్రంథంలో అల్లాహ్‌తఆలా బోధించిన వాటిని కప్పిపుచ్చడం ఎంత పెద్ద పాపం అంటే అల్లాహ్‌తో పాటు శపించేవారు కూడా శపిస్తారు.

హదీసులో ఇలా ఉంది, “మన్‌సుయిల అన్ ఇల్మిన్ ఫకతమహుల్ జమ్ము యౌమల్ ఖియామతి లిజామిన్ మిన్ నారిన్.” (సహీహ్ తిర్మిజీ – హ.నె. 2573)

“ఎవరైనా ప్రశ్నిస్తే దానికి సమాధానం తెలిసి కూడా చెప్పకపోయినా దానిని కప్పిపుచ్చినా తీర్పుదినం నాడు అతని నోటికి అగ్ని కళ్ళెం వేయబడుతుంది.”

ఈనాడు మనం ఖుర్ఆన్ సందేశం ప్రచారాన్ని, వ్యాప్తిని విస్మరిస్తున్నాము. ఖుర్ఆన్ సందేశం ఏమిటో ముస్లిములకే తెలియదు. మరి ముస్లిమేతరులకు ఎలా తెలుస్తుంది?

రసూలుల్లాహ్ మరియు ఆయన అనుచరులు ఖుర్ఆన్ సందేశ ప్రచారంలో చాలా కష్టపడ్డారు. దాని ఫలితం వారికే లభించింది. ఇంకా అతి పెద్ద భూభాగంలో దేవుని ఏకత్వం వ్యాప్తి చెందింది. ఈజిప్ట్‌లో కేవలం 12 వేలమంది ముస్లింలు ప్రవేశించారు. వారు ఖుర్ఆన్ సందేశ ప్రచారంలో తమ వంతు పూర్తి ప్రయత్నం చేసారు. అల్‌హమ్‌దులిల్లాహ్ కొన్ని సంవత్సరాలలోనే ఈజిప్ట్ అంతా ముస్లిములయ్యారు. కోట్లాదిమంది విగ్రహారాధన మాని అల్లాహ్‌ని ఆరాధించసాగారు. కాని ఇండియాలో 20 కోట్ల మంది ముస్లిములు ఉన్నారు. అందరు కలసికట్టుగా ఖుర్ఆన్ సందేశ ప్రచారం చేస్తే ఇంకా ఏకత్వాన్ని వ్యాపింపజేస్తే ఇప్పటివరకు విగ్రహారాధన మాయమై ఉండేది. అందరూ అల్లాహ్‌ని ఆరాధించేవారు. కాని మనం ఖుర్ఆన్ సందేశం (ప్రచారం) వైపు దృష్టి సారించలేదు.

وَمِنَ النَّاسِ مَنۡ يَّتَّخِذُ مِنۡ دُوۡنِ اللّٰهِ اَنۡدَادًا
يُّحِبُّوۡنَهُمۡ كَحُبِّ اللّٰهِ ؕ وَالَّذِيۡنَ اٰمَنُوۡٓا اَشَدُّ حُبًّا
لِّلّٰهِ ؕ وَلَوۡ يَرَى الَّذِيۡنَ ظَلَمُوۡٓا اِذۡ يَرَوۡنَ الۡعَذَابَ ۙ
اَنَّ الۡقُوَّةَ لِلّٰهِ جَمِيۡعًا ۙ وَّاَنَّ اللّٰهَ شَدِيۡدُ
الۡعَذَابِ ﴿165﴾

(165) అల్లాహ్‌ను కాదని ఇతరులను ఆయనకు సమానులుగా, ప్రత్యర్థులుగా భావించి, అల్లాహ్ పట్ల ఉండవలసిన ప్రేమతో వారిని ప్రేమించేవారు కూడా ఉన్నారు. కాని విశ్వాసులు అన్నింటికంటే అధికంగా అల్లాహ్‌నే ప్రేమిస్తారు. సర్వశక్తులూ, అల్లాహ్ గుప్పెట్లో ఉన్నాయని, ఇంకా శిక్షించటంలో కూడ ఆయన చాలా కఠినుడనీ ఈ దుర్మార్గులకు మున్ముందు ఘోరశిక్షను ప్రత్యక్షంగా చూసిన తరువాత బోధపడే బదులు, ఇప్పుడే బోధపడితే ఎంత బాగుంటుంది?

اِذۡ تَبَرَّاَ الَّذِيۡنَ اتُّبِعُوۡا مِنَ الَّذِيۡنَ اتَّبَعُوۡا وَرَاَوُا
الۡعَذَابَ وَتَقَطَّعَتۡ بِهِمُ الۡاَسۡبَابُ ﴿166﴾

(166) అల్లాహ్ వారిని శిక్షించే సమయాన వారు ప్రపంచంలో ఏ నాయకుల, ఏ మార్గదర్శకుల అడుగుజాడలలో నడిచేవారో ఆ నాయకులు, ఆ మార్గదర్శకులు తమ అనుచరులతో ఏమాత్రం సంబంధం లేని వారిగా ప్రవర్తిస్తారు.

وَقَالَ الَّذِيۡنَ اتَّبَعُوۡا لَوۡ اَنَّ لَنَا كَرَّةً فَنَتَبَرَّاَ
مِنۡهُمۡ كَمَا تَبَرَّءُوۡا مِنَّا ؕ كَذٰلِكَ يُرِيۡهِمُ اللّٰهُ
اَعۡمَالَهُمۡ حَسَرٰتٍ عَلَيۡهِمۡ ؕ وَمَا هُمۡ بِخٰرِجِيۡنَ
مِنَ النَّارِ ﴿167﴾ 20 ع 4 4

(167) అప్పుడు అనుచరులు ఇలా అంటారు, “మాకు (ప్రపంచానికి తిరిగిపోయే) మరొక అవకాశం లభిస్తే, వారు ఈ రోజు మమ్మల్ని విస్మరిస్తున్నట్లే మేమూ వారిని విస్మరిస్తాము” ఈ విధంగా ప్రపంచంలో వారు చేసిన కర్మలను అల్లాహ్ వారి ముందు ఉంచుతాడు. వారు అప్పుడు నిస్పృహతో, తీవ్ర అవమాన భారంతో కృంగిపో తారు. అయినప్పటికీ నరకాగ్ని నుండి బయట పడటం వారికి సాధ్యం కాదు.

వెనుకటి ఆయతుల్లో “ఎవరైతే అల్లాహ్ సూచనలను, అల్లాహ్ సందేశాన్ని ధిక్కరిస్తారో వారికోసం తీర్పుదినం నాడు వ్యథాభరితమైన శిక్ష ఉందని” వివరించబడింది. ఈ ఆయతుల్లో దైవం ఒక్కడే అని మరియు ఆయనే ఆరాధనకు అర్హుడని, ఈ విషయం ఆధారాల ద్వారా రుజువు చేయబడిందని ఏకత్వం ఆధారాల ద్వారా నిరూపించబడిందని, బహుదైవారాధన ఆధారాల ద్వారా నిరూపించబడలేదని వివరించబడింది. ఈ సందేశం అవిశ్వాసులకు వింతగా అనిపించింది. వారు ఇలా అన్నారు, “అజ్అలల్ – ఆలిహత – ఇలాహన్ వాహిదన్ – ఇన్నహాజష్షయ్ ఉన్ – ఇజాబున్” (పేజి–5) ఏమిటీ, ఈయనగారు ఇన్ని ఆరాధ్యులకు బదులు ఒకే ఆరాధ్యున్ని నిలబెట్టాడా, ఇది చాలా వింతగా ఉందే? అల్లాహ్‌తఆలా ఏకత్వాన్ని నిరూపించడానికి (7) ఆధారాలు ఇచ్చాడు. ఇవి వేరే ఏ ఆయత్‌లో లేవు.

| | |
|---|---|
| (168) ప్రజలారా! భూమిలోని ధర్మసమ్మతమైన, పరిశుభ్రమైన వాటినన్నింటినీ మీరు తినండి. షైతాను అడుగుజాడలను అనుసరించకండి. వాడు మీకు బద్ధశత్రువు. | يَآأَيُّهَا النَّاسُ كُلُوا مِمَّا فِي الْأَرْضِ حَلٰلًا طَيِّبًا ۖ وَلَا تَتَّبِعُوا خُطُوٰتِ الشَّيْطٰنِ ۚ إِنَّهُ لَكُمْ عَدُوٌّ مُّبِينٌ ﴿168﴾ |

1. భూమ్యాకాశాలను అల్లాహ్ సృష్టించాడు. భూమ్యాకాశాల వల్ల మానవులకు అనేక లాభాలు ఉన్నాయి. – మరి మానవులను ఎవరు సృష్టించారు? వారిని కూడా అల్లాహ్‌యే సృష్టించాడు. ఇతర ఏ వలీ కాని, ఏ విగ్రహం కాని సృష్టించలేదు.

2. పగలు రాత్రిని అల్లాహ్ సృష్టించాడు. ఒకవేళ ఎల్లప్పుడు రాత్రి ఉంటే చీకట్లో జీవితం గడపడం దుర్భరమైపోతుంది. పగలు రాత్రుల వల్ల మనకు ఎన్నో లాభాలు ఉన్నాయి. వాటిని కూడా అల్లాహ్‌యే సృష్టించాడు. ఏ వలీకాని, ఏ విగ్రహం కాని సృష్టించలేదు.

3. సముద్రాలలో పడవలు, నౌకలు ప్రయాణించటం, వాటి ద్వారా మానవులు, వారి సామగ్రి ఒకచోట నుండి వేరే చోటికి చేరడం, ఈ ఏర్పాట్లన్ని అల్లాహ్‌యే చేసాడు. ఇది ఇతర వలీ లేదా విగ్రహం వల్ల కానేకాదు.

4. వర్షం కురవటం, నేల సస్యశ్యామలంగా ఉండటానికి, పంటలు పండటానికి ఎంతో అవసరం. వర్షం వల్ల మానవులకు అనేక లాభాలు ఉన్నాయి. వర్షాన్ని కురిపించేది అల్లాహ్ మాత్రమే. ఏ వలీ కాని విగ్రహంగానీ కానే కాదు.

5. ఎన్నో రకాల జంతువులను అల్లాహ్ సృష్టించాడు. వాటి ద్వారా మనం వ్యవసాయం చేస్తున్నాము. సామాను మోయటానికి యుద్ధంలో మరియు ఆహారంగా తినటానికి పనికి వస్తున్నాయి. వాటి చర్మాలు, వెంట్రుకలు వగైరాల వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయి. వీటిని సృష్టించింది అల్లాహ్‌యే, ఏ వలీ కాని విగ్రహం కాని కాదు.

6. గాలి మానవ జీవితానికి ఎంతో అవసరం. ఒక్క నిముషం కూడా గాలి లేకుండా మనం సజీవంగా ఉండలేము. గాలిని కూడా అల్లాహ్‌యే సృష్టించాడు. ఏ వలీగాని, ఏ విగ్రహం కాని సృష్టించలేదు.

7. మేఘాలు నీటి టాంకుల వంటివి. వీటి ద్వారా మానవులకు నీరు లభిస్తుంది. నీరు లేకుండా మానవుడు జీవించలేడు. మేఘాలను ఎవరు సృష్టించాడు? ఏ వలీ కాని ఏ విగ్రహం కాని కాదు. అల్లాహ్ మనల్ని సృష్టించాడు. ఇంకా మన అవసరాల కొరకు ఏర్పాట్లన్నీ అల్లాహ్‌యే చేస్తున్నాడు. అందువల్ల మనం అల్లాహ్‌నే పూజించాలి. అల్లాహ్‌ని కాదని ఇతరుల్ని మనం ఎందుకు పూజించాలి?

వారు మనల్ని సృష్టించనూ లేదు. మనకొరకు ఏ ఏర్పాట్లు చేయనూ లేదు. అందువల్ల ఏ వలీని కాని, ఏ విగ్రహాన్ని కాని పూజించడం చాలా తప్పు. మహా పాపం, ఇది అల్లాహ్‌కు సాటి కల్పించడం అవుతుంది. సజ్దా చేయడం, రుకూ చేయడం, తవాఫ్ చేయడం, మ్రొక్కుబడులు, జంతువును బలి ఇవ్వటం ఇవన్నీ ఆరాధనలే. వీటన్నిటినీ అల్లాహ్ కొరకే చేయాలి. ఈ కార్యాల్ని ఏ వలీ కొరకైనా లేదా ఏ విగ్రహం కొరకైనా చేస్తే అది అల్లాహ్‌కు సాటి కల్పించడం అవుతుంది. ఔలియా అల్లాహ్‌ల ఎడల గౌరవభావంతో ఉండండి. కాని అల్లాహ్‌కే ప్రార్థన చేయాలి. ప్రార్థనలో ఇతరులెవరినీ అల్లాహ్‌కు సాటి కల్పించకూడదు. విశ్వాసులు, ముస్లిములు అందరికన్నా అధికంగా అల్లాహ్‌ను ప్రేమిస్తారు. కాని బహుదైవారాధకులు అల్లాహ్ కన్నా అధికంగా ఇతరుల్ని ప్రేమిస్తారు.

(169) వాడు మిమ్మల్ని దుర్మార్గాన్ని, అశ్లీలాన్ని చేయండి అని, ఇంకా అల్లాహ్ గురించి ఏ విషయములైతే మీకు తెలియవో వాటిని చెప్పండి అని మిమ్మల్ని ఆజ్ఞాపిస్తాడు.

إِنَّمَا يَأْمُرُكُم بِالسُّوٓءِ وَالْفَحْشَآءِ وَأَن تَقُولُوا عَلَى اللّٰهِ مَا لَا تَعْلَمُونَ ﴿169﴾

(170) అల్లాహ్ అవతరింపజేసిన ఆదేశాలను అనుసరించండి అని వారితో అన్నప్పుడు, వారు మా తాతముత్తాతలు అవలంబిస్తుండగా చూచిన పద్ధతినే మేము అవలంబిస్తున్నాము అని సమాధానం చెబుతారు. వారి పూర్వీకులు జ్ఞానం లేనివారైనప్పటికీ, సన్మార్గం పొందని వారైనప్పటికీ, వారు వారినే అనుసరిస్తారా?

وَإِذَا قِيلَ لَهُمُ اتَّبِعُوا مَآ أَنزَلَ اللّٰهُ قَالُوا بَلْ نَتَّبِعُ مَآ أَلْفَيْنَا عَلَيْهِ ءَابَآءَنَا ۗ أَوَلَوْ كَانَ ءَابَآؤُهُمْ لَا يَعْقِلُونَ شَيْـًٔا وَلَا يَهْتَدُونَ ﴿170﴾

(171) అల్లాహ్ మార్గాన్ని తిరస్కరించే వారి పోలిక ఇలా ఉంది. పశువుల కాపరి పశువులను కేక వేస్తున్నాడు. కాని అవి ఆ కేకలు, అరుపుల ధ్వనిని తప్ప దేనినీ వినలేవు. వారు చెవిటివారు, మూగవారు, గ్రుడ్డివారు. కనుక ఏ విషయమూ వారి బుర్రకెక్కదు.

وَمَثَلُ الَّذِينَ كَفَرُوا كَمَثَلِ الَّذِي يَنْعِقُ بِمَا لَا يَسْمَعُ إِلَّا دُعَآءً وَنِدَآءً ۚ صُمٌّۢ بُكْمٌ عُمْىٌ فَهُمْ لَا يَعْقِلُونَ ﴿171﴾

(172) విశ్వసించిన ప్రజలారా! మేము మీకు ప్రసాదించిన పరిశుభ్రమైన వస్తువులను నిస్సంకోచంగా తినండి – మీరు నిజంగానే అల్లాహ్ ఆరాధకులు అయితే అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపండి.

يَٰٓأَيُّهَا الَّذِينَ ءَامَنُوا كُلُوا مِن طَيِّبَٰتِ مَا رَزَقْنَٰكُمْ وَاشْكُرُوا لِلّٰهِ إِن كُنتُمْ إِيَّاهُ تَعْبُدُونَ ﴿172﴾

(173) అల్లాహ్ నిషేధించినవి ఇవి మాత్రమే : మరణించిన వాటిని తినకండి. రక్తాన్ని, పంది మాంసాన్ని ముట్టకండి. ఇంకా అల్లాహ్‌కు కాక ఇతరులకు సమర్పించబడిన దానిని తినకండి. కాని ఎవరైనా గత్యంతరంలేక వాటిలోని ఏ పదార్థాన్నయినా తింటే అది పాపం కాదు. అయితే నిషేధాజ్ఞను ఉల్లంఘించే ఉద్దేశ్యం ఉండకూడదు. ఇంకా అవసరానికి మించి తినకూడదు. అల్లాహ్ క్షమించేవాడు, కరుణించేవాడూను.

إِنَّمَا حَرَّمَ عَلَيْكُمُ الْمَيْتَةَ وَالدَّمَ وَلَحْمَ الْخِنزِيرِ وَمَآ أُهِلَّ بِهِۦ لِغَيْرِ اللّٰهِ ۖ فَمَنِ اضْطُرَّ غَيْرَ بَاغٍ وَلَا عَادٍ فَلَآ إِثْمَ عَلَيْهِ ۚ إِنَّ اللّٰهَ غَفُورٌ رَّحِيمٌ ﴿173﴾

(174) వాస్తవమేమిటంటే, అల్లాహ్ తన గ్రంథంలో ప్రవచించిన ఆజ్ఞలను దాచేవారు, వాటిని స్వల్ప ప్రాపంచిక ప్రయోజనాల కొరకు విక్రయించేవారూ, నిశ్చయంగా తమ పొట్టలను అగ్నితో నింపుకుం టున్నారు. తీర్పుదినంనాడు అల్లాహ్ వారిని ఏమాత్రం పలుకరించడు. పరిశుద్ధపరచడు. వారికి వ్యధాభరితమైన శిక్ష కలదు.

إِنَّ الَّذِينَ يَكْتُمُونَ مَآ أَنزَلَ اللّٰهُ مِنَ الْكِتٰبِ
وَيَشْتَرُونَ بِهٖ ثَمَنًا قَلِيلًا ۙ أُولٰٓئِكَ مَا يَأْكُلُونَ
فِى بُطُونِهِمْ إِلَّا النَّارَ وَلَا يُكَلِّمُهُمُ اللّٰهُ يَوْمَ
الْقِيٰمَةِ وَلَا يُزَكِّيهِمْ ۖ وَلَهُمْ عَذَابٌ أَلِيمٌ ﴿174﴾

(175) సన్మార్గానికి బదులు వక్రమార్గాన్నీ, క్షమాభిక్షకు బదులు ఘోరశిక్షనూ కొనుక్కున్న వారు వీరు. వీరు నరక శిక్షను ఎంతవరకు భరిస్తారో!?

أُولٰٓئِكَ الَّذِينَ اشْتَرَوُا الضَّلٰلَةَ بِالْهُدٰى
وَالْعَذَابَ بِالْمَغْفِرَةِ ۚ فَمَآ أَصْبَرَهُمْ عَلَى
النَّارِ ﴿175﴾

(176) ఇదంతా ఎందుకు సంభవించిందంటే అల్లాహ్ సత్యంతో కూడుకున్న గ్రంథాన్ని అవతరింపచేశాడు. అయితే ఈ గ్రంథంలో విభేదాలు కల్పించినవారు తమ మంకుతనంలో  పడి అసలు సత్యం నుండే చాలా దూరం వెళ్ళిపోయారు.

ذٰلِكَ بِأَنَّ اللّٰهَ نَزَّلَ الْكِتٰبَ بِالْحَقِّ ۗ وَإِنَّ الَّذِينَ
اخْتَلَفُوا فِى الْكِتٰبِ لَفِى شِقَاقٍ بَعِيدٍ ﴿176﴾ 21 ع 9 5

వెనుకటి ఆయతుల్లో కేవలం అల్లాహ్‌ను ఆరాధించడమే సరైనదని బోధించబడింది. ఎందుకంటే అల్లాహ్ మనల్ని సృష్టించాడు. మరియు ఆయనే మన అక్కరలను తీరుస్తున్నాడు. ఆయనే మనకు సహాయం చేస్తున్నాడు. ఆయనే మన సమస్యల్ని పరిష్కరిస్తున్నాడు. మరి ఇతరులను ఎందుకు పూజించాలి? ఎందువల్ల పూజించాలి? ఈ ఆయతుల్లో హలాల్ (ధర్మసమ్మతమైన) వస్తువులను మాత్రమే తినాలని, నిషిద్ధ వస్తువులను తినకూడదని ఇంకా అల్లాహ్‌కే కృతజ్ఞతలు తెలుపుకుంటూ ఉండమని వివరించబడింది.

166. అల్లాహ్‌తఆలా ఇలా విశదపరిచాడు, “నేను నా దాసులను ఏకత్వం (తౌహీద్) పై సృష్టించాను. కాని షైతానులు వారిని రుజుమార్గం నుండి మళ్ళించారు. ఇంకా ఏ పదార్థాలనైతే నేను వారి కోసం ధర్మ సమ్మతమైనవిగా చేసానో వాటిని షైతానులు వారిపై నిషిద్ధపరిచారు.” (సహీహ్ ముస్లిం – హ.నెం. 5109)

170. ఈనాడు కూడా బిద్అతీలకు బిద్అత్‌లతో ఇస్లాంకు ఎటువంటి సంబంధం లేదని బోధిస్తే వారు తప్పకుండా ఈ ఆచారాలు మా తాత ముత్తాతల నుండి వస్తున్నవి అని సమాధానమిస్తారు. అంటే వారి తాత ముత్తాతలు రుజుమార్గానికి దూరంగా, మార్గభ్రష్టులుగా ఉండేవారని అనడంలో సందేహం లేదు. ఉదాహరణకు కొందరు తల్లిదండ్రులు రాళ్ళను పూజిస్తారు. కొందరు సూర్యుణ్ణి, మరికొందరు ఏసుక్రీస్తును, మరికొందరు సమాధులకు సజ్దా చేస్తారు. ఇలాంటి పరిస్థితుల్లో తల్లిదండ్రుల, తాత ముత్తాతల పద్ధతి ఎలా సరైనదిగా ఉంటుంది?

171. తప్పో, ఒప్పో అని ఆలోచించకుండా తమ తల్లిదండ్రులను అనుసరించే ఇలాంటి అవిశ్వాసుల ఉపమానం ఆ జంతువుల్లా ఉంది, కాపరి వాటిని పిలుస్తున్నాడు. అవి పిలుపును వింటున్నాయి. కాని ఎందుకు పిలుస్తున్నాడో అర్థం చేసుకోలేకపోతున్నాయి. ఇదేవిధంగా, అంధులై అనుసరించే వారు చెవిటివారే, సత్యసందేశాన్ని వినరు, వారు మూగవారే. సత్య సందేశం వారి నోటినుండి వెలువడదు. మరియు వారు అంధులు, ఎందుకంటే వారు సత్యాన్ని

لَيۡسَ الۡبِرَّ اَنۡ تُوَلُّوۡا وُجُوۡهَكُمۡ قِبَلَ الۡمَشۡرِقِ
وَالۡمَغۡرِبِ وَلٰكِنَّ الۡبِرَّ مَنۡ اٰمَنَ بِاللّٰهِ وَالۡيَوۡمِ
الۡاٰخِرِ وَالۡمَلٰٓـئِكَةِ وَالۡكِتٰبِ وَالنَّبِيّٖنَ‌ۚ وَاٰتَى
الۡمَالَ عَلٰى حُبِّهٖ ذَوِى الۡقُرۡبٰى وَالۡيَتٰمٰى
وَالۡمَسٰكِيۡنَ وَابۡنَ السَّبِيۡلِۙ وَالسَّآٮِٕلِيۡنَ وَفِى
الرِّقَابِ‌ۚ وَاَقَامَ الصَّلٰوةَ وَاٰتَى الزَّكٰوةَ‌ۚ
وَالۡمُوۡفُوۡنَ بِعَهۡدِهِمۡ اِذَا عٰهَدُوۡا ‌ۚ وَالصّٰبِرِيۡنَ فِى
الۡبَاۡسَآءِ وَالضَّرَّآءِ وَحِيۡنَ الۡبَاۡسِ‌ؕ اُولٰٓـئِكَ
الَّذِيۡنَ صَدَقُوۡا ‌ؕ وَاُولٰٓـئِكَ هُمُ الۡمُتَّقُوۡنَ ﴿177﴾

(177) సత్కార్యం అంటే మీరు మీ ముఖాలను తూర్పు పడమరలకు త్రిప్పటం కాదు. సత్కార్యం అంటే మనిషి అల్లాహ్‌నూ, అంతిమ దినాన్నీ, దైవ దూతలనూ, అల్లాహ్ అవతరింపజేసిన గ్రంథాన్నీ, ఆయన ప్రవక్తలనూ హృదయపూర్వకంగా విశ్వసించటం. ఇంకా అల్లాహ్ పట్ల ప్రేమతో తాము ఎక్కువగా ఇష్టపడే ధనాన్ని బంధువుల కొరకు, అనాథల కొరకు, నిరుపేదల కొరకు, బాటసారుల కొరకు, సహాయం చెయ్యండి అని అర్థించేవారి కొరకు, ఖైదీలను విడుదల చెయ్యటానికి వ్యయపరచటం. ఇంకా నమాజును స్థాపించటం, జకాత్ ఇస్తూ ఉండటం, వాగ్దానం చేస్తే దానిని పాలించటం, కష్టకాలంలో, లేమిలో, సత్యానికీ అసత్యానికీ మధ్య జరిగే పోరాటంలో స్థైర్యం చూపేవారూ - వీరే వాస్తవంగా సత్యసంధులు, అల్లాహ్ ఎడల భయభక్తులు కలవారు వీరే.

يٰۤاَيُّهَا الَّذِيۡنَ اٰمَنُوۡا كُتِبَ عَلَيۡکُمُ الۡقِصَاصُ فِى
الۡقَتۡلٰى‌ؕ اَلۡحُرُّ بِالۡحُـرِّ وَالۡعَبۡدُ بِالۡعَبۡدِ وَالۡاُنۡثٰى
بِالۡاُنۡثٰى‌ؕ فَمَنۡ عُفِىَ لَهٗ مِنۡ اَخِيۡهِ شَىۡءٌ فَاتِّبَاعٌ ۢ
بِالۡمَعۡرُوۡفِ وَاَدَآءٌ اِلَيۡهِ بِاِحۡسَانٍ‌ؕ ذٰلِكَ
تَخۡفِيۡفٌ مِّنۡ رَّبِّکُمۡ وَرَحۡمَةٌ‌ؕ فَمَنِ اعۡتَدٰى بَعۡدَ
ذٰلِكَ فَلَهٗ عَذَابٌ اَلِيۡمٌ ﴿178﴾

(178) విశ్వసించిన ప్రజలారా! హత్యా వ్యవహారాలలో మీ కొరకు ప్రతీకార న్యాయం విధించబడింది. హత్యచేసిన వ్యక్తి స్వతంత్రుడయితే, ఆ స్వతంత్రుణ్ణే శిక్షించాలి. బానిస అయితే ఆ బానిసనే వధించాలి. స్త్రీ అయితే ఆ స్త్రీనే చంపాలి. ఒకవేళ హతుని సోదరుడు హంతకుణ్ణి కనికరించదలిస్తే, న్యాయ సమ్మతంగా రక్తశుల్క నిర్ణయం జరగాలి. హంతకుడు రక్తధనాన్ని ఉత్తమ రీతిలో అతనికి చెల్లించాలి. ఇది మీ ప్రభువు నుండి మీకు లభించే సౌకర్యం, కారుణ్యం. దీని తరువాత కూడ ఈ హద్దులను అతిక్రమించేవారు ఘోరశిక్షకు గురిఅవుతారు.

చూడరు. మరియు వారు బుద్ధిహీనులు. ఎందుకంటే వారి వద్ద రవ్వంత బుద్ధి కూడా లేదు. వారు దేవుడు మరియు దాసుని మధ్య ఉన్న వ్యత్యాసం గమనించలేదు. వారు దేవుణ్ని పూజిస్తున్నారు. దాసుల్ని పూజిస్తున్నారు. - దేవుణ్ని పూజించడం, దాసుని పూజించడం రెండు సమానమే అని భావిస్తున్నారు. వారు దేవుని ఏకత్వానికి బహు దైవారాధనకు,

وَلَكُمْ فِي الْقِصَاصِ حَيٰوةٌ يّٰٓاُولِي الْاَلْبَابِ لَعَلَّكُمْ تَتَّقُوْنَ ﴿179﴾

(179) బుద్ధిజ్ఞానం కల ఓ మానవులారా! ఈ ప్రతీకార న్యాయం మీ సమాజానికి ఊపిరి. ఈ శాసనోల్లంఘనానికి మీరు దూరంగా ఉంటారని ఆశించబడుతోంది.

كُتِبَ عَلَيْكُمْ اِذَا حَضَرَ اَحَدَكُمُ الْمَوْتُ اِنْ تَرَكَ خَيْرًا ۚۖ الْوَصِيَّةُ لِلْوَالِدَيْنِ وَالْاَقْرَبِيْنَ بِالْمَعْرُوْفِ ۚ حَقًّا عَلَى الْمُتَّقِيْنَ ؕ ﴿180﴾

(180) మీలో ఎవరికైనా మరణకాలం సమీపించి, వారు ఆస్తిపాస్తులు కలవారైతే, తమ తల్లిదండ్రులకు, బంధువులకు న్యాయసమ్మతంగా పంచిపెడుతూ మరణ శాసనం విధిగా వ్రాయాలి. ఇది అల్లాహ్ పట్ల భయభక్తులు కలవారి విధ్యుక్త ధర్మం.

فَمَنْ بَدَّلَهٗ بَعْدَ مَا سَمِعَهٗ فَاِنَّمَآ اِثْمُهٗ عَلَى الَّذِيْنَ يُبَدِّلُوْنَهٗ ؕ اِنَّ اللّٰهَ سَمِيْعٌ عَلِيْمٌ ؕ ﴿181﴾

(181) మరణ శాసనం విన్నవారు, తరువాత ఒకవేళ దాన్ని మార్చితే, దాని పాపమంతా ఆ మార్చిన వారిదే. అల్లాహ్ అంతా వింటాడు. ఆయనకు అన్నీ తెలుసు.

فَمَنْ خَافَ مِنْ مُّوْصٍ جَنَفًا اَوْ اِثْمًا فَاَصْلَحَ بَيْنَهُمْ فَلَآ اِثْمَ عَلَيْهِ ؕ اِنَّ اللّٰهَ غَفُوْرٌ رَّحِيْمٌ ۧ ﴿182﴾ ع 22 6 6

(182) కాని మరణ శాసనం చేసిన వ్యక్తి, పొరపాటు వల్లనో, దురుద్దేశ్యంతోనో అన్యాయం చేశాడనే అనుమానం ఎవరికైనా కలిగితే, వారు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వారందరి మధ్య ఒప్పందం కుదిరిస్తే, అందులో ఏమాత్రం దోషం లేదు. అల్లాహ్ క్షమించేవాడూ, కరుణించేవాడూను.

---

సున్నత్ – బిద్అత్‌కు, సత్యానికి – అసత్యానికి మధ్య ఉన్న వ్యత్యాసం తెలుసుకోలేకపోతున్నారు. ఎందుకంటే వారు బుద్ధిహీనులు గనుక.

173. ఈ ఆయత్‌లో నిషిద్ధ (హరామ్) వస్తువుల గురించి ప్రస్తావిస్తూ ఇవి నిషిద్ధ వస్తువులని, వాటిని తినకూడదని వివరించబడింది. కాని ఆకలితో అలమటిస్తున్న వ్యక్తి హలాల్ వస్తువు లభించకపోతే దానివల్ల మరణం సంభవించే భయం ఉంటే ఇలాంటి సమయంలో నిషిద్ధ వస్తువును అల్ప పరిమాణంలో తినటానికి ఉపయోగింపవచ్చును. అల్లాహ్‌ను కాదని ఇతరుల పేర్లపై గల ఆహారాన్ని తినటం అనేది చనిపోయిన జంతువు, జంతువు రక్తం మరియు పందిమాంసం కన్నా అసహ్యకరమైనది. అందువల్ల ఇతరుల పేర్లపై ఆహారాన్ని తినకండి. అది అన్నింటికంటే నిషిద్ధమైనది.

177. బైతుల్ మఖ్దిస్ వైపు తిరిగి ప్రార్థించేవారే రుజుమార్గంపై ఉన్నారని, బైతుల్ మఖ్దిస్‌ను వదలి కాబతుల్లాహ్ వైపు తిరిగి ప్రార్థన చేస్తున్న ముస్లిములు తప్పు చేస్తున్నారని, ఇందులో ఏమాత్రం పుణ్యం లేదని, యూదులు క్రైస్తవులు భావించేవారని వెనుకటి ఆయత్‌లలో వివరించబడింది.

ఈ ఆయత్‌లలో అల్లాహ్‌తఆలా పుణ్యం అనేది తూర్పు పడమరల వైపు తిరగడంలో లేదని, కేవలం అల్లాహ్ విధేయతలో, ఇంకా ఆయన ఆజ్ఞలపై అమలు చేయటంలో పుణ్యం ఉందని బోధించాడు.

| | |
|---|---|
| يَاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا كُتِبَ عَلَيْكُمُ الصِّيَامُ كَمَا كُتِبَ عَلَى الَّذِيْنَ مِنْ قَبْلِكُمْ لَعَلَّكُمْ تَتَّقُوْنَ ﴿183﴾ | (183) విశ్వసించిన ప్రజలారా! సౌమ్ (ఉపవాసం) మీ కొరకు విధిగా నిర్ణయించబడింది. ఏవిధంగా మీకు పూర్వం వారికి కూడ విధించబడిందో. దీనివల్ల మీలో భయభక్తులు జనించే అవకాశం ఉంది. |
| اَيَّامًا مَّعْدُوْدٰتٍ ؕ فَمَنْ كَانَ مِنْكُمْ مَّرِيْضًا اَوْ عَلٰى سَفَرٍ فَعِدَّةٌ مِّنْ اَيَّامٍ اُخَرَ ؕ وَعَلَى الَّذِيْنَ يُطِيْقُوْنَهٗ فِدْيَةٌ طَعَامُ مِسْكِيْنٍ ؕ فَمَنْ تَطَوَّعَ خَيْرًا فَهُوَ خَيْرٌ لَّهٗ ؕ وَاَنْ تَصُوْمُوْا خَيْرٌ لَّكُمْ اِنْ كُنْتُمْ تَعْلَمُوْنَ ﴿184﴾ | (184) ఈ రోజా (ఉపవాసం) లెక్కించదగిన కొన్ని దినములు మాత్రమే. కాని మీలో ఎవరైనా వ్యాధిగ్రస్తులైనా లేక ప్రయాణంలో ఉన్నా, వేరే దినాలలో ఆ ఉపవాస దినాలను పూర్తిచెయ్యాలి. ఉపవాసం ఉండే శక్తి కలవారు (ఒకవేళ దానిని పాటించకపోతే) పరిహారం చెల్లించాలి. ఒక ఉపవాస దినానికి పరిహారం ఒక పేదవానికి భోజనం పెట్టడం. కాని ఎవరైనా ఇంకా ఎక్కువ పుణ్యం చేస్తే, అది వారికే మేలు. గ్రహించగలిగితే ఉపవాసం ఉండటమే మీకు ఉత్తమం. |

ఇప్పుడు అల్లాహ్‌తఆలా కాబతుల్లాహ్ వైపు తిరిగి నమాజ్ చేయమని ఆజ్ఞాపించాడు. కనుక కాబతుల్లాహ్ వైపు తిరిగి నమాజ్ చేయటం పుణ్యకార్యం. (దీని వివరణ 177వ వాక్యంలో ఉంది).

178. ఖిసాస్ అంటే సరిసమానంగా శిక్షించుట. అంటే కంటికి బదులు కన్ను, పంటికి బదులు పన్ను, చెవికి బదులు చెవి, చేయికి బదులు చేయి, మనిషికి బదులు మనిషి, స్త్రీకి బదులు స్త్రీ. అజ్ఞాన కాలంలో ఎలాంటి చట్టం కాని, నిబంధన కాని ఉండేది కాదు. అందువల్ల శక్తిమంతమైన వర్గం బలహీనమైన వర్గంపైన తన ఇష్టం వచ్చినట్లు అత్యాచారం చేసేది.

ఎప్పుడైనా బలమైన వర్గానికి చెందిన ఒక వ్యక్తి హత్య చేయబడితే దానికి బదులుగా అనేకమంది వ్యక్తులు హత్య చేయబడేవారు. కొన్ని సందర్భాలలో మొత్తం వర్గాన్నే చంపేవారు. స్త్రీ హత్య చేయబడితే ఇతర వర్గానికి చెందిన మనిషిని హత్య చేసేవారు. ఇదంతా హింస మరియు అత్యాచారం.

హత్యకు బదులు హంతకుడ్ని హత్య చేయాలి. స్త్రీకి బదులు స్త్రీని హత్య చేయాలి. హంతకుడు బానిస అయినా, బానిసను హత్య చేయాలి. ఇదే న్యాయం మరియు సత్యం. రసూలుల్లాహ్ ముస్లిములందరి రక్తం (వ్యక్తి లేదా స్త్రీ) సమానమేనని బోధించారు. (అబూదావూద్)

హంతకుడ్ని క్షమించడానికి రెండు పద్ధతులు ఉన్నాయి : మృతుని బంధువులు అల్లాహ్ ప్రీతి కొరకు అతడ్ని విడిచిపెట్టాలి లేదా మృతుని బంధువులు రక్తశుల్కం స్వీకరించి హంతకుడ్ని విడిచిపెట్టగలరు. ఈ విషయంలో హంతకుడు మంచితనంతో, సంతోషంతో విధించబడిన రక్తశుల్కం చెల్లించాలి.

179. ప్రతీకార న్యాయంలో మనుగడ ఉందని (ఖిసాస్) అల్లాహ్ బోధించాడు. ప్రజలకు ఈ విషయం తెలిసిన తరువాత అంటే మనం ఇంకొకరిని హత్య చేస్తే దానికి బదులుగా మనల్ని హత్య చేయడం జరుగుతుంది అని తెలిసినప్పుడు జాగ్రత్తగా మసలుకుంటారు. ఈ విధంగా మనసుల్లో భయం ఉంటుంది. ప్రజలు పరస్పరం అత్యాచారానికి ధైర్యం చూపరు. ఈవిధంగా సమాజంలో అందరి ప్రాణాలు భద్రంగా ఉంటాయి. అందరు సుఖశాంతులతో జీవితం గడుపుతారు. ఈ చట్టం అమలులో అన్న సౌదీ అరబ్‌లో ఇలాంటి సమాజాన్ని మనం చూడగలం.

شَهۡرُ رَمَضَانَ الَّذِىۡۤ اُنۡزِلَ فِيۡهِ الۡقُرۡاٰنُ هُدًى
لِّلنَّاسِ وَبَيِّنٰتٍ مِّنَ الۡهُدٰى وَالۡفُرۡقَانِ‌ۚ فَمَنۡ
شَهِدَ مِنۡكُمُ الشَّهۡرَ فَلۡيَـصُمۡهُ‌ؕ وَمَنۡ كَانَ
مَرِيۡضًا اَوۡ عَلٰى سَفَرٍ فَعِدَّةٌ مِّنۡ اَيَّامٍ اُخَرَ‌ؕ
يُرِيۡدُ اللّٰهُ بِكُمُ الۡيُسۡرَ وَلَا يُرِيۡدُ بِكُمُ
الۡعُسۡرَ وَلِتُكۡمِلُوا الۡعِدَّةَ وَلِتُكَبِّرُوا اللّٰهَ
عَلٰى مَا هَدٰٮكُمۡ وَلَعَلَّكُمۡ تَشۡكُرُوۡنَ ﴿185﴾

(185) ఖుర్ఆన్ రమజాన్ నెలలో అవతరించబడింది. అది మానవులందరికీ మార్గ దర్శకం. రుజుమార్గం చూపే, సత్యాసత్యాలను వేరుపరచే స్పష్టమైన ఉపదేశాలు అందులో ఉన్నాయి. కనుక ఇక నుండి రమజాను నెలను పొందే వారు ఆ నెల అంతా విధిగా ఉపవాసం ఉండాలి. కాని వ్యాధిగ్రస్తులైనవారు లేదా ప్రయాణంలో ఉన్నవారు, ఆ ఉపవాస దినాలను వేరే దినాలలో పూర్తిచెయ్యాలి. అల్లాహ్ మీకు సౌలభ్యం కలుగజెయ్యాలనే అభిలషిస్తాడు. మిమ్మల్ని కష్టపెట్టాలనే ఆలోచన ఆయనకు లేదు. కనుక మీరు ఉపవాస దినముల సంఖ్యను పూర్తిచెయ్యగలగటానికీ, అల్లాహ్ మీకు ప్రసాదించిన మహాభాగ్యానికి మీరు అల్లాహ్ ఔన్నత్యాన్ని కొనియాడటానికీ, ఆయనకు మీరు కృతజ్ఞతలు తెలుపుకోవటానికి ఈ పద్ధతి తెలుపబడుతోంది.

وَاِذَا سَاَلَـكَ عِبَادِىۡ عَنِّىۡ فَاِنِّىۡ قَرِيۡبٌ‌ؕ اُجِيۡبُ
دَعۡوَةَ الدَّاعِ اِذَا دَعَانِ‌ۙ فَلۡيَسۡتَجِيۡبُوۡا لِىۡ
وَلۡيُؤۡمِنُوۡا بِىۡ لَعَلَّهُمۡ يَرۡشُدُوۡنَ ﴿186﴾

(186) నా దాసులు నన్ను గురించి నిన్ను అడిగితే, నేను వారికి అత్యంత సమీపంలోనే ఉన్నాననీ, పిలిచేవాడు నన్ను పిలిచినప్పుడు నేను అతని పిలుపును వింటాను, సమాధానం ఇస్తాననీ, (వారికి చెప్పు) కనుక వారు నా సందేశం విని దానిని స్వీకరించాలి. నన్ను విశ్వసించాలి. వారు రుజుమార్గం పొందే అవకాశం ఉంది (అని ఓ ప్రవక్తా వారికి తెలుపుము).

సూర బఖర మొదలు 176 ఆయత్‌ల వరకు విశ్వాసాలు, నమ్మకాలు, ఇస్లాం ధర్మాలు ఇంకా యూదుల చెడు కార్యాలు, అవిధేయత, కృతఘ్నత గురించి వివరించబడింది. 177వ వాక్యం నుండి ఇస్లాం ధర్మాలు నియమాలు మరియు ఇతర ఆజ్ఞలు ప్రస్తావించబడ్డాయి. వెనుకటి ఆయతుల్లో ఖిసాస్ గురించి ప్రస్తావించబడింది. ఈ ఆయతుల్లో ఉపవాసం గురించి వివరించబడింది. ఉపవాసము ఇస్లాం విధులలో ఒక ప్రధానమైన విధి.

“సౌమ్” అంటే తన్ను తాను ఆపుకొనుట, అన్న పానీయాల నుండి ఆపుకొనుట, లైంగిక వాంఛల నుండి, దైవతిరస్కారం నుండి, అసత్యం నుండి, కలహాల నుండి తన్ను తాను ఆపుకొనుట మొదలైనవి.

| | |
|---|---|
| (187) ఉపవాసకాలంలో రాత్రి సమయాలలో మీరు మీ భార్యల వద్దకు పోవడం మీ కొరకు ధర్మసమ్మతం చెయ్యబడింది. వారు మీకు దుస్తులు, మీరు వారికి దుస్తులు, మీరు రహస్యంగా ఆత్మద్రోహానికి పాల్పడుతున్నారన్న విషయం అల్లాహ్‌కు తెలిసిపోయింది. అయినప్పటికీ ఆయన మీ అపరాధాన్ని మన్నించాడు. మిమ్మల్ని క్షమించాడు. ఇకనుండి మీరు మీ భార్యలతో సంభోగం చేయవచ్చు. అల్లాహ్ మీ కొరకు ధర్మసమ్మతం చేసిన సుఖాన్ని పొందండి. ఇంకా రాత్రి నలుపు రేఖ నుండి ఉషోదయపు ధవళ రేఖ ప్రస్ఫుటమయ్యేవరకు, మీరు తినండి, త్రాగండి. ఆ తరువాత చీకటి పడేవరకు మీ ఉపవాసం పూర్తి చెయ్యండి. కాని మసీదులలో 'ఏతెకాఫ్' పాటించేటప్పుడు మీరు మీ భార్యలతో సంభోగించకండి. ఇవి అల్లాహ్ ఏర్పరచిన హద్దులు. వీటి దరిదాపులకు కూడ పోకండి. ఈ విధంగా అల్లాహ్ తన ఆజ్ఞలను ప్రజలకు స్పష్టం చేస్తున్నాడు. తద్వారా వారు తమను తాము రక్షించుకుంటారని ఆశించబడుతోంది. | أُحِلَّ لَكُمْ لَيْلَةَ الصِّيَامِ الرَّفَثُ إِلَىٰ نِسَآئِكُمْ ۚ هُنَّ لِبَاسٌ لَّكُمْ وَأَنتُمْ لِبَاسٌ لَّهُنَّ ۗ عَلِمَ اللَّهُ أَنَّكُمْ كُنتُمْ تَخْتَانُونَ أَنفُسَكُمْ فَتَابَ عَلَيْكُمْ وَعَفَا عَنكُمْ ۖ فَالْـَٔـٰنَ بَاشِرُوهُنَّ وَابْتَغُوا مَا كَتَبَ اللَّهُ لَكُمْ ۚ وَكُلُوا وَاشْرَبُوا حَتَّىٰ يَتَبَيَّنَ لَكُمُ الْخَيْطُ الْأَبْيَضُ مِنَ الْخَيْطِ الْأَسْوَدِ مِنَ الْفَجْرِ ۖ ثُمَّ أَتِمُّوا الصِّيَامَ إِلَى اللَّيْلِ ۚ وَلَا تُبَاشِرُوهُنَّ وَأَنتُمْ عَاكِفُونَ فِي الْمَسَاجِدِ ۗ تِلْكَ حُدُودُ اللَّهِ فَلَا تَقْرَبُوهَا ۗ كَذَٰلِكَ يُبَيِّنُ اللَّهُ آيَاتِهِ لِلنَّاسِ لَعَلَّهُمْ يَتَّقُونَ ﴿187﴾ |

**ఉపవాసాల ఉద్దేశం, వాటి ఆదేశాలు :**

ఉపవాసాల వలన దైవభీతి కలవారు (ముత్తఖీలు)గా మారవచ్చు. ముత్తఖీ అంటే అల్లాహ్‌కు భయపడేవాడు. పాపకార్యాలకు దూరంగా ఉండేవాడు. అల్లాహ్‌కు విధేయుడై ఉండేవాడు, దైవ తిరస్కారానికి దూరంగా ఉండేవాడు. మనం ఉపవాసాల ఉద్దేశాన్ని సరిగా అర్థం చేసుకోలేదు. ఎందుకంటే ఒక వ్యక్తి ఉపవాసం ఉంటాడు. అన్నపానీయాలకు దూరంగా ఉంటాడు. కాని, చెడుకు దూరంగా ఉండడు. ప్రయోజనమేమిటి? అందువల్ల ఉపవాసం ఉండేవారు అన్న పానీయాలతో పాటు, చెడుకు కూడా దూరంగా ఉండాలి. ఇదే ఉపవాసాల అసలు ఉద్దేశం. ఒకవేళ మనం చెడును విసర్జించక చెడుకు దూరంగా ఉండే ఆలోచన కూడ మనలో లేదంటే మనం రమజాన్‌లో ఆకలి దప్పులతో ఉన్నాం కాని అసలు ఉపవాసాల్ని మనం పాటించలేదు.

ఖాల "లిమన్-లమ్" యదఅ ఖౌలజ్జురీ వల్ అమలి బిహీ ఫలైస లిల్లాహి హాజతున్ ఫీ అయ్యదఅ తఆమహు వషరాబహు.

మహాప్రవక్త (స) ఉపదేశం : "ఎవరైతే (రోజా పాటిస్తున్నప్పటికీ) అసత్యం పలకడం, అసత్యాన్ని ఆచరించడం మానడో అటువంటి వాడు ఆకలి దప్పులతో పడుండటం పట్ల అల్లాహ్‌కు ఏమాత్రం ఆసక్తి లేదు." (సహీహ్ బుఖారీ – హ.నెం. 1770)

ఖాల అస్సియాము జున్నతున్, ఫఇజాకాన యౌమ సౌమి అహదికుమ్ ఫలాయర్‌ఫసు వలా యస్‌ఖబు ఫఇన్ సాబ్బహు అహదున్ అవ్ ఖాతలహు ఫల్‌యఖుల్ ఇన్నీ ఇమ్‌రఉన్ సాయిమున్. (సహీహ్ బుఖారీ – హ.నెం.1771)

మహాప్రవక్త (స) ఇలా ఉపదేశించారు : "రోజా డాలు వంటిది. మీలో ఎవరైనా రోజా పాటిస్తున్నట్లయితే ఆ దినాన నోటితో అశ్లీలమయిన పలుకులు పలుకరాదు. అల్లరి పనులు చెయ్యరాదు. ఇతరులెవరైనా తిట్టినా, జగడానికి దిగినా, 'నేను రోజా పాటిస్తున్నాను' అని పలకాలి.

రమజాన్ చంద్రుడు చూసిన తరువాత ముస్లిమ్ స్త్రీ పురుషులపై ఉపవాసాలు విధించబడ్డాయి.

కాని, అధిక వయస్సు గలవారు, వృద్ధులు లేదా వ్యాధిగ్రస్తులు, ఒక ఉపవాసానికి బదులు ఒక నిరుపేదవానికి భోజనం పెట్టాలి. ప్రయాణీకుడు, రోగి ఉపవాసం వదలగలరు. కాని తరువాత ఖజా ఉపవాసాలు పాటించాలి. ఉషోదయం నుండి సూర్యాస్తమయం వరకు అన్నపానీయాలు, భార్యతో సంపర్కం మొదలైన వాటికి దూరంగా ఉండాలి. ఖుర్ఆన్ రమజాన్ నెలలో, లైలతుల్ ఖద్ర్‌లో అవతరించింది. రమజాన్ నెల లైలతుల్ ఖద్ర్‌లో "లౌహెమహ్‌ఫూజ్" నుండి భూలోక ఆకాశంపై అవతరించబడింది మరియు అక్కడ "బైతుల్ ఇజ్జహ్"లో ఉంచబడింది. అక్కడి నుండి కొంచెం, కొంచెం చేసి 23 సంవత్సరాలలో సంపూర్ణంగా అవతరించబడింది. (ఇబ్నె కసీర్)

రమజాన్‌లోని లైలతుల్ ఖద్ర్‌లో లేదా లైలతుల్ ముబారకహ్‌లో అవతరించబడిందన్నా ఒకటే అర్థం. ఎందుకంటే లౌహెమహ్‌ఫూజ్ నుండి భూలోక ఆకాశంపై రమజాన్‌లోనే అవతరించబడింది. మహాప్రవక్త (స) ఈ శుభాల నెలలో జిబ్రీల్ ద్వారా ఖుర్ఆన్ పఠించేవారు. ఆయన (స) మరణించే సంవత్సరం రమజాన్‌లో జిబ్రయీల్ ద్వారా రెండుసార్లు ఖుర్ఆన్ పఠించారు. అంటే మహాప్రవక్త జిబ్రీల్‌కు ఖుర్ఆన్ వినిపించారు.

మహాప్రవక్త (స) రమజాన్‌లో మూడు రాత్రులు 23, 25, 27లో సహాబాలతో జమాఅత్‌గా ఖియాముల్లైల్ చేశారు. అంటే తరావీహ్ నమాజ్ చేశారు. (సుననె అబూదావూద్ – హ.నెం.1166) 8 రకాత్‌లు తరావీహ్ మరియు విత్ర్ కలిపి 11 రకాత్‌లు అవుతాయి. వివరణ జాబిర్ ఉల్లేఖనంలో ఉంది. (తఫ్‌సీర్ అహ్‌సనుల్ బయాన్)

అన్ ఆయిషత ఖాలత్ కానన్నబియ్యు (స) యుసల్లీ ఫీమా బైన అయ్యఫ్ రుగమిన్ సలాతిల్ ఇషాయి ఇలల్ ఫజ్‌రి ఇహ్‌దా అషరత రకాతిన్ యుసల్లిము మిన్‌కుల్లి రకాతైని వ యూతిరు బివాహిదతిన్. (సహీహ్ ముస్లిం – హ.నెం.1216)

ఆయిషహ్ (ర.అన్హా) ఇలా ఉల్లేఖిస్తున్నారు : "మహాప్రవక్త (స) ఇషా మరియు ఫజ్ర్‌ల మధ్య 11 రకాత్‌ల నమాజ్ చేసేవారు. తర్వాత ప్రతి రెండు రకాత్‌ల తర్వాత సలామ్ చేసేవారు. తరువాత నమాజునంతటినీ ఒక రకఅత్‌గా – వితర్ రూపంలో చేసేవారు.

ఇది ప్రామాణిక హదీసు. ఈ హదీస్ ద్వారా తెలిసేదేమిటంటే, మహాప్రవక్త (స) తరావీహ్ మరియు విత్ర్ కలిపి 11 రకాత్‌లు చేసేవారు. అందువల్ల 20 రకాత్‌ల తరావీహ్ అన్నది బలహీన ఉల్లేఖనం.

అబు సల్మ బిన్ అబ్దుర్రహ్మాన్ (ర) ఆయిషహ్ (ర.అన్హా)తో ఇలా ప్రశ్నించారు : "రమజాన్‌లో మహాప్రవక్త (స) గారి రాత్రి నమాజ్ ఎలా ఉండేది?" దానికి ఆయిషహ్ (ర) ఇలా సమాధానమిచ్చారు, "మహాప్రవక్త (స) రమజాన్‌లోనూ, ఇతర దినాల్లోనూ 11 రకాత్‌లే చేసేవారు. నాలుగు రకాతులు చేసేవారు. అవి దీర్ఘంగా భక్తి శ్రద్ధలతో నిండి ఉండేవి. మరల నాలుగు రకాతులు చేసేవారు. అవి కూడా దీర్ఘంగా భక్తి శ్రద్ధలతో నిండి ఉండేవి. తరువాత మూడు రకాతులు విత్ర్ నమాజ్ చేసేవారు." (బుఖారీ – హ.నెం.1079)

ఈ హదీస్ బుఖారీ లోనిది. మరియు ప్రామాణికమైనది. ఈ హదీస్ ద్వారా మహాప్రవక్త (స) తరావీహ్, విత్ర్ కలిపి కేవలం 11 రకాత్‌లు చేసేవారు.

అందువల్ల 20 రకాత్‌ల తరావీహ్ దైవప్రవక్త (స) ద్వారా రూఢీ కావటం లేదు. సున్నతె రసూల్ కేవలం 8 రకాత్‌లే.

وَلَا تَأْكُلُوْٓا اَمْوَالَكُمْ بَيْنَكُمْ بِالْبَاطِلِ وَتُدْلُوْا
بِهَآ اِلَى الْحُكَّامِ لِتَاْكُلُوْا فَرِيْقًا مِّنْ اَمْوَالِ
النَّاسِ بِالْاِثْمِ وَاَنْتُمْ تَعْلَمُوْنَ ﴿188﴾ 23 ع 6 7

(188) మీరు పరస్పరం ఒకరి ధనాన్ని మరొకరు అన్యాయంగా కబళించకండి. బుద్ధిపూర్వకంగా, అక్రమమైన రీతిలో ఇతరుల ఆస్తిలో కొంత భాగం కాజేసే దురుద్దేశ్యంతో దానిని న్యాయనిర్ణేతల వద్దకు తీసుకొనిపోకండి.

يَسْـَٔلُوْنَكَ عَنِ الْاَهِلَّةِ ؕ قُلْ هِىَ مَوَاقِيْتُ
لِلنَّاسِ وَالْحَجِّ ؕ وَلَيْسَ الْبِرُّ بِاَنْ تَاْتُوا الْبُيُوْتَ
مِنْ ظُهُوْرِهَا وَلٰكِنَّ الْبِرَّ مَنِ اتَّقٰى ۚ وَاْتُوا
الْبُيُوْتَ مِنْ اَبْوَابِهَا ۪ وَاتَّقُوا اللّٰهَ لَعَلَّكُمْ
تُفْلِحُوْنَ ﴿189﴾

(189) ప్రవక్తా! తరిగే పెరిగే చంద్రుని గురించి ప్రజలు నిన్ను ప్రశ్నిస్తున్నారు. నీవు వారికి ఇలా తెలుపు : "తేదీల లెక్కకూ, హజ్ కాల నిర్ణయానికీ అవి చిహ్నాలు." ఇంకా వారికి ఇలా చెప్పు : "మీరు మీ ఇళ్ళల్లోకి వాటి వెనుక భాగం నుండి ప్రవేశించటం సత్కార్యం ఎంతమాత్రం కాదు. దైవాగ్రహానికి దూరంగా ఉండటమే అసలు నిజమైన సత్కార్యం. కనుక మీరు వాకిళ్ళ నుండే ఇళ్ళల్లోకి ప్రవేశించండి. అయితే అల్లాహ్‌కు భయపడుతూ ఉండండి. బహుశా మీకు వాస్తవమైన సాఫల్యభాగ్యం కలుగవచ్చు."

وَقَاتِلُوْا فِىْ سَبِيْلِ اللّٰهِ الَّذِيْنَ يُقَاتِلُوْنَكُمْ وَلَا
تَعْتَدُوْا ؕ اِنَّ اللّٰهَ لَا يُحِبُّ الْمُعْتَدِيْنَ ﴿190﴾

(190) మీతో పోరాడేవారితో మీరూ అల్లాహ్ మార్గంలో పోరాడండి. కాని హద్దులు మీరకండి. హద్దులు అతిక్రమించే వారిని అల్లాహ్ ప్రేమించడు.

وَاقْتُلُوْهُمْ حَيْثُ ثَقِفْتُمُوْهُمْ وَاَخْرِجُوْهُمْ
مِّنْ حَيْثُ اَخْرَجُوْكُمْ وَالْفِتْنَةُ اَشَدُّ مِنَ
الْقَتْلِ ۚ وَلَا تُقٰتِلُوْهُمْ عِنْدَ الْمَسْجِدِ الْحَرَامِ
حَتّٰى يُقٰتِلُوْكُمْ فِيْهِ ۚ فَاِنْ قٰتَلُوْكُمْ
فَاقْتُلُوْهُمْ ؕ كَذٰلِكَ جَزَآءُ الْكٰفِرِيْنَ ﴿191﴾

(191) మీకు వారు ఎక్కడ ఎదురైనా, మీరు వారితో పోరాడండి. మిమ్మల్ని వారు ఎక్కడనుండి పారద్రోలారో, మీరూ వారిని అక్కడి నుండి పారద్రోలండి. 'ఫిత్నా' (పీడన) చంపటం కంటే చెడ్డది. 'మస్జిదె హరామ్' వద్ద వారు మీతో యుద్ధం చెయ్యనంత వరకు, మీరూ వారితో యుద్ధం చెయ్యకండి. కాని వారే అక్కడ కయ్యానికి కాలుదువ్వితే, మీరు వారిని చంపటానికి వెనుకాడకండి. అవిశ్వాసులకు ఇదే తగిన శిక్ష.

వెనుకటి ఆయత్‌లలో అల్లాహ్‌తఆలా ఉపవాసాల గురించి ఆదేశించాడు. ఇంకా వాటిని వివరించాడు. అంతేకాక రమజాన్ రాత్రులలో తినుట, త్రాగుట గురించి అనుమతించాడు, ఇప్పుడు ఈ ఆయత్‌లలో ఇతరుల

فَاِنِ انْتَهَوْا فَاِنَّ اللّٰهَ غَفُوْرٌ رَّحِيْمٌ ﴿192﴾

(192) వారు యుద్ధం చేయడం మానుకుంటే అల్లాహ్ క్షమించేవాడు, కరుణించేవాడు అనే విషయం తెలుసుకోండి.

وَقٰتِلُوْهُمْ حَتّٰى لَا تَكُوْنَ فِتْنَةٌ وَّيَكُوْنَ الدِّيْنُ لِلّٰهِ ؕ فَاِنِ انْتَهَوْا فَلَا عُدْوَانَ اِلَّا عَلَى الظّٰلِمِيْنَ ﴿193﴾

(193) పీడన (ఫిత్నా) అంతమయ్యేవరకు, దైవధర్మం స్థాపించబడేవరకు మీరు వారితో యుద్ధం చేస్తూనే ఉండండి. ఒకవేళ వారు దానిని మానుకుంటే, దౌర్జన్యపరులను తప్ప మరెవ్వరినీ శిక్షించకూడదు.

اَلشَّهْرُ الْحَرَامُ بِالشَّهْرِ الْحَرَامِ وَالْحُرُمٰتُ قِصَاصٌ ؕ فَمَنِ اعْتَدٰى عَلَيْكُمْ فَاعْتَدُوْا عَلَيْهِ بِمِثْلِ مَا اعْتَدٰى عَلَيْكُمْ ۪ وَاتَّقُوا اللّٰهَ وَاعْلَمُوْٓا اَنَّ اللّٰهَ مَعَ الْمُتَّقِيْنَ ﴿194﴾

(194) నిషిద్ధ మాసానికి బదులు నిషిద్ధమాసమే. నిషేధాలన్నింటినీ అందరూ సమానంగా గౌరవించవలసినదే. కనుక మీపై ఎవరన్నా దాడిచేస్తే, మీరూ వారిపై అదేవిధంగా దాడిచెయ్యండి. అయితే అల్లాహ్‌కు భయపడుతూ ఉండండి. దైవభీతి గలవారితోనే అల్లాహ్ ఉంటాడు అనే విషయం తెలుసుకోండి.

وَاَنْفِقُوْا فِيْ سَبِيْلِ اللّٰهِ وَلَا تُلْقُوْا بِاَيْدِيْكُمْ اِلَى التَّهْلُكَةِ ۛ وَاَحْسِنُوْا ۛ اِنَّ اللّٰهَ يُحِبُّ الْمُحْسِنِيْنَ ﴿195﴾

(195) అల్లాహ్ మార్గంలో ఖర్చు పెట్టండి. చేతులారా మిమ్మల్ని మీరు వినాశంపాలు చేసుకోకండి. మేలు చెయ్యండి. నిస్సందేహంగా మేలు చేసేవారిని అల్లాహ్ ప్రేమిస్తాడు.

సంపదను అధర్మంగా అనుభవించుట హరామ్ (నిషిద్ధం) అని, హరామ్ ధనం పగలైనా, రాత్రయినా ఎప్పుడూ అనుభవించకూడదని వివరించబడింది. రమజాన్ సంబంధం నెలవంకను చూడటంపై ఉంది. అందువల్ల చంద్రుని గురించి ప్రస్తావిస్తూ చంద్రుని వల్ల ఉపవాసాల సమయముల్లోను, పండుగలలోను, హజ్ సమయాలు తెలుసుకోవడానికి అనేక లాభాలు ఉన్నాయని వివరించబడింది.

**జిహాద్**

జిహాద్ అంటే శక్తి వంచన లేకుండా చేసే ప్రయత్నం, కృషి, సాధన అని అర్థం. అల్లాహ్‌తఆలా ఖుర్ఆన్ ద్వారా, జిహాద్ చేసే ఆదేశాన్నిచ్చాడు. అంటే ఖుర్ఆన్ సందేశాలను ప్రచారం చేయటంలోను, వ్యాపింపజేయటంలోను, పూర్తి కృషి చేయండి. మహాప్రవక్త (స) పగలు, రాత్రి, ఎల్లప్పుడూ ఖుర్ఆన్ సందేశాన్ని వ్యాపింపజేసేవారు. ఇళ్ళల్లో, వీధుల్లో, బజారుల్లో ఖుర్ఆన్ సందేశాన్ని వినిపించేవారు. అవిశ్వాసులు బహుదైవారాధకులు మహాప్రవక్తనూ, ముస్లింలను మక్కా నగరంలో అనేక రకాలుగా హింసించారు, బాధించారు. అప్పుడు మహాప్రవక్త (స), ముస్లింలు నిస్సహాయులై మదీనాకు హిజ్రత్ చేసారు (వలసపోయారు). మదీనాలో ముస్లింలు ప్రశాంతంగా జీవితం గడుపుతుండేవారు. ఆ వెంటనే అవిశ్వాసులు బహుదైవారాధకులు యూదులు ముస్లిముల జీవనం దుర్భరం చేసారు. ముస్లిముల ధన, మాన, ప్రాణాలకు ప్రమాదం వాటిల్లింది. ఇంకా ఇస్లామ్ వ్యాప్తిని నిరోధించడానికి, ఇస్లామ్ విడిచిపెట్టడానికి ప్రయత్నాలు

وَاَتِمُّوا الۡحَجَّ وَالۡعُمۡرَةَ لِلّٰهِ ؕ فَاِنۡ اُحۡصِرۡتُمۡ فَمَا
اسۡتَيۡسَرَ مِنَ الۡهَدۡىِ ۚ وَلَا تَحۡلِقُوۡا رُءُوۡسَكُمۡ
حَتّٰى يَبۡلُغَ الۡهَدۡىُ مَحِلَّهٗ ؕ فَمَنۡ كَانَ مِنۡكُمۡ
مَّرِيۡضًا اَوۡ بِهٖۤ اَذًى مِّنۡ رَّاۡسِهٖ فَفِدۡيَةٌ مِّنۡ صِيَامٍ
اَوۡ صَدَقَةٍ اَوۡ نُسُكٍ ۚ فَاِذَاۤ اَمِنۡتُمۡ ۗ فَمَنۡ تَمَتَّعَ
بِالۡعُمۡرَةِ اِلَى الۡحَجِّ فَمَا اسۡتَيۡسَرَ مِنَ الۡهَدۡىِ ۚ
فَمَنۡ لَّمۡ يَجِدۡ فَصِيَامُ ثَلٰثَةِ اَيَّامٍ فِى الۡحَجِّ
وَسَبۡعَةٍ اِذَا رَجَعۡتُمۡ ؕ تِلۡكَ عَشَرَةٌ كَامِلَةٌ ؕ
ذٰلِكَ لِمَنۡ لَّمۡ يَكُنۡ اَهۡلُهٗ حَاضِرِى الۡمَسۡجِدِ
الۡحَرَامِ ؕ وَاتَّقُوا اللّٰهَ وَاعۡلَمُوۡۤا اَنَّ اللّٰهَ شَدِيۡدُ
الۡعِقَابِ ﴿196﴾ ع 24 8 8

(196) 'హజ్'ను, 'ఉమ్రహ్'ను అల్లాహ్ సంతోషం కోసం చెయ్యాలని నిశ్చయించుకుంటే, దానిని నెరవేర్చండి. మార్గమధ్యంలో చిక్కుకుంటే మీరు ఇవ్వగలిగిన ఖుర్బానీని అల్లాహ్‌కు సమర్పించండి. ఖుర్బానీ తన స్థానం చేరనంతవరకు మీరు శిరోముండనం చేయించుకోకండి. కాని మీలో ఎవరైనా వ్యాధిగ్రస్తులై లేదా తల బాధకులోనై (ఖుర్బానీ తన స్థానానికి చేరక మునుపే) శిరోముండనం చేయించుకుంటే దానికి పరిహారంగా ఉపవాసం ఉండాలి లేక దానధర్మాలు చెయ్యాలి లేక ఖుర్బానీ ఇవ్వాలి. తరువాత శాంతిభద్రతలు నెలకొన్నట్లయితే (మీరు హజ్‌కు ముందే మక్కా చేరుకున్నట్లయితే) ఈ అవకాశం వినియోగించు కుంటూ హజ్ కాలం వచ్చేవరకు మీలో ఎవరైనా 'ఉమ్రహ్' చేసినట్లయితే, వారు తమ శక్తికి తగినవిధంగా 'ఖుర్బానీ' ఇవ్వాలి. ఖుర్బానీ ఇవ్వలేకపోతే, హజ్ కాలంలో మూడు ఉపవాసాలు, ఇంటికి తిరిగి వచ్చిన పిదప ఏడు ఉపవాసాలు, ఈ విధంగా మొత్తం పది ఉపవాసాలు ఉండాలి. 'మస్జిదె హరామ్'కు సమీపంలో ఇల్లు లేని వారికే ఈ సౌకర్యం వర్తిస్తుంది. అల్లాహ్ ఇచ్చే ఈ ఆజ్ఞలను మీరు ఉల్లంఘించకండి. అల్లాహ్ కఠినంగా శిక్షించేవాడని మీరు స్పష్టంగా తెలుసుకోండి.

చేయబడ్డాయి. అప్పుడు అల్లాహ్‌తఆలా ముస్లిమ్‌లను కరవాలం ద్వారా జిహాద్ చేసే అనుమతి ఇచ్చాడు ఆ కాలంలో.

ముస్లింలు తాము నమ్మిన ధర్మం కొరకు, తమ ధన మాన ప్రాణాల రక్షణ కొరకు జిహాద్ చేసారు. ఏ ప్రజాస్వామిక దేశంలోనూ జిహాద్ లేదు. ఎందుకంటే ప్రజాస్వామిక దేశంలో ప్రజలకు తమ మతాన్ని అనుసరించే హక్కు ఉంటుంది. నమాజ్ చదవడానికి, రోజా ఉండటానికి, హజ్ చేయటానికి హక్కు ఉంటుంది. మస్జిద్‌లు నిర్మించే హక్కు ఉంది. ఇస్లామ్ సందేశం ప్రచారం చేసే హక్కు ఉంది. అందువల్ల ప్రజాస్వామిక దేశంలో జిహాద్ లేదు.

195. ఒకవేళ మీరు ధర్మ సందేశ ప్రచారంలో తమ ధనం ఖర్చు చేయకపోతే మన రాబోయే తరం ఇస్లాం అంటే ఏమిటో తెలియక అల్లాహ్‌కు సాటి కల్పిస్తుంది. బిద్అత్‌లకు గురవుతుంది. అందువల్ల మనం సత్య ధర్మ సందేశ ప్రచారంలో ధనాన్ని ఖర్చు చేయాలి. ఇదేవిధంగా జాతి అభివృద్ధికి, సాఫల్యానికి, జాతి యొక్క విద్యా సమస్యలను పరిష్కరించటం తప్పనిసరి. దానికొరకు ధనం ఖర్చు చేయాలి. ఉదాహరణకు మద్రాస్‌లోని ఒక ప్రాంతంలో

الْحَجُّ أَشْهُرٌ مَّعْلُومَاتٌ ۚ فَمَن فَرَضَ فِيهِنَّ الْحَجَّ
فَلَا رَفَثَ وَلَا فُسُوقَ وَلَا جِدَالَ فِي الْحَجِّ ۗ وَمَا
تَفْعَلُوا مِنْ خَيْرٍ يَعْلَمْهُ اللَّهُ ۗ وَتَزَوَّدُوا فَإِنَّ خَيْرَ
الزَّادِ التَّقْوَىٰ ۚ وَاتَّقُونِ يَا أُولِي الْأَلْبَابِ ﴿197﴾

(197) హజ్ మాసాలు నిర్ధారితమై ఉన్నాయి. ఈ నిర్ణీత మాసాలలో హజ్ చేసే సంకల్పం ఉన్న వ్యక్తి అప్రమత్తుడై మెలగాలి. హజ్ సమయంలో అతడు కామచేష్టలకు, దుష్కార్యాలకూ, ఘర్షణలకూ దూరంగా ఉండాలి. మీరు చేసే ఏ పుణ్య కార్యమైనా అది అల్లాహ్‌కు తెలుస్తుంది. హజ్ యాత్రకు ప్రయాణ సామగ్రిని తీసుకెళ్ళండి. భయభక్తులు అన్నిటికంటే ఉత్తమమైన సామగ్రి. కనుక వివేకవంతులారా! నా ఆజ్ఞల్ని ఉల్లంఘించే విషయంలో భయపడండి.

لَيْسَ عَلَيْكُمْ جُنَاحٌ أَن تَبْتَغُوا فَضْلًا مِّن
رَّبِّكُمْ ۚ فَإِذَا أَفَضْتُم مِّنْ عَرَفَاتٍ فَاذْكُرُوا
اللَّهَ عِندَ الْمَشْعَرِ الْحَرَامِ ۖ وَاذْكُرُوهُ كَمَا
هَدَاكُمْ وَإِن كُنتُم مِّن قَبْلِهِ لَمِنَ
الضَّالِّينَ ﴿198﴾

(198) హజ్ యాత్రతో పాటు మీరు మీ ప్రభువు అనుగ్రహం అన్వేషిస్తే అందులో దోషం లేదు. 'అరఫాత్' నుండి బయలుదేరి, 'మష్అరె హరామ్' (ముజ్‌దలిఫా) వద్ద ఆగి అల్లాహ్‌ను స్మరించండి. అల్లాహ్ మీకు బోధించిన విధంగా ఆయనను స్మరించండి. వాస్తవానికి మీరు పూర్వం మార్గం తప్పి నడిచేవారు.

ముస్లిమేతరుల ఒక స్కూలులో 500 మంది ముస్లిం విద్యార్థులు విద్య అభ్యసిస్తూ ఉండేవారు. ఆ స్కూలు వారు ముస్లిం విద్యార్థులను తమ స్కూలు నుండి తీసేసారు. దీనివల్ల అక్కడి ముస్లింలు "ఇప్పుడు మన పిల్లల భవిష్యత్ ఏమిటి?" అని ఆందోళనకు గురయ్యారు. మన ముస్లింల స్కూలు లేదే అని విచారించారు. ఆ ప్రాంతానికి చెందిన ముస్లింలందరూ కలిసి ఒక ముస్లిం ధనవంతుని వద్దకు వెళ్ళారు. అతని పేరు సి. అబ్దుల్ హకీమ్. జరిగినదంతా అతనికి వినిపించారు. ఒక స్కూలు ఆవశ్యకత చాలా ఉందని విజ్ఞప్తి చేశారు.. స్కూలు లేకపోతే ముస్లింలు చాలా నష్టపోతారని చెప్పారు. వెంటనే ఆయన ఒక ఫంక్షన్ హాల్ కొని దాన్ని స్కూల్‌గా మార్చారు. దానికి ముస్లిం హైస్కూలు అని పేరు పెట్టారు. ఈ స్కూలు సుమారు 60 లేదా 70 సంవత్సరాల నుండి నడుస్తోంది. ఇప్పుడు ఈ స్కూలులో 2000 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. సి. అబ్దుల్ హకీమ్ గారు తన ధనాన్ని ముస్లిం జాతి అభ్యున్నతికి ఖర్చు చేసారు. అల్‌హందులిల్లాహ్ అప్పటి నుండి ఇప్పటి వరకు లక్షకన్నా ఎక్కువమంది విద్యార్థులకు దీనివల్ల లాభం కలిగింది.

196. వలిల్లాహి అలన్నాసి హిజ్జుల్ బైతి మనిస్తతాఅ ఇలైహి సబీలా (ఆలి ఇమ్రాన్ : 97) ఎవరైతే కాబతుల్లాహ్ వరకు వెళ్ళగలరో వారిపై హజ్ విధించబడింది. ఖాల అల్‌హజ్జుమర్రతన్ ఫమన్ జాద ఫహువ తతవ్వుఉన్. హజ్ కేవలం ఒకేసారి విధించబడింది. ఒకటికి మించి ఎక్కువసార్లు చేస్తే అది నఫిల్ ప్రార్థన అవుతుంది. (అబూదావూద్ – హ.నెం. 1514)

ఖాల మన్ హజ్జ లిల్లాహి ఫలమ్‌యర్‌ఫస్ వలమ్ యఫ్‌సుఖ్ రజ అక యౌమిన్ వలదత్‌హు ఉమ్ముహు. (సహీహ్ బుఖారీ – హ.నెం.1424)

ثُمَّ اَفِيۡضُوۡا مِنۡ حَيۡثُ اَفَاضَ النَّاسُ وَاسۡتَغۡفِرُوا اللّٰهَؕ اِنَّ اللّٰهَ غَفُوۡرٌ رَّحِيۡمٌ ﴿199﴾

(199) తరువాత ప్రజలంతా ఏ స్థలం నుండి వెనుకకు మరలుతారో, అదే స్థలం నుండి మీరూ మరలండి. క్షమించమని అల్లాహ్‌ను వేడుకోండి. నిశ్చయంగా అల్లాహ్ క్షమించేవాడూ, కరుణించే వాడూను.

فَاِذَا قَضَيۡتُمۡ مَّنَاسِكَكُمۡ فَاذۡكُرُوا اللّٰهَ كَذِكۡرِكُمۡ اٰبَآءَكُمۡ اَوۡ اَشَدَّ ذِكۡرًاؕ فَمِنَ النَّاسِ مَنۡ يَّقُوۡلُ رَبَّنَآ اٰتِنَا فِى الدُّنۡيَا وَمَا لَهٗ فِى الۡاٰخِرَةِ مِنۡ خَلَاقٍ ﴿200﴾

(200) మీ హజ్ విధులను ముగించిన తరువాత, మీరు మీ తాత ముత్తాతలను పూర్వం స్మరించే విధంగా, దానికంటే అధికంగా అల్లాహ్‌ను స్మరించండి. (కాని అల్లాహ్‌ను స్మరించేవారిలో కూడా ఎంతో వ్యత్యాసం ఉంది). వారిలో కొందరు, “మా ప్రభూ! మాకు ఈ లోకంలోనే అన్నీ ప్రసాదించు” అని ప్రార్థిస్తారు. అలాంటివారికి పరలోకంలో ఏ భాగమూ లేదు.

وَمِنۡهُمۡ مَّنۡ يَّقُوۡلُ رَبَّنَآ اٰتِنَا فِى الدُّنۡيَا حَسَنَةً وَّفِى الۡاٰخِرَةِ حَسَنَةً وَّقِنَا عَذَابَ النَّارِ ﴿201﴾

(201) మరికొందరు ఈవిధంగా ప్రార్థిస్తారు : “మా ప్రభూ! ఇహలోకంలోనూ, పరలోకంలోనూ మాకు మంచిని ప్రసాదించు. మమ్మల్ని నరకబాధ నుండి కాపాడు.”

اُولٰٓـئِكَ لَهُمۡ نَصِيۡبٌ مِّمَّا كَسَبُوۡاؕ وَاللّٰهُ سَرِيۡعُ الۡحِسَابِ ﴿202﴾

(202) ఇలాంటి వారు తమ సంపాదనకు అనుగుణంగా (ఉభయ లోకాలలో) తమ వాటాను పొందుతారు. లెక్క తేల్చటానికి అల్లాహ్‌కు ఎంతోసేపు పట్టదు.

وَاذۡكُرُوا اللّٰهَ فِىۡٓ اَيَّامٍ مَّعۡدُوۡدٰتٍؕ فَمَنۡ تَعَجَّلَ فِىۡ يَوۡمَيۡنِ فَلَآ اِثۡمَ عَلَيۡهِۚ وَمَنۡ تَاَخَّرَ فَلَاۤ اِثۡمَ عَلَيۡهِۙ لِمَنِ اتَّقٰىؕ وَاتَّقُوا اللّٰهَ وَاعۡلَمُوۡۤا اَنَّكُمۡ اِلَيۡهِ تُحۡشَرُوۡنَ ﴿203﴾

(203) మీరు అల్లాహ్ నామ స్మరణలో గడుపవలసిన రోజులు లెక్కకు కొన్ని మాత్రమే. త్వరగా రెండు రోజులలోనే ఇక్కడ నుండి తిరిగి వెళ్ళితే, అది ఏమాత్రం దోషం కాదు. ఎవరైనా ఇంకా కొంతకాలం ఉండి తిరిగివెళ్ళినా తప్పులేదు. అయితే ఆ దినాలను అతడు భయభక్తులతో గడపాలి. అల్లాహ్‌పట్ల అవిధేయతకు దూరంగా ఉండండి. ఒకరోజు మీరంతా ఆయన సన్నిధిలో సమావేశపరచ బడతారని బాగా తెలుసుకోండి.

ఎవరు కామ చేష్టలకు, దుష్కార్యాలకు దూరంగా ఉండి, హజ్ చేస్తాడో అతని పాపాలన్నీ ప్రక్షాళనమై తల్లి గర్భం నుండి జన్మించినప్పటి వాని వలె తిరిగి వస్తాడు.

ఖాల అల్‌హజ్జుల్ మబ్‌రూర్ లైస లహు జజా ఉన్ ఇల్లల్ జన్నహ్. (సహీహ్ బుఖారీ – హ.నెం.1650) మహాప్రవక్త (స) ఇలా ప్రవచించారు, “హజ్జె మబ్‌రూర్‌కు బదులు స్వర్గం తప్ప మరొకటి కాదు.” (హజ్ మబ్‌రూర్ అంటే భక్తిశ్రద్ధలతో మహాప్రవక్త సున్నత్ ప్రకారం చేయబడిన హజ్ అని అర్థం).

రసూలుల్లాహ్ (స) ఇలా ఆదేశించారు : “హజ్ చేద్దామని నిర్ణయించుకున్న వ్యక్తి హజ్ చేయడంలో త్వరపడాలి. ఎందుకంటే అతని ఆరోగ్యం చెడిపోవచ్చు. వాహనం అందుబాటులో ఉండకపోవచ్చు. మార్గం కష్టతరం అయిపోవచ్చు. ప్రస్తుతం ఉన్న ధనం ఉండకపోవచ్చు. ఇతర ఏ కారణమైనా కావచ్చు. (ఇబ్నెమాజ)

నోట్ : పరిస్థితులు ఎలా ఉంటాయో చెప్పలేము. బైతుల్లాహ్ హజ్ చేసే సౌభాగ్యం చేజారిపోవచ్చు. అందువల్ల హజ్ చేయడంలో త్వరపడండి.

హజ్రత్ హసన్ ఇలా ప్రవచించారు : ఉమర్ (ర) ఇలా అన్నారు. నగరాలలో గూఢచారులను పంపిద్దామనుకుంటున్నాను. ఎవరు ధనం ఉండి కూడా, హజ్ వారిపై విధి అయిన తరువాత కూడా వారు హజ్ చేయటం లేదో వారిపై పన్ను విధించాలని అనుకుంటున్నాను. పన్ను అనేది ముస్లిమేతరులపై విధిస్తారు. వీరు ముస్లిములే అయితే వారు హజ్ చేయాలి. వీరు హజ్ చేయడం లేదు. అంటే వీరు ముస్లింలు కారు. ఎవరు మక్కా వెళ్ళగలరో అతనిపై హజ్ విధించబడింది. ఈనాడు చాలామంది ముస్లింలు మక్కా వెళ్ళే శక్తి కలిగి యున్నారు. వారు తప్పక హజ్ చేయాలి. ఓ ధనవంతులారా! లక్షల ఆస్తి అమ్మి, అప్పుచేసి వ్యాపారం చేస్తారు. కాని హజ్ చేద్దామని ఏనాడూ ఆలోచించరు. కొందరి నెలసరి ఆదాయం లక్షల్లో ఉంది. వాళ్ళు దాన్ని ఖర్చు చేస్తారు. ఆస్తిపాస్తులు కొంటారు. కాని హజ్ గురించి ఆలోచించరు. కొందరు తమ పిల్లల పెళ్ళిళ్ళు ముందు జరగాలని, తరువాత హజ్ చేద్దామని అనుకుంటారు. మరికొందరు హజ్ గురించి ఇప్పుడే తొందరెందుకు? వెంట్రుకలు తెల్లబడిన తరువాత చేద్దామని అనుకుంటారు. ఇవన్నీ అనవసరమైన ఆలోచనలు. హజ్ విధిని నిర్వహించడం చాలా గొప్ప ఆరాధన.

హజ్ చేయడం వల్ల పాపాలన్నీ క్షమించబడతాయి. ఇంకా హజ్‌కి ప్రతిఫలం స్వర్గమే.

ఉమ్‌రహ్ హజ్ ఇంకోవిధంగా కూడా ఉంది. దాన్ని హజ్జె అస్‌గర్ అని కూడా అంటారు. హజ్ మరియు ఉమ్‌రహ్‌లో భేదం ఉంది. హజ్ అనేది జిల్‌హజ్జహ్ 8 – 13 తేదీల మధ్య చేయబడుతుంది. కాని ఉమ్‌రహ్ ఇతర రోజుల్లో ఎప్పుడైనా చేయవచ్చు. అయితే ఉమ్‌రహ్‌కు కూడా ఇదేవిధంగా ఇహ్‌రామ్ ధరించాలి. అదేవిధంగా సఫామర్వాల సయీ చేయబడుతుంది. ఇంకా అదేవిధంగా తవాఫ్ చేయబడుతుంది. హజ్‌లో ఖుర్‌బానీ మరియు వుఖుఫె అరఫహ్ ఉంది. కాని ఉమ్‌రాహ్‌లో లేదు. హజ్ ఒక సామూహిక ప్రార్థన. కాని ఉమ్‌రహ్ వ్యక్తిగత ప్రార్థన. రసూలుల్లాహ్ హిజ్రీ 7వ సంవత్సరంలో ఉమ్‌రహ్ చేసారు.

197. ఇబ్నె అబ్బాస్ (రజి) ఇలా అన్నారు : ఒకసారి యమన్ వాళ్ళు హజ్ కొరకు వచ్చారు. వారు తమతో పాటు ప్రయాణ సామగ్రి తేలేదు. ఇంకా మేం అల్లాహ్‌పై భారం వేస్తున్నాం అన్నారు. ఈ సందర్భంగా అల్లాహ్ ఈ ఆయత్ అవతరింపజేసాడు. (బుఖారీ–హ.నెం.1426)

అల్లాహ్‌పై భారంవేసే ఈ పద్ధతి సరైనది కాదు. హజ్‌కి బయలుదేరినప్పుడు ప్రయాణ ఏర్పాట్లన్ని చేసుకోండి. ఆ తరువాత అల్లాహ్‌పై భారం వేయండి. మీ వంతు బాధ్యత నిర్వర్తించండి. ఆపై అల్లాహ్‌ను నమ్మండి.

198. ఇబ్నె అబ్బాస్ (ర) ఇలా అన్నారు : ఉకాజ్, మజన్న – ఈ రెండు అజ్ఞాన కాలపు ప్రముఖ మార్కెట్లు. ప్రజలు హజ్ కాలంలో వ్యాపారం చేయడాన్ని పాపంగా పరిగణించేవారు. దీన్ని గురించి సహాబా రసూలుల్లాహ్(స)ను ప్రశ్నించారు. ఆ వెంటనే హజ్ సందర్భంగా వ్యాపారం చేయటంలో ఎలాంటి పాపం లేదని ఈ ఆయత్ అవతరించింది. (సహీహ్ బుఖారీ – హ.నెం.1909, 1956)

وَمِنَ النَّاسِ مَنْ يُّعْجِبُكَ قَوْلُهٗ فِي الْحَيٰوةِ
الدُّنْيَا وَيُشْهِدُ اللّٰهَ عَلٰى مَا فِيْ قَلْبِهٖ ۙ وَهُوَ اَلَدُّ
الْخِصَامِ ﴿204﴾

(204) మానవుల్లోని కొందరి మాటలు ఇహలోక జీవితంలో నిన్ను ఎంతో రంజింపచేస్తాయి. తన మనసులో ఉన్నదాన్ని గురించి అతడు అల్లాహ్‌ను మాటిమాటికి సాక్షిగా నిలబెడతాడు. వాస్తవానికి అతడు జగడాలమారి.

وَاِذَا تَوَلّٰى سَعٰى فِي الْاَرْضِ لِيُفْسِدَ فِيْهَا وَيُهْلِكَ
الْحَرْثَ وَالنَّسْلَ ؕ وَاللّٰهُ لَا يُحِبُّ الْفَسَادَ ﴿205﴾

(205) అతడికి అధికారం లభించినప్పుడు అతడు లోకంలో కల్లోల వ్యాప్తికి, పంట పొలాల విధ్వం సానికీ, మానవ జాతి వినాశానికీ నిత్యం పాల్పడ తాడు. అల్లాహ్ కల్లోలాన్ని ఏమాత్రం సహించడు.

وَاِذَا قِيْلَ لَهُ اتَّقِ اللّٰهَ اَخَذَتْهُ الْعِزَّةُ بِالْاِثْمِ
فَحَسْبُهٗ جَهَنَّمُ ؕ وَلَبِئْسَ الْمِهَادُ ﴿206﴾

(206) "అల్లాహ్‌కు భయపడు" అని అతనితో అన్నప్పుడు, అహంభావం అతడిని పాప కార్యం వైపునకు పోయేలా చేస్తుంది. అలాంటి వారికి తగిన స్థలం నరకమే. అది మహా చెడ్డ నివాసం.

وَمِنَ النَّاسِ مَنْ يَّشْرِيْ نَفْسَهُ ابْتِغَآءَ
مَرْضَاتِ اللّٰهِ ؕ وَاللّٰهُ رَءُوْفٌۢ بِالْعِبَادِ ﴿207﴾

(207) మరో వైపు మానవుల్లోనే మరికొందరు అల్లాహ్ సంతోషం పొందటానికే తన పూర్తి జీవితాన్ని అంకితం చేస్తారు. అల్లాహ్ అటువంటి తన దాసుల పట్ల అమిత వాత్సల్యం గలవాడు.

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوا ادْخُلُوْا فِي السِّلْمِ كَآفَّةً ۪ وَّلَا
تَتَّبِعُوْا خُطُوٰتِ الشَّيْطٰنِ ؕ اِنَّهٗ لَكُمْ عَدُوٌّ
مُّبِيْنٌ ﴿208﴾

(208) విశ్వాసులారా! మీరు పూర్తిగా ఇస్లామ్‌లో ప్రవేశించండి. షైతాను అడుగుజాడలు త్రొక్కకండి. వాడు బద్ధశత్రువు.

فَاِنْ زَلَلْتُمْ مِّنْۢ بَعْدِ مَا جَآءَتْكُمُ الْبَيِّنٰتُ
فَاعْلَمُوْۤا اَنَّ اللّٰهَ عَزِيْزٌ حَكِيْمٌ ﴿209﴾

(209) స్పష్టమైన హితోపదేశాలు మీ వద్దకు వచ్చిన తరువాత కూడా మళ్ళీ తప్పటడుగువేస్తే, అల్లాహ్ సర్వశక్తిమంతుడూ, వివేక సంపన్నుడన్న విషయం బాగా తెలుసుకోండి.

هَلْ يَنْظُرُوْنَ اِلَّاۤ اَنْ يَّاْتِيَهُمُ اللّٰهُ فِيْ ظُلَلٍ مِّنَ
الْغَمَامِ وَالْمَلٰٓئِكَةُ وَقُضِيَ الْاَمْرُ ؕ وَاِلَى اللّٰهِ
تُرْجَعُ الْاُمُوْرُ ﴿210﴾ 25 ع 14 9

(210) మేఘాల నీడలలో దూతలు తమ వద్దకు రావాలనీ, అల్లాహ్ వారి ముందు స్వయంగా ప్రత్యక్షమై వారిని గురించి తీర్పు చెప్పే సమయం కోసం వారు వేచి ఉన్నారని దాని అర్థమా? చివరకు అన్ని వ్యవహారాలూ అల్లాహ్ వైపునకే మరలుతాయి.

| | |
|---|---|
| (211) మేము ఎన్ని స్పష్టమైన సూచనలు వారికి చూపించావెూ ఇస్రాయీలు వంశీయులను అడగండి. ఇంకా, అల్లాహ్ అనుగ్రహ భాగ్యం కలిగిన తరువాత దాన్ని దౌర్భాగ్యంగా మార్చుకునే వారిని అల్లాహ్ ఎంత కఠినంగా శిక్షిస్తాడో కూడా వారిని అడగండి. | سَلْ بَنِيٓ إِسْرَآءِيلَ كَمْ ءَاتَيْنَٰهُم مِّنْ ءَايَةٍۭ بَيِّنَةٍۗ وَمَن يُبَدِّلْ نِعْمَةَ ٱللَّهِ مِنۢ بَعْدِ مَا جَآءَتْهُ فَإِنَّ ٱللَّهَ شَدِيدُ ٱلْعِقَابِ ﴿211﴾ |
| (212) అవిశ్వాస వైఖరిని అవలంబించిన వారికి ఇహలోక జీవితం అందమైనదిగా కనిపించేలా చేయబడింది. వారు విశ్వాస వైఖరి అవలంబించిన వారిని పరిహసిస్తారు. కాని తీర్పుదినం నాడు భయభక్తులు కలవారే వారి కంటే ఉన్నత స్థానంలో ఉంటారు. ఇక ఐహిక సంపదనైతే, తాను కోరిన వారికి లెక్కలేకుండా అల్లాహ్ ప్రసాదిస్తాడు. | زُيِّنَ لِلَّذِينَ كَفَرُوا۟ ٱلْحَيَوٰةُ ٱلدُّنْيَا وَيَسْخَرُونَ مِنَ ٱلَّذِينَ ءَامَنُوا۟ۘ وَٱلَّذِينَ ٱتَّقَوْا۟ فَوْقَهُمْ يَوْمَ ٱلْقِيَٰمَةِۗ وَٱللَّهُ يَرْزُقُ مَن يَشَآءُ بِغَيْرِ حِسَابٍ ﴿212﴾ |

వెనుకటి ఆయత్‌లలో రోజా, సదఖా మరియు హజ్ గురించి వివరించబడింది. వాటి ద్వారా మానవుని విశ్వాసం, నైతికత వృద్ధిచెందుతాయి. ఈ ఆయత్‌లలో మోమిన్ మరియు మునాఫిక్‌ల గురించి ప్రస్తావించబడింది. (205 - 206). కపటాచారులను మునాఫిక్‌లు అంటారు. వీరు మంచిని ప్రదర్శిస్తారు. కాని వారు చెడ్డవారై ఉంటారు. ఇస్లామ్‌ని ప్రదర్శిస్తారు. కాని వారు అవిశ్వాసులయి ఉంటారు.

207. ఒక మునాఫిక్ గురించి పై ఆయత్‌లలో వివరించబడింది. ఈ ఆయత్‌లలో మోమిన్ గురించి అల్లాహ్ కోసం తన సర్వస్వాన్ని త్యాగం చేసేవారే సత్యమైన మోమిన్ మరియు ముస్లిమ్. ఇస్లామ్ కొరకు తమ ధనాన్ని ఖర్చు చేసేవారు. తమ ప్రాణాల్ని త్యాగం చేసేవారు - వీరే ముస్లిములు. ఈ ఆయత్ సుహైబ్ రూమీ అనే సహాబి గురించి అవతరించబడింది. ఆయన మక్కా నుండి హిజ్రత్ చేసి మదీనా వెళ్తున్నప్పుడు అవిశ్వాసులు, ముష్రికులు ఆయన్ని అడ్డగించారు. అప్పుడు సుహైబ్ రూమీ (రజి) వాహనంపై నుండి దిగి విల్లమ్ములను తన చేతిలోకి తీసుకొని ఇలా అన్నారు -

"ఓ అవిశ్వాసులారా! మీకు తెలుసు, నా బాణం గురి తప్పదని. నా వద్ద ఈ బాణాలు ఉన్నంతవరకు నన్ను మీరు ఏం చేయలేరు. నా వద్ద బాణాలు అయిపోయినా నా వద్ద ఖడ్గం ఉంది. ఈ ఖడ్గం నా చేతిలో ఉన్నంత వరకు మీరు నా దగ్గరకు రాలేరు." అప్పుడు అవిశ్వాసులు ఇలా అన్నారు - నీవు ఇక్కడికి వచ్చినప్పుడు పేదవాడవు. ఇప్పుడు నీవు ధనవంతుడవు. నీవు ఇక్కడ సంపాదించిన ధనం అంతా మాకు ఇచ్చి వెళ్ళు. సుహైబ్ రూమీ (రజి) తన సంపాదనంతా వారికి ఇచ్చివేసి మదీనా వెళ్లిపోయారు. అప్పుడు రసూలుల్లాహ్ (స) ఇలా అన్నారు, "సుహైబ్ చేసిన వ్యాపారం చాలా లాభసాటి వ్యాపారం." అంటే అల్లాహ్ మార్గంలో తన సంపదనంతా త్యాగం చేసి మదీనా వచ్చారని భావం.

208, 209. ఇస్లాంను పూర్తిగా ఆచరించమని విశ్వాసులకు బోధించబడుతుంది. మీకు ఇష్టం వచ్చిన వాటిపై అమలు చేయడం, ఇష్టం లేని వాటిని వదిలేయడం, లాభం ఉన్న వాటిని అమలుచేయడం, నష్టం ఉన్న

كَانَ النَّاسُ اُمَّةً وَّاحِدَةً ۣ فَبَعَثَ اللّٰهُ النَّبِيّٖنَ
مُبَشِّرِيْنَ وَمُنْذِرِيْنَ ۠ وَاَنْزَلَ مَعَهُمُ الْكِتٰبَ
بِالْحَقِّ لِيَحْكُمَ بَيْنَ النَّاسِ فِيْمَا اخْتَلَفُوْا فِيْهِ ؕ
وَمَا اخْتَلَفَ فِيْهِ اِلَّا الَّذِيْنَ اُوْتُوْهُ مِنْۢ بَعْدِ مَا
جَآءَتْهُمُ الْبَيِّنٰتُ بَغْيًۢا بَيْنَهُمْ ۚ فَهَدَى اللّٰهُ
الَّذِيْنَ اٰمَنُوْا لِمَا اخْتَلَفُوْا فِيْهِ مِنَ الْحَقِّ
بِاِذْنِهٖ ؕ وَاللّٰهُ يَهْدِيْ مَنْ يَّشَآءُ اِلٰى صِرَاطٍ
مُّسْتَقِيْمٍ ﴿213﴾

(213) ప్రారంభంలో మానవులంతా ఒకే మార్గం అనుసరించారు. (కాని తరువాత అభిప్రాయభేదాలు ఉత్పన్నమయ్యాయి). అప్పుడు అల్లాహ్ ప్రవక్తలను పంపాడు. వారు సత్యమార్గంలో నడిచేవారికి శుభవార్తలు తెలిపేవారు. వక్రమార్గం అనుసరిస్తే దుష్ఫలితాలు కలుగుతాయని హెచ్చరిక చేసేవారు. వారితో పాటు సత్యమైన గ్రంథాన్ని కూడ పంపాడు. సత్యం గురించి ప్రజలలో ఉత్పన్నమైన విభేదాలు పరిష్కరించటానికి, ఈ విభేదాలను సృష్టించిన వారు సత్యజ్ఞానం ప్రసాదింపబడినవారే. స్పష్టమైన హితోపదేశాలు పొందిన తరువాత కూడ వారు కేవలం పరస్పరం అన్యాయం చేసుకునే ఉద్దేశ్యంతో అసలు సత్యాన్ని వదలి విభిన్న పద్ధతులను సృష్టించు కున్నారు. అయితే ప్రవక్తలను విశ్వసించిన వారికి అల్లాహ్ తన అనుమతితో ప్రజలు వివాదపడిన సత్యాన్ని పొందేమార్గం చూపాడు. అల్లాహ్ తాను కోరిన వారికి రుజుమార్గం చూపుతాడు.

వాటిని వదిలేయడం అనేది ఈమాన్ మరియు ఇస్లాం కానే కాదు. ఇస్లామ్ అంటే అల్లాహ్ మరియు అతని ప్రవక్త ఆజ్ఞలను పూర్తిగా పాలించడం మాత్రమే. దేన్ని గురించి అల్లాహ్ మరియు అతని ప్రవక్త ఆజ్ఞాపిస్తారో దాన్ని చేయాలి. వేటినుండి వారిస్తారో వాటికి దూరంగా ఉండాలి. అందులో మన లాభ నష్టాలను చూడకూడదు. అల్లాహ్ మరియు ప్రవక్త యొక్క తీర్పును శిరసావహించాలి – మనకు ఇష్టం ఉన్నా లేకపోయినా సరే. కొందరు ఇస్లామ్ అంటే మస్జిద్‌లో నమాజ్ చేయటం, ఉపవాసాలు ఉంచటం వరకే సరిపెట్టుకున్నారు. వ్యాపారంలో ఇస్లాం లేదని, తమకు ఇష్టం వచ్చినట్లు మోసం చేయవచ్చని, కొలతలలో, తూనికలలో మోసం చేయవచ్చని, వివాహాల్లో ఇస్లాం అవసరం లేదని, వివాహాల్లో తమ ఇష్టం వచ్చినట్లు ఆచారాలను సృష్టించవచ్చని, పెళ్ళికొడుకు కట్నం తీసుకోవచ్చని, పూల హారాలు, మూఢాచారాలు, ధనం ఇష్టం వచ్చినట్లు ఖర్చు చేయవచ్చునీ, వివాహాల్లో పాటలు, డాన్స్, బ్యాండ్‌లు మొదలైనవి తప్పకుండా ఉండాలని, వివాహంలో మహర్ అప్పుగా, కట్నం నగదుగా ఉండవచ్చని వివాహ విషయాలు అల్లాహ్ మరియు ప్రవక్తకు ఇష్టం ఉన్నా లేకున్నా మనకు ఇష్టంగా ఉండాలనీ కొందరు భావిస్తున్నారు. ఇలాంటి ఇస్లాం ఇస్లామ్ కాదు. కుఫ్ర్ అవుతుంది. ఇలాంటి ఆలోచన కూడా పాపమే. ముస్లిమ్ యొక్క పూర్తి జీవితం ఇస్లాం పరిధిలో ఉండాలి. ఒక ముస్లిమ్ జీవితాంతం ఇస్లామ్‌కు అనుగుణంగా లేకపోతే అది షైతాన్‌ను అనుసరించటమే అవుతుంది. మౌలానా ఆజాద్ దీన్ని గురించి ఇలా అంటున్నారు : ఈమాన్ యొక్క శుభాలు, సాఫల్యాలు పొందాలంటే కేవలం ఇస్లాం స్వీకరిస్తే చాలదు. దాన్ని పూర్తి విశ్వాసంతో పాటు పూర్తి ఆచరణకు సిద్ధపడాలి.

أَمْ حَسِبْتُمْ أَن تَدْخُلُوا الْجَنَّةَ وَلَمَّا يَأْتِكُم مَّثَلُ الَّذِينَ خَلَوْا مِن قَبْلِكُم ۖ مَّسَّتْهُمُ الْبَأْسَاءُ وَالضَّرَّاءُ وَزُلْزِلُوا حَتَّىٰ يَقُولَ الرَّسُولُ وَالَّذِينَ آمَنُوا مَعَهُ مَتَىٰ نَصْرُ اللَّهِ ۗ أَلَا إِنَّ نَصْرَ اللَّهِ قَرِيبٌ ﴿214﴾

(214) స్వర్గ ప్రవేశం అంత సులభంగా లభిస్తుందని మీరు భ్రమపడుతున్నారా? మీకు పూర్వం విశ్వాసులకు సంభవించినవన్నీ ఇంకా మీకు సంభవించనేలేదే! వారిపై ఆపదలు, ఎనలేని వ్యధలు విరుచుకుపడ్డాయి, వారు కుదిపివేయబడ్డారు. చివరకు అప్పటి ప్రవక్త, విశ్వాసులైన అతని అనుచరులు "అల్లాహ్ సహాయం ఇంకా ఎప్పుడొస్తుంది" అని ఆక్రోశించారు. అప్పుడు, "అదిగో, అల్లాహ్ సహాయం సమీపంలోనే ఉంది" అని వారిని ఓదార్చటం జరిగింది.

يَسْأَلُونَكَ مَاذَا يُنفِقُونَ ۖ قُلْ مَا أَنفَقْتُم مِّنْ خَيْرٍ فَلِلْوَالِدَيْنِ وَالْأَقْرَبِينَ وَالْيَتَامَىٰ وَالْمَسَاكِينِ وَابْنِ السَّبِيلِ ۗ وَمَا تَفْعَلُوا مِنْ خَيْرٍ فَإِنَّ اللَّهَ بِهِ عَلِيمٌ ﴿215﴾

(215) "మేము ఏమి ఖర్చు చెయ్యాలి" అని జనులు అడుగుతున్నారు. "మీరు ఏమి ఖర్చుచేసినా దానిని మీ తల్లిదండ్రుల కొరకూ, బంధువుల కొరకూ, అనాథలు, నిరుపేదలు, బాటసారుల కొరకూ ఖర్చు చెయ్యండి. మీరు ఏ మేలు చేసినా, అది అల్లాహ్‌కు తెలుస్తుంది" అని వారికి చెప్పండి.

كُتِبَ عَلَيْكُمُ الْقِتَالُ وَهُوَ كُرْهٌ لَّكُمْ ۖ وَعَسَىٰ أَن تَكْرَهُوا شَيْئًا وَهُوَ خَيْرٌ لَّكُمْ ۖ وَعَسَىٰ أَن تُحِبُّوا شَيْئًا وَهُوَ شَرٌّ لَّكُمْ ۗ وَاللَّهُ يَعْلَمُ وَأَنتُمْ لَا تَعْلَمُونَ ﴿216﴾ 26 ع 6 10

(216) యుద్ధం చెయ్యండి అని మీకు ఆజ్ఞాపించబడింది. అయితే అది మీకు ఇష్టంగా లేదు. మీకు నచ్చని విషయమే మీకు లాభకరం కావచ్చు; మీకు నచ్చే విషయమే మీకు నష్టకరం కావచ్చు. ఈ వాస్తవం అల్లాహ్‌కు తెలుసు. మీకు తెలియదు.

**213. సిరాతె ముస్తఖీమ్ అంటే ఐకమత్యం అని అర్థం**

ఏ జాతి అయినా సిరాతె ముస్తఖీమ్ (రుజుమార్గం) పైన నడిస్తే తన గమ్యస్థానానికి చేరుకుంటుంది. ఈ ఆయత్‌లో సిరాతె ముస్తఖీమ్ అంటే ఐకమత్యం అని అర్థం. ముస్లింలంతా ఐకమత్యంగా ఉంటేనే గెలుస్తారు. ఈనాడు ముస్లిముల ఈ దురవస్థకు చాలా వరకు వారి విభేదాలే కారణం. ముస్లిములు తమ విభేదాన్ని వీడితే ఏకం కాగలరు. ఐకమత్యంలో గౌరవం, గెలుపు, అభివృద్ధి మరియు మంచి ఉన్నాయి.

ఈ ఆయత్‌లో భేదాభిప్రాయాల్ని తొలగించటానికే అల్లాహ్ ఖుర్‌ఆన్‌ని అవతరింపజేసాడు. మరియు ప్రవక్తని పంపాడు అని అల్లాహ్‌తఆలా తెలిపాడు. ముస్లిములు తమ దృష్టిని అల్లాహ్ గ్రంథమైన ఖుర్‌ఆన్ వైపు మరియు ప్రవక్త ఆదేశాలు అయిన ప్రామాణిక హదీసుల వైపు మళ్ళిస్తే భేదాభిప్రాయాలన్నీ తొలగిపోతాయి.

| | |
|---|---|
| يَسْـَٔلُوْنَكَ عَنِ الشَّهْرِ الْحَرَامِ قِتَالٍ فِيْهِ ۗ قُلْ قِتَالٌ فِيْهِ كَبِيْرٌ ۗ وَصَدٌّ عَنْ سَبِيْلِ اللّٰهِ وَكُفْرٌۢ بِهٖ وَالْمَسْجِدِ الْحَرَامِ ۗ وَاِخْرَاجُ اَهْلِهٖ مِنْهُ اَكْبَرُ عِنْدَ اللّٰهِ ۚ وَالْفِتْنَةُ اَكْبَرُ مِنَ الْقَتْلِ ۗ وَلَا يَزَالُوْنَ يُقَاتِلُوْنَكُمْ حَتّٰى يَرُدُّوْكُمْ عَنْ دِيْنِكُمْ اِنِ اسْتَطَاعُوْا ۗ وَمَنْ يَّرْتَدِدْ مِنْكُمْ عَنْ دِيْنِهٖ فَيَمُتْ وَهُوَ كَافِرٌ فَاُولٰٓئِكَ حَبِطَتْ اَعْمَالُهُمْ فِى الدُّنْيَا وَالْاٰخِرَةِ ۚ وَاُولٰٓئِكَ اَصْحٰبُ النَّارِ ۚ هُمْ فِيْهَا خٰلِدُوْنَ ﴿217﴾ | (217) నిషిద్ధ మాసంలో యుద్ధం చెయ్యటాన్ని గురించి ప్రజలు నిన్ను అడుగుతున్నారు. వారికి ఇలా సమాధానం చెప్పు : "ఆ మాసంలో యుద్ధం చెయ్యటం మహా నేరమే. కాని అల్లాహ్ మార్గంలో అవరోధాలు కల్పించటం, అల్లాహ్‌ను తిరస్కరించటం, అల్లాహ్ ఆరాధకులను 'మస్జిదె హరామ్'ను దర్శించకుండా ఆటంకపరచటం, అందులో ఉండే వారిని బయటికి గెంటివెయ్యటం అల్లాహ్ దృష్టిలో అంతకంటే గొప్ప నేరం. ఇంకా, హింస ద్వారా పరధర్మాన్ని అణచటం రక్తపాతం కంటే అత్యంత తీవ్రమైన నేరం." మిమ్మల్ని మీ ధర్మాన్నుండి మళ్ళించగలగటం వారికి సాధ్యపడితే, వారు అంతవరకు మీతో యుద్ధం చేస్తూనే పోతారు. మీలో ఎవరైనా తన ధర్మాన్ని పరిత్యజించి, అవిశ్వాసస్థితిలో మరణిస్తే, అతడు చేసిన సత్కార్యాలన్నీ ఇహపర లోకాలలో వృధా అవుతాయి. అటువంటి వారంతా నరకవాసులు. నరకంలో వారు శాశ్వతంగా ఉంటారు. |

ఉదాహరణకు ముహర్రమ్ నెల శుభాలు కలదా? అశుభం కలదా? దీన్ని గురించి మనం ఖుర్ఆన్ మరియు హదీసులపై దృష్టి సారిస్తే వాటిలో ముహర్రమ్ నెల శుభాల నెల అని ఉంది. ఈ నెలలో వివాహాలు మొదలైన శుభకార్యాలు చేయడం మంచిదని ఉపదేశించబడింది. కాని చాలామంది ముస్లిములు ఈ ముహర్రమ్ నెలని అశుభం కల నెలని అంటారు. అందువల్ల ఈ నెలలో వివాహాలు జరగవు. "దీన్ని గురించి ఇలా ఎవరన్నారు?" అని వారిని అడిగితే వారు "మా పిన్ని చెప్పింది. ఈ నెల అశుభం కలది" అని, మా మామయ్యలన్నారు అని అంటారు.

మనం ముస్లింలం, మన వద్ద ఖుర్ఆన్, హదీసులు ఉన్నాయి. ఎప్పుడైనా మన మధ్య భేదాభిప్రాయాలు తలెత్తితే పరిష్కారం కోసం ఖుర్ఆన్, హదీసులలో వెదకాలి. మన సమస్యలు, భేదాభిప్రాయాలు అన్ని తొలగిపోతాయి. భేదాభిప్రాయాల్ని తొలగించటానికే ఖుర్ఆన్ హదీసులు ఉన్నాయి. మనం "మేము మా తాత ముత్తాతల మార్గాన్నే అవలంబిస్తామని, మేము పీర్ ముర్షద్‌ల పద్ధతులనే ఆచరిస్తామనే మొండిపట్టు వీడాలి. దీనికి బదులు మేము ఖుర్ఆన్, హదీసుల మార్గాన్నే అవలంబిస్తామని అనాలి. ఇదే సరైన రుజుమార్గం. దీనిలోనే ఐకమత్యం ఉంది.

214. మౌలానా ఆజాద్ (రహ్మలై) ఇలా అంటున్నారు : "మోమిన్ కావడానికి కేవలం నోటితో ఉచ్చరించి స్వర్గంలో ప్రవేశిద్దాం" అనే ఆశ మాత్రమే చాలదు. దీనికి తోడు ఎదురయ్యే కష్టాలను, పరీక్షలను, ఆపదలను ధైర్యంగా ఎదుర్కోవాలి. మీకన్నా ముందు కూడా విశ్వాసులకు ఇలాంటి కష్టాలు వచ్చాయి. మీకూ వస్తాయి.

215. ఈ ఆయత్‌లో దానధర్మాలు చేయమని ఆదేశించబడింది. ఇంకా దాని గురించి వివరిస్తూ, దానధర్మాలు

إِنَّ الَّذِينَ آمَنُوا وَالَّذِينَ هَاجَرُوا وَجَاهَدُوا فِي
سَبِيلِ اللَّهِ أُولَٰئِكَ يَرْجُونَ رَحْمَتَ اللَّهِ ۚ وَاللَّهُ
غَفُورٌ رَّحِيمٌ ﴿218﴾

(218) ఎవరైతే విశ్వసించి, అల్లాహ్ మార్గంలో తమ ఇల్లూ వాకిలీ సహితం విడిచి జిహాద్ చేసేవారో దైవకారుణ్యం ఆశించటానికి వారే అర్హులు. అల్లాహ్ వారి తప్పులను క్షమించి వారిని కరుణిస్తాడు.

يَسْأَلُونَكَ عَنِ الْخَمْرِ وَالْمَيْسِرِ ۖ قُلْ فِيهِمَا
إِثْمٌ كَبِيرٌ وَمَنَافِعُ لِلنَّاسِ وَإِثْمُهُمَا أَكْبَرُ
مِن نَّفْعِهِمَا ۗ وَيَسْأَلُونَكَ مَاذَا يُنفِقُونَ ۖ قُلِ
الْعَفْوَ ۗ كَذَٰلِكَ يُبَيِّنُ اللَّهُ لَكُمُ الْآيَاتِ لَعَلَّكُمْ
تَتَفَكَّرُونَ ﴿219﴾

(219) మద్యపానము గురించీ, జూదము గురించి ప్రజలు నిన్ను ప్రశ్నిస్తున్నారు. నీవు వారికి ఇలా ఉపదేశించు : “ఈ రెంటిలోనూ కీడు ఉన్నది. వాటిలో ప్రజలకు కొన్ని లాభాలు ఉన్నా, లాభాలకంటే కలిగే కీడే ఎక్కువ.” “మేము అల్లాహ్ మార్గంలో ఏమి ఖర్చుచేయాలి?” అని వారు అడుగుతారు. “మీ నిత్యావసరాలకు పోగా మిగిలినది” అని నీవు వారికి చెప్పు. ఇహపరాల చింతన మీలో కలిగేందుకుగాను అల్లాహ్ ఈ విధంగా తన ఆజ్ఞలను విశదీకరిస్తున్నాడు.

అంటే ఇతరులకు ఇవ్వడమే కాదని, ముందు బంధువులకు ఇవ్వాలని, ఒకవేళ బంధువుల్లో బీదవారు, అగత్యపరులు ఉంటే వారికి ముందు ఇవ్వాలని బోధించబడింది.

216. యుద్ధం చేయటం మంచి పని కాదు. కాని ఎప్పుడు దుర్మార్గులు శక్తిమంతులై మానవులపై అత్యాచారాలు మొదలెడ్తారో, ఇంకా సత్య సందేశ ప్రచారానికి అవరోధం కలిగిస్తారో ఇలాంటి పరిస్థితుల్లో దుర్మార్గుల్ని ఓడించడానికి, వాళ్ళను బలహీనులు చేయటానికి యుద్ధం చేయడం అనివార్యం అవుతుంది. మరియు ఇది గొప్ప పుణ్యకార్యం. దీన్నే ‘జిహాద్’ అంటారు. ఖుర్ఆన్ యుద్ధం గురించి ఆదేశించలేదు. ఎందుకంటే ఖుర్ఆన్ శాంతి వైపు పిలిచే దైవ గ్రంథం. కాని దానిపై దాడి జరిగితే ఏనాడూ వెన్ను చూపలేదు.

217. నిషిద్ధ (పవిత్ర) మాసాలలో అసలు దాడికి దిగరాదు. ఒకవేళ అవిశ్వాసులు దాడిచేస్తే దానికి జవాబుగా దాడి చేయవచ్చు. మౌలానా ఆజాద్ ఇలా అంటున్నారు : మత ధర్మం, నమ్మకాల విషయాలలో ఏ విధమైన బలవంతం కాని, దౌర్జన్యం గానీ మంచిది కాదు. ధర్మం అనేది మనసు యొక్క నమ్మకం నుండి ఉద్భవిస్తుంది. అయితే మనసును ధర్మం వైపు మళ్ళించడానికి ఆధారాలు, నిదర్శనాలు, వివేకం తప్పనిసరి. మక్కా ఖురైషీల ఫిత్నా (పీడన) ఏమిటంటే వాళ్ళు బలవంతంగా మతం గురించి నిర్ణయం తీసుకునేవారు. ముస్లిములపై ఇలా అత్యాచారాలు చేస్తే వాళ్ళు ఇస్లాం మతాన్ని విడిచి అవిశ్వాస మార్గాన్ని అవలంబిస్తారని భ్రమపడేవారు. కాని ఇది సరైన పద్ధతి కాదు. కొందరు ఇస్లాం బలవంతంగా, కరవాలం ద్వారా వ్యాప్తి చెందింది అని అంటారు. వారి ఈ అభిప్రాయం సరైనది కాదు. ఇస్లామ్ ప్రేమ మరియు వివేకం వల్ల వ్యాప్తి చెందింది. ఇస్లాం ముస్లిముల సద్గుణాల వల్ల, ఇస్లాం ఆధారాల, ప్రబల నిదర్శనాల ద్వారా వ్యాపించింది. కాని షిర్క్ మరియు కుఫ్ర్‌ల వద్ద ఎటువంటి ఆధారాలు లేవు. వెనుకటి ఆయత్‌లలో జిహాద్ గురించి వివరించబడింది. జిహాద్ వల్ల సత్యధర్మానికి సహాయం, కుఫ్ర్‌ను బలహీనపర్చటం అని వివరించబడింది. ఈ ఆయత్‌లలో ముస్లిములు తమ అంతర్గత వ్యవహారాలు బలపరచుకోవాలని అంటే ముస్లిములు సద్వర్తనులుగా,

فِي الدُّنْيَا وَالْاٰخِرَةِ ؕ وَيَسْـَٔلُوْنَكَ عَنِ الْيَتٰمٰى ؕ
قُلْ اِصْلَاحٌ لَّهُمْ خَيْرٌ ؕ وَاِنْ تُخَالِطُوْهُمْ
فَاِخْوَانُكُمْ ؕ وَاللّٰهُ يَعْلَمُ الْمُفْسِدَ مِنَ
الْمُصْلِحِ ؕ وَلَوْ شَآءَ اللّٰهُ لَاَعْنَتَكُمْ ؕ اِنَّ اللّٰهَ
عَزِيْزٌ حَكِيْمٌ ﴿220﴾

(220) అనాథలను గురించి వారు నిన్ను అడుగుతున్నారు. నీవు వారికి ఇలా బోధించు : “ఏవిధంగా వ్యవహరిస్తే వారికి మేలు కలుగుతుందో, ఆ విధంగా వ్యవహరించటం ఉత్తమం. ఒకవేళ మీరూ వారూ కలసివుంటూ, ఉభయుల ఖర్చులను ఉమ్మడిగా భరిస్తే, అందులో అభ్యంతరం లేదు. వారు మీకు సోదరతుల్యులే కదా. కీడు చేసే వారెవరో, మేలు చేసేవారెవరో అల్లాహ్‌కు బాగా తెలుసు. అల్లాహ్ కోరితే, ఈ విషయంలో మీతో కఠినంగా వ్యవహరించి ఉండేవాడు. ఆయన సర్వాధికారియే కాదు, వివేక వంతుడు కూడా.

సద్గుణవంతులుగా మారాలని వివరించబడింది. ఉదాహరణకి జూదం మరియు మద్యానికి దూరంగా ఉండాలని ప్రస్తావించబడింది. ఉమర్ పారూఖ్ సమేతంగా అన్సారుల ఒక జమాఅత్ రసూలుల్లాహ్ (స) వద్దకు వచ్చింది. వారు జూదం మరియు మద్యం గురించి ప్రశ్నించారు. అప్పుడు అల్లాహ్‌తఆలా ఈ ఆయత్‌లు అవతరింపజేసాడు. మద్యనిషేధాన్ని గురించి ఈ ఆయత్ అవతరించినపుడు ఉమర్ (ర) ఇలా అన్నారు : ఆ వెంటనే సూరె బఖరాలోని ఆయత్ అవతరించింది (బఖర : 219). ఉమర్ (ర) గారిని పిలిపించి వారికి ఈ ఆయత్ చదివి వినిపించబడింది. కాని మళ్ళీ ఉమర్ (రజి) దుఆ చేసారు. ఆ వెంటనే సూరె నిసా ఆయత్ అవతరించింది. (నిసా : 43)

ఉమర్ (ర) గారిని మళ్ళీ పిలిపించారు, వారికి ఈ ఆయత్ చదివి వినిపించబడింది. కాని మళ్ళీ ఉమర్ (ర) దుఆ చేసారు. ఆ వెంటనే (మాయిదా 90,91 ఆయత్‌లు) అవతరించాయి.

షైతాన్ జూదం మరియు మద్యం ద్వారా మీ మధ్య శత్రుత్వాన్ని సృష్టించడానికి, మిమ్మల్ని అల్లాహ్ ధ్యానం నుండి దూరం చేయాలని ప్రయత్నిస్తున్నాడు. మరల ఉమర్ (ర)ని పిలిపించి ఈ ఆయత్ వినిపించబడింది. అప్పుడు ఉమర్ (ర) ఇన్‌తహైనా, ఇన్‌తహైనా అని అనసాగారు. (అంటే మేము వీటిని త్యజించాము). (ముస్నద్ అహ్మద్, అబూదావూద్, తిర్మిజి, నసాయి). మొదట జూదం మరియు మద్యపానం గురించి వాటిలో లాభానికి బదులు నష్టం అధికంగా ఉందనే ఆయత్ అవతరించబడింది. ఎందుకంటే ముందు ముస్లిములను మానసికంగా మద్య నిషేధానికి సన్నద్ధం చేయాలి. ఆ తరువాత మద్యం, జూదం మరియు అలాంటి కోవకు చెందిన పదార్థాలన్నిటినీ నిషేధించటం జరిగింది. మౌలానా అబ్దుల్ మాజిద్ దర్యాబాదీ ఇలా అన్నారు : “మద్యం మరియు జూదం ఆంగ్లేయులకు ఆమోదయోగ్యమైనదే గాక, వారి సంస్కృతిలో ఒక భాగంగా పరిగణించబడుతుంది. ఇదేవిధంగా పూర్వం అరబ్‌లో కూడా మద్యం వారి సంస్కృతిలో అది ఒక భాగంగా ఉండేది. జూదం మరియు మద్యం సర్వసామాన్యంగా ఉండేవి. గౌరవ దృష్టితో చూడబడేవి. ఈజిప్టు మరియు రోము సంస్కృతులలో కూడా ఇదేవిధంగా ఉండేది. ఇస్లామ్ వచ్చి మద్యం మరియు జూదాన్ని నిషేధించింది. ముస్లిములందరూ వాటిని త్యజించారు. మద్యం నేరాలన్నింటికీ మూలం. అంటే నేరాలన్నింటికీ చెడులన్నింటికీ మద్యమే కారణం. దాన్ని సేవించిన తరువాత మనిషి ఎలాంటి నేరమైనా చేస్తాడు. నసాయిలోని ఒక ఉల్లేఖనంలో ఉస్మాన్ (రజి) ఇలా అన్నారు : మద్యానికి దూరంగా ఉండండి. ఎందుకంటే అది నేరాలన్నింటికీ మూలం.

وَلَا تَنۡكِحُوا الۡمُشۡرِكٰتِ حَتّٰى يُؤۡمِنَّ ؕ وَلَاَمَةٌ
مُّؤۡمِنَةٌ خَيۡرٌ مِّنۡ مُّشۡرِكَةٍ وَّلَوۡ اَعۡجَبَتۡكُمۡ ۚ وَلَا
تُنۡكِحُوا الۡمُشۡرِكِيۡنَ حَتّٰى يُؤۡمِنُوۡا ؕ وَلَعَبۡدٌ
مُّؤۡمِنٌ خَيۡرٌ مِّنۡ مُّشۡرِكٍ وَّلَوۡ اَعۡجَبَكُمۡ ؕ اُولٰٓـئِكَ
يَدۡعُوۡنَ اِلَى النَّارِ ۖۚ وَاللّٰهُ يَدۡعُوۡٓا اِلَى الۡجَـنَّةِ
وَالۡمَغۡفِرَةِ بِاِذۡنِهٖ ۚ وَيُبَيِّنُ اٰيٰتِهٖ لِلنَّاسِ
لَعَلَّهُمۡ يَتَذَكَّرُوۡنَ ﴿221﴾ ع 27 5 11

(221) ముష్రిక్కు మహిళలు విశ్వసించనంతవరకు మీరు వారిని వివాహమాడరాదు. ముష్రిక్కు స్త్రీ మీకు ఎంత నచ్చినా, ఆమె కంటే విశ్వాసురాలైన ఒక బానిస స్త్రీ ఎంతో మేలు. (ఇదే విధంగా) ముష్రిక్ పురుషులు విశ్వాసులు కానంతవరకు మీరు మీ మహిళలను వారికిచ్చి వివాహం చెయ్యకూడదు. ముష్రిక్ కులీనుడు మీకు ఎంత నచ్చినా, అతడికంటె విశ్వాసి అయిన ఒక బానిస ఎంతో మేలు. ఈ ముష్రిక్‌లు మిమ్మల్ని నరకం వైపునకు ఆహ్వానిస్తారు. కాని అల్లాహ్ తన అనుజ్ఞతో మిమ్మల్ని స్వర్గం వైపునకూ, క్షమాభిక్ష వైపునకూ రమ్మని పిలుస్తాడు. హితబోధను స్వీకరిస్తారని ప్రజలకు అల్లాహ్ తన ఆజ్ఞలను స్పష్టంగా తెలుపుతాడు.

وَيَسۡـئَلُوۡنَكَ عَنِ الۡمَحِيۡضِ ؕ قُلۡ هُوَ اَذًى ۙ
فَاعۡتَزِلُوا النِّسَآءَ فِى الۡمَحِيۡضِ ۙ وَلَا تَقۡرَبُوۡهُنَّ
حَتّٰى يَطۡهُرۡنَ ۚ فَاِذَا تَطَهَّرۡنَ فَاۡتُوۡهُنَّ مِنۡ حَيۡثُ
اَمَرَكُمُ اللّٰهُ ؕ اِنَّ اللّٰهَ يُحِبُّ التَّوَّابِيۡنَ وَيُحِبُّ
الۡمُتَطَهِّرِيۡنَ ﴿222﴾

(222) రుతుస్రావాన్ని గురించి వారు నిన్ను అడుగుతున్నారు. నీవు వారికి ఇలా తెలుపు : "అదొక అపరిశుద్ధావస్థ. కనుక రుతుకాలంలో భార్యలకు దూరంగా ఉండండి. వారు పరిశుద్ధులు కానంత వరకు వారివద్దకు పోకండి. వారు పరిశుద్ధులు అయిన తరువాత, అల్లాహ్ ఆదేశించిన విధంగా మీరు వారి వద్దకు పోవచ్చు. చెడుకు దూరంగా ఉండేవారిని, పరిశుద్ధతను పాటించేవారిని అల్లాహ్ ప్రేమిస్తాడు.

نِسَآؤُكُمۡ حَرۡثٌ لَّكُمۡ ۖ فَاۡتُوۡا حَرۡثَكُمۡ اَنّٰى
شِئۡتُمۡ ۡ وَقَدِّمُوۡا لِاَنۡفُسِكُمۡ ؕ وَاتَّقُوا اللّٰهَ
وَاعۡلَمُوۡٓا اَنَّكُمۡ مُّلٰقُوۡهُ ؕ وَبَشِّرِ الۡمُؤۡمِنِيۡنَ ﴿223﴾

(223) మీ స్త్రీలు మీ యొక్క పొలం వంటివారు. మీ పొలాలలో మీరు కోరినవిధంగా పోవటానికి మీకు అధికారం ఉంది. మీరు మీ భవిష్యత్తును గురించి తగు జాగ్రత్త వహించండి. అల్లాహ్ ఆగ్రహానికి దూరంగా ఉండండి. ఒకరోజున ఆయనను కలుసుకోవలసి వుందని తెలుసుకోండి. ప్రవక్తా! నీ ఉపదేశాలను స్వీకరించిన వారికి శుభవార్త వినిపించు.

| | |
|---|---|
| (224) సత్కార్యాలకూ, భయభక్తులకూ, ప్రజల సంక్షేమానికి దూరంగా ఉండే ఉద్దేశ్యంతో మీరు చేసే ప్రమాణాలకు అల్లాహ్ నామాన్ని ఉపయోగించకండి. అల్లాహ్ మీ మాటలన్నింటినీ వింటున్నాడు. ఆయనకు అంతా తెలుసు. | وَلَا تَجۡعَلُوا اللّٰهَ عُرۡضَةً لِّاَيۡمَانِكُمۡ اَنۡ تَبَرُّوۡا وَتَتَّقُوۡا وَتُصۡلِحُوۡا بَيۡنَ النَّاسِ‌ؕ وَاللّٰهُ سَمِيۡعٌ عَلِيۡمٌ ﴿224﴾ |
| (225) అనాలోచితంగా మీరు చేసే వ్యర్థ ప్రమాణాలను గురించి అల్లాహ్ మిమ్మల్ని పట్టుకోడు. కాని హృదయపూర్వకంగా మీరు చేసే ప్రమాణాలను గురించి ఆయన తప్పకుండా ప్రశ్నిస్తాడు. అల్లాహ్ మన్నించేవాడు, సహనశీలుడూను. | لَا يُؤَاخِذُكُمُ اللّٰهُ بِاللَّغۡوِ فِىۡٓ اَيۡمَانِكُمۡ وَلٰـكِنۡ يُّؤَاخِذُكُمۡ بِمَا كَسَبَتۡ قُلُوۡبُكُمۡ‌ؕ وَاللّٰهُ غَفُوۡرٌ حَلِيۡمٌ ﴿225﴾ |
| (226) ఎవరు తమ భార్యలను కలవకూడదని ప్రమాణం చేసుకుంటారో, వారికి నాలుగు నెలల వ్యవధి కలదు. కాని వారు తమ దాంపత్య జీవితాన్ని మళ్ళీ ప్రారంభిస్తే అల్లాహ్ క్షమించేవాడు, కరుణించేవాడూను. | لِلَّذِيۡنَ يُؤۡلُوۡنَ مِنۡ نِّسَآٮِٕهِمۡ تَرَبُّصُ اَرۡبَعَةِ اَشۡهُرٍ‌ۚ فَاِنۡ فَآءُوۡ فَاِنَّ اللّٰهَ غَفُوۡرٌ رَّحِيۡمٌ ﴿226﴾ |

పూర్వం ఒక భక్తుడు ఉండేవాడు. ఒక వేశ్య స్త్రీ అతన్ని పిలిచి, ఇలా అన్నది : “మీరు సాక్ష్యం ఇవ్వాలి, మా ఇంటికి రండి” ఆ వ్యక్తి ఆమె ఇంట్లో ప్రవేశించిన వెంటనే తలుపులు మూసివేసింది. ఇంకా ఆమె ఇలా అంది, “సాక్ష్యం ఇవ్వడానికి కాదు, వ్యభిచరించడానికి పిలువబడ్డావు.” అతను ‘నేను అలా చేయను’ అని అన్నాడు. అప్పుడు ఆమె “ఈ బానిసనైనా హత్య చేయి” అని చెప్పింది. దానికీ అతను అంగీకరించలేదు. మళ్ళీ ఆ స్త్రీ ఇలా అంది, “కనీసం మద్యం అయినా సేవించు లేదా నిన్ను వదలను.” ఆ భక్తుడు గత్యంతరంలేక మద్యం సేవించాడు. బాగా మద్యం సేవించిన తరువాత ఆ స్త్రీతో వ్యభిచరించాడు. ఇంకా ఆ బానిసను కూడా హత్య చేసాడు. ఈ విధంగా మద్యం సేవించిన తరువాత ఒక వ్యక్తి వ్యభిచారానికి, హత్యకూ పాల్పడతాడు. అందువల్ల మద్యం నేరాలన్నింటికీ మూలం. అందువల్ల ముస్లిములు మద్యానికి దూరంగా ఉండాలి.

హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) ఇలా అన్నారు : ఈ ఆయత్‌లు అంటే (నిసా : 10, అన్ ఆమ్ : 153) అవతరించినపుడు ఎవరి ఇంట్లో అనాధలు ఉన్నారో ఆ సహాబీలు అందరూ తమ భోజనాలను వారి నుండి వేరు చేసేసారు. అనాధలకు వేరుగా ఆహారం పెట్టేవారు. మిగిలితే దాన్ని పాపభీతితో తీసుకునేవారు కాదు. ఈ విషయాన్ని గురించి వాళ్ళు చాలా ఆందోళనలో పడ్డారు. అప్పుడు సహాబాలు దీన్ని గురించి రసూలుల్లాహ్(స)ను ప్రశ్నించారు. అప్పుడు ఈ ఆయత్ అవతరించింది.

కలసి తిన్నాగాని, వేరుగా తిన్నాగాని కావలసింది అనాధలకు మంచి జరగడమే. అనాధ పట్ల అతని ఆస్తి పట్ల మంచి ఉద్దేశమే ఉంటే అతని ఆహారం అతని ధనం మీ ఆహారం, ధనంతో కలిసినా ఏం అభ్యంతరం లేదు. అతను కూడా మీ సోదరుడే. ఎవరు మంచివారో, ఎవరు చెడ్డవారో అల్లాహ్‌కు బాగా తెలుసు.

(227) కాని వారు విడాకుల కొరకే నిర్ణయం తీసుకుంటే, అల్లాహ్ అంతా వింటాడు, ఆయనకు అన్నీ తెలుసు.

(228) విడాకులివ్వబడిన మహిళలు మూడు రుతువుల కాలం పూర్తి అయ్యేవరకు విధిగా వేచివుండాలి. వారి గర్భాలలో అల్లాహ్ సృష్టించిన దానిని దాచటం వారికి ధర్మం కాదు. అల్లాహ్‌నూ, అంతిమ దినాన్నీ వారు నిజంగానే విశ్వసించే వారే అయితే, ఆ విధంగా చెయ్యటం ఎంతమాత్రం భావ్యం కాదు. వారి భర్తలు దాంపత్య సంబంధాలను సరిదిద్దుకొనుటకు సిద్ధంగా ఉంటే, ఈ నిరీక్షణా కాలంలో వారిని తమ భార్యలుగా తిరిగి స్వీకరించే హక్కు వారికి ఉంది. పురుషులకు స్త్రీలపై ఉన్నటువంటి హక్కులే ధర్మం ప్రకారం స్త్రీలకు కూడా పురుషులపై ఉన్నాయి. కాని పురుషులకు స్త్రీలపై కొంచెం ఆధిక్యం ఉన్నది. అందరిపై అల్లాహ్‌కు ఆధిక్యం ఉన్నది. ఆయన సర్వాధికారి, సర్వజ్ఞాని, వివేచనాపరుడు.

وَاِنۡ عَزَمُوا الطَّلَاقَ فَاِنَّ اللّٰهَ سَمِيۡعٌ
عَلِيۡمٌ ﴿227﴾
وَالۡمُطَلَّقٰتُ يَتَرَبَّصۡنَ بِاَنۡفُسِهِنَّ ثَلٰثَةَ قُرُوۡٓءٍ ؕ
وَلَا يَحِلُّ لَهُنَّ اَنۡ يَّكۡتُمۡنَ مَا خَلَقَ اللّٰهُ فِىۡۤ
اَرۡحَامِهِنَّ اِنۡ كُنَّ يُؤۡمِنَّ بِاللّٰهِ وَالۡيَوۡمِ الۡاٰخِرِ ؕ
وَبُعُوۡلَتُهُنَّ اَحَقُّ بِرَدِّهِنَّ فِىۡ ذٰلِكَ اِنۡ اَرَادُوۡۤا
اِصۡلَاحًا ؕ وَلَهُنَّ مِثۡلُ الَّذِىۡ عَلَيۡهِنَّ
بِالۡمَعۡرُوۡفِ ۖ وَلِلرِّجَالِ عَلَيۡهِنَّ دَرَجَةٌ ؕ وَاللّٰهُ
عَزِيۡزٌ حَكِيۡمٌ ﴿228﴾ ع 28 7 12

వెనుకటి ఆయత్‌లలో కొన్ని సామాజిక సమస్యలు విశదీకరించబడ్డాయి. వాటి వల్ల ఉమ్మత్ బలహీనపడుతుంది. మద్యం, జూదం వల్ల ఆరోగ్యం చెడుతుంది. ధన నష్టం జరుగుతుంది. నైతిక విలువలు అంతరిస్తాయి. వీటన్నింటికంటే మద్యం, జూదం వల్ల పరస్పరం పోట్లాటలు, జగడాలు ఉత్పన్నమవుతాయి. పరస్పరం శత్రుత్వం ఉద్భవిస్తుంది. అందువల్ల మద్యాన్ని, జూదాన్ని నిషేధించటం జరిగింది. రెండవ విషయం ఏమిటంటే ఒక జాతి బలంగా తయారవాలంటే ఒక కుటుంబం బలంగా ఉండాలి. అల్లాహ్‌తఆలా స్త్రీ పురుషుని వివాహ బంధంలో ధర్మానికి ప్రాముఖ్యత ఇవ్వమని బోధించాడు. ఉదాహరణకు ఒక ముస్లిమ్ ఒక అవిశ్వాస స్త్రీతో వివాహం చేయకూడదు. ఆ స్త్రీ ఎంత అందంగా ఉన్నా లేదా ధనవంతురాలైనా సరే, ఆమెకు బదులు ఒక విశ్వాసురాలైన స్త్రీ అందం లేకపోయినా, పేదదైనా ఆ స్త్రీతో వివాహం చేయాలి. ఎందుకంటే అవిశ్వాస స్త్రీ నరకం వైపు తీసుకువెళ్తుంది. కాని ముస్లిం స్త్రీ స్వర్గం వైపు తీసుకెళ్తుంది. ఇప్పుడు ఈ ఆయత్‌లలో ఖులా మరియు తలాఖ్‌ల గురించి ప్రస్తావించబడింది.

**ఇస్లాంలో తలాఖె రజ్‌యీ ఉంది**

ఇమామ్ రాజీ ఇలా అంటున్నారు : ఇస్లాంలో తలాఖె రజ్‌యి ఉంది. దీని అర్థం ఏమిటంటే ఒక వ్యక్తి తన భార్యకు తలాఖ్ ఇచ్చిన తరువాత మరల కలవవచ్చు. ఎందుకంటే ఒక వ్యక్తి తన భార్యతో జీవితం గడిపితే జీవితం సుఖంగా గడిచిపోతుంది. సౌకర్యాలన్నీ చేకూరుతాయి. అతనికి భార్యతో విడిపోయి ఒంటరిగా జీవించే అనుభవం ఉండదు. తలాఖ్ ఇచ్చిన తరువాత ఒంటరితనం వల్ల అనేక కష్టాలు ఎదురవుతాయి. అప్పుడతను మళ్ళీ తన

اَلطَّلَاقُ مَرَّتٰنِ ۖ فَاِمْسَاكٌۢ بِمَعْرُوْفٍ اَوْ تَسْرِيْحٌۢ
بِاِحْسَانٍ ۗ وَلَا يَحِلُّ لَكُمْ اَنْ تَاْخُذُوْا مِمَّآ
اٰتَيْتُمُوْهُنَّ شَيْـًٔا اِلَّآ اَنْ يَّخَافَآ اَلَّا يُقِيْمَا حُدُوْدَ
اللّٰهِ ۗ فَاِنْ خِفْتُمْ اَلَّا يُقِيْمَا حُدُوْدَ اللّٰهِ ۙ فَلَا
جُنَاحَ عَلَيْهِمَا فِيْمَا افْتَدَتْ بِهٖ ۗ تِلْكَ حُدُوْدُ
اللّٰهِ فَلَا تَعْتَدُوْهَا ۚ وَمَنْ يَّتَعَدَّ حُدُوْدَ اللّٰهِ
فَاُولٰٓئِكَ هُمُ الظّٰلِمُوْنَ ﴿229﴾

(229) విడాకులు రెండుసార్లు ఇవ్వాలి. తరువాత భార్యను సక్రమంగా తమ వద్ద ఉండనివ్వాలి లేదా ఆమెను సహృదయంతో సాగనంపాలి. మీరు వారికి పూర్వం ఇచ్చిన వాటినుండి దేన్నయినా తిరిగి తీసుకోవటం ధర్మసమ్మతం కాదు. అల్లాహ్ విధించిన హద్దులకు కట్టుబడి ఉండలేమనే భయం దంపతులకు కలిగిన పక్షంలో ఒక మినహాయింపు ఉంది. ఇలాంటి సందర్భంలో దంపతులిద్దరూ అల్లాహ్ విధించిన హద్దులకు కట్టుబడి ఉండలేరనే భయం మీకు కలిగితే, స్త్రీ తన భర్తకు ఏదైనా పరిహారం ఇచ్చి వేరు కావటానికి వారిద్దరూ అంగీకరిస్తే, అందులో ఏమాత్రం దోషం లేదు. ఇవి అల్లాహ్ విధించిన హద్దులు. వీటిని అతిక్రమిం చకండి. అల్లాహ్ విధించిన హద్దులను అతిక్రమించే వారే దుర్మార్గులు.

فَاِنْ طَلَّقَهَا فَلَا تَحِلُّ لَهٗ مِنْۢ بَعْدُ حَتّٰى تَنْكِحَ
زَوْجًا غَيْرَهٗ ۗ فَاِنْ طَلَّقَهَا فَلَا جُنَاحَ عَلَيْهِمَآ
اَنْ يَّتَرَاجَعَآ اِنْ ظَنَّآ اَنْ يُّقِيْمَا حُدُوْدَ اللّٰهِ ۗ
وَتِلْكَ حُدُوْدُ اللّٰهِ يُبَيِّنُهَا لِقَوْمٍ يَّعْلَمُوْنَ ﴿230﴾

(230) రెండుసార్లు విడాకులిచ్చిన పిదప భర్త భార్యకు మూడవసారి విడాకులిస్తే, ఇక ఆ స్త్రీ అతనికి హలాల్ (ధర్మసమ్మతం) కాదు. ఆమె వివాహం వేరే పురుషునితో జరిగి, అతడు ఆమెకు విడాకులిస్తే అప్పుడు మొదటి భర్త, ఈ స్త్రీ ఉభయులూ తాము అల్లాహ్ హద్దులకు లోబడి ఉండగలమని భావిస్తే, వారు పునర్వివాహం చేసుకోవటంలో దోషం లేదు. ఇవి అల్లాహ్ ఏర్పరచిన హద్దులు. జ్ఞానంగల వారికి మార్గదర్శ కంగా ఉండటానికి వాటిని ఆయన విశదపరు స్తున్నాడు.

భార్యతో కలుద్దామని అనుకుంటాడు. మానవుడు తొందరపాటు వల్ల తలాఖ్ ఇస్తాడని అల్లాహ్‌కు తెలుసు. అందుకే తలాఖె రజయి అనే ఈ అవకాశం ఏర్పాటు చేస్తాడు.

ఒక వ్యక్తి కోపంలో ఉద్రేకంలో తొందరపాటువల్ల ఒకే సమయంలో మూడుసార్లు తలాఖ్ ఇస్తే అది ఒకటిగానే పరిగణించబడుతుంది. దాని తరువాత భార్య భర్తతో కలవగలదు. భార్య అతనికై నిషిద్ధమవదు. కొందరు ఒకే సమయంలో మూడుసార్లు ఇచ్చిన తలాఖ్‌లు మూడుగా పరిగణించబడతాయి అని అంటారు. కాని వారి ఈ మాట

సరైనది కాదు. ఎందుకంటే అది ఖుర్ఆన్ మరియు హదీస్‌లకు వ్యతిరేకంగా ఉంది. ఇమామ్ రాజీ ఇలా అంటున్నారు – మొదటి నెలలో తలాఖె రజ్యి అవుతుంది. భర్తకు భార్య లేని లోటు తెలుస్తుంది. అతడు వెంటనే తన భార్యను కలుసుకుంటాడు. ఎంత కఠిన హృదయుడైనా ఒక నెల ఓర్పు వహించగలడు. రెండు నెలలు భరించలేడు. రెండవ నెల తన భార్యతో కలుస్తాడు. ఈ విషయం కూడా అల్లాహ్‌కు బాగా తెలుసు. అందువల్ల రెండవ తలాఖె రజ్యీ ఏర్పాటు చేసాడు. అంటే భర్త తన భార్యతో కలవగలడు. పూర్తి రెండు నెలలు గడిచిన తరువాత భర్త మూడవ తలాఖ్ ఇస్తే దాని తరువాత భర్త భార్యతో మళ్ళీ కలువలేడు. అతని భార్య అతని కొరకు నిషిద్ధమైపోయింది.

**రసూలుల్లాహ్ (స) కాలంలో తలాఖ్ (విడాకులు)**

ఇబ్నె అబ్బాస్ (రజి) ఇలా ఉల్లేఖిస్తున్నారు : తలాఖ్ రసూలుల్లాహ్ కాలంలోనూ, అబూబకర్ కాలంలోనూ, ఉమర్ కాలంలోనూ రెండు సంవత్సరాల వరకు కూడా ఎవరైనా వ్యక్తి ఒకేసారి మూడు తలాఖ్‌లు ఇస్తే దానిని ఒకే తలాఖుగా పరిగణించేవారు.

దీన్ని గురించి ఉమర్ (ర) ఇలా అన్నారు, ఏ విషయంలోనైతే ప్రజలకు సౌకర్యం లభించిందో అందులో వారు తొందరపడుతున్నారు. ఒకవేళ మనం వారిపై దాన్ని విధించి ఉంటే ఎంత బాగుండు? ఆ తరువాత దాన్ని ప్రజలపై విధించారు. (సహీహ్ ముస్లిం – హ.నెం. 2689)

**వ్యాఖ్యానం :**

ఉమర్ (ర) గారు ప్రత్యేక పరిస్థితుల్లో దీన్ని నియమించారు. చరిత్రలో ఒక కాలం ఎలా ఉండేదంటే ఇరాఖ్ మరియు సిరియా నుండి పట్టుబడ్డ స్త్రీ ఖైదీల సంఖ్య అధికంగా ఉండేది. ఈ స్త్రీలు చాలా అందంగా ఉండేవారు. అరబ్‌కు చెందిన మగవారు వారి వ్యామోహంలో పడి తమ భార్యలకు ఒకేసారి మూడు తలాఖ్‌లు ఇవ్వడం మొదలుపెట్టారు. వీరే కాదు, అరబ్‌కు చెందిన స్త్రీలు కూడా చాలా అందంగా ఉండేవారు. అయితే వారిని వివాహం చేసుకోవాలంటే ఒక షరతు ఉండేది. అదేమిటంటే తమ భార్యలకు మూడు తలాఖ్‌లు ఇచ్చివేయాలి. ఇలా చేయడం వల్ల దాంపత్యంలో తాము తప్ప ఇతరులెవ్వరూ ఉండరని నమ్మేవారు. అయితే ఈ స్త్రీలకు సమస్యల దూరదృష్టి ఉండేది కాదు. వారు ఇష్టపడి వివాహం చేసుకొనేవారు. అయితే వారికి ఆ వ్యక్తి తలాఖ్ నుండి రుజూ చేసుకుంటాడని మాత్రం తెలిసి ఉండేది కాదు. ఆ వ్యక్తి తన భార్యల నుండి రుజు చేసుకుంటే తగాదాలు కలహాలు ఏర్పడేవి. పరస్పరం శత్రుత్వం పెరిగి జీవితం అంతా అశాంతిగా దుర్భరంగా ఉండేది. అరబ్బులు తమ పాత భార్యలను వదిలే స్థితిలో కూడా ఉండేవారు కారు. వాళ్ళు కొన్ని నెలల తరువాత రక్షణ నిమిత్తం భార్యలను తిరిగి ఇంటికి తెచ్చుకునేవారు. ఉమర్ (ర) పరిస్థితులను చక్కదిద్దడానికి ఎవరైనా ఒకేసారి మూడు తలాఖ్‌లు ఇస్తే దాన్ని మూడు తలాఖ్‌లుగా పరిగణించేవారు. దానివల్ల అరబ్బులు తమ భార్యలకు తలాఖ్ ఇవ్వరని భావించేవారు. ఉమర్ (ర) ప్రత్యేక పరిస్థితుల్లో మగవాళ్ల తిక్క వదలాలని దీన్ని విధించారు. ఖలీఫాకు ప్రత్యేక పరిస్థితుల్లో ప్రత్యేక చట్టాలు, తాత్కాలికంగా విధించే హక్కు ఉండేది. ఖలీఫాల కాలంలో ఇతర విషయాల గురించి ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. ఉమర్ (ర) గారు ఒకసారి కరువు పరిస్థితి ఏర్పడినప్పుడు దొంగతనానికి పడే శిక్షను కొన్ని రోజుల పాటు ఎత్తివేసారు. ఉమర్ (ర) తన తీర్పును పర్మినెంట్ చట్టంగా చేయలేదు. ఆ తరువాత చాలా విచారించారు కూడా. (కలామె నుబువ్వత్ – 3/95, 96)

ఒక వ్యక్తి స్త్రీకి పరిశుద్ధ కాలంలో తలాఖ్ ఇవ్వాలి. ఇది తలాఖె రజ్యి అవుతుంది. అంటే ఆ వ్యక్తి తన భార్యను కలవాలనుకుంటే కలవగలడు. ఒకవేళ కలిసే ఆలోచన లేకపోతే రెండవ పరిశుద్ధ కాలంలో రెండవ తలాఖ్ ఇవ్వాలి. ఈసారి కూడా వ్యక్తి తన భార్యతో కలవాలనుకుంటే కలవగలడు. కలిసే ఆలోచన లేకపోతే మూడవ

పరిశుద్ధ కాలంలో మూడవ తలాఖ్ ఇవ్వాలి. దాని తరువాత అతడు తన భార్యతో కలవలేడు. ఆమె అతనికి నిషిద్ధమౌతుంది.

సారాంశమేమంటే, ఒక నెలకు ఒక 'తలాఖ్' మాత్రమే అవుతుంది. రెండవ నెలలో రెండవ తలాఖ్, మూడవ నెలలో మూడవ తలాఖ్ అవుతుంది. అలాగాకుండా ఎవరయినా ఒకే రోజో, ఒకే సిట్టింగ్‌లో మూడుసార్లు 'తలాఖ్‌లు' ఇచ్చేసినా నిజానికి అది 'ఒక తలాఖ్'గా భావించబడుతుంది. మిగిలిన రెండూ వీగిపోతాయి.

అజ్ఞాన కాలంలో తలాఖ్ మరియు రుజువర్తనలకు అవధులు ఉండేవి కావు. దీని మూలంగా స్త్రీలు, హింస వేధింపులకు గురిఅయ్యేవారు. ఒకవ్యక్తి అనేకసార్లు తలాఖ్ ఇచ్చేవాడు. ఇంకా అనేకసార్లు (రుజు) స్వీకరించేవాడు. తన వద్ద ఉండనిచ్చేవాడూ కాదు. విడిచిపెట్టేవాడూ కాదు. డోలాయమాన స్థితి ఉండేది. ఒకవేళ మొదటి తలాఖ్‌తోనే విడిపోయే ఆదేశం ఇస్తే సమాజం అనేక సమస్యలకు గురిఅయ్యేది. గమనించవలసిన విషయం ఏమిటంటే అల్లాహ్ "తల్లాఖతాని" అంటే రెండు తలాఖ్‌లు అని అనలేదు. "అత్తలాఖు మర్రతాని" 'తలాఖ్ రెండుసార్లు' అని అన్నాడు. అంటే ఒకే సమయంలో రెండుసార్లు తలాఖ్, తలాఖ్ అని పలికి వాటిని రెండు తలాఖులుగా పరిగణించకూడదని బోధించబడింది. ఒక వ్యక్తి ఒకసారి తలాఖ్ ఇచ్చిన తరువాత తన చర్యపై భవిష్యత్తు గురించి ఆలోచించే, తన తప్పును సరిదిద్దుకునే సమయాన్ని దేవుడు ప్రసాదించాడు. ఈ అవకాశం ఒక సమయంలో ఒకేసారి తలాఖ్ ఇవ్వడంలోనే ఉంది. ముహద్దిసీన్‌లు, ధర్మవేత్తలు దీన్నే సమర్థిస్తున్నారు. మూడవ తలాఖ్ తరువాత ఆమెను స్వీకరించనూ లేదు, నికాహ్ చేసుకోనూలేదు. కాని ఆ స్త్రీ ఇంకో వ్యక్తిని నికాహ్ చేసుకొని ఆ వ్యక్తి ఇష్టపడి ఆమెకు తలాఖ్ ఇస్తే, లేదా చనిపోతే అప్పుడు మొదటి వ్యక్తి ఆమెను వివాహం చేసుకోగలడు. కాని దీనికోసం నేడు మన దేశంలో ఉన్న హలాల పద్ధతి మహా పాపకార్యం. రసూలుల్లాహ్ (స) హలాలా చేసే వానిని, చేయబడేవానిని ఇద్దరినీ శపించారు. (అబూదావూద్ – హ.నెం.1811). "హలాలా" ద్వారా చేయబడిన నికాహ్, నికాహ్ అవదు, వ్యభిచారం అవుతుంది. ఈ నికాహ్ వల్ల స్త్రీ మొదటి వ్యక్తి కొరకు హలాల్ అవదు, నేడు కొందరు పండితులు, విద్వాంసులు ఈ ఆయత్ ద్వారా శపించబడిన హలాలా పద్ధతిని సమర్థించుకుంటున్నారు. అల్లాహ్ మనల్ని ఈ పాపం నుండి రక్షించుగాక! "అత్తలాఖు మర్రతాని" లో రెండు తలాఖుల వరకు తిరిగి స్వీకరించే హక్కు ఉంటుంది. అయితే ఈ ఆయతులో రుజువు గడువు (ఇద్దత్) లోపు జరగాలని ఆదేశించబడింది. గడువు పూర్తి అయిన తరువాత కాదు.

## ఖులా

అన్ అబీ అబ్బాస్ అన్న ఇమ్‌రఅతన్ సాబిత్ ఇబ్నె ఖైస్ అతదిన్నబియ్య సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఫఖాలత్ యా రసూలల్లాహ్ సాబిత్ ఇబ్నిఖైస్ మా ఆతబ అలైహి ఫీ ఖల్‌ఖిన్ వలా దీనిన్ వలాకిన్నీ అక్‌రహుల్ కుఫ్ర ఫిల్ ఇస్లామి. ఫఖాల రసూలుల్లాహి అతరుద్దీన అలైహి హదీఖతహు, ఖాలత్ నఅమ్ ఖాల రసూలుల్లాహ్ అఖ్‌బిలిల్ హదీఖత వ తల్లిఖ్‌హా తత్‌లీఖతన్.

అనువాదం : అబ్నె అబ్బాస్ (రజి) ఇలా ఉల్లేఖిస్తున్నారు : సాబిత్ బిన్ ఖైస్ భార్య రసూలుల్లాహ్ (స) వద్దకు వచ్చింది. ఆమె ఇలా అన్నది: "సాబిత్ యొక్క గుణగణాల వల్లగాని, లేదా అతని ధర్మం విషయంలో లోపం వల్ల గాని నేను అతనిపై కోపంగా లేను. కాని నేను ఇస్లాంలో ఉండి కుఫ్ర్‌కు ఒడిగట్టలేను." రసూలుల్లాహ్ (స) ఇలా అన్నారు : "అతని తోట అతనికి తిరిగి ఇస్తావా?" దానికి ఆమె 'అవును' అని సమాధానమిచ్చింది. రసూలుల్లాహ్ (స) సాబిత్‌తో ఇలా అన్నారు, "నువ్వు నీ తోట తీసుకో, ఆమెకు తలాఖ్ ఇచ్చేయి." బుఖారిలోని ఒక ఉల్లేఖనంలో ఇలా ఉంది, "వలాకిన్నీ అతీఖుహు" (కాని నేను అతనితో ఉండలేను). దీని అర్థం ఏమిటంటే నేను నా భర్త నుండి విడాకులు కోరుకుంటున్నాను. దీనికి కారణం ఆయన గుణగణాలు కాని, ధర్మం విషయం కాని కాదు. ఆయనంటే అసలు నాకు బొత్తిగా ఇష్టం లేదు. అతను నా భర్త కావడం వల్ల నేను సమాజ బాధ్యతలు, విధులు నిర్వర్తించలేనేమో

وَاِذَا طَلَّقۡتُمُ النِّسَآءَ فَبَلَغۡنَ اَجَلَهُنَّ
فَاَمۡسِكُوۡهُنَّ بِمَعۡرُوۡفٍ اَوۡ سَرِّحُوۡهُنَّ
بِمَعۡرُوۡفٍ وَلَا تُمۡسِكُوۡهُنَّ ضِرَارًا لِّتَعۡتَدُوۡا ۚ
وَمَنۡ يَّفۡعَلۡ ذٰلِكَ فَقَدۡ ظَلَمَ نَفۡسَهٗ ؕ وَلَا
تَتَّخِذُوۡٓا اٰيٰتِ اللّٰهِ هُزُوًا ۫ وَّاذۡكُرُوۡا نِعۡمَتَ اللّٰهِ
عَلَيۡكُمۡ وَمَآ اَنۡزَلَ عَلَيۡكُمۡ مِّنَ الۡكِتٰبِ
وَالۡحِكۡمَةِ يَعِظُكُمۡ بِهٖ ؕ وَاتَّقُوا اللّٰهَ وَاعۡلَمُوۡٓا اَنَّ
اللّٰهَ بِكُلِّ شَىۡءٍ عَلِيۡمٌ ۚ ﴿231﴾ ع 29 2 11

(231) మీరు మీ స్త్రీలకు విడాకులిచ్చినప్పుడు, వారి కొరకు నిర్ణయింపబడిన గడువు (ఇద్దత్) పూర్తవుతుండగా, వారిని సహృదయంతో మీ వద్ద ఉంచుకోవాలి లేదా మంచితనంతో సాగనంపాలి. కేవలం హింసించే ఉద్దేశ్యంతో వారిని మీతో ఉంచు కోవటం అన్యాయం. ఆ విధంగా చేసేవాడు వాస్తవానికి తనకు తానే అన్యాయం చేసుకుం టున్నాడు. అల్లాహ్ వాక్యాలతో చెలగాటం ఆడకండి. అల్లాహ్ మీకు గొప్ప కానుకను ప్రసాదించిన విషయాన్ని మరువకండి. తాను మీపై అవతరిం పజేసిన గ్రంథాన్నీ, దివ్య జ్ఞానాన్నీ గౌరవించండి అని అల్లాహ్ మీకు బోధిస్తున్నాడు. అల్లాహ్‌కు భయపడండి. అంతా ఆయనకు తెలుసు అనే విషయం మీరు తెలుసుకోండి.

وَاِذَا طَلَّقۡتُمُ النِّسَآءَ فَبَلَغۡنَ اَجَلَهُنَّ فَلَا
تَعۡضُلُوۡهُنَّ اَنۡ يَّنۡكِحۡنَ اَزۡوَاجَهُنَّ اِذَا تَرَاضَوۡا
بَيۡنَهُمۡ بِالۡمَعۡرُوۡفِ ؕ ذٰلِكَ يُوۡعَظُ بِهٖ مَنۡ كَانَ
مِنۡكُمۡ يُؤۡمِنُ بِاللّٰهِ وَالۡيَوۡمِ الۡاٰخِرِ ؕ ذٰلِكُمۡ
اَزۡكٰى لَكُمۡ وَاَطۡهَرُ ؕ وَاللّٰهُ يَعۡلَمُ وَاَنۡتُمۡ لَا
تَعۡلَمُوۡنَ ﴿232﴾

(232) మీరు మీ స్త్రీలకు విడాకులిచ్చిన పిదప వారు తమ నిరీక్షణా వ్యవధి (ఇద్దత్)ని పూర్తిచేసి, తమ నిశ్చిత భర్తలను ధర్మసమ్మతంగా పరస్పరం ఇష్టపడి వివాహం చేసుకోదలిస్తే, మీరు వారిని ఆటంకపరచకూడదు. మీరు నిజంగా అల్లాహ్‌ను అంతిమదినాన్ని విశ్వసించినవారే అయితే, అలా ఎంతమాత్రం చెయ్యకూడదని మీకు బోధించ బడుతోంది. మీకోసం సంస్కారవంతమూ పవిత్రమూ అయిన పద్ధతి ఏమిటంటే మీరు దానికి దూరంగా ఉండటమే. అల్లాహ్‌కు అన్నీ తెలుసు, మీకు తెలియదు.

అని, నా వల్ల పొరపాట్లు జరుగుతాయేమో అని, వీటి వల్ల అల్లాహ్ సన్నిధిలో పాపాత్మురాలుగా ఎక్కడ నిలబడవలసి వస్తుందోనని భయపడుతున్నాను. సాబిత్ చూడ్డానికి అందవికారంగా ఉండేవారు. ఆయన భార్య మాత్రం చాలా అందంగా ఉండేది. ఇద్దరి ఈడూ జోడూ సరైనది కాదు. సాబిత్ భార్య ఆయన్ని ఇష్టపడేది కాదు. అందువల్ల "నాకు నా భర్త నుండి విడాకులు కావాలి" అని విన్నవించుకుంది. దీనిపై తన భార్యకు విడాకులు ఇవ్వమని ఇంకా తోటను తిరిగి తీసుకోమని సాబిత్‌ని ఆదేశించారు. షరీఅత్ ఎలాగైతే భర్తకు విడాకులు ఇచ్చే హక్కు ఇచ్చిందో, అలాగే భార్యకు కూడా 'ఖులా' హక్కు ఇచ్చింది. ఒకవేళ భార్యకు భర్తతో సంసారం చేయడం ఇష్టం లేకపోతే కొంత మొత్తాన్ని ఇచ్చి లేదా అతని మహర్ తిరిగి ఇచ్చివేసి ఖులా పొందవచ్చు.

وَالْوَالِدٰتُ يُرْضِعْنَ اَوْلَادَهُنَّ حَوْلَيْنِ كَامِلَيْنِ
لِمَنْ اَرَادَ اَنْ يُّتِمَّ الرَّضَاعَةَ ؕ وَعَلَى الْمَوْلُوْدِ
لَهٗ رِزْقُهُنَّ وَكِسْوَتُهُنَّ بِالْمَعْرُوْفِ ؕ لَا تُكَلَّفُ
نَفْسٌ اِلَّا وُسْعَهَا ۚ لَا تُضَآرَّ وَالِدَةٌۢ بِوَلَدِهَا
وَلَا مَوْلُوْدٌ لَّهٗ بِوَلَدِهٖ ۚ وَعَلَى الْوَارِثِ مِثْلُ
ذٰلِكَ ۚ فَاِنْ اَرَادَا فِصَالًا عَنْ تَرَاضٍ مِّنْهُمَا
وَتَشَاوُرٍ فَلَا جُنَاحَ عَلَيْهِمَا ؕ وَاِنْ اَرَدْتُّمْ اَنْ
تَسْتَرْضِعُوْٓا اَوْلَادَكُمْ فَلَا جُنَاحَ عَلَيْكُمْ اِذَا
سَلَّمْتُمْ مَّآ اٰتَيْتُمْ بِالْمَعْرُوْفِ ؕ وَاتَّقُوا اللّٰهَ
وَاعْلَمُوْٓا اَنَّ اللّٰهَ بِمَا تَعْمَلُوْنَ بَصِيْرٌ ﴿233﴾

(233) తమ సంతానం యొక్క పాల గడువు పూర్తికావాలని తండ్రులు కోరినపక్షంలో తల్లులు తమ బిడ్డలకు పూర్తిగా రెండు సంవత్సరాలు పాలుపట్టాలి. అప్పుడు ఆమెకు పిల్లల తండ్రి తగువిధంగా భోజన వస్త్రాలను ఇచ్చి పోషించవలసి ఉంటుంది. కాని శక్తికి మించిన భారం ఎవరిమీదా మోపబడదు. (అంటే) బిడ్డను కన్న కారణంగా తల్లిమీద ఎక్కువ భారం మోపటం భావ్యం కాదు. బిడ్డకు తండ్రి కనుక తండ్రిని ఇరకాటంలో పెట్టటం కూడ సమంజసం కాదు. పాలిచ్చే తల్లిని పోషించే బాధ్యత తండ్రిపై ఉన్నవిధంగానే తండ్రి వారసులపై కూడా ఉంటుంది. కాని ఇరుపక్షాలవారు సంప్రదించుకుని పరస్పర అంగీకారంతో బిడ్డచే పాలు విడిపిస్తే అందులో దోషం లేదు. ఇంకా మీరు మీ సంతానానికి వేరే స్త్రీ ద్వారా పాలు ఇప్పించే ఏర్పాటు చెయ్యదలిస్తే, అదీ ఆక్షేపణీయం కాదు. కాని మీరు ఆమెకు ఇవ్వవలసిన దానిని ధర్మసమ్మతంగా చెల్లించాలి. అల్లాహ్‌కు భయపడండి. మీరు చేస్తున్న దంతా అల్లాహ్ దృష్టిలో ఉంది అనే విషయం తెలుసు కోండి.

وَالَّذِيْنَ يُتَوَفَّوْنَ مِنْكُمْ وَيَذَرُوْنَ اَزْوَاجًا
يَّتَرَبَّصْنَ بِاَنْفُسِهِنَّ اَرْبَعَةَ اَشْهُرٍ وَّعَشْرًا ۚ فَاِذَا
بَلَغْنَ اَجَلَهُنَّ فَلَا جُنَاحَ عَلَيْكُمْ فِيْمَا فَعَلْنَ فِيْٓ
اَنْفُسِهِنَّ بِالْمَعْرُوْفِ ؕ وَاللّٰهُ بِمَا تَعْمَلُوْنَ
خَبِيْرٌ ﴿234﴾

(234) మీలో ఎవరైనా మరణించి, వారి భార్యలు సజీవంగా ఉంటే, వారు నాలుగు నెలల పదిరోజుల వరకు తమను తాము నిగ్రహించుకోవాలి. ఈ గడువు (ఇద్దత్) పూర్తి అయిన పిదప, వారు తమ కొరకు ఏది ఉచితమో దానిని యుక్తమైన రీతిలో చేసుకోవటానికి స్వేచ్ఛ కలిగి ఉన్నారు. దానికి మీరు బాధ్యులు కారు. మీరు చేసే పనులన్నీ అల్లాహ్‌కు తెలుసు.

వెనుకటి ఆయత్‌లలో తలాఖ్ గురించి, ఇంకా భార్యాభర్తలు విడిపోవడం గురించి వివరించబడింది. ఇంకా కుటుంబంలో విభేదాలు, సమస్యల గురించి వివరించబడింది. ఇప్పుడు ఈ ఆయత్‌లలో నమాజ్ గురించి వివరించబడింది. ఎందుకంటే నమాజ్ వ్యక్తి నుండి చెడును దూరం చేస్తుంది. వ్యక్తిలో ఉన్న విద్వేషాన్ని, కోపాన్ని,

وَلَا جُنَاحَ عَلَيْكُمْ فِيمَا عَرَّضْتُمْ بِهٖ مِنْ خِطْبَةِ
النِّسَآءِ اَوْ اَكْنَنْتُمْ فِىٓ اَنْفُسِكُمْ ؕ عَلِمَ اللّٰهُ
اَنَّكُمْ سَتَذْكُرُوْنَهُنَّ وَلٰكِنْ لَّا تُوَاعِدُوْهُنَّ
سِرًّا اِلَّآ اَنْ تَقُوْلُوْا قَوْلًا مَّعْرُوْفًا ؕ وَلَا تَعْزِمُوْا
عُقْدَةَ النِّكَاحِ حَتّٰى يَبْلُغَ الْكِتٰبُ اَجَلَهٗ ؕ
وَاعْلَمُوْٓا اَنَّ اللّٰهَ يَعْلَمُ مَا فِىٓ اَنْفُسِكُمْ
فَاحْذَرُوْهُ ۚ وَاعْلَمُوْٓا اَنَّ اللّٰهَ غَفُوْرٌ حَلِيْمٌ ۠﴿235﴾ ع 30 4 14

(235) ఈ వితంతువులను వివాహం చేసుకోవాలనే మీ సంకల్పాన్ని మీరు వారి నిరీక్షణాకాలం (ఇద్దత్)లో పరోక్షంగా తెలిపినా లేక దానిని మీ మనస్సులలో గోప్యంగా ఉంచినా అది దోషం కాదు. వారిని గురించిన ఆలోచన సహజంగానే మీకు కలుగుతుందని అల్లాహ్‌కు తెలుసు. కాని రహస్యంగా ఎలాంటి ఒప్పందం చేసుకోరాదు. అయితే మీరేమన్నా మాట్లాడదలిస్తే గౌరవమైన రీతిలో మాట్లాడండి. నిరీక్షణా వ్యవధి (ఇద్దత్) పూర్తి కానంతవరకు వివాహ నిర్ణయం తీసుకోకూడదు. మీ మనస్సులలో ఉన్న విషయం సహితం అల్లాహ్‌కు తెలుసు అని తెలుసుకోండి. కనుక ఆయనకు భయపడండి. ఇంకా ఆయన అత్యంత సహన శీలుడని, మన్నిస్తాడని కూడా తెలుసుకోండి.

لَا جُنَاحَ عَلَيْكُمْ اِنْ طَلَّقْتُمُ النِّسَآءَ مَا لَمْ
تَمَسُّوْهُنَّ اَوْ تَفْرِضُوْا لَهُنَّ فَرِيْضَةً ۖۚ وَّمَتِّعُوْهُنَّ
عَلَى الْمُوْسِعِ قَدَرُهٗ وَعَلَى الْمُقْتِرِ قَدَرُهٗ ۚ
مَتَاعًاۢ بِالْمَعْرُوْفِ ۚ حَقًّا عَلَى الْمُحْسِنِيْنَ﴿236﴾

(236) మీరు మీ స్త్రీలను ముట్టుకోకముందే లేక మహర్ (స్త్రీ ధనం) నిర్ణయం కాకపూర్వమే మీరు వారికి విడాకులిస్తే, అది పాపం కాదు. అప్పుడు మీరు వారికి కొంత తప్పకుండా ఇవ్వాలి. ధనవంతుడైన వ్యక్తి తన శక్తికొలదీ, పేదవాడైన మనిషి తన స్థితినిబట్టి ధర్మసమ్మతమైన విధంగా చెల్లించాలి. ఇది సజ్జనులైన వారి విధి.

وَاِنْ طَلَّقْتُمُوْهُنَّ مِنْ قَبْلِ اَنْ تَمَسُّوْهُنَّ وَقَدْ
فَرَضْتُمْ لَهُنَّ فَرِيْضَةً فَنِصْفُ مَا فَرَضْتُمْ اِلَّآ
اَنْ يَّعْفُوْنَ اَوْ يَعْفُوَا الَّذِىْ بِيَدِهٖ عُقْدَةُ
النِّكَاحِ ؕ وَاَنْ تَعْفُوْٓا اَقْرَبُ لِلتَّقْوٰى ؕ وَلَا
تَنْسَوُا الْفَضْلَ بَيْنَكُمْ ؕ اِنَّ اللّٰهَ بِمَا تَعْمَلُوْنَ
بَصِيْرٌ﴿237﴾

(237) మీరు తాకక ముందే మీ స్త్రీలకు విడాకులిస్తే, ఒకవేళ అప్పటికే వారి మహర్ నిర్ణయింపబడి ఉన్నట్లయితే అప్పుడు సగం మహర్‌ను చెల్లించవలసి ఉంటుంది. కాని స్త్రీ గనక ఉదార బుద్ధితో వ్యవహరించి (మహర్‌ను క్షమించి విడిచిపెట్టి) నట్లయితే లేక నికాహ్ బంధం తన చేతిలో ఉన్న పురుషుడు ఔదార్యంతో (పూర్తి మహర్) చెల్లించినట్లయితే అదీ అభ్యంతరకరం కాదు. మీరు (పురుషులు) ఉదార స్వభావంతో వ్యవహరిస్తే, అది భయభక్తులకు సన్నిహితమైనది. పరస్పర వ్యవహారాలలో ఔదార్యం చూపటం మరువకండి. మీరు చేసే పనులను అల్లాహ్ చూస్తున్నాడు.

حٰفِظُوْا عَلَى الصَّلَوٰتِ وَالصَّلٰوةِ الْوُسْطٰى ۗ
وَقُوْمُوْا لِلّٰهِ قٰنِتِيْنَ ﴿238﴾

(238) మీరు మీ నమాజులను సంరక్షించుకోండి. ముఖ్యంగా మధ్యమ నమాజును. అల్లాహ్ సన్నిధానంలో విధేయులై నిలబడండి.

فَاِنْ خِفْتُمْ فَرِجَالًا اَوْ رُكْبَانًا ۚ فَاِذَآ اَمِنْتُمْ
فَاذْكُرُوا اللّٰهَ كَمَا عَلَّمَكُمْ مَّا لَمْ تَكُوْنُوْا
تَعْلَمُوْنَ ﴿239﴾

(239) పరిస్థితులు ప్రమాదకరంగా ఉంటే, నడుస్తూవున్నా లేక వాహనంపై వున్నా, ఎలా సాధ్యమయితే అలా నమాజు చెయ్యండి. శాంతి భద్రతలు నెలకొన్న తరువాత, అల్లాహ్ మీకు నేర్పిన పద్ధతి ప్రకారం ఆయనను స్మరించండి. ఈ పద్ధతి పూర్వం మీకు తెలియదు.

وَالَّذِيْنَ يُتَوَفَّوْنَ مِنْكُمْ وَيَذَرُوْنَ اَزْوَاجًا ۖۚ
وَّصِيَّةً لِّاَزْوَاجِهِمْ مَّتَاعًا اِلَى الْحَوْلِ غَيْرَ
اِخْرَاجٍ ۚ فَاِنْ خَرَجْنَ فَلَا جُنَاحَ عَلَيْكُمْ فِيْ مَا
فَعَلْنَ فِيْٓ اَنْفُسِهِنَّ مِنْ مَّعْرُوْفٍ ۗ وَاللّٰهُ عَزِيْزٌ
حَكِيْمٌ ﴿240﴾

(240) మీలోని వారెవరైనా మరణించి, వారి భార్యలు సజీవంగా వుంటే, వారు తమ భార్యలకు ఒక సంవత్సరం వరకు భరణపు ఖర్చులు ఇవ్వాలనీ వారిని ఇంటి నుండి బహిష్కరించరాదనీ ఒక వీలునామా వ్రాయాలి. కాని వారు తమంతట తామే వెళ్ళిపోయి, తమ విషయంలో ధర్మసమ్మతంగా ఏమి చేసినా దానికి మీరు బాధ్యులు కారు. అల్లాహ్ సర్వాధికారి, సర్వమూ తెలిసినవాడు.

وَلِلْمُطَلَّقٰتِ مَتَاعٌ ۢ بِالْمَعْرُوْفِ ۗ حَقًّا عَلَى
الْمُتَّقِيْنَ ﴿241﴾

(241) ఇదేవిధంగా విడాకులివ్వబడిన స్త్రీలకు కూడా సముచిత రీతిన ఎంతో కొంత ఇచ్చి సాగనంపాలి. భయభక్తులు కలవారు దీనిని విధిగా పాటించాలి.

كَذٰلِكَ يُبَيِّنُ اللّٰهُ لَكُمْ اٰيٰتِهٖ لَعَلَّكُمْ
تَعْقِلُوْنَ ۧ ﴿242﴾ 31 ع 7 15

(242) ఈ విధంగా అల్లాహ్ తన ఆజ్ఞలను మీకు స్పష్టంగా తెలుపుతాడు. మీరు అర్థం చేసుకుని ప్రవర్తిస్తారని ఆశించబడుతోంది.

శత్రుత్వాన్ని నమాజ్ దూరం చేస్తుంది. లేదా వాటిని అదుపులో ఉంచుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో మనిషి అశాంతికి దూరం అవుతాడు. నమాజ్ అశాంతిని దూరం చేస్తుంది. రసూలుల్లాహ్ ఎప్పుడు వ్యాకులతకు గురయినా బిలాల్‌తో వుజూకు నీళ్ళు తెమ్మని అంటారు. ఇంకా రసూలుల్లాహ్ వుజూచేసి నమాజ్ చేసేవారు. ఆ వెంటనే ఆయన (స) కష్టం కాని, అశాంతి కాని దూరం అయ్యేది. మనశ్శాంతిని పొందేవారు. అందువల్ల మనం నమాజును తప్పనిసరిగా స్థాపించాలి. దీనివల్ల ప్రపంచంలోనూ, పరలోకంలోనూ కష్టాలు దూరమవుతాయి.

اَلَمۡ تَرَ اِلَى الَّذِيۡنَ خَرَجُوۡا مِنۡ دِيَارِهِمۡ وَهُمۡ اُلُوۡفٌ حَذَرَ الۡمَوۡتِ فَقَالَ لَهُمُ اللّٰهُ مُوۡتُوۡا ثُمَّ اَحۡيَاهُمۡ ‌ؕ اِنَّ اللّٰهَ لَذُوۡ فَضۡلٍ عَلَى النَّاسِ وَلٰـكِنَّ اَکۡثَرَ النَّاسِ لَا يَشۡکُرُوۡنَ ﴿243﴾

(243) మరణభీతితో తమ ఇళ్ళూవాకిళ్ళను విడిచివెళ్ళినవారి ఉదంతాన్ని గురించి నీవు తలపోశావా? వారు వేల సంఖ్యలో ఉండేవారు. అల్లాహ్ వారితో “చావండి” అని అన్నాడు. మళ్ళీ ఆయన వారిని బ్రతికించాడు. వాస్తవం ఏమిటంటే, అల్లాహ్ మానవులపట్ల అత్యంత అనుగ్రహం కలవాడు. కాని చాలామంది కృతజ్ఞతలు చూపరు.

وَقَاتِلُوۡا فِىۡ سَبِيۡلِ اللّٰهِ وَاعۡلَمُوۡٓا اَنَّ اللّٰهَ سَمِيۡعٌ عَلِيۡمٌ ﴿244﴾

(244) ముస్లిములారా! అల్లాహ్ మార్గంలో యుద్ధం చెయ్యండి. అల్లాహ్ అన్నీ వింటాడు, ఆయనకు అంతా తెలుసు అని మీరు బాగా తెలుసుకోండి.

مَنۡ ذَا الَّذِىۡ يُقۡرِضُ اللّٰهَ قَرۡضًا حَسَنًا فَيُضٰعِفَهٗ لَهٗۤ اَضۡعَافًا کَثِيۡرَةً ‌ؕ وَاللّٰهُ يَقۡبِضُ وَيَبۡصُۜطُ وَ اِلَيۡهِ تُرۡجَعُوۡنَ ﴿245﴾

(245) అల్లాహ్‌కు మంచి రుణం ఇచ్చేవారు మీలో ఎవరైనా ఉన్నారా? దానిని ఆయన ఎన్నో రెట్లు అధికంచేసి తిరిగి ఇస్తాడు. (ఐశ్వర్యాన్ని) తగ్గించటం, అధికం చెయ్యటం – అంతా అల్లాహ్ చేతులలోనే ఉంది. ఆయన వైపునకే మీరంతా తిరిగి పోవలసివుంది.

اَلَمۡ تَرَ اِلَى الۡمَلَاِ مِنۡۢ بَنِىۡٓ اِسۡرَآءِيۡلَ مِنۡۢ بَعۡدِ مُوۡسٰى‌ۘ اِذۡ قَالُوۡا لِنَبِىٍّ لَّهُمُ ابۡعَثۡ لَنَا مَلِکًا نُّقَاتِلۡ فِىۡ سَبِيۡلِ اللّٰهِ‌ؕ قَالَ هَلۡ عَسَيۡتُمۡ اِنۡ کُتِبَ عَلَيۡکُمُ الۡقِتَالُ اَلَّا تُقَاتِلُوۡا‌ؕ قَالُوۡا وَمَا لَنَآ اَلَّا نُقَاتِلَ فِىۡ سَبِيۡلِ اللّٰهِ وَقَدۡ اُخۡرِجۡنَا مِنۡ دِيَارِنَا وَاَبۡنَآئِنَا ‌ؕ فَلَمَّا کُتِبَ عَلَيۡهِمُ الۡقِتَالُ تَوَلَّوۡا اِلَّا قَلِيۡلًا مِّنۡهُمۡ‌ؕ وَاللّٰهُ عَلِيۡمٌۢ بِالظّٰلِمِيۡنَ ﴿246﴾

(246) మూసా (నిర్యాణం) తరువాత ఇస్రాయీలీయుల నాయకులకు ఎదురైన పరిస్థితులను గురించి నీవు ఆలోచించావా? వారు తమ ప్రవక్తను ఇలా అడిగారు : “మేము అల్లాహ్ మార్గంలో యుద్ధం చెయ్యటానికి నీవు మాకొరకు ఒక రాజును నియమించు.” అప్పుడు ప్రవక్త వారిని ఇలా అడిగాడు : “తీరా మిమ్మల్ని యుద్ధం చెయ్యండి అని ఆదేశిస్తే, అప్పుడు మీరు నిరాకరించరుకదా?” వారు ఇలా అన్నారు : “మేము మా ఇళ్ళనుండి గెంటివేయబడ్డాము. మా పిల్లలు మాకు దూరం చెయ్యబడ్డారు. అలాంటప్పుడు మేము అల్లాహ్ మార్గంలో యుద్ధం చెయ్యకుండా ఉండటమనేది ఎలా సాధ్యం?” కాని, యుద్ధం చేయండి అని ఆజ్ఞాపించినపుడు వారిలో కొందరు తప్ప అందరూ వెన్ను చూపారు. ఈ దుర్మార్గులలో ప్రతి ఒక్కడూ అల్లాహ్‌కు తెలుసు.

(247) వారి ప్రవక్త వారితో ఇలా అన్నాడు : “మీకు ఏలికగా అల్లాహ్ తాలూత్‌ను నియమించాడు.” ఇది విని వారు ఇలా అన్నారు: “మాపై రాజ్యం చేసే హక్కు అతనికెలా సంక్రమిస్తుంది? రాజ్యం చేసే హక్కూ, అర్హతలూ అతనికంటే మాకే ఎక్కువగా ఉన్నాయి. ఎందుకంటే, అతడు శ్రీమంతుడు కాదు.” దానికి సమాధానంగా ప్రవక్త వారితో ఇలా అన్నాడు : “మీకు బదులుగా అల్లాహ్ అతనినే ఎన్నిక చేశాడు. అల్లాహ్ అతనికి బుద్ధిబలాన్నీ, కండబలాన్నీ సమృద్ధిగా ప్రసాదించాడు. తాను కోరిన వారికి తన రాజ్యం ప్రసాదించే అధికారం అల్లాహ్‌కు ఉంది. అల్లాహ్ అంతా వ్యాపించి ఉన్నాడు, సర్వమూ తెలిసినవాడు.”

وَقَالَ لَهُمْ نَبِيُّهُمْ اِنَّ اللّٰهَ قَدْ بَعَثَ لَكُمْ
طَالُوْتَ مَلِكًا ؕ قَالُوْۤا اَنّٰى يَكُوْنُ لَهُ الْمُلْكُ
عَلَيْنَا وَنَحْنُ اَحَقُّ بِالْمُلْكِ مِنْهُ وَلَمْ يُؤْتَ سَعَةً
مِّنَ الْمَالِ ؕ قَالَ اِنَّ اللّٰهَ اصْطَفٰىهُ عَلَيْكُمْ
وَزَادَهٗ بَسْطَةً فِى الْعِلْمِ وَالْجِسْمِ ؕ وَاللّٰهُ يُؤْتِىْ
مُلْكَهٗ مَنْ يَّشَآءُ ؕ وَاللّٰهُ وَاسِعٌ عَلِيْمٌ ﴿247﴾

(248) వారి ప్రవక్త వారితో ఇంకా ఈ విధంగా అన్నాడు : “అల్లాహ్ అతనిని మీపై రాజుగా నియమించాడు. అతని ప్రభుత్వ కాలంలో మీ పెట్టె (ఆర్క్) మీకు తిరిగి లభిస్తుంది. మీ ప్రభువు నుండి మీ కొరకు మనశ్శాంతి సామగ్రి అందులో ఉంది. ఇంకా అందులో మూసా కుటుంబం, హారూను కుటుంబం వదలి వెళ్ళిన పవిత్ర అవశేషాలు ఉన్నాయి. దానిని ప్రస్తుతం దూతలు కాపాడు తున్నారు. మీరు విశ్వసించినవారే అయితే, ఇది నిశ్చయంగా మీకొక మహత్తరమైన చిహ్నం.”

وَقَالَ لَهُمْ نَبِيُّهُمْ اِنَّ اٰيَةَ مُلْكِهٖۤ اَنْ يَّاْتِيَكُمُ
التَّابُوْتُ فِيْهِ سَكِيْنَةٌ مِّنْ رَّبِّكُمْ وَبَقِيَّةٌ
مِّمَّا تَرَكَ اٰلُ مُوْسٰى وَاٰلُ هٰرُوْنَ تَحْمِلُهُ
الْمَلٰٓئِكَةُ ؕ اِنَّ فِىْ ذٰلِكَ لَاٰيَةً لَّكُمْ اِنْ كُنْتُمْ
مُّؤْمِنِيْنَ ﴿248﴾ ع 32 6 16

వెనుకటి ఆయత్‌లలో అల్లాహ్‌తఆలా కుటుంబాన్ని మంచిగా, పటిష్ఠపరచమని బోధించాడు. కుటుంబం సరిగ్గా ఉంటే సమాజం, జాతి సరిగ్గా ఉంటుంది. ఈ ఆయతుల్లో జిహాద్ గురించి ఆజ్ఞాపించబడింది. దీనివల్ల జాతి యొక్క సంస్కృతి విశ్వాసాలు భద్రపరచబడతాయి. ఒక వర్గం సత్యాన్ని సమర్థించనంత వరకు సత్యరక్షణ జరగదు. ఈ విషయంలో అల్లాహ్‌తఆలా గతించిన ముస్లిం జాతుల గురించి ప్రస్తావించాడు. వాళ్ళు చూడ్డానికి కొంతమందే ఉండేవారు. కాని సత్య సమర్థన కోసం నడుంకట్టి నిలబడిపోయారు. సత్య స్థాపన కోసం మిథ్యావాదులతో జిహాద్ చేసారు. అల్లాహ్ దయవల్ల గెలిచారు. సత్యవంతులు జిహాద్ చేయకపోతే వారు గెలిచేవారు కాదు. మూసా (అ) తరువాత కొంతకాలం వరకు బనీ ఇస్రాయీలు రుజుమార్గాన్ని అవలంబించారు. కాని ఆ తరువాత వారిలో మార్గవిహీనతతో పాటు బలహీనతలు ఉత్పన్నమయ్యాయి. ఈ పతన కాలంలో బనీ ఇస్రాయీల్‌లో ప్రవక్తలే వారి నాయకులుగా ఉండేవారు. వీరే ఆజ్ఞలు, తీర్పులూ ఇచ్చేవారు. బనీ ఇస్రాయీల్ ఇతర పెద్ద పెద్ద రాజుల వల్ల

فَلَمَّا فَصَلَ طَالُوتُ بِالْجُنُودِ ۙ قَالَ إِنَّ اللَّهَ
مُبْتَلِيكُمْ بِنَهَرٍ ۚ فَمَنْ شَرِبَ مِنْهُ فَلَيْسَ
مِنِّي ۚ وَمَنْ لَمْ يَطْعَمْهُ فَإِنَّهُ مِنِّي إِلَّا مَنِ
اغْتَرَفَ غُرْفَةً بِيَدِهِ ۚ فَشَرِبُوا مِنْهُ إِلَّا قَلِيلًا
مِنْهُمْ ۚ فَلَمَّا جَاوَزَهُ هُوَ وَالَّذِينَ آمَنُوا مَعَهُ ۙ
قَالُوا لَا طَاقَةَ لَنَا الْيَوْمَ بِجَالُوتَ وَجُنُودِهِ ۚ
قَالَ الَّذِينَ يَظُنُّونَ أَنَّهُمْ مُلَاقُو اللَّهِ ۙ كَمْ مِنْ
فِئَةٍ قَلِيلَةٍ غَلَبَتْ فِئَةً كَثِيرَةً بِإِذْنِ اللَّهِ ۗ وَاللَّهُ
مَعَ الصَّابِرِينَ ﴿249﴾

(249) తరువాత యుద్ధానికి సైన్యంతో బయలు దేరుతూ తాలూత్ ఇలా ప్రకటించాడు : "ఒక నదీ తీరాన అల్లాహ్ మిమ్మల్ని పరీక్షించబోతున్నాడు. దానిలో నీళ్ళు త్రాగేవాడు నా సహచరుడు కాడు. దాని నీళ్ళతో తన దాహం తీర్చుకోనివాడే నా సహచరుడు. కాని చేతితో ఒక గుక్కెడు త్రాగితే ఫర్వాలేదు." అయితే కొందరు తప్ప అందరూ ఆ నదీజలాన్ని కడుపునిండా త్రాగారు. తాలూత్, అతని సహచరులు ఆ నదిని దాటి ముందుకుపోయినప్పుడు వారు తాలూత్‌తో ఇలా అన్నారు : "జాలూత్‌ను, అతని సైన్యాలను ఎదుర్కొనే శక్తి ఈ రోజు మాలో లేదు." కాని ఒక రోజున అల్లాహ్‌ను కలవటం తప్పదు అని విశ్వసించినవారు ఈ విధంగా ప్రకటించారు : "ఒక చిన్న వర్గం ఒక పెద్ద వర్గాన్ని అల్లాహ్ అనుమతితో జయించటం ఎన్నోసార్లు జరిగింది. అల్లాహ్ సహచర్యం, స్థైర్యం కలవారికే లభిస్తుంది."

وَلَمَّا بَرَزُوا لِجَالُوتَ وَجُنُودِهِ قَالُوا رَبَّنَا أَفْرِغْ
عَلَيْنَا صَبْرًا وَثَبِّتْ أَقْدَامَنَا وَانْصُرْنَا عَلَى
الْقَوْمِ الْكَافِرِينَ ۗ ﴿250﴾

(250) జాలూత్‌తో, అతని సైన్యంతో పోరాడటానికి బయలుదేరుతూ వారు ఇలా ప్రార్థించారు : "మా ప్రభూ! మాకు ధైర్యస్థైర్యాలు ప్రసాదించు. మా కాళ్ళకు నిలకడను చేకూర్చు. అవిశ్వాసులపై మాకు విజయం అనుగ్రహించు."

స్పందించి తమ ప్రవక్త సమూయిల్‌ని తమ కోసం ఒక రాజును నియమించమని, అతని నాయకత్వంలో తాము జిహాద్ చేస్తామని కోరారు. మొదట జాలూత్ గ్రాండేల్ బలవంతునిగా, శక్తిమంతునిగా, సైన్యాధిపతిగా, ఉక్కు మనిషిలా ఉండేవాడు. బాహాటంగా సవాలు చేసేవాడు. ఎవరికీ అతనితో పోటీపడే ధైర్యం ఉండేది కాదు. దావూద్ (అ) గురిచూసి రాయి విసిరారు. అది అతని తలను చీల్చుతూ వెనుక భాగం వరకూ దూసుకువెళ్ళింది. దావూద్ (అ) కూడా అప్పుడు ప్రవక్తా, రాజు కాదు. అతను తాలూత్ సైన్యంలో ఒక సామాన్య సైనికునిగా చేరారు. అతని ద్వారా అల్లాహ్‌తఆలా జాలూత్‌ని అంతం చేసాడు. ఇంకా కొద్దిమంది గల విశ్వాసుల సమూహము ద్వారా అధిక సంఖ్యగల సమూహాన్ని ఓటమి పాలు చేసాడు.

ఆ తరువాత అల్లాహ్‌తఆలా దావూద్ (అ) ను రాజుగా, ప్రవక్తగా చేసాడు. "హిక్మత్" అనే పదానికి కొందరు ప్రవక్త పదవి అని, మరికొందరు పారిశ్రామిక వృత్తి అని, మరికొందరు రణతంత్రమని అభిప్రాయపడ్డారు. ఎందుకంటే యుద్ధ సమయంలో అదే కీలక పాత్ర వహించింది.

فَهَزَمُوْهُمْ بِاِذْنِ اللّٰهِ ۙ وَقَتَلَ دَاوٗدُ جَالُوْتَ
وَاٰتٰىهُ اللّٰهُ الْمُلْكَ وَالْحِكْمَةَ وَعَلَّمَهٗ مِمَّا يَشَآءُ ؕ
وَلَوْلَا دَفْعُ اللّٰهِ النَّاسَ بَعْضَهُمْ بِبَعْضٍ ۙ
لَّفَسَدَتِ الْاَرْضُ وَلٰكِنَّ اللّٰهَ ذُوْ فَضْلٍ عَلَى
الْعٰلَمِيْنَ ﴿251﴾

(251) చివరకు అల్లాహ్ అనుజ్ఞతో వారు అవిశ్వాసులను ఓడించి పారద్రోలారు. దావూద్ జాలూత్‌ను సంహరించాడు. అల్లాహ్ అతనికి రాజ్యాధికారాన్నీ, బుద్ధికౌశల్యాన్నీ ప్రసాదించాడు. ఇంకా తాను కోరిన విషయాల జ్ఞానాన్ని ఆయన అతనికి ప్రదానం చేశాడు. ఈ విధంగా అల్లాహ్ మానవుల ఒక వర్గాన్ని మరొక వర్గం ద్వారా తొలగించకపోతే, భూలోక వ్యవస్థ ఛిన్నాభిన్నమై ఉండేది. కాని లోకవాసులపై అల్లాహ్ ఎనలేని అనుగ్రహం కలవాడు.

تِلْكَ اٰيٰتُ اللّٰهِ نَتْلُوْهَا عَلَيْكَ بِالْحَقِّ ؕ وَاِنَّكَ
لَمِنَ الْمُرْسَلِيْنَ ﴿252﴾

(252) ఇవన్నీ అల్లాహ్ వాక్యాలు. వాటిని మేము యథాతథంగా నీకు వినిపిస్తున్నాము. ఓ ముహమ్మద్! నిశ్చయంగా నీవు ఒక సందేశహరుడవు.

## చట్టం

చట్టం దుష్టులను, హింసించేవారిని అంతం చేయడానికి ఉపయోగించే ఆయుధం. అల్లాహ్‌తఆలా అత్యాచారాన్ని సహించడు. అల్లాహ్‌తఆలా మానవులపై దయాగుణం కలవాడు. అందువల్ల హింసకు, అత్యాచారానికి గురయిన వారిని, బలహీనుల సహాయం కొరకు ధర్మమూర్తుల్ని ప్రభవింపజేస్తాడు. వీరు అత్యాచారులకు ఎదురుగా నిలబడి వారితో పోరాడి వారిని అంతం చేస్తారు. లేదా అల్లాహ్‌తఆలా తన వద్ద నుండి ఏదైనా శిక్షకు గురిచేసి వారిని అంతం చేస్తాడు. ఉదాహరణకు ఆద్ జాతిపై తీవ్రమైన గాలుల శిక్ష వచ్చింది. గాలుల ద్వారా వారిని నాశనం చేసాడు. ఇంకా ఫిరౌన్ జాతిని సముద్రంలో ముంచివేసాడు.

జాలూత్ వంటి దుర్మార్గుణ్ణి దావూద్ (అ) ద్వారా అంతం చేసాడు. మరియు అబూజహల్, అబూలహబ్‌లను రసూలుల్లాహ్ ద్వారా తుదముట్టించాడు. అల్లాహ్‌తఆలా అల్లకల్లోలాన్ని, పీడనను, అరాచకాన్ని సహించడు.

తప్పకుండా అల్లాహ్‌తఆలా బలహీనులైన ముస్లిములకు సహాయం చేస్తాడు ఇన్షాఅల్లాహ్.

تِلْكَ الرُّسُلُ فَضَّلْنَا بَعْضَهُمْ عَلٰى بَعْضٍ ۘ
مِنْهُمْ مَّنْ كَلَّمَ اللّٰهُ وَرَفَعَ بَعْضَهُمْ دَرَجٰتٍ ؕ
وَاٰتَيْنَا عِيْسَى ابْنَ مَرْيَمَ الْبَيِّنٰتِ وَاَيَّدْنٰهُ
بِرُوْحِ الْقُدُسِ ؕ وَلَوْ شَآءَ اللّٰهُ مَا اقْتَتَلَ الَّذِيْنَ
مِنْ بَعْدِهِمْ مِّنْ بَعْدِ مَا جَآءَتْهُمُ الْبَيِّنٰتُ
وَلٰكِنِ اخْتَلَفُوْا فَمِنْهُمْ مَّنْ اٰمَنَ وَمِنْهُمْ مَّنْ
كَفَرَ ؕ وَلَوْ شَآءَ اللّٰهُ مَا اقْتَتَلُوْا ۗ وَلٰكِنَّ اللّٰهَ
يَفْعَلُ مَا يُرِيْدُ ﴿253﴾ 33 ع 5 1

(253) మేము ఈ ప్రవక్తలలో కొందరికి, మరికొందరిపై ఆధిక్యతను ఇచ్చాము. వారిలో కొందరితో అల్లాహ్ సంభాషించాడు. మరికొందరి స్థాయి ఉన్నతం చేయబడింది. ఇంకా మేము మర్యమ్ కుమారుడు ఈసా (అ)కు అద్భుతాలను ఇచ్చాము. మరియు పవిత్రాత్మ (జిబ్రీల్) ద్వారా ఆయనకు సహాయం చేశాము. అల్లాహ్ తలచుకున్నట్లయితే ఆ ప్రవక్తల తర్వాత స్పష్టమయిన ఆదేశాలు అందిన ప్రజలు పరస్పరం కలహించుకునేవారు కాదు. కాని వారు విభేదాలలో పడిపోయారు. ఆ ప్రజలలో కొందరు విశ్వసించారు, మరికొందరు కుఫ్ర్ (తిరస్కారం) మార్గాన్ని అవలంబించారు. అల్లాహ్ కోరినట్లయితే వారు తగవులు జగడాలు పెట్టుకునే వారు కాదు. కాని అల్లాహ్ తాను కోరినది చేస్తాడు.

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْۤا اَنْفِقُوْا مِمَّا رَزَقْنٰكُمْ مِّنْ
قَبْلِ اَنْ يَّاْتِىَ يَوْمٌ لَّا بَيْعٌ فِيْهِ وَلَا خُلَّةٌ وَّلَا
شَفَاعَةٌ ؕ وَالْكٰفِرُوْنَ هُمُ الظّٰلِمُوْنَ ﴿254﴾

(254) విశ్వాసులారా! మేము మీకు ఇచ్చిన ఉపాధిలో నుండి కొనుగోలు, అమ్మకం జరగని, ఎటువంటి స్నేహమూ ఉపయోగపడని, ఎటువంటి సిఫారసూ అంగీకరించబడని ఆ రోజు రాకముందే (అల్లాహ్ మార్గంలో) ఖర్చు చేయండి, ఈ విషయాలను తిరస్కరించేవారే దుర్మార్గులు.

వివరణ : మునుపటి వాక్యాలలో అల్లాహ్ బనీ ఇస్రాయీల్ వారిలో తాలూత్‌కు ఉన్నత స్థానాన్ని, విశిష్ఠతను ప్రసాదించినట్లు చెప్పబడింది. ఇప్పుడు ఈ ఆయత్‌లలో అదేవిధంగా ప్రవక్తలలో కొందరికి, కొందరిపై అల్లాహ్ విశిష్ఠతనిచ్చినట్లు వివరించబడుతోంది. హజ్రత్ మూసా (అ)ను కలీముల్లాహ్ (అల్లాహ్‌తో సంభాషించినవానిగా) చేసినట్లుగానే హజ్రత్ ఈసా (అ)కు అద్భుతాన్ని ఇచ్చాము. ఆయన అల్లాహ్ ఆజ్ఞతో మృతులను బ్రతికించేవారు. ఇంకా మహా ప్రవక్త (స)ను ఇమాముల్ అంబియా (ప్రవక్తల నాయకుడు) మరియు సకల లోకాలకు ప్రవక్తగా చేశాము. ఆయన దైవదౌత్యాన్ని, ప్రవక్త పదవినీ ప్రళయం వరకూ అమలులో ఉంచాము.

దైవప్రవక్త (స) ఇలా సెలవిచ్చారని హజ్రత్ అబూ హురైరా (రజి) ఉల్లేఖించారు : "ఏ ప్రవక్తకూ మరే ప్రవక్తపై విశిష్ఠతను ఇవ్వకండి." (సహీహ్ బుఖారీ – హ.నెం. 6405)

ఆయత్ 254 వివరణ : ఈ పవిత్ర వాక్యంలో అల్లాహ్ బహుచక్కని విషయం తెలిపాడు. విశ్వాసులారా! మేము మీకు సిరిసంపదలను అనుగ్రహించాము. వాటిని నేడు మేలుకోసం వినియోగించండి. గుర్తుంచుకోండి! రేపు

اَللّٰهُ لَاۤ اِلٰهَ اِلَّا هُوَ ۚ اَلۡحَیُّ الۡقَیُّوۡمُ ۚ لَا تَاۡخُذُهٗ
سِنَةٌ وَّلَا نَوۡمٌ ؕ لَهٗ مَا فِی السَّمٰوٰتِ وَمَا فِی
الۡاَرۡضِ ؕ مَنۡ ذَا الَّذِیۡ یَشۡفَعُ عِنۡدَهٗۤ اِلَّا
بِاِذۡنِهٖ ؕ یَعۡلَمُ مَا بَیۡنَ اَیۡدِیۡهِمۡ وَمَا خَلۡفَهُمۡ ۚ
وَلَا یُحِیۡطُوۡنَ بِشَیۡءٍ مِّنۡ عِلۡمِهٖۤ اِلَّا بِمَا شَآءَ ۚ
وَسِعَ کُرۡسِیُّهُ السَّمٰوٰتِ وَالۡاَرۡضَ ۚ وَلَا یَـُٔوۡدُهٗ
حِفۡظُهُمَا ۚ وَهُوَ الۡعَلِیُّ الۡعَظِیۡمُ ﴿255﴾

(255) అల్లాహ్ – ఆయన తప్ప ఆరాధనకు అర్హుడు ఎవరూ లేరు. ఆయన నిత్య సజీవుడు. అందరినీ ఆదుకునేవాడు, ఆయనకు కునుకుపట్టదు. నిద్రా రాదు, భూమ్యాకాశాల్లో ఉన్నదంతా ఆయనదే. ఆయన దర్బారులో ఆయన అనుమతి లేకుండా సిఫారసు చేయగలవాడెవడు? ప్రజల ముందు ఉన్నదంతా ఆయనకు తెలుసు. ప్రజల వెనుక ఉన్నదాన్నీ ఆయన ఎరుగును. ఆయన జ్ఞానములోని ఏ విషయమూ వారి గ్రహణ పరిధిలోనికి రాదు. కాని ఆయన కోరినంత మేరకే. ఆయన పీఠం భూమ్యాకాశాలను ఆవరించి ఉంది, ఆ రెండింటి రక్షణ ఆయనకు అలసట కలిగించదు. ఆయన మహోన్నతుడు, ఘనత కలవాడు.

لَاۤ اِکۡرَاهَ فِی الدِّیۡنِ ۟ۙ قَدۡ تَّبَیَّنَ الرُّشۡدُ مِنَ
الۡغَیِّ ۚ فَمَنۡ یَّکۡفُرۡ بِالطَّاغُوۡتِ وَیُؤۡمِنۡۢ بِاللّٰهِ فَقَدِ
اسۡتَمۡسَکَ بِالۡعُرۡوَةِ الۡوُثۡقٰی ٭ لَا انۡفِصَامَ لَهَا ؕ
وَاللّٰهُ سَمِیۡعٌ عَلِیۡمٌ ﴿256﴾

(256) ధర్మం విషయంలో ఎటువంటి బలాత్కారం లేదు. సన్మార్గం అపమార్గం నుండి ప్రస్ఫుటమయ్యింది. ఇక తాగూత్‌ను తిరస్కరించి అల్లాహ్‌ను విశ్వసించిన వ్యక్తి వాస్తవానికి ఒక దృఢమయిన, ఎన్నటికీ తెగిపోని కడియాన్ని పూర్తి శక్తితో పట్టుకున్నట్లే. ఆయన అన్నీ వినేవాడు, అంతా ఎరిగినవాడు.

اَللّٰهُ وَلِیُّ الَّذِیۡنَ اٰمَنُوۡا ۙ یُخۡرِجُهُمۡ مِّنَ الظُّلُمٰتِ
اِلَی النُّوۡرِ ؕ۬ وَالَّذِیۡنَ کَفَرُوۡۤا اَوۡلِیٰٓـُٔهُمُ
الطَّاغُوۡتُ ۙ یُخۡرِجُوۡنَهُمۡ مِّنَ النُّوۡرِ اِلَی
الظُّلُمٰتِ ؕ اُولٰٓئِکَ اَصۡحٰبُ النَّارِ ۚ هُمۡ فِیۡهَا
خٰلِدُوۡنَ ﴿257﴾ ع 34 4 2

(257) అల్లాహ్ విశ్వసించిన వారికి సంరక్షకుడు. ఆయన వారికి (కుఫ్ర్, షిర్క్‌ల) అంధకారంలో నుండి వెలికితీసి (ఇస్లాం) వెలుగు వైపు తీసుకువస్తాడు. ఇంకా కుఫ్ర్‌ను అవలంబించిన వారి మిత్రులు తాగూత్‌లు (హద్దు మీరినవారు). వారు వారిని వెలుగు నుండి అంధకారంలోనికి తీసుకుపోతారు. ఇటువంటి వారే నరకవాసులు. అందులో వారు శాశ్వతంగా ఉంటారు.

ప్రళయదినం రానున్నది. ఆ రోజు మీరు ఏ పుణ్యకార్యాన్నీ ఖరీదు చేయలేరు. మీ మిత్రుడు ఎవడూ మీకు సహాయపడలేడు. దైవాజ్ఞ లేకుండా ఎవరూ మీకు అనుకూలంగా సిఫారసు చేయలేడు. కనుక ఆనాటి కోసం సత్కార్యాలు ప్రోగు చేసుకోవడానికి ఈనాడు అవకాశం ఉంది.

https://teluguislam.net/quran/

255 - 257 వివరణ : మునుపటి వాక్యాలలో, అల్లాహ్ కొందరు ప్రవక్తలకు మరికొందరిపై శ్రేష్ఠత ఇచ్చాడన్న ప్రస్తావన ఉంది. ఇప్పుడు హజ్రత్ మూసా (అ) హజ్రత్ ఈసా (అ) మరియు హజ్రత్ ముహమ్మద్ (స) ఇంక ఎందరో ప్రవక్తలు ఉన్నప్పటికీ వారి ధర్మం మాత్రం ఒక్కటే. అదే ఇస్లాం. వారి సందేశమూ ఒక్కటే. తౌహీద్ (దేవుని ఏకత్వ) సందేశం. కాని తరువాతి వారు ధర్మం పేరుతో యుద్ధాలు చేశారు. ఒకరినొకరు చంపుకున్నారు. ఇది తప్పుడు విధానం అని ఇక్కడ ప్రస్తావించబడింది.

## ఆయతుల్ కుర్సీ ఘనత :

దైవప్రవక్త (స) సెలవిచ్చారని అబూ అమామ (రజి) ఉల్లేఖించారు : "ప్రతి ఫర్జ్ నమాజ్ తర్వాత ఆయతుల్ కుర్సీ పఠించిన వానిని స్వర్గం నుండి నిరోధించే వస్తువు ఏదీ లేదు. మరణం తప్ప." (సుననె నసాయి - హ.నెం. 9928 అల్బానీ గారు దీనిని ప్రామాణిక హదీసుగా పేర్కొన్నారు).

దైవప్రవక్త (స) ఇలా సెలవిచ్చారని హజ్రత్ ఉబై బిన్ కాబ్ (రజి) ఉల్లేఖించారు : "ఆయతుల్ కుర్సీ, దివ్య ఖుర్‌ఆన్‌లోని అత్యంత ఘనమైన ఆయత్." (మస్నద్ అహ్మద్ - హ.నెం. 13309)

దైవప్రవక్త (స) సెలవిచ్చారని హజ్రత్ అనస్ బిన్ మాలిక్ (రజి) ఉల్లేఖించారు : "ఆయతుల్ కుర్సీ నాలుగోవంతు ఖుర్‌ఆన్." (మస్నద్ అహ్మద్)

దైవప్రవక్త (స) సెలవిచ్చారని, హజ్రత్ అబూజర్ (రజి) ఉల్లేఖించారు : "ఆయనపై అవతరించిన గొప్ప ఆయత్, ఆయతుల్ కుర్సీ" (అహ్మద్, నసాయి) ఇంకా ఇమామ్ అహ్మద్, అబూదావూద్, తిర్మిజీ మరియు ఇబ్నె మాజా (రజి), అల్లాహ్ యొక్క ఘనమైన నామం ఈ రెండు ఆయతులలో ఉన్నదని ఉల్లేఖించారు - అల్లాహు లా యిలాహ ఇల్లా హువల్ హయ్యుల్ ఖయ్యూమ్ - అలిఫ్ లామ్ మీమ్, అల్లాహు లాయిలాహ ఇల్లాహువల్ హయ్యుల్ ఖయ్యూమ్.

హజ్రత్ అబూ హురైరా (రజి) ఉల్లేఖించారు, "దైవప్రవక్త (స) నన్ను జకాతె రమజాన్ (సద్‌ఖా, ఫిత్ర్)కు కాపలాగా నియమించారు. అప్పుడు నా దగ్గరకు ఒకడు వచ్చాడు. వాడు రాగానే ధాన్యం నుండి గుప్పిళ్ళతో తీసుకోవడం ప్రారంభించాడు. నేను వాడిని పట్టుకున్నాను. నిన్ను దైవప్రవక్త (స) దగ్గరకు తీసుకుపోతాను (విడిచిపెట్టను) అని చెప్పగా వాడు ఇలా అన్నాడు, 'అబూ హురైరా ! నీవు నిద్రించడానికి ప్రక్క మీద వాలినప్పుడు ఆయతుల్ కుర్సీ పఠించు. ఉదయం అయ్యే వరకు అల్లాహ్ తరఫున ఒక కావలిగా ఉండే దూత నియమించబడతాడు. అతడు నిన్ను రక్షిస్తాడు, ఉదయం అయ్యేవరకూ షైతాన్ నీ దరిదాపులకు రాడు." ఈ విషయం దైవప్రవక్త (స)కు అబూ హురైరా (రజి) విన్నవించారు. ఆయన (స) పలికారు : "వాడు అబద్ధాలకోరే అయినప్పటికీ అతడు చెప్పిన విషయం నిజమే, వాడు షైతాన్." (సహీ బుఖారీ, కితాబ్ ఫజాయిలె ఖుర్‌ఆన్ - హ.నెం. 4634).

**షఫాఅత్ (సిఫారసు)**

దైవప్రవక్త (స) సెలవిచ్చారు, "నేను అర్ష్ (దైవపీఠం) క్రిందకు వస్తాను. సజ్‌దాలో పడిపోతాను. అల్లాహ్ నన్ను అదే స్థితిలో వదలిపెడతాడు. తర్వాత నాతో అంటాడు, 'లే, చెప్పు, వినడం జరుగుతుంది. సిఫారసు చెయ్యి, అంగీకరించబడుతుంది" అంటాడు (బుఖారీ, ముస్లిమ్).

**షఫాఅత్ ఏకేశ్వరోపాసకులకే**

"మీ షఫాఅత్ ప్రాప్తించగల అదృష్టశాలి ఎవరు?" అని హజ్రత్ అబూ హురైరా (రజి) దైవప్రవక్త (స) ను

అడిగారు. ఆయన (స) బదులిచ్చారు, "లా యిలాహ ఇల్లల్లాహ్ (అల్లాహ్ తప్ప ఆరాధ్యుడు ఎవరూ లేరు) అని పూర్తి చిత్తశుద్ధితో పలికినవాడు." (బుఖారీ-హ.నెం. 97)

**ఆయతుల్ కుర్సీ వివరణ**

ఆయతుల్ కుర్సీలో దైవాన్ని గుర్తించడం నేర్పబడింది. అల్లాహ్ అంటే శాశ్వతంగా సజీవుడు, నిత్యం సజీవంగా ఉంటాడు. అల్లాహ్ తప్ప ఇతరులలో ఆ లక్షణం లేదు. ఇతరులు దైవం కారు గనక, కాబట్టి అటువంటి వారిని ఆరాధించడం తప్పు. ఈసా (అ) జన్మించి రెండువేల సంవత్సరాలు అయింది. అంతకు పూర్వం ఆయన బ్రతికి ఉండలేదు. అదేవిధంగా ఔలియా అల్లాహ్ కొన్ని వందల ఏళ్ళ క్రితం జన్మించారు. అంతకు పూర్వం వారు బ్రతికి ఉండలేదు. ఇపుడు వారు గతించిపోయారు. కనుక వారి సమాధులకు సజ్దా చేయడం, వాటికి ప్రదక్షిణలు చేయడం, వారిని సహాయం కొరకు వేడుకోవడం కూడదు. అదేవిధంగా అల్లాహ్‌లోని సుగుణం, ఆయన అలసిపోడు, వాస్తవానికి సకల సృష్టినీ ఆయన నడిపిస్తున్నాడు. అదేవిధంగా అల్లాహ్‌లోని సుగుణం ఆయన ఆదినుండి ఉన్నప్పటికీ నిద్రించడు. ప్రవక్తలు, వలీలకు అందరకూ మరణం ఉంది, ప్రవక్తలు, ఔలియాలు అలసిపోయేవారు. కాబట్టి వీరంతా మానవులే కాని దైవాలు కారు.

ఆయతుల్ కుర్సీ ఘనమైన నామం, అంటే అవసరంలో ఉన్నవాడు, కష్టాలలో ఉన్నవాడు ఆయతుల్ కుర్సీ పఠించి దుఆ చేస్తే, అతడి దుఆ తప్పక స్వీకరించబడుతుంది. అతడి కష్టం తప్పక దూరం అవుతుంది. ఈ విషయం హదీసులో వచ్చింది. ఇదేవిధంగా ఆలి ఇమ్రాన్ సూరా రెండవ వాక్యంలో "అల్లాహు లా యిలాహ ఇల్లాహువల్ హయ్యుల్ ఖయ్యూమ్" అని ఉంది. ఇదేవిధంగా తాహా సూరా (ఆయత్ నెం. 111)లో "వ అనతిల్ వుజుహులిల్ హయ్యిల్ ఖయ్యూమ్ వఖద్‌ఖాబ మన్ హమల జుల్మా." (సహీహ్ ఇబ్ను మాజా - హ.నెం. 3846)

ఆయత్ నెం. 256 : ఈ ఆయత్ అవతరణా కాలం గురించి ఇలా ఉంది : అన్సారులకు చెందిన కొందరు యువకులు యూదులుగాను, క్రైస్తవులుగాను అయిపోయారు. ఈ అన్సారులు ముస్లింలుగా మారినప్పుడు, యూదులుగాను క్రైస్తవులుగాను మారిన తమ యువకుల్ని బలవంతంగా ముస్లింలుగా చేయాలనుకున్నప్పుడు ఈ ఆయత్ అవతరించింది : "ముస్లింలారా! బలవంతంగా ఎవరినీ ఇస్లాంలో చేర్చకండి. చివరికి మీ సంతానాన్ని కూడా." (తఫ్సీర్ అహ్సనుల్ బయాన్)

**ఆలోచించవలసిన విషయం**

ఇస్లాం శత్రువులు, ఇస్లాం కరవాలం ద్వారా వ్యాప్తి చెందిందని ప్రచారం చేశారు. ఇది శుద్ధ అబద్ధం. ఇస్లాం రుజువుల ఆధారంగా, వాస్తవాల ఆధారంగా వ్యాప్తి చెందింది. ముసల్మానుల నైతికత, నడవడికల ద్వారా వ్యాప్తి చెందింది. ఎవ్వరినీ బలవంతంగా ముస్లింగా మార్చకండి అని దివ్య ఖుర్ఆన్‌లో ఆదేశించబడింది. బలవంతంగా గనక ఇస్లాంలోకి మార్చడం జరిగివుంటే ఈనాడు భారత దేశంలో పరిస్థితి మరోవిధంగా ఉండేదేమో! భారత దేశంలో ముస్లింలు వెయ్యి సంవత్సరాలు పరిపాలించారు. కాని బలవంతంగా హిందువు, ముస్లింగా మార్చబడలేదు.

ఇస్లాంలో జిహాద్ అనేది కల్లోలాన్ని అణచడాని కోసం ఉంది కాని ప్రజలను బలవంతంగా ఇస్లాంలో చేర్చడం కోసం కాదు.

اَلَمۡ تَرَ اِلَى الَّذِىۡ حَآجَّ اِبۡرٰهٖمَ فِىۡ رَبِّهٖۤ اَنۡ اٰتٰهُ
اللّٰهُ الۡمُلۡكَۘ اِذۡ قَالَ اِبۡرٰهٖمُ رَبِّىَ الَّذِىۡ يُحۡىٖ
وَيُمِيۡتُۙ قَالَ اَنَا اُحۡىٖ وَاُمِيۡتُؕ قَالَ اِبۡرٰهٖمُ
فَاِنَّ اللّٰهَ يَاۡتِىۡ بِالشَّمۡسِ مِنَ الۡمَشۡرِقِ فَاۡتِ بِهَا
مِنَ الۡمَغۡرِبِ فَبُهِتَ الَّذِىۡ كَفَرَؕ وَاللّٰهُ لَا
يَهۡدِى الۡقَوۡمَ الظّٰلِمِيۡنَۚ ﴿258﴾

(258) (ఓ ప్రవక్తా!) అల్లాహ్ అతడికి అధికారం ఇచ్చాడని ఇబ్రాహీం (అ) తో అతని ప్రభువు విషయంలో జగడం పెట్టుకున్న వారి విషయం గురించి ఆలోచించలేదా? ఇబ్రాహీం (అ) "జీవన్మరణాలను ఇచ్చేవాడే నా ప్రభువు" అని అన్నప్పుడు వాడు, "నేను కూడా ప్రాణాలు పోయగలను మరియు ప్రాణాలు తీయగలను" అన్నాడు. తిరిగి ఇబ్రాహీం (అ) అన్నాడు, "అల్లాహ్ సూర్యుడ్ని తూర్పు నుండి ఉదయింపజేస్తాడు. ఏదీ నువ్వు పడమటి నుండి ఉదయింపచెయ్యి చూద్దాం." ఇక ఆ తిరస్కారి గ్రుడ్లప్పగించసాగాడు. అల్లాహ్ దుష్టులకు సన్మార్గం చూపడు.

اَوۡ كَالَّذِىۡ مَرَّ عَلٰى قَرۡيَةٍ وَّهِىَ خَاوِيَةٌ عَلٰى
عُرُوۡشِهَاۚ قَالَ اَنّٰى يُحۡىٖ هٰذِهِ اللّٰهُ بَعۡدَ مَوۡتِهَاۚ
فَاَمَاتَهُ اللّٰهُ مِائَةَ عَامٍ ثُمَّ بَعَثَهٗؕ قَالَ كَمۡ
لَبِثۡتَؕ قَالَ لَبِثۡتُ يَوۡمًا اَوۡ بَعۡضَ يَوۡمٍؕ قَالَ
بَلۡ لَّبِثۡتَ مِائَةَ عَامٍ فَانۡظُرۡ اِلٰى طَعَامِكَ
وَشَرَابِكَ لَمۡ يَتَسَنَّهۡۚ وَانۡظُرۡ اِلٰى حِمَارِكَ
وَلِنَجۡعَلَكَ اٰيَةً لِّلنَّاسِ وَانۡظُرۡ اِلَى الۡعِظَامِ
كَيۡفَ نُنۡشِزُهَا ثُمَّ نَكۡسُوۡهَا لَحۡمًاؕ فَلَمَّا
تَبَيَّنَ لَهٗ ۙ قَالَ اَعۡلَمُ اَنَّ اللّٰهَ عَلٰى كُلِّ شَىۡءٍ
قَدِيۡرٌ ﴿259﴾

(259) లేక ఆ వ్యక్తి పరిస్థితి – అతడు ఒక నగరం మీదుగా ప్రయాణించాడు. ఆ నగరం పైకప్పులతో పాటు కూలిపోయింది. దీని మరణం తర్వాత అల్లాహ్ తిరిగి ఎలా బ్రతికిస్తాడు? అనసాగాడు. అప్పుడు అల్లాహ్ అతడ్ని వంద ఏళ్ళ వరకూ మృతుడిగా చేశాడు. తిరిగి అతడ్ని లేపాడు. అతడ్ని 'నీవు ఎంత వ్యవధి వరకూ ఈ స్థితిలో ఉన్నావు?' అని అడగ్గా ఒక రోజు లేక ఒక రోజులోని కొంత భాగం ఉన్నానని చెప్పాడు. "నీవు వంద ఏళ్ళు ఈ స్థితిలో ఉన్నావు. సరే నీ ఆహార పదార్థాలను చూడు. ఇవి ఇంతవరకు పాచిపోలేదు. నీ గాడిదను కూడా చూడు. (దాని ఎముకలు సయితం కృశించిపోయాయి) ఇదంతా మేమెందుకు చేశామంటే ప్రజల కోసం నిన్ను ఒక నిదర్శనంగా చేయాలని. ఇక నీ గాడిద ఎముకల్ని చూడు. వాటిని మేము జోడించి లేపుతాము. దానిపై మాంసాన్ని ఏర్పాటు చేస్తాము" అని అన్నాడు అల్లాహ్. అతడికి ఈ విషయాలు స్పష్టమయిన తర్వాత చెప్పసాగాడు, "అల్లాహ్ ప్రతిదానిపై అధికారం కలిగి ఉన్నాడని నాకు బాగా తెలిసింది."

وَاِذۡ قَالَ اِبۡرٰهٖمُ رَبِّ اَرِنِىۡ كَيۡفَ تُحۡىِ الۡمَوۡتٰى ؕ
قَالَ اَوَلَمۡ تُؤۡمِنۡ ؕ قَالَ بَلٰى وَلٰـكِنۡ لِّيَطۡمَٮِٕنَّ
قَلۡبِىۡ ؕ قَالَ فَخُذۡ اَرۡبَعَةً مِّنَ الطَّيۡرِ فَصُرۡهُنَّ
اِلَيۡكَ ثُمَّ اجۡعَلۡ عَلٰى كُلِّ جَبَلٍ مِّنۡهُنَّ جُزۡءًا ثُمَّ
ادۡعُهُنَّ يَاۡتِيۡنَكَ سَعۡيًا ؕ وَاعۡلَمۡ اَنَّ اللّٰهَ عَزِيۡزٌ
حَكِيۡمٌ ﴿260﴾ ع 35 3 3

(260) మరియు ఇబ్రాహీం తన ప్రభువుతో, "నా ప్రభూ! నీవు మృతులను ఎలా బ్రతికిస్తావో నాకు చూపు" అన్నాడు. అల్లాహ్ అడిగాడు, "నీకు నమ్మకం లేదా?" ఇబ్రాహీం జవాబిచ్చాడు : "ఎందుకు లేదు, ఉంది కాని నా మనసు సంతృప్తి కోసం." అల్లాహ్ సెలవిచ్చాడు, "నాలుగు పక్షుల్ని తీసుకో. వాటిని ముక్కలు ముక్కలు చేసి వాటిలోని ఒక్కో ముక్కను ఒక్కో కొండపై ఉంచు. తర్వాత వాటిని పిలువు. అవి నీ దగ్గరకు పరుగెత్తుకు వస్తాయి. అల్లాహ్ ప్రతి దానిపై ఆధిక్యత గలవాడు, ప్రజ్ఞాశాలి అని తెలుసుకో."

**మార్గదర్శకత్వానికి మూలసూత్రం :**

వివరణ : ప్రపంచంలో వివిధ రకాల జనులు ఉన్నారు. వారిలో కొందరు సత్యప్రియులు, కొందరు ప్రాపంచిక వ్యామోహం కలవారు, తాత ముత్తాతల ఆచారాలను పట్టుకు వ్రేలాడేవారు, మనోకాంక్షల దాసులు ఉన్నారు. సత్యప్రియులయిన వారు రుజువు, ఆధారాలతో ఒక విషయం నిరూపించబడితే వారు వెంటనే దానిని అంగీకరిస్తారు – దాహంతో అలమటించేవాని ఎదుట నీరు ఉంచితే వెంటనే అతడు నీటిని తీసుకున్నట్లుగా. ఎందుకంటే అతడు నీటి కోసం వెతుకుతున్నాడు కనుక. ఇదేవిధంగా సత్యాన్వేషణలో ఉన్న సత్యప్రియుడైన వ్యక్తి సత్యం ఎదుటికి రాగానే వెంటనే దాన్ని అంగీకరించాడు. ఇంకా సత్యాన్ని తిరస్కరించేవాడు సత్యాన్ని ద్వేషించేవాడు తప్పక సత్యాన్ని తిరస్కరిస్తాడు. అల్లాహ్ ఇటువంటి వారికి మార్గం చూపడు. నమ్రూద్ రాజు విషయమూ అంతే. నమ్రూద్ రాజు తానే దేవుడిగా ప్రకటించుకున్నాడు. ఇబ్రాహీం అన్నాడు, "నా ప్రభువు సూర్యుణ్ని తూర్పు నుండి ఉదయింపజేస్తాడు. నీవు కూడ దైవానివే అయితే సూర్యుణ్ని పడమటి నుండి ఉదయింపజెయ్యి. నిండు దర్బారులో నమ్రూద్ నిరుత్తరుడయ్యాడు. అతడు జవాబివ్వలేకపోయాడు. అంటే అతడు దైవం కాదనడానికి అదే రుజువు. అతడు ఒక మానవుడు మాత్రమే. అయితే నమ్రూద్ సత్యప్రియుడు కాదు. సత్యం అతని ఎదుట స్పష్టమయిపోయినప్పటికీ వాడు అంగీకరించలేదు. తానే దైవాన్నని ప్రకటించుకోసాగాడు. సత్యాన్ని స్పష్టం చేసిన వానిని అగ్నిలో పడవేయమని ఆజ్ఞాపించాడు.

**రెండవ మూడవ ఉదాహరణలు సత్యప్రియులకు సంబంధించినవి :**

ఒక విషయాన్ని గ్రహించడానికి తటపటాయిస్తుండగా, అల్లాహ్ వారికి సత్యాన్ని స్పష్టపరచగా వారు వెంటనే సత్యాన్ని స్వీకరించారు. సంతృప్తి చెందారు. దైవప్రవక్త ఉజైర్ ఒక గ్రామాన్ని చూశారు. అది పూర్తిగా సర్వనాశనం అయిపోయింది. అల్లాహ్ ఈ పట్టణాన్ని తిరిగి శోభాయమానంగా ఎలా చేస్తాడు? తిరిగి ప్రజల రాకపోకల్ని ఎలా పునరుద్ధరిస్తాడు? తిరిగి ఎలా జన బాహుళ్యాన్ని నివసింపజేస్తాడు? అని ఆయన ఆలోచించారు. అల్లాహ్ ఆయనకు మరణాన్నిచ్చాడు. వంద ఏళ్ళ తరువాత తిరిగి ఆయన్ని బ్రతికించాడు. 'నీవు ఎన్ని సంవత్సరాల వరకు ఈ స్థితిలో పడి వున్నావు?' అని అడిగాడు. "ఒక దినం లేక ఒక దినంలోని కొంత భాగం" అని ఆయన జవాబిచ్చాడు. అల్లాహ్ అన్నాడు, "నీవు వంద ఏళ్ళ వరకు మరణించి పడి వున్నావు. అందుకు రుజువుగా నీ గాడిదను చూడు. అది చచ్చి,

కుళ్ళి ఎముకలు మాత్రమే మిగిలిన అస్థిపంజరం, ఇంకా నీ భోజనం వైపు చూడు అది తాజాగానే ఉంది. పాడైపోలేదు.” తిరిగి అల్లాహ్ అన్నాడు : ‘నీవు ఆ గాడిద ఎముకల వైపు చూడు. ఆ ఎముకల గూడు నిలబడింది. తిరిగి దానిపై మాంసం అమరింది. చర్మం పెరిగి వెంట్రుకలు మొలిచాయి. గాడిద బ్రతికింది. ఉజైర్ తన కళ్ళారా ఇదంతా చూసి పలికాడు. “ఓ ప్రభూ! నీవు ప్రతి పనిని చేయగల శక్తి, మహత్తు కలవాడవని అంగీకరిస్తున్నాను. శిథిలమయిన ఈ గ్రామాన్ని మరొకసారి శోభాయమానం చేయగలవాడవు నీవే.”

మూడవ ఉదాహరణ, ఇబ్రాహీం (అ) కు సంబంధించినది. ఆయన అల్లాహ్‌తో, “ప్రభూ! నీవు మృతుల్ని తిరిగి ఎలా బ్రతికిస్తావో నాకు చూపు” అని కోరాడు. “నాలుగు వేర్వేరు రకాల పక్షుల్ని తీసుకో, వాటిని ముక్కలు ముక్కలుగా చెయ్యి. ఆ ముక్కల్ని వేర్వేరు కొండలపై ఉంచి, వాటిని పిలువు. అవి తిరిగి నీ దగ్గరకు ఎగిరి వస్తాయి” అని అల్లాహ్ పలికాడు. ఇలా జరగడాన్ని ప్రత్యక్షంగా చూసి ఇబ్రాహీం (అ) “ఓ అల్లాహ్! నీవు అత్యంత ప్రజ్ఞాశాలివి” అన్నాడు.

ఈనాడు ప్రపంచంలో ప్రతి ఒక్కరి ఎదుటకు సత్యం వస్తోంది. సత్యప్రియులయిన వారు సత్యాన్ని స్వీకరిస్తున్నారు. సత్యాన్ని ఇష్టపడనివారు దానిని తిరస్కరిస్తున్నారు. అల్లాహ్ వేప చెట్టుకు చేదునిచ్చాడు. కనుక వేప చెట్టు చేదుగా ఉంటుంది. అలాగే అల్లాహ్ మామిడి చెట్టుకు తియ్యదనం ఇచ్చాడు. కనుక మామిడి తియ్యగా ఉంటుంది. నిమ్మకాయకు అల్లాహ్ పులుపునిచ్చాడు. కనుక అది పుల్లగా ఉంటుంది. ఇదేవిధంగా అల్లాహ్ సత్యప్రియులకు హితబోధ చేస్తున్నాడు. మనోకాంక్షల దాసులకు, ప్రాపంచిక వ్యామోహం కలవారికి, అధర్మపరులకు అజ్ఞానాన్ని ఇస్తున్నాడు.

ఆయత్ నెం. 260కు దివంగత మౌలానా అబుల్ కలాం ఆజాద్ (రహ్మ.లై) వ్యాఖ్యానం ఇలా వ్రాశారు, “సత్య సందేశం వలన మృతజాతులు సజీవం కావటం, అనాగరికులు మార్గభ్రష్టులయిన వ్యక్తులు, సుశిక్షితులయిన సమాజంగా మారిపోవడం సంభవమేనని హజ్రత్ ఇబ్రాహీం (అ) సంఘటన ద్వారా స్పష్టమైంది.

ఆయన దేశం మరియు ఆయన దేశానికి బయట సత్యాన్ని స్వీకరించే స్తోమత కానవచ్చే ఒక్క వర్గం కూడ లేనటువంటి యుగంలో హజ్రత్ ఇబ్రాహీం (అ) జన్మించారు. ఈ పరిస్థితి చూసి ఆయన అన్నారు, “ప్రభూ! ఈ మరణాన్ని జీవితంగా ఎలా మార్చివేస్తావు?” అందుకు అల్లాహ్ సత్యసందేశపు విప్లవాత్మక వాస్తవాన్ని, పక్షుల ఉదాహరణతో స్పష్టం చేశాడు. నీవు ఒక పక్షిని కొన్ని దినాల వరకు నీ దగ్గర వుంచుకొని, నీ పిలుపును వినేలా, నీవు పిలువగానే వచ్చేసేలా అది శిక్షణ పొందినప్పుడు, మార్గభ్రష్టుడు అనాగరికుడు అయిన మానవుడు సత్య సందేశకుని శిక్షణ వల్ల నీ పిలుపును వినే, దానికి జవాబు పలికేలా ప్రభావితుడు కాలేడా? ...... అలాగే అయింది. ఆ సత్య సందేశహరుడు, అనాగరికులు, భ్రష్ట మార్గాన పడినవారికి ఇచ్చిన శిక్షణ, మానవ చరిత్రలోనే అత్యంత గొప్ప విప్లవాన్ని తెచ్చింది. జాతులకు జాతులు, వంశాలకు వంశాలు ఇబ్రాహీం సందేశం విని తరలి వచ్చాయి. అంతేకాదు నాలుగు వేల సంవత్సరాల కాలం గడిచిపోయింది. కాని నేటికి ప్రతి సంవత్సరం అసంఖ్యాక మానవ సమూహాలు ఈ సందేశాన్ని స్వీకరిస్తూ, ఉరుకులు పరుగులతో ఇబ్రాహీమ్(అ) అనుచర వర్గంలో చేరిపోతున్నారు.

2. ...... అల్లాహ్ మృతప్రాయమైన జాతిని జాగృతం చెయ్యడానికి ఈ పద్ధతి చూపాడు. ఏవిధంగా పక్షులకు రోజూ గింజలు వేస్తూ, వాటిపట్ల ఉదారంగా ప్రవర్తించినందువల్ల అవి మనకు మచ్చిక అవుతాయో, మన ఒక్క పిలుపుతో అవి మన దగ్గరకు ఎగిరి వస్తాయో, అదేవిధంగా తిరస్కారులయిన జాతులతో ఉదారంగా మెలగి, వాటికి సేవచేసి, వారికి విద్యాశిక్షణలను గరపి, వారిని ఆదరిస్తే ఆ జాతులు మన వైపునకు మరలగలవు. దైవప్రవక్త (స) నైతికత కారణంగా ఎందరో ప్రభావితులయ్యారు. సహాబాక్రామ్ సద్ వ్యవహరణ కారణంగా చాలామంది ముస్లింలయ్యారు. ఉలమాల విద్యాశిక్షణల వల్ల ఎందరో (తౌహీద్) ఏకేశ్వరోపాసన అవలంబించారు. ఈనాడు క్రైస్తవ

(261) దైవమార్గంలో తమ సొమ్మును ఖర్చు చేసేవారి ఉదాహరణ ఇలా ఉంది : ఒక గింజను నాటితే అది మొలిచి, ఏడు వెన్నులు పండి, ఒక్కో వెన్నులో వంద గింజలు ఉంటాయి. అల్లాహ్ తాను కోరిన వారికి అంతకన్నా ఎక్కువ ప్రతిఫలం ఇస్తాడు. అల్లాహ్ పుష్కలంగా ప్రసాదించేవాడు, సర్వం తెలిసినవాడు.

(262) అల్లాహ్ మార్గంలో ఖర్చు చేసినవారు, ఖర్చు చేసిన తరువాత చేసిన మేలు చాటుకోని వారికి, దుఃఖం కలిగించని వారికి, వారి ప్రతిఫలం పుణ్యం వారి ప్రభువు వద్ద ఉంది. వారికి ఎటువంటి భయంగాని, విచారం గానీ కలుగవు.

(263) దానం చేసిన తరువాత బాధపెట్టిన దానికన్నా మంచి మాట పలకటం, ఇతరులను క్షమించటం మిన్న. అల్లాహ్ నిరపేక్షాపరుడు, మృదు స్వభావి.

(264) విశ్వాసులారా! ఉపకారం చాటుకుని, కష్టం కలిగించి తన సొమ్మును ప్రజల ముందు ప్రదర్శనా బుద్ధితో ఖర్చుచేసే, అల్లాహ్‌పై అంతిమదినంపై విశ్వాసం లేనివాడి వలె తమ దానాన్ని నాశనం చేసుకోకండి. దాని ఉదాహరణ ఇలా ఉంది, ఒక నున్నటి రాయి ఉంది. దానిపై మట్టి పేరుకొని ఉంది. తరువాత దానిపై భారీ వర్షం కురవగా మట్టి అంతా కొట్టుకుపోయింది. రాయి మాత్రం మిగిలిపోయింది. ఆ ప్రదర్శనాబుద్ధి కలవారు సంపాదించిన దాని నుండి వారి చేతికి ఏమీ దక్కలేదు. అల్లాహ్ తిరస్కారులకు సన్మార్గం చూపడు.

مَثَلُ الَّذِيْنَ يُنْفِقُوْنَ اَمْوَالَهُمْ فِيْ سَبِيْلِ اللّٰهِ
كَمَثَلِ حَبَّةٍ اَنْۢبَتَتْ سَبْعَ سَنَابِلَ فِيْ كُلِّ
سُنْۢبُلَةٍ مِّائَةُ حَبَّةٍ ؕ وَاللّٰهُ يُضٰعِفُ لِمَنْ يَّشَآءُ ؕ
وَاللّٰهُ وَاسِعٌ عَلِيْمٌ ﴿261﴾
اَلَّذِيْنَ يُنْفِقُوْنَ اَمْوَالَهُمْ فِيْ سَبِيْلِ اللّٰهِ ثُمَّ لَا
يُتْبِعُوْنَ مَآ اَنْفَقُوْا مَنًّا وَّلَآ اَذًى ۙ لَّهُمْ
اَجْرُهُمْ عِنْدَ رَبِّهِمْ ۚ وَلَا خَوْفٌ عَلَيْهِمْ وَلَا
هُمْ يَحْزَنُوْنَ ﴿262﴾
قَوْلٌ مَّعْرُوْفٌ وَّمَغْفِرَةٌ خَيْرٌ مِّنْ صَدَقَةٍ يَّتْبَعُهَآ
اَذًى ؕ وَاللّٰهُ غَنِيٌّ حَلِيْمٌ ﴿263﴾
يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تُبْطِلُوْا صَدَقٰتِكُمْ بِالْمَنِّ
وَالْاَذٰى ۙ كَالَّذِيْ يُنْفِقُ مَالَهٗ رِئَآءَ النَّاسِ وَلَا
يُؤْمِنُ بِاللّٰهِ وَالْيَوْمِ الْاٰخِرِ ؕ فَمَثَلُهٗ كَمَثَلِ
صَفْوَانٍ عَلَيْهِ تُرَابٌ فَاَصَابَهٗ وَابِلٌ فَتَرَكَهٗ
صَلْدًا ؕ لَا يَقْدِرُوْنَ عَلٰى شَيْءٍ مِّمَّا كَسَبُوْا ؕ
وَاللّٰهُ لَا يَهْدِي الْقَوْمَ الْكٰفِرِيْنَ ﴿264﴾

పండితులు తమ సద్ వ్యవహరణ, సేవాభావం ద్వారా లక్షలాది మందిని తమ వైపునకు మరలిస్తున్నారు. క్రైస్తవులు ఆఫ్రికా అడవులలో మానవులు పశుప్రాయులుగా జీవిస్తున్న చోటికి మొదటిసారిగా ప్రచారానికి వెళ్ళినప్పుడు, నరమాంస భక్షకులు వారిని చీల్చి భక్షించారు. తర్వాత క్రమంగా వీరు వారికి భోజన పదార్థాలు ఇచ్చి, వారి పట్ల మంచితనంతో వ్యవహరించినందువల్ల, ఆ అడవి మనుషులు వీరికి చేరువఅయ్యారు. క్రైస్తవులు అక్కడ స్కూళ్ళు, కాలేజీలు, ఆస్పత్రులు స్థాపించారు. అక్కడి వారిని క్రమశిక్షణ గల వారిగా మార్చారు. తమ సద్ వ్యవహరణ నైతిక నడవడిక ద్వారా లక్షలాది మందిని క్రైస్తవులుగా చేయడంలో విజయం సాధించారు.

وَمَثَلُ الَّذِيْنَ يُنْفِقُوْنَ اَمْوَالَهُمُ ابْتِغَآءَ
مَرْضَاتِ اللّٰهِ وَتَثْبِيْتًا مِّنْ اَنْفُسِهِمْ كَمَثَلِ
جَنَّةٍۭ بِرَبْوَةٍ اَصَابَهَا وَابِلٌ فَاٰتَتْ اُكُلَهَا
ضِعْفَيْنِ ۚ فَاِنْ لَّمْ يُصِبْهَا وَابِلٌ فَطَلٌّ ؕ وَاللّٰهُ
بِمَا تَعْمَلُوْنَ بَصِيْرٌ ﴿265﴾

(265) తమ సొమ్మును దైవానుగ్రహం కోరి సంతోషంతో, నమ్మకంతో ఖర్చుచేసేవారి ఉదాహరణ ఎత్తయిన భూభాగంలోని తోటలాంటిది. భారీ వర్షం కురిస్తే అది రెట్టింపు పంటనిస్తుంది. ఒకవేళ వర్షం కురవకపోయినా దానికి నీటి తుంపరలే చాలు. అల్లాహ్ మీరు చేస్తున్న దాన్ని చూస్తున్నాడు.

اَيَوَدُّ اَحَدُكُمْ اَنْ تَكُوْنَ لَهٗ جَنَّةٌ مِّنْ نَّخِيْلٍ
وَّاَعْنَابٍ تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ ۙ لَهٗ فِيْهَا مِنْ
كُلِّ الثَّمَرٰتِ ۙ وَاَصَابَهُ الْكِبَرُ وَلَهٗ ذُرِّيَّةٌ
ضُعَفَآءُ ۖ فَاَصَابَهَآ اِعْصَارٌ فِيْهِ نَارٌ
فَاحْتَرَقَتْ ؕ كَذٰلِكَ يُبَيِّنُ اللّٰهُ لَكُمُ الْاٰيٰتِ
لَعَلَّكُمْ تَتَفَكَّرُوْنَ ﴿266﴾ 36 ع 6 4

(266) మీలో ఎవరికయినా ఖర్జూరం, ద్రాక్ష పళ్ళతోట ఒకటి ఉండి అందులో పిల్లకాలువలు ప్రవహిస్తూ, అందులో అన్ని రకాల పండ్లు పండుతూ ఉంటే, అతడికి వృద్ధాప్యం వచ్చి అతని సంతానం చిన్నవారై బలహీనులై ఉన్న పరిస్థితిలో (ఆ పరిస్థితులలో) ఆ తోటకు అగ్నికీలలు చుట్టుముట్టి ఆ తోటను మాడ్చివేయడాన్ని మీలో ఎవరయినా ఇష్టపడతారా? అల్లాహ్ ఇదే విధంగా మీ కోసం తమ ఆయత్‌లను వివరిస్తున్నాడు. తద్వారా మీరు ఆలోచించాలని.

يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْٓا اَنْفِقُوْا مِنْ طَيِّبٰتِ مَا
كَسَبْتُمْ وَمِمَّآ اَخْرَجْنَا لَكُمْ مِّنَ الْاَرْضِ ۪ وَلَا
تَيَمَّمُوا الْخَبِيْثَ مِنْهُ تُنْفِقُوْنَ وَلَسْتُمْ
بِاٰخِذِيْهِ اِلَّآ اَنْ تُغْمِضُوْا فِيْهِ ؕ وَاعْلَمُوْٓا اَنَّ اللّٰهَ
غَنِيٌّ حَمِيْدٌ ﴿267﴾

(267) విశ్వాసులారా! మీరు సంపాదించినదాని నుండి, ఇంకా మేము మీ కోసం భూమి నుండి పండించిన దాని నుండి, మంచివాటిని అల్లాహ్ మార్గంలో ఖర్చు చేయండి. వాటిలోని చెడు వస్తువును ఖర్చుచేసే ప్రయత్నం చేయకండి. అదే వస్తువును మీకు ఎవరయినా ఇస్తే మీరు ఎంతమాత్రం తీసుకోరుగదా, కళ్ళు మూసుకుంటే తప్ప. అల్లాహ్ నిరపేక్షాపరుడని, సుగుణాలు కలవాడనీ తెలుసుకోండి.

261 – 269 ఆయత్‌ల వివరణలు :

మునుపటి ఆయత్‌లలో అల్లాహ్ ప్రజలలో రెండు గ్రూపులున్నాయని, ఒకటి, అల్లాహ్ మిత్రులు అంటే విశ్వాసులు, రెండు, షైతాను మిత్రులు అంటే తిరస్కారులు అనీ, అల్లాహ్ విశ్వాసులకు హితబోధ లభించే మార్గాన్ని చూపుతాడు. షైతాను తిరస్కారులకు అజ్ఞాన మార్గాన్ని చూపుతాడని పేర్కొనబడింది.

ఈ ఆయత్‌లు హజ్రత్ ఉస్మాన్ గనీ (రజి) మరియు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ (రజి) గారలను శ్లాఘిస్తూ అవతరించబడ్డాయి. తబూక్ యుద్ధ సందర్భంగా హజ్రత్ ఉస్మాన్ గనీ (రజి) వెయ్యి ఒంటెలను వాటిపై నున్న వస్తు సామగ్రితో సహా దైవప్రవక్త (స) కు సమర్పించారు. అది ఆర్థికంగా చాలా గడ్డుకాలం. ఈ సందర్భంగా దైవప్రవక్త

| | |
|---|---|
| (268) షైతాను మిమ్మల్ని పేదరికంతో భయపెడతాడు. అశ్లీల కార్యాలు చేయమని మిమ్మల్ని ఆజ్ఞాపిస్తాడు. అయితే అల్లాహ్ మిమ్మల్ని తన అనుగ్రహం, మోక్షం పట్ల ఆశాభావం కలిగిస్తున్నాడు. అల్లాహ్ ఎంతో విశాలత్వం కలవాడు. ఎరిగినవాడూను. | اَلشَّيْطٰنُ يَعِدُكُمُ الْفَقْرَ وَيَاْمُرُكُمْ بِالْفَحْشَآءِ ۚ وَاللّٰهُ يَعِدُكُمْ مَّغْفِرَةً مِّنْهُ وَفَضْلًا ۗ وَاللّٰهُ وَاسِعٌ عَلِيْمٌ ﴿268﴾ |
| (269) ఆయన తాను కోరిన వారికి వివేకాన్ని ప్రసాదిస్తాడు. వివేకం లభించిన వానికి గొప్ప సంపద చేతికి వచ్చినట్లే. ఈ మాటల ద్వారా విజ్ఞులు మాత్రమే గుణపాఠం గ్రహిస్తారు. | يُّؤْتِي الْحِكْمَةَ مَنْ يَّشَآءُ ۚ وَمَنْ يُّؤْتَ الْحِكْمَةَ فَقَدْ اُوْتِيَ خَيْرًا كَثِيْرًا ۗ وَمَا يَذَّكَّرُ اِلَّآ اُولُوا الْاَلْبَابِ ﴿269﴾ |

(స) సంతోషించి ఇలా అన్నారు, "ఈ రోజు నుండి ఉస్మాన్ గనీ (రజి)ను ఏ వస్తువూ నష్టం కలగించజాలదు. అంటే అల్లాహ్ ఆయన పాపాలను మన్నించివేస్తాడు."

ఇదేవిధంగా హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ (రజి) తబూక్ యుద్ధం సందర్భంగా నాలుగు వేల దిర్హములు దైవప్రవక్త (స) కు సమర్పించారు. "దైవప్రవక్తా! నా దగ్గర మొత్తం 8 వేల దిర్హములు ఉంటే అందులో నాలుగు వేల దిర్హములు భార్యాబిడ్డల కోసం ఉంచుకొని, నాలుగువేల దిర్హములు అల్లాహ్‌కు అప్పుగా ఇచ్చాను" అన్నారు. జవాబుగా దైవప్రవక్త (స) పలికారు, "నీవు దైవమార్గంలో ఖర్చుచేసిన మరియు నీవు నీ కోసం ఉంచుకున్న ధనంలో అల్లాహ్ సమృద్ధి కలిగించుగాక!" (సఫ్ వతు తఫాసీర్) దైవప్రవక్త (స) సెలవిచ్చారు, "అల్లాహ్ పవిత్రమయిన సొమ్మునే స్వీకరిస్తాడు." (సహీహ్ ముస్లిం – హ.నెం.1686)

తన పవిత్ర ధనంతో ఒక ఖర్జూరం పరిమాణంలో దానం చేస్తే అల్లాహ్ దానిని స్వయంగా స్వీకరిస్తాడు. నీవు నీ దూడను పెంచినట్లే, దానిని వికాస పరుస్తాడు. చివరికి అది పర్వతానికి సమానంగా అయిపోతుంది. (సహీహ్ బుఖారీ – హ.నెం.1321) దైవప్రవక్త (స) సెలవిచ్చారు, "మూడు రకాల వ్యక్తులతో అల్లాహ్ అంతిమ దినంనాడు సంభాషించడు. వారి వంక కారుణ్య పూరితంగా చూడడు. వారిని పవిత్రుల్ని చేయడు. వారికి వ్యధాభరితమైన శిక్ష ఉంటుంది." ఇంతకీ వారెవరని అడగగా, వారిలో ఒకడు దానం చేసి ఉపకారం చాటుకునేవాడు, రెండవ వాడు తన అధోవస్త్రాన్ని (అంగీ లేక పైజామా) వ్రేలాడేలా ధరించేవాడు. మూడవవాడు అసత్య ప్రమాణం చేసి తన సొమ్మును విక్రయించేవాడు." (ముస్లిం – హ.నెం. 54)

దైవప్రవక్త (స) ఇలా అన్నారని హజ్రత్ అబూ హురైరా (రజి) ఉల్లేఖించారు, "ఆదం కుమారుని సత్కార్యాన్ని అల్లాహ్ పెంచివేస్తాడు. ఒక పుణ్యం పదిరెట్ల నుండి ఏడువందల రెట్లు వరకూ పెరుగుతుంది." (సహీహ్ ముస్లిం – హ.నెం.1945)

ఇబ్నె మసూద్ (రజి) ఉల్లేఖనంలో ఇలా ఉంది, "ఒక వ్యక్తి ఒక ఒంటెను తీసుకుని దైవప్రవక్త (స) దగ్గరకు వచ్చాడు. నేను దీనిని అల్లాహ్ మార్గంలో ఇస్తున్నానని చెప్పాడు. అందుకు దైవప్రవక్త (స) ఇలా చెప్పారు, "ఇందుకు బదులుగా అల్లాహ్ నీకు అంతిమదినం నాడు ఏడు వందల ఒంటెలు ఇస్తాడు." (అహ్మద్, ముస్లిమ్, నసాయి, హాకిమ్)

1. హజ్రత్ ఉమర్ (రజి) సెలవిచ్చారు, "ఒక ధనవంతుని ఉదాహరణ చూడండి. అతడు విధేయతతో సత్కార్యాలు చేస్తూ ఉంటాడు. అల్లాహ్ (అతడ్ని పరీక్షించడానికి) షైతాన్‌ని పంపుతాడు. అతడు షైతాను కారణంగా దుష్కార్యాలు చేయనారంభిస్తాడు. చివరకు (అతడి అన్ని) సత్కార్యాలు వృధా అయిపోతాయి." (సహీబుఖారి, కితాబుత్తఫ్సీర్)

وَمَآ اَنۡفَقۡتُمۡ مِّنۡ نَّفَقَةٍ اَوۡ نَذَرۡتُمۡ مِّنۡ نَّذۡرٍ فَاِنَّ
اللّٰهَ يَعۡلَمُهٗ ؕ وَمَا لِلظّٰلِمِيۡنَ مِنۡ اَنۡصَارٍ ﴿270﴾
اِنۡ تُبۡدُوا الصَّدَقٰتِ فَنِعِمَّا هِىَ ۚ وَاِنۡ تُخۡفُوۡهَا
وَتُؤۡتُوۡهَا الۡفُقَرَآءَ فَهُوَ خَيۡرٌ لَّـكُمۡ ؕ وَيُكَفِّرُ
عَنۡكُمۡ مِّنۡ سَيِّاٰتِكُمۡ ؕ وَاللّٰهُ بِمَا تَعۡمَلُوۡنَ
خَبِيۡرٌ ﴿271﴾
لَيۡسَ عَلَيۡكَ هُدٰٮهُمۡ وَلٰـكِنَّ اللّٰهَ يَهۡدِىۡ مَنۡ
يَّشَآءُ ؕ وَمَا تُنۡفِقُوۡا مِنۡ خَيۡرٍ فَلِاَنۡفُسِكُمۡ ؕ
وَمَا تُنۡفِقُوۡنَ اِلَّا ابۡتِغَآءَ وَجۡهِ اللّٰهِ ؕ وَمَا تُنۡفِقُوۡا
مِنۡ خَيۡرٍ يُّوَفَّ اِلَيۡكُمۡ وَاَنۡتُمۡ لَا تُظۡلَمُوۡنَ ﴿272﴾

(270) అల్లాహ్ మార్గంలో ఏమి ఖర్చు చేసినా ఏదయినా మొక్కుకున్నా అల్లాహ్ దానిని బాగా ఎరుగు. దుష్టులకు సహాయకుడు ఎవరూ లేరు.

(271) నీవు నీ దానాలను వ్యక్తపరచినా మంచిదే, కాని చాటుగా పేదలకు ఇస్తే అది నీకు ఎంతో మేలు. (ఇటువంటి దానం) నీ పాపాలెన్నింటినో దూరం చేస్తుంది. నీవు ఏ పనులు చేసినా అల్లాహ్ వాటిని పూర్తిగా ఎరుగును.

(272) ప్రజలను సన్మార్గం వైపునకు మరల్చడం (ఓ ప్రవక్తా) నీ బాధ్యత కాదు. పైగా అల్లాహ్‌యే తాను కోరినవారికి సన్మార్గం చూపుతాడు. నీవు ఖర్చు చేసే ధనం ఏదయినా అది నీ కోసమే, నీవు ఖర్చు చేస్తున్నది దైవప్రసన్నత కోసమే. నీవు ఖర్చు చేసే సిరిసంపదలకు పూర్తి ప్రతిఫలం నీకు ఇవ్వబడుతుంది. నీ హక్కు దోచుకోబడదు.

2. దైవప్రవక్త (స) సెలవిచ్చారు, "ప్రఖ్యాతి చెందిన ఏ సత్కార్యాన్నీ అల్పమయినదిగా భావించకు. చివరకు నీ సోదరుణ్ణి వినయంగా కలుసుకోవడం అయినాసరే." (సహీ ముస్లిం – కితాబుల్ బిర్).

మంచిమాట పలకడం కూడ పుణ్యమే. (ముస్లిం, కితాబుజ్జకాత్)

హజ్రత్ బరా బిన్ ఆజిబ్ (రజి) సెలవిస్తున్నారు, "ఈ ఆయత్ మా అన్సారుల వర్గం విషయంలో అవతరించబడింది. మేము ఖర్జూరం వాళ్ళము. మాలోని ప్రతి ఒక్కడు తన దగ్గరున్న దాన్నిబట్టి ఖర్జూరాలు తెచ్చేవాడు. ఒకరు ఒక గుత్తి అయితే, మరొకడు రెండు గుత్తులు, వాటిని మస్జిద్‌లో వ్రేలాడగట్టేవారు. అరుగువారి (అహలె సుఫ్ఫ) వద్ద తినడానికి ఏమీ ఉండేది కాదు. వారిలో లోపలికి వచ్చిన వాడు లాఠీతో ఆ గుత్తులను విదిల్చేవాడు. పండిన ఎండిన ఖర్జూరాలు క్రిందపడితే వాటిని అతడు తినేవాడు. పుణ్యం సంపాదించాలన్న కోరిక లేనివాడు నాసిరకం గుత్తులను తెచ్చేవాడు. అందులో పనికిరాని ఖర్జూరాలు ఉండేవి. అప్పుడు ఈ ఆయత్ అవతరించింది, "లా తయమ్మముల్ ఖబీస మిన్‌హు" ఆ తరువాత ప్రతి ఒక్కడూ మంచి ఖర్జూరాలనే తీసుకురాసాగారు. (తిర్మిజి, ఇబ్నుమాజ, హాకిమ్, బైహఖి)

ఆయత్ నెం. (269)

"యూతిల్ హిక్మత మయ్యషాఉ." హజ్రత్ అబ్దుల్లా బిన్ మస్‌ఊద్ (రజి) ఉల్లేఖిస్తున్నారు :

నేను దైవప్రవక్త (స) చెబుతుండగా విన్నాను, "అసూయ రెండు వస్తువులపై ధర్మసమ్మతం." ఒక వ్యక్తికి అల్లాహ్ సంపదను ప్రసాదించగా, అతడు దానిని దైవమార్గంలో విరివిగా ఖర్చుచేస్తూ ఉంటే. అల్లాహ్ విద్యను జ్ఞానాన్ని ఇవ్వగా దాని ప్రకారం అతడు ప్రజల మధ్య తీర్పులు చేస్తూ ఉంటే, ఇంకా వారికి దాని శిక్షణను ఇస్తూ ఉంటే." (సహీహ్ బుఖారీ – హ.నెం.71, సహీహ్ ముస్లిం – హ.నెం.1352)

(273) ఈ దానాలు దైవమార్గంలో పడిపోయి (తమ ఉపాధి కోసం) ధరణిలో తిరుగాడజాలని వారికోసం, వారు చేయిజాపని కారణంగా, వారిని ఎరుగని వారు వారిని సంపన్నులుగానే భావిస్తారు. వారి వదనాలను చూసి వారి స్థితిని మీరు గుర్తించగలరు. వారు ప్రజలను చుట్టుముట్టి అర్థించరు. వారి కోసం మీరు ఏమి ఖర్చు చేసినా అల్లాహ్ దానిని తప్పక తెలుసుకుంటాడు.

(274) రాత్రింబగళ్ళు, బహిరంగంగానూ, గుప్తంగానూ తమ సొమ్ము ఖర్చుచేసే వారికి అందుకు ప్రతిఫలం వారి ప్రభువు నుండి తప్పక లభిస్తుంది. ఇటువంటి వారికి భయం కానీ, విచారం గానీ కలుగవు.

(275) వడ్డీ తినేవారు, షైతాన్ ప్రభావం వల్ల పిచ్చిపట్టిన వారిలాగా నిలబడి ఉంటారు. ఈ శిక్ష వారికి లభించడానికి కారణం వారు క్రయ విక్రయాలు కూడా వడ్డీయే కదా అనేవారు. వాస్తవానికి అల్లాహ్ క్రయవిక్రయాలను హలాల్ (ధర్మసమ్మతంగా), వడ్డీని హరామ్ (అధర్మమయి నది)గా నిర్ణయించాడు. కనుక ఈ ఆదేశం లభించిన వాడు వడ్డీ తీసుకోవడం మానివేస్తే ఇంతకు మునుపు వడ్డీ తిన్నదేదో తిన్నాడు. అతని వ్యవహారం అల్లాహ్‌కు అప్పచెప్పబడింది. కాని (స్పష్టమయిన ఆదేశాలు వచ్చిన తర్వాత కూడ) వడ్డీ తిన్నవారే నరకవాసులు, అందులో వారు శాశ్వతంగా ఉంటారు.

لِلْفُقَرَآءِ الَّذِيْنَ اُحْصِرُوْا فِيْ سَبِيْلِ اللّٰهِ لَا
يَسْتَطِيْعُوْنَ ضَرْبًا فِي الْاَرْضِ ؗ يَحْسَبُهُمُ
الْجَاهِلُ اَغْنِيَآءَ مِنَ التَّعَفُّفِ ۚ تَعْرِفُهُمْ
بِسِيْمٰهُمْ ۚ لَا يَسْـَٔلُوْنَ النَّاسَ اِلْحَافًا ؕ وَمَا
تُنْفِقُوْا مِنْ خَيْرٍ فَاِنَّ اللّٰهَ بِهٖ عَلِيْمٌ ؏ ﴿273﴾ ع 37 7 5
اَلَّذِيْنَ يُنْفِقُوْنَ اَمْوَالَهُمْ بِالَّيْلِ وَالنَّهَارِ سِرًّا
وَّعَلَانِيَةً فَلَهُمْ اَجْرُهُمْ عِنْدَ رَبِّهِمْ ۚ وَلَا
خَوْفٌ عَلَيْهِمْ وَلَا هُمْ يَحْزَنُوْنَ ﴿274﴾
اَلَّذِيْنَ يَاْكُلُوْنَ الرِّبٰوا لَا يَقُوْمُوْنَ اِلَّا كَمَا
يَقُوْمُ الَّذِيْ يَتَخَبَّطُهُ الشَّيْطٰنُ مِنَ الْمَسِّ ؕ
ذٰلِكَ بِاَنَّهُمْ قَالُوْٓا اِنَّمَا الْبَيْعُ مِثْلُ الرِّبٰوا ۘ
وَاَحَلَّ اللّٰهُ الْبَيْعَ وَحَرَّمَ الرِّبٰوا ؕ فَمَنْ جَآءَهٗ
مَوْعِظَةٌ مِّنْ رَّبِّهٖ فَانْتَهٰى فَلَهٗ مَا سَلَفَ ؕ وَاَمْرُهٗٓ
اِلَى اللّٰهِ ؕ وَمَنْ عَادَ فَاُولٰٓئِكَ اَصْحٰبُ النَّارِ ۚ هُمْ
فِيْهَا خٰلِدُوْنَ ﴿275﴾

వివరణ : 270 – 274 ఆయత్‌లు

మునుపటి ఆయత్‌లలో అల్లాహ్ నిరంతరం సత్కార్యాలలో సొమ్ము వినియోగించటాన్ని ప్రోత్సహిస్తూ ఉన్నాడు. ప్రత్యేకించి జిహాద్ మరియు ఇస్లాం ఔన్నత్యం కోసం, ఇప్పుడు ఈ ఆయత్‌లలో దానధర్మాలను గుప్తంగా నిరుపేదలకు ఇవ్వడం చాలా ఉత్తమమనీ, అంటే ఎక్కువ పుణ్యమనీ తెలుపుతున్నాడు.

يَمۡحَقُ اللّٰهُ الرِّبٰوا وَيُرۡبِى الصَّدَقٰتِ ؕ وَاللّٰهُ لَا
يُحِبُّ كُلَّ كَفَّارٍ اَثِيۡمٍ ﴿276﴾

(276) అల్లాహ్ వడ్డీని తరిగిపోయేలా చేస్తాడు. దానాలను పెరిగేలా చేస్తాడు. కృతఘ్నుడు, దురాచారి అయిన వాడిని అల్లాహ్ ఇష్టపడడు.

اِنَّ الَّذِيۡنَ اٰمَنُوۡا وَعَمِلُوا الصّٰلِحٰتِ وَاَقَامُوا
الصَّلٰوةَ وَاٰتَوُا الزَّكٰوةَ لَهُمۡ اَجۡرُهُمۡ عِنۡدَ
رَبِّهِمۡ ۚ وَلَا خَوۡفٌ عَلَيۡهِمۡ وَلَا هُمۡ
يَحۡزَنُوۡنَ ﴿277﴾

(277) అయితే విశ్వసించినవారు, మంచి పనులు చేసినవారు, నమాజును స్థాపిస్తూ ఉండినవారు, జకాత్‌ను చెల్లిస్తూ ఉండినవారి పుణ్యం, ప్రతిఫలం వారి ప్రభువు దగ్గర ఉంది. వారికి ఎటువంటి భయంకాని, విచారం గాని ఉండవు.

يٰۤاَيُّهَا الَّذِيۡنَ اٰمَنُوا اتَّقُوا اللّٰهَ وَذَرُوۡا مَا بَقِىَ مِنَ
الرِّبٰٓوا اِنۡ كُنۡتُمۡ مُّؤۡمِنِيۡنَ ﴿278﴾

(278) విశ్వాసులారా! అల్లాహ్‌కు భయపడుతూ ఉండండి. మీరు గనక నిజమయిన విశ్వాసులు అయితే మిగిలివున్న వడ్డీని వదలివేయండి.

فَاِنۡ لَّمۡ تَفۡعَلُوۡا فَاۡذَنُوۡا بِحَرۡبٍ مِّنَ اللّٰهِ
وَرَسُوۡلِهٖ ۚ وَاِنۡ تُبۡتُمۡ فَلَـكُمۡ رُءُوۡسُ
اَمۡوَالِكُمۡ ۚ لَا تَظۡلِمُوۡنَ وَلَا تُظۡلَمُوۡنَ ﴿279﴾

(279) మీరు గనక ఇలా చేయకపోతే అల్లాహ్‌తో ఆయన ప్రవక్తతో పోరాటానికి సిద్ధంకండి. మీరు గనుక వడ్డీ నుండి తౌబా చేసినట్లయితే మీరు మీ అసలు సొమ్ముకు హక్కుదారులు. మీరు దౌర్జన్యం చేయకండి. మీపైనా దౌర్జన్యం చేయబడకూడదు.

270 వివరణ : దానధర్మాల వల్ల మీ పాపాలు కూడా క్షమించబడతాయి మరియు అల్లాహ్ దానిని ఎరిగి ఉన్నాడు

హజ్రత్ అబ్దుల్లా బిన్ ఉమర్ (ర) తెలియజేస్తున్నారు, దైవప్రవక్త (స) మమ్మల్ని మొక్కుకోవడం గురించి వారించారు. ఇంకా సెలవిచ్చారు, “మొక్కుబడి అల్లాహ్ అదృష్టాన్ని ఏమాత్రం మార్చజాలదు. అయితే ఈ విధంగా పిసినారి నుండి కొంతసొమ్ము తీసుకోబడుతుంది.” (సహీహ్ బుఖారీ – హ.నెం.6118)

271 ఆయత్ వివరణ : హజ్రత్ అబూ హురైరా (రజి) ఉల్లేఖించారు : ఏడు రకాల వ్యక్తులకు అల్లాహ్ అంతిమదినాన తన పీఠం (అర్ష్) క్రింద చోటిస్తాడు. ఆ రోజు మరెటువంటి నీడా ఉండదు. వారిలో దానం చేసే దాన్ని గుప్తంగా ఉంచిన మనిషి కూడా ఉంటాడు. అతడు కుడిచేత్తో ఏమి ఖర్చు చేశాడో ఎడమ చేతికి తెలియదు. (సహీహ్ బుఖారీ – హ.నెం.6308, సహీహ్ ముస్లిం – హ.నెం.1712)

275 నుంచి 281 వివరణ :

మునుపటి ఆయత్‌లలో అల్లాహ్, హలాల్ మరియు పవిత్రమయిన సంపాదన నుండి ఖర్చు చేయమని ఆదేశించాడు. ఇపుడు ఈ ఆయత్‌లలో వడ్డీ గురించి ప్రస్తావిస్తున్నాడు. వడ్డీ సంపాదన హరామ్ అనీ, హరామ్ వస్తువును అల్లాహ్ స్వీకరించడని, వడ్డీ తినే వాని నమాజ్, ఉపవాసం, హజ్ మరియు జకాత్ ఇంకా ఎటువంటి సదాచరణ కూడ అంగీకరించబడదని, కాబట్టి వడ్డీ నుండి రక్షణ పొందండి అనీ బోధిస్తున్నాడు.

| | |
|---|---|
| (280) ఒకవేళ అప్పుల పాలయిన వ్యక్తి లేమికి గురిఅయి ఉంటే అతడికి అతని పరిస్థితి చక్కబడే వరకూ వ్యవధినివ్వండి. అసలు సొమ్మును దానం చేస్తే అది మీకు ఎంతో ఉత్తమం. మీరే గనక గ్రహించినట్లయితే. | وَاِنۡ كَانَ ذُوۡ عُسۡرَةٍ فَنَظِرَةٌ اِلٰى مَيۡسَرَةٍ ‌ؕ وَاَنۡ تَصَدَّقُوۡا خَيۡرٌ لَّـكُمۡ‌ اِنۡ كُنۡتُمۡ تَعۡلَمُوۡنَ ﴿280﴾ |
| (281) అల్లాహ్ ఎదుట మీరు హాజరుపర్చబడే దినానికి భయపడండి. అక్కడ ప్రతి వ్యక్తికీ తన కర్మల ఫలం పూర్తిగా దొరుకుతుంది. ఎవరికీ ఏ మాత్రమూ అన్యాయం చేయబడదు. | وَاتَّقُوۡا يَوۡمًا تُرۡجَعُوۡنَ فِيۡهِ اِلَى اللّٰهِ ثُمَّ تُوَفّٰى كُلُّ نَفۡسٍ مَّا كَسَبَتۡ وَهُمۡ لَا يُظۡلَمُوۡنَ ﴿281﴾ ع 38 8 6 |

ఇది ఎంతటి కఠినమైన నిషేధమంటే మరే నేరానికి పాల్పడినా ఇటువంటి శిక్ష లేదు. అందుచేత హజ్రత్ అబ్దుల్లా బిన్ అబ్బాస్ (రజి) చెప్పారు. ఇస్లామీ వ్యవస్థలో వడ్డీని మానుకోవడానికి ఇష్టపడని వ్యక్తి చేత తౌబా చేయించడం అప్పటి ఖలీఫా బాధ్యత. మానుకోని పక్షంలో అతడికి శిరచ్ఛేదం చేయించాలి. (ఇబ్నె కసీర్)

ఆయత్ 281 వివరణ : ఇది ఖుర్ఆనె కరీమ్‌లో దైవప్రవక్త (స) పై అవతరించిన ఆఖరు ఆయత్. ఆ తర్వాత కొన్ని దినాలకే ఆయన (స) పరమపదించారు (ఇబ్నె కసీర్). బుఖారీ షరీఫ్‌లోని హదీసులో దైవప్రవక్త (స) సెలవిచ్చారు, “ఈ రోజు రాత్రి ఇద్దరు మనుష్యుల్ని చూశాను. వాళ్ళు నా దగ్గరకు వచ్చారు, నన్ను బైతుల్ మఖ్దిస్ వరకూ తీసుకువెళ్ళారు. తర్వాత మేము ముందుకు సాగాము. ఒకచోట రక్తపు నదిని చూశాము. అందులో ఒక వ్యక్తి ఉన్నాడు. ఒడ్డున మరో వ్యక్తి ఉన్నాడు. నదిలో ఉన్న వ్యక్తి బయటికి రావాలని ప్రయత్నిస్తుంటే ఒడ్డున వున్న వ్యక్తి అతడి ముఖంపై రాయితో కొట్టేవాడు. ఆ దెబ్బకు అతడు నదిలో పడిపోయేవాడు, దైవప్రవక్త (స) ఈ వింత సంఘటన గురించి తన వెంట వచ్చిన ఇద్దరి (దైవదూతల)ని వాకబు చేశారు. వారు తెలిపారు, “నెత్తుటి నదిలో ఖైదు చేయబడిన వ్యక్తి వడ్డీ తినేవాడు. తన పాపిష్ఠి పనికి శిక్ష అనుభవిస్తున్నాడు.” (సహీహ్ బుఖారీ – హ.నెం. 1943)

హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) తెలియజేస్తున్నారు, ఒకసారి హజ్రత్ బిలాల్ (రజి), బర్నీ (ఒక ఉత్తమ జాతి ఖర్జూరం) తెచ్చి దైవప్రవక్త (స)కు సమర్పించగా, దైవప్రవక్త (స) “ఇవి ఎక్కడి నుండి తెచ్చావు” అని అడిగారు. హజ్రత్ బిలాల్ (రజి) విన్నవించారు, “మా దగ్గర నాసిరకం ఖర్జూరాలు ఉన్నాయి. అవి రెండు కొలతలు ఇచ్చి ఒక కొలత తీసుకున్నాను. మీకు (తినటానికి) సమర్పించాలని.” అందుకు దైవప్రవక్త (స) ఇలా అన్నారు, “ఖబడ్దార్! ఇది సరిగ్గా వడ్డీయే, ఇలా చేయకు. మరోసారి నీవు ఖర్జూరం కొనదలిస్తే ముందుగా నీ ఖర్జూరం అమ్మి వెయ్యి ఉత్తమ ఖర్జూరాలకు ధర చెల్లించి ఖరీదు చేయి” (సహీబుఖారీ, కితాబుల్ వకాలా–హ.నెం. 2145).

(282) విశ్వాసులారా! మీరు నిర్ణీత గడువుతో అప్పు తీసుకున్నట్లయితే దాన్ని వ్రాసి ఉంచండి. వ్రాసేవాడు ఉభయుల పట్ల న్యాయంతో వ్రాయాలి. అల్లాహ్ ఎవరికయితే వ్రాయగలిగే స్థోమత ఇచ్చాడో వారు వ్రాయడానికి తిరస్కరించకూడదు. వ్రాసి ఇవ్వాలి. అప్పు తీసుకున్నవారు వ్రాయించి ఇవ్వాలి. అతడు ప్రభువైన అల్లాహ్‌కు భయపడుతూ ఉండాలి. వ్రాయించడంలోను ఏమీ కొరత చేయకూడదు. (ఏ విషయమూ వదలిపెట్టబడరాదు). అయితే అప్పు తీసుకునేవాడు అమాయకుడు లేదా వృద్ధుడు లేక వ్రాయించగలగలేనివాడు అయిన పక్షంలో అతని సంరక్షకుడు న్యాయంగా వ్రాయించాలి. ఇంకా ఈ వ్యవహారంలో ఇద్దరు పురుషుల్ని సాక్షులుగా చేసుకోవాలి. పురుషులు ఇద్దరు లేకపోతే ఒక పురుషుడు ఇద్దరు స్త్రీలను సాక్షులుగా పెట్టుకోవాలి. ఎవరి సాక్ష్యం మీకు ఆమోదయోగ్యమో వారిని సాక్షులుగా పెట్టుకోవాలి. ఒక స్త్రీ మరచిపోతే రెండవ స్త్రీ ఆమెకు గుర్తు చేస్తుంది. సాక్షులు సాక్షి కావడానికి లేదా సాక్ష్యం ఇవ్వడానికి పిలువబడినప్పుడు వారిని తిరస్కరించకూడదు. అప్పు విషయంలో పెట్టుకున్న గడువు చిన్నదైనా పెద్దదైనా వ్రాయడంలో బద్ధకించకండి. అల్లాహ్ దృష్టిలో ఈ విషయం ఎంతో న్యాయవంతమయినది. సాక్ష్యాన్ని కూడ సక్రమంగా ఉంచుతుంది. సందేహాల నుండి కూడ రక్షిస్తుంది. అయితే వ్యవహారం నగదు వ్యాపారం రూపంలో ఉంటే పరస్పరం ఇచ్చిపుచ్చుకుంటూ ఉంటే దాన్ని వ్రాయకపోయినందువల్ల మీపై ఎటువంటి పాపం లేదు. క్రయవిక్రయాల సమయాలలో సాక్షులను ఏర్పాటు చేసుకోండి. ఇంకా గుర్తుంచుకోండి. వ్రాసే వానికీ నష్టం కలిగించకూడదు. సాక్షులకూ నష్టం కలిగించరాదు. మీరు గనక ఇలా చేస్తే మీరు స్పష్టంగా అవిధేయత చూపినట్లే. అల్లాహ్‌కు భయపడండి. అల్లాహ్ మీకు బోధిస్తున్నాడు. అల్లాహ్ ప్రతి విషయాన్ని బాగా ఎరిగినవాడు.

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓا۟ إِذَا تَدَايَنتُم بِدَيْنٍ إِلَىٰٓ أَجَلٍ
مُّسَمًّى فَٱكْتُبُوهُ ۚ وَلْيَكْتُب بَّيْنَكُمْ كَاتِبٌۢ
بِٱلْعَدْلِ ۚ وَلَا يَأْبَ كَاتِبٌ أَن يَكْتُبَ كَمَا عَلَّمَهُ
ٱللَّهُ ۚ فَلْيَكْتُبْ وَلْيُمْلِلِ ٱلَّذِى عَلَيْهِ ٱلْحَقُّ
وَلْيَتَّقِ ٱللَّهَ رَبَّهُۥ وَلَا يَبْخَسْ مِنْهُ شَيْـًٔا ۚ فَإِن
كَانَ ٱلَّذِى عَلَيْهِ ٱلْحَقُّ سَفِيهًا أَوْ ضَعِيفًا أَوْ لَا
يَسْتَطِيعُ أَن يُمِلَّ هُوَ فَلْيُمْلِلْ وَلِيُّهُۥ بِٱلْعَدْلِ ۚ
وَٱسْتَشْهِدُوا۟ شَهِيدَيْنِ مِن رِّجَالِكُمْ ۖ فَإِن
لَّمْ يَكُونَا رَجُلَيْنِ فَرَجُلٌ وَٱمْرَأَتَانِ مِمَّن تَرْضَوْنَ
مِنَ ٱلشُّهَدَآءِ أَن تَضِلَّ إِحْدَىٰهُمَا فَتُذَكِّرَ
إِحْدَىٰهُمَا ٱلْأُخْرَىٰ ۚ وَلَا يَأْبَ ٱلشُّهَدَآءُ إِذَا مَا
دُعُوا۟ ۚ وَلَا تَسْـَٔمُوٓا۟ أَن تَكْتُبُوهُ صَغِيرًا أَوْ
كَبِيرًا إِلَىٰٓ أَجَلِهِۦ ۚ ذَٰلِكُمْ أَقْسَطُ عِندَ ٱللَّهِ
وَأَقْوَمُ لِلشَّهَٰدَةِ وَأَدْنَىٰٓ أَلَّا تَرْتَابُوٓا۟ ۖ إِلَّآ أَن تَكُونَ
تِجَٰرَةً حَاضِرَةً تُدِيرُونَهَا بَيْنَكُمْ فَلَيْسَ
عَلَيْكُمْ جُنَاحٌ أَلَّا تَكْتُبُوهَا ۗ وَأَشْهِدُوٓا۟ إِذَا
تَبَايَعْتُمْ ۚ وَلَا يُضَآرَّ كَاتِبٌ وَلَا شَهِيدٌ ۚ وَإِن
تَفْعَلُوا۟ فَإِنَّهُۥ فُسُوقٌۢ بِكُمْ ۗ وَٱتَّقُوا۟ ٱللَّهَ ۖ
وَيُعَلِّمُكُمُ ٱللَّهُ ۗ وَٱللَّهُ بِكُلِّ شَىْءٍ عَلِيمٌ ﴿282﴾

| | |
|---|---|
| (283) మీరు ఒకవేళ ప్రయాణంలో ఉండి, వ్రాసేవాడు లేకుంటే తాకట్టు వస్తువును అధీనంలో ఉంచుకోవాలి. అయితే ఉభయులూ పరస్పరం సంతృప్తి చెందితే అమానతు ఇవ్వబడినవారు దాన్ని చెల్లించవచ్చు మరియు అతని ప్రభువు అయిన అల్లాహ్‌కు భయపడుతూ ఉండాలి. సాక్ష్యాన్ని దాచకండి. దాన్ని దాచినవాడు పాపాత్ముడు. మీరు చేస్తున్నదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు. | وَإِنْ كُنْتُمْ عَلَىٰ سَفَرٍ وَلَمْ تَجِدُوا كَاتِبًا فَرِهَٰنٌ مَّقْبُوضَةٌ ۖ فَإِنْ أَمِنَ بَعْضُكُم بَعْضًا فَلْيُؤَدِّ ٱلَّذِى ٱؤْتُمِنَ أَمَٰنَتَهُۥ وَلْيَتَّقِ ٱللَّهَ رَبَّهُۥ ۗ وَلَا تَكْتُمُوا ٱلشَّهَٰدَةَ ۚ وَمَن يَكْتُمْهَا فَإِنَّهُۥٓ ءَاثِمٌ قَلْبُهُۥ ۗ وَٱللَّهُ بِمَا تَعْمَلُونَ عَلِيمٌ ﴿283﴾ ع 39 2 7 |

**వివరణ : 282, 283**

మునుపటి ఆయత్‌లలో వడ్డీ గురించి చెప్పబడింది. వడ్డీ తినేవాడు ప్రజల రక్తం పీలుస్తాడని, నిస్సహాయులను దోచుకుంటాడని చెప్పబడింది. ఈ ఆయత్‌లలో నిరుపేదలు, నిస్సహాయులు అయిన వారికి మంచి అప్పు ఇవ్వండి, అంటే దానిలో వడ్డీ ఉండకూడదు, అవసరంలో ఉన్న వారికి ఆర్థికంగా సహాయం అందించాలి, ఇంకా ఎంత అప్పుగా ఇస్తే అంతే తిరిగి తీసుకోవాలి అని అల్లాహ్ ఆజ్ఞాపిస్తున్నాడు. ఇందులో ఎంతో శుభాన్ని ఉంచాడు.

282 : హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) తెలియజేస్తున్నారు – జామీనుపై ఇవ్వబడిన అప్పు దాని గడువు నిర్థారితమై ఉంటే హలాల్. అల్లాహ్ అందుకు అనుమతించాడు అని నేను సాక్ష్యమిస్తున్నాను అని తిరిగి ఈ ఆయత్ పఠించారు. (బుఖారీ తిర్మీ) అప్పు విషయంలో వ్రాతపూర్వకంగా వ్యవహరించమనడంలోని ఉద్దేశం ఎవరూ దానిని తిరస్కరించకూడదనీ లేక మర్చిపోకుండా ఉండాలన్నదే. ఈ ఆయత్ వల్ల ఈ క్రింది ప్రయోజనాలు చేకూరుతాయి –

1. అప్పు ద్వారా ఇచ్చి పుచ్చుకోవడాలు ధర్మసమ్మతమే.

2. అప్పుల వ్యవహారాలన్నింటిలో గడువు నిర్ణయించుకోవడం తప్పని సరి.

3. అల్లాహ్ అప్పులను వ్రాసుకోవాలని ఆజ్ఞాపించాడు.

4. వ్రాసేవాడు న్యాయంగా వ్రాయాలి. చుట్టరికం లేదా విరోధానికి ప్రభావితుడు కారాదు.

5. వ్రాసేవాడు న్యాయ సూత్రాలను ఎరిగి ఉండటం అవసరం. స్వయంగా కూడా న్యాయశీలుడయి ఉండాలి.

6. లేఖరి వ్రాసినది రుణగ్రహీత ఒప్పుదల అవుతుంది. ఒకవేళ అతడు చెవిటివాడు, బుద్ధిమాంద్యుడు, మతిభ్రమించినవాడు, మూగవాడు లేక గ్రహణశక్తి లేని వాడు అయిన కారణంగా తనపై ఇతరుల హక్కులను బాగా వివరించలేకపోతే అతని మిత్రుని వివరణ అతని వివరణకు ప్రాతినిధ్యం వహిస్తుంది.

7. రుణగ్రహీత ప్రజల హక్కులను లేఖరి చేత వ్రాయించినప్పుడు అల్లాహ్‌కు భయపడాలి. వారి హక్కులు, షరతులు, నిబంధనల్లో ఎక్కువ తక్కువలు చేయరాదు.

8. క్రయవిక్రయాల్లో సాక్షుల నియామకం తప్పనిసరి.

9. సాక్షులుగా ఇద్దరు పురుషులు లేదా ఒక పురుషుడు మరియు ఇద్దరు స్త్రీలు అవసరం.

10. సాక్ష్యం కచ్చితమయిన విషయంలో ఉండాలి. సందేహంతో కూడిన దాని విషయంలో కాదు.

11. సాక్షి అవసరం అయినప్పుడు, అతడు అందుకు తిరస్కరించకూడదు.

لِلّٰهِ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي الْاَرْضِ ۭ وَاِنْ تُبْدُوْا
مَا فِيْٓ اَنْفُسِكُمْ اَوْ تُخْفُوْهُ يُحَاسِبْكُمْ بِهِ اللّٰهُ ۭ
فَيَغْفِرُ لِمَنْ يَّشَاۗءُ وَيُعَذِّبُ مَنْ يَّشَاۗءُ ۭ وَاللّٰهُ
عَلٰي كُلِّ شَيْءٍ قَدِيْرٌ ﴿284﴾

(284) భూమి ఆకాశాల్లో ఉన్నదంతా అల్లాహ్‌దే. మీ ఆంతర్యాలలో ఉన్నదీ, మీరు దాన్ని దాచి ఉంచినా, బహిరంగపర్చినా అల్లాహ్ దాని లెక్క తీసుకుంటాడు. ఇంకా తాను కోరినవారిని క్షమిస్తాడు. తాను కోరిన వారిని శిక్షిస్తాడు. ఆయన ప్రతిదానిపై అధికారం కలిగి ఉన్నాడు.

اٰمَنَ الرَّسُوْلُ بِمَآ اُنْزِلَ اِلَيْهِ مِنْ رَّبِّهٖ
وَالْمُؤْمِنُوْنَ ۭ كُلٌّ اٰمَنَ بِاللّٰهِ وَمَلٰۗىِٕكَتِهٖ وَكُتُبِهٖ
وَرُسُلِهٖ ۣ لَا نُفَرِّقُ بَيْنَ اَحَدٍ مِّنْ رُّسُلِهٖ ۣ
وَقَالُوْا سَمِعْنَا وَاَطَعْنَا ڭ غُفْرَانَكَ رَبَّنَا وَاِلَيْكَ
الْمَصِيْرُ ﴿285﴾

(285) తన ప్రభువు తరఫు నుండి తనపై అవతరింపజేయబడిన దానిని ప్రవక్త విశ్వసించారు. విశ్వాసులు కూడా ప్రతి ఒక్కరూ అల్లాహ్‌ను, ఆయన దూతలను, ఆయన గ్రంథాలను, ఆయన ప్రవక్తలనూ విశ్వసించారు. (వారు ఇలా అంటారు), “మేము ఆయన ప్రవక్తల మధ్య వ్యత్యాసం చూపము.” వారు ఇంకా ఇలా అన్నారు (మా ప్రభూ!) మేము నీ ఆదేశాన్ని విన్నాము. విధేయత పాటించాము. ఓ మా ప్రభూ! మేము నీ మన్నింపు కోరుతున్నాము. మేము నీ వైపునకే మరలవలసి ఉంది.

12. లేఖరి, సాక్షి ఎటువంటి నష్టానికి కారకులు కాకూడదు. అదేవిధంగా వ్యవహారం జరిపేవారు లేఖరి, మరియు సాక్షికి నష్టకారకులు కారాదు.(తైసీరుర్రహ్మాన్ లిల్ బయానుల్ ఖుర్ఆన్)

ప్రయాణంలో అప్పు తీసుకోవలసిన అవసరం ఏర్పడితే అక్కడ వ్రాసేవాడు కానీ, కాగితం కాని దొరక్కపోతే అందుకు ప్రత్యామ్నాయం సూచించబడుతోంది. అప్పు తీసుకునేవాడు ఏదయినా వస్తువును అప్పు ఇచ్చేవాని వద్ద తాకట్టుగా పెట్టాలి. దైవప్రవక్త (స) తన కవచాన్ని ఒక యూదుని దగ్గర తాకట్టు పెట్టారు. (సహీహ్ బుఖారీ, బాబ్ 5, కితాబుర్రహ్మాన్)

సాక్ష్యాన్ని దాచడం పెద్ద పాపం (కబీరా గునాహ్). అందుకు గట్టి హెచ్చరిక దివ్య ఖుర్ఆన్‌లోనూ హదీసులలోనూ వివరించబడింది. అందువల్ల సత్యమైన దానికి సాక్ష్యమివ్వడంలోనే మేలు ఉంది. దైవప్రవక్త (స) సెలవిచ్చారు, “సాక్ష్యం కోరకముందే స్వయంగా సాక్ష్యానికి వచ్చినవాడు అందరికన్నా ఉత్తమ సాక్షి.”

అలా అఖ్బరకుమ్ బిఖైరిష్షుహదాయతీ బిషహాదతిహి ఖబ్‌ల అయ్యస్అలహ (సహీహ్ ముస్లిమ్ – హ.నెం. 3244)

మరొక ఉల్లేఖనంలో అధమమైన సాక్షిని కూడా చూపడం జరిగింది. “అధమ శ్రేణికి చెందిన సాక్షులను గురించి మీకు తెలుపనా? వీరు సాక్ష్యం అడుగక ముందే సాక్ష్యం ఇస్తారు. అంటే అబద్ధపు సాక్ష్యం ఇచ్చి పెద్ద పాపానికి (కబీరా గునాహ్) ఒడిగడతారు. (సహీహ్ బుఖారీ – కితాబు ర్రిఖాఖ్)

**285 - 286 వివరణ :**

దైవప్రవక్త (స) సెలవిచ్చారని హజ్రత్ అబూజర్ (రజి) ఉల్లేఖించారు. నా ఉమ్మత్‌పై మరచిపోయి చేసిన తప్పులు, నిస్సహాయతలో చేసిన తప్పులు క్షమించి వేయబడ్డాయి. (ఇబ్ను మాజ – హ.నెం. 1662)

https://teluguislam.net/quran/

لَا يُكَلِّفُ اللّٰهُ نَفْسًا اِلَّا وُسْعَهَا ؕ لَهَا مَا
كَسَبَتْ وَعَلَيْهَا مَا اكْتَسَبَتْ ؕ رَبَّنَا لَا
تُؤَاخِذْنَاۤ اِنْ نَّسِيْنَاۤ اَوْ اَخْطَاْنَا ۚ رَبَّنَا وَلَا تَحْمِلْ
عَلَيْنَاۤ اِصْرًا كَمَا حَمَلْتَهٗ عَلَى الَّذِيْنَ مِنْ قَبْلِنَا ۚ
رَبَّنَا وَلَا تُحَمِّلْنَا مَا لَا طَاقَةَ لَنَا بِهٖ ۚ وَاعْفُ
عَنَّا ٝ وَاغْفِرْ لَنَا ٝ وَارْحَمْنَا ٝ اَنْتَ مَوْلٰىنَا
فَانْصُرْنَا عَلَى الْقَوْمِ الْكٰفِرِيْنَ ۧ ﴿286﴾ ع 40 3 8

(286) అల్లాహ్ ఎవరిపై వారి శక్తికి మించిన భారాన్ని మోపడు. మంచి చేసిన వారికి అందుకు ప్రతిఫలం, పుణ్యం లభిస్తుంది. చెడు పనులు చేసినవాడు అందుకు శిక్షను అనుభవించాల్సి ఉంటుంది. ఓ ప్రభూ! మేము మరపునకు గురిఅయినా మా వల్ల తప్పు జరిగినా మమ్మల్ని తప్పుపట్టకు. ఓ ప్రభూ! మాకు పూర్వం గతించిన వారిపై వేసినంత భారాన్ని మాపై వెయ్యకు. ఓ ప్రభూ! ఏ భారం మోసే శక్తి మాకు లేదో ఆ భారాన్ని మాపై మోపకు. మమ్మల్ని క్షమించు, మమ్మల్ని మన్నించి వదలిపెట్టు. మాపై కరుణించు. నీవే మా యజమానివి. కనుక అవిశ్వాసులకు వ్యతిరేకంగా మాకు సహాయపడు.

285, 286 ఈ రెండు ఆయత్లకు గొప్ప విశిష్ఠత హదీసులలో పేర్కొనబడింది. దైవప్రవక్త (స) సెలవిచ్చారు, “బఖరా సూరాలోని చివరి రెండు ఆయత్లు రాత్రి పఠించిన వ్యక్తికి అది సరిపోతుంది (బుఖారీ – హ.నెం. 4624). అంటే ఈ కర్మ ఫలితంగా అల్లాహ్ అతడ్ని రక్షిస్తాడు. మరో హదీసులో మేరాజ్ రాత్రిలో దైవప్రవక్త (స) కు లభించిన మూడు వస్తువులలో ఒకటి సూరయె బఖరాలోని చివరి రెండు ఆయత్లు కూడా ఉన్నాయి. సహీహ్ ముస్లిమ్ ఉల్లేఖనంలో ఇది కూడ వచ్చింది – ఈ సూరాలోని ఆఖరి ఆయత్లు దైవప్రవక్త (స)కు ఒక ఖజానా నుండి ప్రసాదించబడ్డాయి. అది దైవపీఠం క్రింద ఉంది. ఈ ఆయత్లు ఆయన (స) కు తప్ప మరే ప్రవక్తకూ ఇవ్వబడలేదు. (అహ్మద్, నసాయి, తిబ్రానీ), హజ్రత్ మఆజ్ (రజి) ఈ సూరా చివరిలో ఆమీన్ అని పలికేవారు. (ఇబ్నె కసీర్).

ఇవి సూరయె బఖరాలోని ఆఖరి ఆయత్లు.

సూరయె బఖరా ఆరంభంలో ఇవ్వబడిన ఆదేశాలంటే నమాజ్, రోజా, హజ్, జకాత్ ఇంకా ఇతర ఆదేశాలు మానవుని స్తోమతకు లోబడి ఉన్నాయి. మనిషి కావాలనుకుంటే ఆ ఆదేశాల ప్రకారం ఆచరించగలడు. మనిషి కోరితే ఐదు పూటల నమాజు చేయగలడు. ఒక ధనవంతుడు తాను కోరితే జకాత్ చెల్లించగలడు. అతనికి వంద రూపాయలు లాభం వస్తే కేవలం రెండున్నర రూపాయలు జకాత్ చెల్లించాలి. కనుక ఇస్లాం యొక్క ఆదేశాలు, విధులను అమలుపరచడం సులభం. సూరయె బఖరా ఆఖరు ఆయతులు దుఆతో పూర్తి అవుతున్నాయి. ముస్లింలు అల్లాహ్ను ప్రార్థించారు. తమకు అవిశ్వాసులపై ఆధిక్యత, విజయం ప్రసాదించమని కోరారు. అందుకు జవాబుగా అల్లాహ్ ఆలి ఇమ్రాన్ సూరాను అవతరింపజేశాడు.

ఆలి ఇమ్రాన్ సూరాలో అల్లాహ్, అవిశ్వాసులు, ముష్రికులపై ఆధిక్యత సాధించే విధానం, మార్గం చూపాడు. ఆ మార్గం ఏమంటే ముస్లింలు ఐకమత్యంతో ఉండాలి. విభేదాలకు ఎంతమాత్రం లోనుకాకూడదు.

**ఐకమత్యం సాధించాలి**

వ తసిమూ బిహబ్లిల్లాహి జమీ అవ్వలాతఫర్రఖూ వజ్కురూ నిమతల్లాహి అలైకుమ్ ఇజ్కున్తుమ్ అదాఅన్ ఫల్లఫ బైన ఖులూబికుమ్ ఫఅస్బహతుమ్ బినిమతిహి ఇఖ్వానా వకున్తుమ్ అలా షఫాహుఫ్రతిమినన్నారి రిఫన్ ఫజకుమ్మిన్ హా కజాలిక యుబయ్యినుల్లాహు లకుమ్ ఆయాతిహీ ల అల్లకుమ్ తహ్తదూన్.

అనువాదం :

అల్లాహ్ త్రాటిని గట్టిగా పట్టుకోండి. వర్గాలుగా విభజితులు కాకండి. అల్లాహ్ అనుగ్రహాన్ని గుర్తుంచుకోండి. (మీరు పరస్పరం శత్రువులుగా ఉన్నప్పుడు) అల్లాహ్ మీ హృదయాలలో ప్రేమ నింపాడు. మీరు ఆయన కృప వల్ల ఒకరికొకరు సోదరులయ్యారు. ఇంకా మీరు అగ్నిగుండం ఒడ్డున నిలబడి ఉన్నారు. అల్లాహ్ మిమ్మల్ని దాని నుండి కాపాడాడు. అల్లాహ్ ఇదే ధోరణిలో తన చిహ్నాలను స్పష్టం చేస్తున్నాడు. తద్వారా మీరు సన్మార్గం పొందగలగాలని.

**ప్రచారం చెయ్యండి**

వల్‌తకున్ మ్మిన్‌కుమ్ ఉమ్మతున్ య్యద్ఊన ఇలల్‌ఖైరి వ యమురూన బిల్ మారూఫి వయన్‌హౌన అనిల్ మున్‌కరి వ ఉలాయిక హుముల్ ముఫ్లిహూన్. (ఆలి ఇమ్రాన్ : 104)

అనువాదం : సత్కార్యం వైపునకు పిలుస్తూ ఉండేవారు, మంచి పనులను ఆజ్ఞాపించేవారు, మరియు చెడు పనుల నుండి నిరోధించేవారు మీలో కొందరు ఉండాలి. ఇటువంటి వారే సాఫల్యం పొందగలరు.

**విభేదించుకోకండి**

వలా తకూనూ కల్లజీన తఫర్రఖూ వఖ్తలఫూ మిమ్‌బాఅది మాజాఅ హుముల్ బయ్యినాతు వ ఉలాయిక లహుమ్ అజాబున్ అజీమ్ (ఆలి ఇమ్రాన్ : 105).

అనువాదం : జాతులుగా విభజించబడి, స్పష్టమయిన రుజువులు వచ్చేసినా పరస్పరం అభిప్రాయభేదాలకు లోనయిన వారి వలె అయిపోకండి, ఇటువంటి వారికే గొప్ప శిక్ష ఉంది.

ధర్మానికి, జాతికి సహాయం కోసం సొమ్ము ఖర్చు చేయండి

లన్‌తనాలుల్ బిర్ర హత్తాతున్‌ఫిఖూ మిమ్మాతుహిబ్బూన వమా తున్‌ఫిఖూ మిన్ షయ్యిన్‌ఫ ఇన్నల్లాహ బిహీ అలీమ్ (ఆలి ఇమ్రాన్ : 92).

అనువాదం : మీకు ప్రియమయిన దానిని అల్లాహ్ మార్గంలో ఖర్చు చేయనంత వరకు మీరు పుణ్యం సంపాదించలేరు, మీరు ఖర్చు చేసేదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు.

వసారిఊ ఇలా మగ్‌ఫిరతిమ్మిన్ రబ్బికుమ్ జన్నాతిన్ అర్జుహ స్సమావాతు వల్ అర్‌జు ఉఇద్దత్‌లిల్ ముత్తఖీన్ అల్లజీన యున్‌ఫిఖూన ఫిస్సర్రాయి వజ్జర్రాయి వల్ కాజిమీనల్‌గైజ వల్ ఆఫీన అనిన్నాసి వల్లాహు యుహిబ్బుల్ ముహ్‌సినీన్ (ఆలి ఇమ్రాన్ : 132 – 134).

**ప్రపంచంలో విజయం సాధించడానికి తఖ్వా కూడా అవసరం**

తఖ్వా పాటించడం అంటే ఎల్లవేళలా దైవభీతి మనసులో ఉంచుకుని జీవితం గడపడం. ఈ విషయాలన్నింటిని ముస్లింలు అమలు జరిపితే తప్పక విజయులవుతారు. సహాబాక్రామ్ (రజి), ఈ విషయాలన్నింటినీ అమలుపరచారు. విజయం సాధించారు.

సూరయె బఖరాలో సహాబాక్రామ్ (రజి), తమకు అవిశ్వాసులపై ఆధిక్యత, విజయం ప్రసాదించమని అల్లాహ్‌ను ప్రార్థించారు. అల్లాహ్ ఇందుకు జవాబుగా సూరయె ఆలి ఇమ్రాన్ అవతరింపజేశాడు. అందులో విజయం సాధించే విధానం చూపాడు. సహాబాక్రామ్ (రజి) అల్లాహ్ చూపిన విధానాన్ని అమలు జరిపి విజయులయ్యారు. ముసల్మానులు విజయం సాధించాలంటే ఖుర్ఆన్ చూపిన విధానాన్ని అమలుపరిస్తే ఇన్షాఅల్లాహ్ తప్పక విజయం సాధిస్తారు.